సాహితీ గవాక్షం / ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
21-10-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 262, పేజీలు : 10+6 వెల : 6.50

నిఠారీ హత్య కేసు: మొనీందర్ పంథేర్ విడుదల
హమాస్ అధికార ప్రతినిధి అరెస్టు
5లో

## ఫైబర్ నెట్ కేసు


### బాబు ముందస్తు బెయిలుపై విచారణ
# నవంబరు 8కి వాయిదా
### స్పెషల్ లీవ్ పిటిషన్‌పై 'సుప్రీం'లో సుదీర్ఘంగా సాగిన వాదోపవాదాలు
### క్వాష్ పిటిషన్‌పై కూడా అదే రోజు తీర్పు

**విజయవాడ,అక్టోబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిఫైబర్‌నెట్ కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ విపక్షనేత చంద్రబాబు దాఖలుచేసిన స్పెషల్ లీవ్‌పిటిషన్‌పై సుప్రీంకోర్టు శుక్రవారం విచారణ జరిపింది. వచ్చే నెల 8కి వాయిదా వేసింది..స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం కేసుపై తీర్పు అదేరోజు వెలువరిస్తామని సుప్రీం కోర్టు తెలిపింది. ఆ తరువాత ఫైబర్‌నెట్ కేసు అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటామని సుప్రీం కోర్టు వెల్లడించింది. అప్పటి వరకు ఫైబర్‌నెట్ కేసులో యథాతథ స్థితి కొనసాగించాలని ఆదేశించింది. అంతవరకు చంద్రబాబును అరెస్ట్ చెయెద్దని స్పష్టం చేసింది. ఫైబర్‌నెట్ కేసులో తన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టేస్తూ ఎపి హైకోర్టు ఈ నెల 9న ఇచ్చిన తీర్పును సవాల్‌చేస్తూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ బేలా ఎం.త్రివేది ధర్మాసనం ఎదుట చంద్రబాబు తరపున న్యాయ వాది సిద్దార్ధ లూథ్రా, ప్రభుత్వంతరపున రంజిత్‌కుమార్ వాదనలు వినిపించారు. చంద్రబాబుపై మూడు ఎఫ్ఐఆర్‌లు ఉన్నాయని,ఒకదానికి సంబంధించి తీర్పు రిజర్వుఅయిందని సిద్దార్ధ లూథ్రా న్యాయస్థానం దృష్టికి తీసుకుని వెళ్లారు. ఫైబర్‌నెట్ కేసులో అరెస్ట్ చేయవద్దని ఇప్పటికే చెప్పారన్నారు.ఎపి ప్రభుత్వం తరపున రంజిత్‌కుమార్‌వాదిస్తూ ఒకవ్యక్తి కస్టడీఉన్నప్పుడు మళ్లీ అరెస్ట్‌అనే ప్రశ్నే ఉత్పన్నం కాదన్నారు. చంద్రబాబు జ్యూడిషియల్ కస్టడీ కొనసాగుతుందన్నారు.ఈ అంశాన్ని కౌంటర్ అఫిడవిట్‌లో వివరించామన్నారు.వాదనలు విన్న సుప్రీం కోర్టుతదుపరి విచారణను నవంబర్8కి వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ బేలా ఎం.త్రివేది ధర్మాసనం ప్రకటించింది.

## వ్యవసాయ మార్కెటింగ్‌లో
# కొత్త సంస్కరణలు

- రైతు భరోసా కేంద్రాలను బహుళ ప్రయోజన కేంద్రాలుగా మార్చేందుకు రూ.9093కోట్లు
- పంట ఉత్పత్తులకు 10రోజుల్లోగా నగదు చెల్లింపు
- రాష్ట్రంలో 5812 వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- తడిసిన పత్తి, వరి, వేరుశనగల కొనుగోలుకు ఏర్పాట్లు: సిఎం జగన్



**విజయవాడ,అక్టోబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థలో ప్రభుత్వం తీసుకు వచ్చిన మార్పులు సత్ఫలితాలను అంది స్తున్నాయన్నారు. వ్యవసాయం మన రాష్ట్ర పురోగతి కీలకమని సిఎం జగన్ పునరుద్ఘాటించారు. అంతటి ప్రాధాన్యత ఉన్న వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో ప్రయో జనం కల్పిస్తోందన్నారు. వ్యవసాయరంగా భివృద్ధికి సంబంధించి ఆయన సంబంధిత శాఖా ధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. రైతు భరోసా కేంద్రాల నుంచి వ్యవసాయ రంగంలో అభ్యున్నతి ఆరంభం కావాలన్నారు. రైతులు అత్యంత ప్రయాస పడి సాధించే అధిక వ్యవ సాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర ఉండాల న్నారు.రైతులకు సరైన ధర వచ్చేవిధంగా అధికా రులు నిరంతరం అ ప్రమత్తంగా ఉండాలన్నారు. ఏయే పంటలకు ఎంఎస్‌పి లభించడం లేదో సమాచారం యాప్ ద్వారా వస్తోందని వెంటనే చర్యలు తీసుకుంటామని అధికారులు సిఎం జగన్‌కు వివరించారు. వ్యవసాయంలో పెట్టే పెట్టుబడి లాభాలను అంది స్తోందనే నమ్మకాన్ని రైతులకు కలిగిస్తున్నామని సిఎం వైఎస్ జగన్ రెడ్డి స్పష్టం చేసారు.

రైతు తన వ్యవసాయ ఉత్పత్తులకు మంచి గిట్టు బాటు ధరను కలిస్తున్నామన్నారు. అవసరమైతే ప్రభుత్వమే పంటలను కొనుగోలు చేస్తోంద న్నారు. 10641 రైతుభరోసా కేంద్రాలు ద్వారా పంటలకు కనీస మద్దతుధరలు లభిస్తున్నాయా? లేదా అన్న అంశంపై సమాచారం కచ్చితంగా ప్రతి రోజు అధికారుల వద్ద కీలక సమాచారం ఉండాలన్నారు. ఆ సమాచార నివేదికలను అలర్ట్స్‌ను ప్రతి రోజు పరిశీలించాలన్నారు.రైతుల నుంచి కొనుగోలు చేసిన వ్యవసాయ ఉత్పత్తులకు 10 రోజుల్లోగా సొమ్ము చెల్లింపు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 5811 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అధికారులు సమావేశంలో సిఎం జగన్‌కువివరించారు. పంట లకు కనీస మద్దతు ధరలను ఇప్పటికే మనం ప్రకటించామన్నారు. అన్ని రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాల యాలు, కీలక ప్రభుత్వ కార్యాలయాలు, కూడళ్లల్లో మద్దతు ధరల పోస్టర్లను ప్రదర్శించాలని సిఎం జగన్ ఆదేశించారు. ఏ పంటకు ఏ మద్దతు ధర లభిస్తుందనే విష యంలో రైతుకు అవగాహన కలిగించాలన్నారు. వర్షాలు కారణంగా దెబ్బతిన్న వరి,వేరుశనగ, పత్తి వంటి పంటలను కొనుగోలు చేయ డంలో రైతులు ఇబ్బందులు పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి జగన్ అధికారులకు ఆదేశాలు జారీచేసారు.పత్తి రైతులు ఎలాంటి ఇబ్బందులు రాకుండాచూడాలని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారులకు సిఎం జగన్ ఆదేశాలు ఇచ్చారు.పంటలను అమ్ముకోవడా నికి రైతులు ఇబ్బందులు పడుకున్నారు. అటు వంటి పరిస్థితుల్లో ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలన్నారు. ప్రత్యామ్నయ మార్కెట్లును చూపించాలి,లేని పక్షంలో ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. ఈ విషయంలో వ్యవసాయ శాఖా మంత్రి,సంబంధిత అధికారులతో ప్రతి రోజు సమీక్ష చేయాలన్నారు. రైతులకు అందు తున్న కనీస మద్దతు ధరలు, కొనుగోళ్లపై ప్రతి రోజు సమీక్ష చేయాలన్నారు.సిఎం యాప్ ద్వారా అందుతున్న డేటాపై డిస్కస్ చేయాలన్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. మనం రైతు భరోసా కేంద్రాల అభివృద్ధికి రూ.9093 కోట్లు ఖర్చు చేస్తున్నందున ఆ పరిధిలో నిర్మిస్తున్న గిడ్డంగులు, శీతలగిడ్డంగులు ఏర్పాటు కావాల న్నారు.డ్రైయింగ్ ప్లాట్‌పామ్స్, ఆక్వా ఇన్‌ఫ్రాస్ట్ క్చర్, అందుబాటులో ఉంచుతున్న వ్యవసాయ యంత్రపరికరాలు, ప్రోక్యూర్‌మెంటు సెంటర్లు,బల్క్‌మిల్క్ కూలింగ్ యూనిట్లు,ఆక్వా బజారు, ప్రీసాసింగ్ ప్లాంట్లు, ప్రాసెసింగ్ ప్లాంట్లు, ఇ-మార్కెటింగ్ ప్లాట్‌ఫాంలతో ≫2



శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదికపై నింగికి గురిపెట్టిన గగన్‌యాన్ టెస్టింగ్ రాకెట్

## గగన్‌యాన్
# తొలి టెస్టింగ్ ప్రయోగం నేడే
### మానవసహిత అంతరిక్ష యాత్రలకు శ్రీకారం

**శ్రీహరికోట (తడ), అక్టోబరు 20 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ తొలి మానవ సహిత అంతరిక్ష యాత్రకు శనివారం ఉదయం శ్రీకారంచుట్టనుంది. అంతరిక్షంలో వ్యోమగాములను ప్రవేశపెట్టేటప్పుడు ప్రమాద పరిస్థితులు ఎదుర్కోవడానికి అవసరమైన జాగ్రత్తలు తీసుకునేందుకు క్రూ ఎస్కేప్ సిస్టం ప్రయోగం చేపడుతున్నారు. శ్రీహరికోట నుంచి గగన్‌యాన్ టెస్ట్ వెహికల్ టివి-డి1 పేరుతో ఒక రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. ఈ ≫2

# ప్రభుత్వ ఉదాశీనతవల్లే తిరోగమనం
### నవంబర్ 10 నుండి హెచ్ఎల్‌సీకి నీరు ఆగిపోనున్నా జాగ్రత్తలు తీసుకోరా?
### 24 గంటల్లో 500 హెచ్‌పీ సామర్థ్యంతో నీటి పంపింగ్ చేపట్టకుంటే ఆందోళనలు: పిఎసి చైర్మన్ పయ్యావుల



శుక్రవారం మీడియితో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, అక్టోబరు 20 ప్రభాతవార్త :** ప్రభుత్వ ఉదాశీనత, బాధ్యతారాహిత్యం మీ నిర్లక్ష్యానికి ప్రజలు తాగునీటి కష్టాలు ఎదుర్కొనే పరిస్థితులు వస్తుంటేచూస్తూ ఊరికేఉండే ప్రసక్తేలేదని ఎమ్మెల్యే, పీఏసీ చైర్మెన్ పయ్యావుల కేశవ్ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులపై మండిపడ్డారు. శుక్రవారం ఆయన అనంతపురం జిల్లాలోని ఉరవకొండ మండల పరిధిలోని నింబగల్లు గ్రామంవద్దగల సిపిడబ్ల్యూ స్కీమ్‌కు చెందిన సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను, హెచ్ఎల్‌సీ నుండి నీటి పంపింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఇప్పటివరకు సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లో నీరు సగం వరకు కూడా నింపకపోవడంతో ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారా అంటూ ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ అంజుమన్ సఫ్రీన్, ఎఇఇ ఫమీదాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నవంబర్ 10 నుండి హెచ్ఎల్‌సీ కాలువకు నీటి సరఫరా నిలిచిపోనుందని తెలిసినా ఇంత నిర్లక్ష్యంగా ఎలా ఉండగలుగుతున్నారని పనిచేయడం చేతకాకపోతే సెలవులు పెట్టి వెళ్లిపోవాలిగాని ఇలా ప్రజలను ఇబ్బంది పెట్టకూడదన్నారు.

ప్రస్తుతం నీటి పంపింగ్‌కు ఎంత సామర్థ్యంగల ఎన్ని మోటార్లతో చేస్తున్నారని ఎమ్మెల్యే ప్రశ్నించగా 25 హెచ్‌పీ మోటార్లతో పంపింగ్ చేస్తున్నామని అధికారులు చెప్పుకురాగా ఇలా అయితే ఎప్పటిలోగా ఎస్ఎస్ ట్యాంకులు నిండుతాయని నిలదీయగా అధికారులు సమాధానం దాటువేశారు. ఎస్ఎస్ ట్యాంకులను నింపుకోవడానికి మనవద్ద 20 రోజుల గడువు మాత్రమే ఉందని ఆ లెక్కన కనీసం 500 హెచ్‌పీ సామర్థ్యంగల మోటార్లతోనే పంపింగ్ చేసుకుంటే తప్ప గట్టెక్కలేమని ఈ మాత్రం కూడా మీకు తెలియదా, ఉన్నతాధికారులకు ఈ విషయాన్ని ఎందుకు చెప్పలేదని వాపోయారు. అక్కడి నుండే ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ హసాన్‌బాషాకు ఫోన్ చేసిన ఎమ్మెల్యే 24 గంటల్లో స్పందించి నీటి పంపింగ్ సామర్థం పెంచి పకడ్బందీ ఏర్పాట్లు చేయకపోతే మీ కార్యాలయంలో ప్రజలతో బైటాయిస్తానని, కలెక్టర్‌ను కూడా కలుస్తామని అల్టిమేటం జారీ చేశారు.

**ఇది మనుషులు తాగడానికి పనికొచ్చే నీరేనా?**

ఇది మనుషులు తాగడానికి పనికివచ్చే నీరేనా అంటూ ఎమ్మెల్యే, పిఎసి ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ అధికారులను నిలదీశారు. అక్కడి పాచిపట్టిన ఫిల్టర్ బెడ్లను పరిశీలించి అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఫిల్టర్ బెడ్లను ఎప్పుడు శుభ్రం చేశారని ఈ నీటిని ప్రజలు ఎలా తాగుతారని ప్రశ్నించారు. ఫిల్టర్ బెడ్లు ఎప్పుడు ఏ పద్దతిన శుభ్రం చేయించారో వాటికి ≫2

## సిఎం జగన్‌తో ఆసియా గేమ్స్ పతక విజేతల భేటీ
2లో

## కనకదుర్గమ్మకు పట్టువస్త్రాలు
# సమర్పించిన సిఎం
### ఇంద్రకీలాద్రికి లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు
### ఘనంగా సాగుతున్న నవరాత్రి వేడుకలు



అమ్మవారికి సమర్పించేందుకు పట్టు వస్త్రాలు తీసుకుని వెళ్తున్న సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** అమ్మల గన్నఅమ్మ శ్రీకనకదుర్గమ్మ మూలనక్షత్రం రోజున శ్రీసరస్వతి దేవిగా సాక్షాత్కరిస్తున్న సందర్భంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున సిఎం జగన్ పట్టు వస్త్రాలను సమర్పించారు. విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై దసరా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం అందునా మూల నక్షత్రం కావడంతో భక్తులు దుర్గమ్మను దర్శించుకునేందుకు లక్షల సంఖ్యలో తరలివచ్చారు.వారి నడుమ సంప్రదాయక దుస్తులను ధరించిన సిఎం జగన్ శిరస్సుపై ప్రత్యేక పళ్లెరంలో అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించేందుకు తరలివచ్చారు. ఎపి ప్రభుత్వం తరపున అమ్మవారికి పటువస్త్రాలను అందించేందుకు వచ్చిన సిఎం జగన్‌కు వేదపఠనం చేస్తూ అర్చకస్వాములు, వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వారితో పాటు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ,హోం మంత్రి తానేటి వనిత, గృహ నిర్మాణశాఖా మంత్రి జోగి రమేష్, శాసనసభ్యులు వెల్లంపల్లి శ్రీనివాస్, ఆలయపాలకమండలి అధ్యక్షులు కర్నాటి రాంబాబు, మల్లాది విష్ణు,జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు,ఆలయ ఇఒ కెఎస్‌రామారావు వారితో పాటు సిఎం జగన్‌కు స్వాగతం పలికారు.ఈ క్రమంలో వేదమంత్రోచ్చారణల నడుమ దుర్గమ్మ తల్లికి సమర్పించే నిమిత్తం పటువస్త్రాలతో పాటు,పసుపు కుంకుమలు అందజేసారు. అర్చకస్వాములు సిఎం జగన్‌కు వేదాశీర్వచనం అందించారు.అమ్మవారి చిత్రపటంతో పాటుగా తీర్థ ప్రసాదాలు అందజేసారు. సిఎం జగన్‌కు దుర్గగుడి స్థానాచార్యులు శివప్రసాద్, అర్చకస్వాములు పరివేష్టం కట్టారు. సిఎం జగన్ భక్తులకు ఇబ్బంది కలుగకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు అందించిన ≫2



శుక్రవారం ఘజియాబాద్‌లో 'నమోభారత్'రైలుకు జెండా ఊపుతున్న ప్రధాని మోదీ

# పట్టాలపైకి 'నమో భారత్'
### జెండాఊపి ప్రారంభించిన ప్రధాని మోడీ

**ఘజియాబాద్, అక్టోబరు 20:** దేశీయ తొలి ప్రాంతీయ సెమీ హైస్పీడ్ రైలు 'నమో భారత్' పట్టాలపై పరుగులు పెట్టింది. ఉత్తరప్రదేశ్‌లోని సాహిబాబాద్ స్టేషన్‌లో ఢిల్లీ-గాజియాబాద్-మేరఠ్ రీజినల్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ కారిడార్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం తొలి ర్యాపిడ్‌ఎక్స్ రైలుకు ప్రధాని జెండా ఊపారు. ఈ కార్యక్రమంలో యుపి గవర్నర్ ఆనందీబెన్ పటేల్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, కేంద్రమంత్రి హార్‌దీప్ సింగ్ పురి తదితరులు పాల్గొన్నారు. రైలును ప్రారంభించిన ≫2

## చీరాల బాపట్ల స్టేషన్ల మధ్య
# పూర్తయిన విద్యుదీకరణ

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త :** ద.మ.రైల్వే మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాముఖ్యత ఇస్తూ డబ్లింగ్, ట్రిప్లింగ్ ప్రాజెక్టు పనులపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ దిశలో ఎపిలో విజయవాడ గూడూరు ట్రిప్లింగ్, విద్యుదీకరణ ప్రాజెక్టు శరవేగంగా పురోగమిస్తోంది. అలాగే, మరో కీలకమైన సెక్షన్ అయిన చీరాల బాపట్ల మధ్య 16.7 కి.మీ.ల మేర పూర్తి చేసి ప్రారంభించింది. దీంతో గ్రాండ్ ట్రంక్ మార్గం వంటి రద్దీ మార్గాలలో రద్దీని తగ్గించడంలో సహాయపడుతూ రైలు కార్యకలాపాలను సులభతరం చేస్తుంది. ఈ రైలు మార్గం ఏపీలోని ప్రకాశం బాపట్ల జిల్లాల పరిధిలోకి వస్తుంది. ద.మ.రైల్వే పరిధిలోని విజయవాడ గూడూరు మధ్య గ్రాండ్ ట్రంక్ మార్గంలో ఉన్న ఈ సెక్షన్ దేశంలోని ఉత్తర, తూర్పు ప్రాంతాలను దక్షి ≫2

# అర్చకుల వేతనాలు పెంపు
### దసరా కానుకగా కనీస జీతం
### రూ. 15,625కు పెంచిన సర్కార్

**విజయవాడ,అక్టోబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలోని 1,777 మంది అర్చకస్వాములకు రాష్ట్ర ప్రభుత్వం దసరా కానుకను ప్రకటించింది. సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా వారికి కనీస నెల వేతనంగా రూ.15,625ను నిర్ణయించింది.తమకు సామాజిక పరిస్థితులకు అనుగుణంగా తమకు తగిన జీవన గ్రాస్యం ఉండే విధంగా కనీస వేతనాలుండాలని ఎండోమెంట్ పరిధిలోని ఆలయాల అర్చకులు ఎంతో కాలం నుంచి ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నారు.తమకు రోజు వారి వ్యయప్రయాసాలతో పోల్చుకుంటే వస్తున్న ఆదాయం తక్కువని వారు ఆవేదన వ్యక్తం చేసారు.వారి ఆందోళన గమనించిన సిఎం జగన్ సానుకూలరీతిలో స్పందించారు.అర్చకస్వాములకు కనీస వేతనం కల్పిస్తామని సిఎం జగన్ తన పాదయాత్ర సందర్భంలో ప్రకటించారు. అనేక సందర్బాలో అర్చకుల కనీస వేతనంపై తగిన నిర్ణయం తీసుకుంటామని,వారికిచ్చిన వాగ్దానం అమలు చేస్తామని సిఎం ప్రకటించారు.ఇందుకు సంబంధించి ఇటీవల కీలక నిర్ణయం తీసుకున్నారు.ఆ మేరకు ఎపి మంత్రి మండలి,అసెంబ్లీలో తీర్మానం చేసారు.ఇందుకు సంబంధించి ఇప్పుడు దసరా కానుక అన్నట్లుగా ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది.సుదీర్ఘకాలం నుంచి కనీస వేతనాలులేక అర్చకస్వాములు ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు వారిలో సంతోషాన్ని నింపుతున్నాయి.

# క్లోన్ అకౌంట్‌తో కోట్లల్లో టోపీ!
### మాజీ డిజిపి అల్లుడు, అతని సోదరి పాత్ర!
### రేజర్‌పేలో వచ్చిన నగదు ఖాతాల్లో తరలింపు
### గుంటూరు రేంజ్ ఐజి పాలరాజు వెల్లడి

**అమరావతి, అక్టోబరు 20, ప్రభాతవార్త ప్రతినిధి:** పోలీసులువిధించే ఇ-చలానా వసూళ్లలో రూ.36.53 కోట్లను పక్కదారి పట్టించి భారా మోసానికి పాల్పడిన ఘటనపైకేసులు నమోదుచేసి విచారణజరుపుతున్నామని గుంటూరు రేంజ్ ఐజి జి..పాలరాజు తెలిపారు. ఈ చలానా వసూలుకు సంబంధించి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించే సంస్థ ఒక క్లోన్ అకౌంట్ ద్వారా ఈ మోసానికి పాల్పడినట్టు గుర్తించామన్నారు.. సంబంధిత వ్యక్తుల అన్ని ఖాతాలు సీజ్ చేసి వారిపై కేసులు నమోదుచేశామన్నారు.

ఇందులో గతంలో డిజిపిగా పనిచేసిన అధికారి అల్లుడు, అతని సోదరి మరికొందరి పాత్ర ఉన్నట్టు గుర్తించినట్టు తెలిపారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరుపుతున్నామని, ప్రజల సొమ్ము ప్రభుత్వానికి రాకుండా చేసిన ఈ కేసులోఉన్న ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తి లేదన్నారు. రూపాయికే టెండర్ వేసి రూ.కోట్లు కొల్లగొట్టరన్నారు. మోటారు వాహనాలపై విధించే చలానాల వసూలుకు సంబంధించి 2015నుంచి కృష్ణా సొల్యూషన్స్ అనే సంస్థ కొన్ని జిల్లాల్లో సేవలు అందిస్తోందని ఐజి పాలరాజు తెలిపారు. ఇ-అప్లికేషన్ వాడుతున్నందుకు ప్రతి చెల్లింపుదారు నుంచి రూ.5 చొప్పున యూజర్ చార్జీగా ఆసంస్థ వసూలుచేస్తోందనానరు. 2017 జూన్‌లోఅప్పటి డిజిపి నండూరి సాంబశివరావు డేటా ఎవాన్ సొల్యూసన్స్ అనే సంస్థ ఆధునీకరించిన సాఫ్ట్‌వేర్ ఉందని దీన్ని కూడ ఉపయోగించమని సర్క్యులర్ ఇచ్చారని వివరించారు. దీంతో కృష్ణా సొల్యూషన్స్‌తోపాటు డేటా ఎవాన్ సొల్యూషన్స్ సేవలుకూడ వచ్చాయన్నారు. డేలా ఎవాన్ సొల్యూషన్‌తోపాటు రేజర్‌పేఇ అనే నకిలీ కంపెనీని సృష్టించి నగదు దారి మళ్లించినవారందరిపైనా కేసులు నమోదు చేశామని ఐజి తెలిపారు. త్వరలోనే ఈ కేసు విచారణ పూర్తిచేసి బాధ్యులందరినీ అరెస్టు చేస్తామన్నారు.

21-10Pg2exHMNWJQEf:Layout 1 1/1/02 1:16 PM Page 1



వార్త, విశాఖపట్నం , శనివారం 21 అక్టోబరు 2023



శుక్రవారం ఘజియాబాద్‌లో 'నమో భారత్' ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించిన అనంతరం రైలులో ప్రయాణించి విద్యార్థులతో మాట్లాడుతున్న ప్రధాని మోదీ

# నాలుగున్నరేళ్ల దుర్మార్గపు పాలన

## టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**అమరావతి, అక్టోబరు 20, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రజలంతా ముక్తకంఠంతో 'ఏపీ హేట్స్ జగన్' అని నినదిస్తున్నారని, నాలుగున్నరేళ్ల దుర్మార్గపు పాలన, ప్రజల అంతరంగానికి అక్షర రూపమే 'ఏపి హేట్స్ జగన్ పుస్తకం' అని ఏపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అన్నారు. శుక్రవారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఏపి హేట్స్ జగన్ పుస్తకాన్ని అచ్చెన్నాయుడు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు అన్ని ప్రాంతాలు, అన్నివర్గాల ప్రజలు ముక్తకంఠంతో ఏపి హేట్స్ జగన్ అని నినదిస్తున్నారని అనాన్నారు. రైతులు, మహిళలు, యువత, ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఇలా అన్నివర్గాల వారు జగన్‌రెడ్డి బాధితులే అన్నారు.. 2019 ఎన్నికల సమయంలో ప్రజల్ని పాదయాత్ర, మోసపు వాగ్దానాలతో నమ్మించటంతో జగన్‌రెడ్డి విజయం సాధించారన్నారు. సిఎం అయినప్పటి నుంచి ప్రజల్ని వేధిస్తూ రాష్ట్రాన్ని దోపిడీ చేసూనవనే ఉన్నారన్నారు.. తన దోపిడీ, అవినీతిని వ్యవస్థలతోప్రజల ముందుకు ఉంచుతున్నారని, వారిలో చైతన్యం వస్తే తనను, తన ప్రభుత్వానికి సమాధి కడతారని భావించే చేయని నేరానికి చంద్రబాబుని అన్యాయంగా జైలుకు పంపారన్నారు.. జైలులో ఉన్నా కూడ చంద్రబాబు కుటుంబంపై టిడిపిపై నింద లేస్తూప్రజల్ని ఇంకా మోసగించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. 2.30లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, జాబ్ కాలెండర్, మద్యపాన నిషేధం, సిపిఎస్ రద్దు, ప్రత్యేక హోదా, 25లక్షల ఇళ్లనిర్మాణం, పోలవరం నిర్మాణం, అమరావతి ఆకాంక్షలు, ఏమయ్యాయో జగన్‌రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. సముద్రం పక్కన విలాసవంతంగా జీవించటానికే జగన్ విశాఖకు వెళ్తున్నారని అన్నారు.

# కొత్త సంస్కరణలు

>> బహుళ ప్రయోజనకరంగా రూపొందించాలన్నారు. రైతు భరోసా కేంద్రాలను బహుళ ప్రయోజనకర కేంద్రాలుగా రూపొందించే దిశలో కార్యాచరణ ప్రణాళిక రూపకల్పన జరగాలన్నారు.పై అన్ని రకాల పనులన్నీ కూడా ఏక కాలంలో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆదేశించారు.అధికారులు క్షేత్రస్థాయిలో పనుల పురోగతి ప్రస్ఫుటంగా కన్పించాలన్నారు.గ్రామాల్లో ప్రీ ప్రాసెసింగ్ యూనిట్లు ముఖ్యమన్నారు.గిడ్డంగులతో సహా ఈ యూనిట్లు యుద్ధప్రతిపదికన ఏర్పాటు కావాలన్నారు.ఇదే సందర్భంలో పేమెంటు గేటెడ్ సెక్యూరిటీ అత్యంత ముఖ్యమన్నారు.బయ్యర్లు,రైతుల మధ్య చెల్లింపులు సక్రమంగా ఉండేందుకు అనువుగా ఒక పటిష్ట విధానం ఉండాలని సిఎం జగన్ అధికారులకు మార్గదర్శనం చేసారు.బయ్యర్లు ఆర్డర్ చేయగానే మూడు,నాలుగు రోజుల్లో పంటల డెలివరీ అయ్యే విధంగా చర్యలు ఉండాలన్నారు.లాజిస్టిక్ ఉండాలని ముఖ్యమంత్రి జగన్ స్పష్టం చేసారు. డెలివరీ చేయడానికి రైతులు ఇబ్బందులు పడకూడదన్నారు.అన్నింటికీ మించి క్వాలిటీకి పెద్ద పీట వేయాలన్నారు.ప్రభుత్వం ఆదిశగా చర్యలను పకడ్బందీగా తీసుకుంటుందన్నారు. గడిచిన వ్యవసాయ తరుణాల్లో రూ.3000కోట్ల ధరల స్థిరీకరణ నిధులతో ప్రభుత్వమే గిట్టుబాటు ధరలకు పంటలను కొనుగోలు చేసిందన్నారు.ఈ ఏడాది ధరల స్థిరీకరణ నిధికి రూ.3500కోట్లు కేటాయించింది.వ్యవసాయ ఉత్పత్తులన్నింటికీ కనీస గిట్టుబాటు ధర చెల్లింపు జరగాలన్నారు.రైతులు తమ పంటలు అమ్ముకోవడానికి ఇబ్బందులు పడే పరిస్థితులు ఇక మీదట ఉండవని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టంచేసారు. వరదలు, భారీ వానలకు తడిసిన పంటలను సైతం కొనుగోలు చేయించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.అవసరమైతే వ్యవసాయ ఉత్పత్తులు ఏ పరిస్థితుల్లో ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని వెల్లడించారు.రైతు భరోసా కేంద్రాలను బహుళ ప్రయోజన(మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్లు)కేంద్రాలుగా తీర్చిదిద్దాలన్నారు. ఇందు కోసం రూ.9093కోట్లు వ్యయం అవుతుందన్నారు.ఎక్కడ,ఎందుకు వ్యవసాయ ఉత్పత్తులకు తగిన గిట్టుబాటు ధర రావడం లేదో అధికారులు గమనించాలన్నారు.దీనిపై ఆయా జిల్లాల్లో ఉన్న సంబంధిత జాయింట్ కలెక్టర్లు పర్యవేక్షణ చేయాలన్నారు.రేట్లు తగ్గింది అన్నట్లు వార్తలొస్తే జేసీలు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రధానంగా ఆయా పరిధి రైతుభరోసా కేంద్రాలు(ఆర్బీకేల)లోని వ్యవసాయ సహాయకులు స్పందించి వ్యవసాయ ఉత్పత్తులకు ఎందుకు గిట్టుబాటు ధర రావడం లేదనే విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.ఆయన నివేదికలు,సమాచారం ఆధారంగా ధరలను నియంత్రిస్తున్న వ్యాపారులపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కచ్చితంగా గిట్టుబాటు ధరలు చెల్లించాలన్నారు.ఎంఎస్‌పీల కన్నా తక్కువ ధరకు ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నాయనే ఆరోపణలు రాకూడదన్నారు.సీఎం యాప్( కాంప్రెహెన్సివ్ మానిటరింగ్ అగ్రికల్చర్ ప్రైస్ అండ్ ప్రొక్యూర్‌మెంటు) పనితీరు పూర్తి స్థాయిలో ప్రయోజనకరంగా ఉండాలన్నారు.కనీస మద్దతు ధర కన్నా తక్కువ ధర ఉందని అలర్ట్ వస్తే వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లల్లో 30శాతం స్థానికంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్న ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా చర్యలుచేపడుతున్నామన్నారు,



ఆసియా గేమ్స్ పతక విజేతలతో సిఎం జగన్

# సిఎం జగన్‌తో ఆసియా గేమ్స్ పతక విజేతల భేటీ

## నగదు ప్రోత్సాహకాలు ప్రకటించిన సిఎం

**విజయవాడ,అక్టోబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** క్రీడారంగంలో ప్రతిభకనపర్చడానికి ముందుకు వచ్చే ఆటగాళ్లకు ఎంతటి సహకారాన్నయినా ప్రభుత్వం అందిస్తోందని సిఎం జగన్ తెలిపారు. వారికి అవసరమైన శిక్షణ అయ్యే ఖర్చును భరిస్తోందన్నారు. క్రీడల్లో రాష్ట్ర ప్రతిష్టను విశ్వ విఖ్యాతం చేసే క్రీడాకారులకు అన్ని సదుపాయాలు, ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు.ఆసియా క్రీడల్లో వివిధ విభాగాల్లో విజేతలుగా నిలిచి పతకాలు సాధించిన క్రీడాకారులు కోనేరు హంపి,బి.అనూష, యర్రాజి జ్యోతి తదితరులు మంత్రి ఆర్కే రోజాతో కలిసి సిఎం జగన్‌ను ఆయన కార్యాలయంలో కలుసుకున్నారు. వారు సాధించిన పతకాలను సిఎం జగన్‌కు చూపించారు.జాతీయ,అంతర్జాతీయ క్రీడల్లో పతకాలు సాధించిన క్రీడాకారులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని సిఎం జగన్ వారికి చెప్పారు.ఆసియా క్రీడల్లో వారు సాధించిన విజయాలకు అభినందించారు. క్రీడా విధానాన్ని అనుసరించి టెన్నిస్ పతక విజేత మైనేని సాకేత్, రూ.20లక్షలు,విలు విద్యలో ఏకంగా మూడు పతకాలు సాధించిన వెన్నం జ్యోతి కి రూ.90లక్షలు. బాడ్మింటన్‌లో పతక విజేత కిదాంబి శ్రీకాంత్‌కు రూ.20లక్షలు,బాడ్మింటన్‌లో రెండు పతకాలు సాధించిన ఆర్.సాత్విక్ సాయిరాజ్‌కు రూ.50 లక్షలు, అథ్లెటిక్స్‌లో పతక విజేత యర్రాజి జ్యోతికి రూ.20లక్షలు,విలువిద్యలో పతకం సాధించిన బొమ్మదేవర ధీరజ్‌కు రూ.20లక్షలు, క్రికెట్ విజేత బి.అనూషకు రూ.30లక్షలు విడుదల చేస్తున్నట్లు సీఎం జగన్ తెలిపారు.క్రీడాకారులకు నగదు పురస్కారంతో పాటు గతంలో పతకాలు సాధించి నందుకు ఇచ్చే ప్రోత్సాహక బకాయిలు మొత్తం కలిపి రూ.4.29కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది.శాప్ ఎండీ ధ్యానచంద్ర,అధికారి రామకృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పూర్తయిన విద్యుదీకరణ

>> ణాది రాష్ట్రాలతో అనుసంధానించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ప్యాసింజర్, సరుకు రవాణా రైళ్లలో స్థిరమైన పెరుగుదలతో ఈ మార్గం అత్యంత రద్దీగా మారింది. ఈ కీలకమైన సెక్షన్‌లో రద్దీని తగ్గించేందుకు విజయవాడ గూడూరు మూడవ లైన్ ప్రాజెక్ట్ 2015-16 సంవత్సరంలో 288 కి.మీ.ల దూరానికి సుమారు రూ.3,246 కోట్లతో మంజూరు చేయబడింది. ఈ ప్రాజెక్ట్‌ను రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ ప్రారంభించింది. ఈ సందర్భంగా ద.మ.రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ చీరాల, బాపట్ల సెక్షన్ మధ్య ట్రిప్లింగ్ విద్యుదీకరణ పనులను పూర్తి చేసిన విజయవాడ డివిజన్‌లోని మొత్తం బృందాన్ని అభినందించారు. దేశంలోని ఉత్తర, తూర్పు, దక్షిణ ప్రాంతాల మధ్య రైళ్ల రాకపోకలకు విజయవాడ గూడూరు సెక్షన్ చాలా కీలకం కావడం వల్ల అన్ని విభాగాలలో ఏకకాలంలో పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఈ మార్గంలో రద్దీ తగ్గిస్తుందనీ, అంతేకాకుండా రైలు కార్యకలాపాల సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుందని ఈ సందర్భంగా జైన్ తెలిపారు.

# సమర్పించిన సిఎం

>> తరువాత సంప్రదాయకంగా జరిగే క్రతువుల్లో పాల్గొని తిరిగి నగరశివారుల్లోని తాడేపల్లిలోని తన ఇంటికి తరలివెళ్లారు. సిఎం జగన్ అమ్మవారిని దర్శించి వెళ్లిన తరువాత దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ భక్తులకు తన రాక అసౌకర్యం కలుగకూడదనే ఉద్దేశంతో అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన వెంటనే వెళ్లిపోయారని తెలిపారు.ఈ సందర్భంలో భక్తులకు ఇబ్బంది కలుగలేదన్నారు.గతంలో గంటల తరబడి దర్శనాలు నిలిపివేసేవారన్నారు.ఈ ఏడాది భక్తులు ఎవ్వరు ఇబ్బంది పడకుండా తనకు దర్శనం కల్పించాలని సిఎం జగన్ ఆదేశాలు ఇచ్చారన్నారు. ఈ ఏడాది మూలా నక్షత్రం సందర్భంగా మంత్రులు, ఉన్నతాధికారులు,ఇతర ప్రముఖులకు విఐపి దర్శనాలు నిలిపివేసామన్నారు

# తిరోగమనం

>> సంబంధించిన ఎంబుక్ రికార్డులు చూపాలని కోరగా డీఈఈ, ఏఈఈలు వారు నేలచూపులు చూశారు. నీటి శుద్ధతను పరీక్షించే కిట్లు ఎక్కడున్నాయని ఎప్పుడెప్పుడు టెస్టులు చేస్తున్నారని అడగ్గా ఒకరి మోహాలు ఒకరు చూసుకోవడం వారి వంతైంది. మా ప్రభుత్వంలో ఒక పద్ధతి ప్రకారం అభివృద్ధి చేసిన స్కీమ్‌ను ఈరోజు భ్రష్టు పట్టించారని తత్ఫలితంగా ప్రజలు కష్టాలు అనుభవించాల్సి వస్తోందని వాపోయారు. స్కీమ్‌లో ఎంత మంది పనిచేస్తున్నారని ఒక్కొక్కరికి ఎంత జీతం ఇస్తున్నారని ఎమ్మెల్యే ప్రశ్నించగా ఒక కార్మికుడి 24వేలకుగాను 10వేల మాత్రమే ఇస్తున్నారని చెప్పగా కాంట్రాక్టర్ వారి శ్రమ దోచుకొంటుంటే మీరేం చేస్తున్నారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులు కోర్టుకెళితే మీరే సమాధానం చెప్పాలన్నారు.

**ప్రజల డబ్బులు రూ.4.5 కోట్లు ఎక్కడున్నాయో చెప్పండి:**

ప్రజల నుండి డిపాజిట్ల రూపంలో వసూళు చేసిన డబ్బులు 4.5 కోట్ల రూపాయలు ఎక్కడున్నాయో చెప్పాలని ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అధికారులను ప్రశ్నించగా వారు సమాధానం దాటు వేశారు. స్కీమ్ నిర్వహణకు ఉపయోగపడాల్సిన డబ్బులను ఇతర స్కీమ్‌లకు మళ్లించి ఉరవకొండ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోయారు. ప్రజలకు సరఫరా చేస్తున్నది తాగునీరు కాదని విషపు నీళ్లని తప్పనిసరి పరిస్థితుల్లో వాటిని తాగుతున్నందునే ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారు.

**నీరు డిసెంబర్ వరకే సరిపోతే ఆపై నీళ్లు ఎక్కడి నుండి తెస్తారు?**

సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లో ఉన్న నీరు డిసెంబర్ వరకు మాత్రమే సరిపోతే ఆపై ప్రజలకు నీటిని ఎక్కడి నుండి సరఫరా చేస్తారో ప్రభుత్వం, అధికార యంత్రాంగం చెప్పాలని ఎమ్మెల్యే, పిఎసి ఛైర్మన్ పయ్యావుల కేశవ్ ప్రశ్నించారు. సమ్మర్ స్టోరేజీ ట్యాంకులు, ఫిల్టర్ బెడ్లు పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జన జీవనంతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని ఇక్కడి ఫిల్టర్ బెడ్లను చూస్తే స్పష్టమౌతోందన్నారు. ఫిల్టర్ బెడ్లు శుభ్రంచేసి సంవత్సరాలు గడిచిపోతుందని స్పష్టమౌతోందని ఇక్కడ ఎలాంటి రికార్డులు లేవని, నీటి టెస్టింగులు జరుగడంలేదని టెస్టింగ్ కిట్లు కూడా లేవన్నారు. మిగిలిన పక్షం రోజుల్లో పూర్తి సామర్థ్యంతో నీటిని సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లో నింపకపోతే ఇప్పుడున్న నీరు డిసెంబర్ వరకు మాత్రమే సరిపోతుందని వేల జనాభావున్న ఉరవకొండ, చుట్టుప్రక్కల గ్రామాలకు ప్రజలకు తాగునీటి కష్టాలు తప్పవన్నారు. టిడిపి హయాంలో రోజు విడిచి రోజు నీరిచ్చామని ఇప్పుడు 12 రోజులకు ఒకసారి ఎండాకాలంలో నీరివ్వగా ఇప్పటికీ సరఫరా మెరుగుపడలేదన్నారు. యంత్రాంగం నిర్లక్ష్యం, పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టారాజ్యం కొనసాగుతోందని గతంలో తాము పూర్తిగా అన్ని అంశాలపై పర్యవేక్షించేవారమని ఇప్పుడు ఎవరికీ పట్టడంలేదన్నారు. ఇప్పుడు మేల్కొనకపతే డిసెంబర్ నుండి కష్టాలు తప్పవని రాజకీయాలు పక్కనబెట్టి నీటి పంపింగ్ మెరుగు పర్చాలన్నారు.

గతంలో ఇలాంటి సమస్య వచ్చినపుడు తాము ఒక్కొక్కటి 25-30 హార్స్ పవర్‌గల 25 ట్రాక్టర్లు పెట్టి పైప్‌లైన్లువేసి 500 హెచ్‌పీతో సామర్థ్యంతో 12 రోజుల్లో ట్యాంకులను నీటితో నింపామన్నారు. యుద్ధప్రాతిపదికన స్పందించకుంటే ఉరవకొండతోపాటు విడపనకల్లు, వ జ్రకరూరు, కొనకొండ్ల ట్యాంకులు నింపలేర న్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టిడిపి నాయకులు రేగటి నాగరాజు, మోపిడి గోవిందు, నూతేటి వెంకటేష్, దేవినేని పురుషోత్తం, వి.సుంకరత్నమ్మ, పి.రాజేష్, నెట్టం రాంబాబు, ప్యారం కేశవానంద, యర్రగుంట్ల వెంకటేష్, సీతారాములు, బి.యం. శివకుమార్, కె.ఖలంధర్, యం.రామాంజినేయులు, శంకర సుదర్శన్, ఈడిగ వేణుగౌడ్, ప్యారం భరత్ తదితరులు పాల్గొన్నారు.

# 'నమో భారత్'

>> అనంతరం ప్రధాని మోడీ అందులో ప్రయాణించారు. స్కూల్ విద్యార్థులు, ర్యాపిడ్‌ఎక్స్ రైలు సిబ్బందితో ముచ్చటించారు. గంటకు 180 కి.మీ గరిష్ట వేగంతో దూసుకెళ్లేలా తీర్చిదిద్దిన ఈ రైలులో అధునాతన సదుపాయాలు ఉంటాయి. ఢిల్లీ-గాజియాబాద్-మేరఠ్ మధ్య రూ.30వేల కోట్లతో చేపట్టిన 'ప్రాంతీయ శీఘ్ర రవాణా వ్యవస్థ' (రీజనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్) కారిడార్‌లో సాహిబాబాద్-దుహై డిపో మధ్య ముందుగా 17 కి.మీ. దూరానికి ఈ రైలు రాకపోకలు సాగిస్తుంది. నమోభారత్ రైళ్లలో అన్నీ ఏసీ పెట్టెలే ఉంటాయి. ప్రతి రైలులో 2ప్లస్2 తరహాలో సీట్లు ఉంటాయి.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:20/10/23

DAY - SINGAM SERIES Dr No:209
1st Prize Rs.100000/- 229968
2nd Prize Rs.7000/- 10262
3rd Prize Rs.3500/-
27541 27737 31480 49254 76586
81943 87111 90926 91905 95764
4th Prize Rs.200/-
1587 3351 3749 5723 6230 7876 7893
8953 8983 9645
5th Prize Rs.100/-
1633 2211 2266 2615 3693 5088 5362
7156 7649 7955
6th Prize Rs.50/-
0015 1313 3063 4171 5567 7019 9434
0063 1341 3094 4244 5604 7069 9461
0186 1387 3120 4473 5743 7354 9503
0276 1401 3153 4498 5827 7503 9562
0378 1467 3218 4789 5843 7572 9675
0441 1805 3223 4798 6050 7578 9680
0584 1934 3333 4854 6139 7622 9691
0729 2127 3458 4935 6254 7902 9706
0743 2128 3945 4969 6281 8236 9892
0755 2153 3980 5086 6391 8313 9950
0757 2420 4061 5192 6473 8469
0809 2566 4099 5414 6629 8555
0999 2697 4102 5456 6654 8670
1045 2741 4115 5475 6916 9167
1242 2896 4142 5517 6998 9251

DAY - KUIL SERIES Dr No:209
1st Prize Rs.100000/- 475130
2nd Prize Rs.7000/- 73032
3rd Prize Rs.3500/-
11088 36870 43598 46728 48533
56001 59088 65355 70606 90206
4th Prize Rs.200/-
0184 2993 3157 3637 4006 4401 6909
8677 9335 9429
5th Prize Rs.100/-
0685 2625 3371 3714 4772 6123 6830
7578 9511 9582
6th Prize Rs.50/-
0048 1685 3965 5197 6765 7933 9104
0084 2176 3970 5246 7083 7981 9164
0168 2385 3998 5303 7124 8036 9205
0534 2619 4095 5607 7137 8066 9323
0547 2922 4157 5636 7170 8090 9408
0725 2953 4247 5736 7186 8246 9450
0799 2979 4268 5776 7209 8351 9495
0854 3219 4537 5803 7214 8364 9797
0888 3239 4550 5863 7264 8438 9808
0982 3305 4630 6166 7479 8528 9960
1025 3317 4728 6263 7548 8562
1134 3388 4848 6319 7574 8748
1182 3459 4850 6349 7639 8930
1376 3468 4902 6539 7841 8931
1473 3776 4963 6624 7920 8957

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:20/10/23

DAY - ROSA SERIES Dr No:209
1st Prize Rs.100000/- 741295
2nd Prize Rs.7000/- 70716
3rd Prize Rs.3500/-
08679 09388 13311 25901 32725
33253 47954 68496 78526 80417
4th Prize Rs.200/-
1729 3771 4188 4363 5103 5577 5787
7665 7916 9842
5th Prize Rs.100/-
0734 1058 1581 2634 5019 5584 6243
7576 8563 9840
6th Prize Rs.50/-
0021 1792 3966 4840 6218 7482 9409
0068 1839 4056 5038 6291 7555 9464
0163 1917 4163 5185 6541 7629 9601
0164 2435 4174 5239 6543 7766 9614
0217 2471 4331 5288 6598 7915 9716
0254 2569 4334 5424 6612 7923 9826
0349 2570 4374 5538 6617 7934 9860
0689 2602 4403 5561 6736 8272 9930
0846 2872 4504 5564 6757 8273 9938
1064 3018 4534 5703 6765 8419 9974
1219 3315 4604 5805 6823 8581
1226 3404 4610 5875 6924 8900
1371 3431 4685 5979 6951 8926
1402 3736 4814 6133 7289 9247
1447 3896 4818 6189 7318 9343

DAY - DEAR SERIES Dr No:209
1st Prize Rs.100000/- 118342
2nd Prize Rs.7000/- 72458
3rd Prize Rs.3500/-
03899 23299 32314 41831 56416
63577 72052 72077 83202 84244
4th Prize Rs.200/-
1983 3012 3469 3556 4929 6324 6595
8145 9069 9545
5th Prize Rs.100/-
0515 0907 3258 4526 5373 6363 7689
8240 9055 9197
6th Prize Rs.50/-
0034 1510 3333 4940 6120 7987 9220
0037 1712 3752 4959 6198 8077 9226
0068 1841 3965 4979 6234 8197 9245
0144 2069 3968 5069 6275 8245 9409
0158 2622 4010 5108 6737 8293 9450
0184 2636 4038 5109 6763 8670 9520
0537 2738 4040 5173 7180 8683 9524
0568 2765 4069 5382 7221 8741 9744
0598 2804 4128 5432 7226 8860 9752
0730 2905 4159 5556 7286 8957 9965
0757 3074 4243 5885 7338 8972
0876 3112 4449 5958 7654 8994
1177 3143 4574 5975 7696 9022
1289 3160 4649 5976 7729 9103
1381 3267 4739 6045 7862 9143

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:20/10/23

DAY - THANGAM SERIES Dr No:209
1st Prize Rs.100000/- 191823
2nd Prize Rs.7000/- 15877
3rd Prize Rs.3500/-
14807 36452 43725 54483 55992
57386 69938 84715 92085 95375
4th Prize Rs.200/-
0007 0071 1868 1887 2207 4393 5356
6897 8412 9940
5th Prize Rs.100/-
3133 5284 5495 5801 5811 6150 6988
7901 8228 9268
6th Prize Rs.50/-
0134 2090 3051 4553 6245 7678 9190
0419 2226 3073 4556 6268 7773 9193
0507 2266 3327 4664 6405 7830 9303
0535 2550 3343 4732 6667 7940 9319
0708 2580 3478 4754 6868 8014 9348
0733 2609 3879 4939 7071 8070 9368
0769 2690 3902 4953 7109 8206 9411
0883 2718 4007 5120 7158 8446 9422
0959 2721 4053 5160 7162 8505 9474
1251 2776 4252 5172 7217 8601 9872
1264 2928 4266 5377 7225 8713
1313 3007 4340 5421 7280 8737
1620 3008 4385 5921 7367 8792
2042 3036 4427 5936 7452 8838
2044 3050 4531 6023 7562 9186

DAY - VAIRAM SERIES Dr No:68
1st Prize Rs.50000/- 719417
2nd Prize Rs.7000/- 88664
3rd Prize Rs.3500/-
18131 27843 32019 58357 67050
74214 82983 89037 92300 94735
4th Prize Rs.200/-
0532 1561 4556 5508 5949 6385 6528
6637 7364 7629
5th Prize Rs.100/-
2647 3448 4594 5248 5524 6009 6500
8076 9041 9521
6th Prize Rs.50/-
0114 1259 3001 4367 6183 7991 9358
0125 1277 3123 4462 6218 8216 9378
0149 1292 3142 4549 6544 8262 9387
0162 1363 3204 4705 6670 8268 9408
0250 1403 3279 4729 6693 8275 9508
0398 1448 3288 4818 6805 8377 9723
0539 1463 3447 4853 6811 8451 9784
0563 1467 3550 4954 6846 8683 9830
0652 1478 3653 5029 6887 8685 9832
0690 1489 3923 5115 6895 8699 9875
0737 1712 4038 5253 7178 9068
0866 2319 4091 5436 7275 9126
1158 2422 4124 5594 7304 9183
1189 2623 4126 6026 7493 9225
1202 2980 4170 6164 7842 9244

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:20/10/23

DAY - NALLANERAM SERIES Dr No:209
1st Prize Rs.50000/- 712323
2nd Prize Rs.7000/- 85561
3rd Prize Rs.3500/-
04409 07220 13378 18133 19222
49490 54616 65332 87496 97957
4th Prize Rs.200/-
0425 0560 1582 1977 4083 4334 4590
7411 7874 9482
5th Prize Rs.100/-
1261 2199 4494 5662 6333 7131 7669
8165 8293 9760
6th Prize Rs.50/-
0064 1667 2976 4631 5996 7688 9055
0076 1749 3005 4884 6021 7738 9102
0144 1773 3073 4942 6451 7916 9117
0386 1819 3117 5014 6483 8213 9119
0419 1928 3195 5037 6491 8215 9156
0692 2008 3281 5074 6598 8218 9319
0753 2032 3456 5084 6797 8245 9511
0822 2234 3572 5098 6802 8297 9572
0877 2259 3660 5111 6905 8328 9732
0996 2326 3730 5464 6913 8464 9820
1108 2569 3852 5587 7075 8718
1171 2607 3855 5657 7413 8801
1262 2739 4142 5795 7487 8822
1264 2865 4351 5891 7638 8904
1365 2922 4423 5982 7658 9004

DAY - MANI SERIES Dr No:68
1st Prize Rs.50000/- 281315
2nd Prize Rs.7000/- 28232
3rd Prize Rs.3500/-
00757 00909 14744 21151 22815
45915 58881 60343 75641 78406
4th Prize Rs.200/-
3238 4068 5688 6352 6521 7098 8068
8499 9390 9986
5th Prize Rs.100/-
2565 2693 2710 3007 3163 4911 6143
8036 9045 9852
6th Prize Rs.50/-
0199 1466 3753 4928 6633 8556 9056
0229 1536 3859 4955 6689 8586 9062
0290 1549 3908 5060 6919 8604 9073
0294 1570 3991 5560 6945 8688 9146
0666 1614 4133 5565 7086 8726 9273
0789 1879 4180 5622 7376 8739 9300
0871 2062 4416 5869 7434 8784 9359
0991 2598 4425 5885 7499 8794 9453
1154 2677 4578 5906 7649 8816 9490
1185 2747 4638 6145 7713 8838 9832
1244 2887 4670 6154 7870 8859
1245 2970 4677 6158 7874 8888
1349 3279 4772 6220 7943 8894
1402 3476 4895 6312 8479 8920
1455 3559 4920 6401 8537 8989

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:20/10/23

DAY - KUMARAN SERIES Dr No:209
1st Prize Rs.50000/- 423924
2nd Prize Rs.7000/- 72326
3rd Prize Rs.3500/-
02371 17584 58064 68449 77077
83077 83728 85238 88893 99004
4th Prize Rs.200/-
2333 2626 4279 4628 4858 5740 8120
8285 8476 9723
5th Prize Rs.100/-
1576 1778 4080 4836 6829 7052 7749
8955 9423 9676
6th Prize Rs.50/-
0021 1540 3033 5038 6961 7952 9167
0022 1633 3067 5046 6962 7989 9305
0159 1704 3145 5094 7282 8061 9381
0234 1740 3203 5477 7319 8355 9514
0285 2050 3353 5854 7398 8420 9530
0313 2134 3363 5954 7433 8687 9688
0522 2236 3453 6155 7527 8709 9689
0674 2403 3555 6400 7541 8725 9810
0956 2425 3983 6540 7557 8839 9885
0968 2443 4166 6607 7610 8845 9991
1071 2600 4407 6656 7735 8983
1168 2648 4419 6679 7747 9074
1432 2761 4501 6761 7771 9078
1451 2830 4701 6772 7817 9153
1529 2919 4834 6807 7878 9162

DAY - VISHNU SERIES Dr No:209
1st Prize Rs.50000/- 734194
2nd Prize Rs.7000/- 46507
3rd Prize Rs.3500/-
06955 49774 71030 73246 77740
79378 85867 89836 96709 96717
4th Prize Rs.200/-
1238 2031 2921 3962 4574 5520 7307
7573 9559 9751
5th Prize Rs.100/-
1817 2127 2172 2838 4187 4276 4990
6443 7365 8576
6th Prize Rs.50/-
0011 1844 3097 4667 6594 7610 9096
0013 1937 3234 4870 6636 7676 9107
0254 2318 3370 4877 6705 7689 9119
0499 2344 3380 4952 6845 7767 9234
0583 2457 3488 4991 6866 7799 9503
0731 2514 3763 5020 6898 7849 9568
0800 2718 3833 5346 7041 7971 9584
0863 2720 3939 5362 7131 8118 9667
1052 2776 3983 5564 7137 8119 9912
1305 2853 4086 5707 7353 8141 9990
1486 2917 4148 6145 7383 8208
1572 2973 4168 6267 7464 8289
1595 3001 4198 6296 7483 8600
1615 3075 4398 6378 7516 8896
1658 3096 4614 6592 7606 8924

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:20/10/23

SWARNALAXMI SERIES Dr No:209
1st Prize Rs.50000/- 546330
2nd Prize Rs.7000/- 79278
3rd Prize Rs.3500/-
13712 24342 35657 35782 46804
57906 68635 79600 81487 92236
4th Prize Rs.200/-
0923 1607 2015 2386 5381 5726 7210
8171 9514 9576
5th Prize Rs.100/-
0176 0209 1843 1859 2427 2573 3433
3533 5935 7955
6th Prize Rs.50/-
0088 1637 3132 4586 6836 8897 9428
0181 1644 3156 4779 7434 8951 9463
0208 1692 3517 4875 7463 8956 9494
0231 1921 3569 5045 7578 8988 9587
0310 2098 3604 5101 7585 8999 9595
0363 2149 3605 5441 7680 9001 9597
0502 2400 3637 5525 7689 9053 9615
0547 2444 3836 5549 7874 9087 9689
0562 2454 3930 5640 7896 9100 9855
0610 2540 4000 5689 7903 9134 9945
0671 2595 4029 5738 8238 9146
0683 2825 4068 5774 8306 9233
0853 2938 4237 6387 8323 9239
1083 2947 4377 6400 8769 9372
1390 3119 4585 6630 8812 9393

DAY - LION SERIES Dr No:68
1st Prize Rs.50000/- 745971
2nd Prize Rs.7000/- 67571
3rd Prize Rs.3500/-
12354 23101 34570 45234 56696
67227 78273 89343 89715 91767
4th Prize Rs.200/-
0153 1889 2452 3037 3263 4370 4782
6881 8500 8979
5th Prize Rs.100/-
0884 1145 1892 2687 3261 3427 5470
8156 8370 9476
6th Prize Rs.50/-
0138 1481 2537 3749 5722 7728 9346
0260 1508 2580 3825 6022 7746 9368
0273 1574 2662 3999 6417 7799 9374
0285 1732 2737 4060 6538 7887 9378
0316 1752 2756 4074 6773 7928 9598
0570 1783 2803 4232 6837 8062 9631
0755 1819 3022 4422 6871 8093 9759
0782 1879 3320 4671 6963 8441 9795
0831 1945 3330 4766 7003 8480 9898
0886 1991 3376 4836 7050 8571 9983
1045 2144 3539 4997 7141 8773
1133 2189 3682 5284 7408 8919
1204 2389 3702 5290 7442 9095
1265 2416 3730 5574 7504 9147
1277 2536 3735 5686 7646 9297

# తొలి టెస్టింగ్ ప్రయోగం నేడే

>> రాకెట్ క్రూ మాడ్యూల్ అనే పరికరాన్ని అంతరిక్షంలోకి మోసుకెళ్లనుంది. ఈ క్రూ మాడ్యూల్‌లో ఎటువంటి ఉపగ్రహాలు ఉండవు. భవిష్యత్‌లో వ్యోమగాములు కూర్చునేందుకు ఉండే ఏర్పాట్లు అమర్చి ఉన్నారు. దీన్ని రాకెట్ అంతరిక్షంలోని 16.9 కిలోమీటర్ల దూరంలో విడిచిపెట్టాల్సి ఉంది. అక్కడి నుంచి ఈ క్రూ మాడ్యూల్‌కు అమర్చిన శక్తివంతమైన కవర్లు, అడాప్టర్లు వంటివి పనిచేసి పారాచూట్ల సహాయంతో క్షేమంగా దిగే సౌకర్యాలు అమర్చారు. శ్రీహరికోటకు కనీసం 10 కిలోమీటర్ల దూరంలో ఈ క్రూ మాడ్యూల్ పారాచూట్ల సహాయంతో భద్రంగా దిగితే దాన్ని నావిగేషన్ సిస్టం ద్వారా గుర్తించి ఓడలపై వెళ్లి తిరిగి భూమార్గాన్ని పట్టిస్తారు. వ్యోమగాములు తప్పించుకునేందుకు ఈ ఎస్కేప్ సిస్టం వంటి పరిశోధనలు మరో రెండు జరగాల్సి ఉంది. వీటితో పాటు కనీసం 20 పరీక్షలను మానవసహిత అంతరిక్ష యాత్రకు ముందు చేపడతారు. ఇవన్నీ పూర్తయిన తర్వాత ముగ్గురు వ్యోమగాములతో కూడిన మన బాహుబలి రాకెట్ ఎల్‌విఎం మార్క్3 ద్వారా అసలు సిసలు అంతరిక్ష యాత్ర చేపడతారు. బహుశా 2025కు సాధ్యమవుతుందని శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు. అంతరిక్షంలో కనీసం 400 కిలోమీటర్ల దూరం మనుషులు అంతరిక్షయానం చేసే గగన్‌యాన్ అది. మూడురోజుల పాటు వ్యోమగాములు అంతరిక్షంలో ఉండి తిరిగి క్షేమంగా రావాల్సి ఉంది. ఇటువంటి ప్రయోగాలు ఇతర దేశాలు, స్పేస్ ఎక్స్ వంటి ప్రైవేటు సంస్థలు ఇప్పటికే నిర్వహించి ఉన్నాయి. అయితే మనం మొట్టమొదటి గగన్‌యాన్‌కు ఎంతో జాగ్రత్తలు తీసుకొని పరిశోధనలు, పరీక్షలు పలుమార్లు జరిపి సిద్ధమవుతున్నారు.

**అంతరిక్షంలో స్పేస్ స్టేషన్**

అమెరికా, రష్యా, చైనాల తర్వాత అంతరిక్షంలో స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేసే దిశగా భారత్ మరో అడుగు ముందుకు వేస్తోంది. గగన్‌యాన్ ప్రాజెక్టు తర్వాత స్పేస్ స్టేషన్ ఏర్పాటు పూర్తి చేసి అనంతరం మానవుడిని నేరుగా జాబిల్లిపైకి పంపే ఘనతను సాధించాలని ఇస్రో శాస్త్రవేత్తలు ప్రయత్నిస్తున్నారు. ఇందుకు సంబంధించి ఇటీవల ఉన్నత స్థాయిలో సమావేశం నిర్వహించారు. చంద్రయాన్-3, ఆదిత్య ఎల్1 విజయం తర్వాత అలుపెరగకుండా శాస్త్రవేత్తలు ప్రతిష్టాత్మక ప్రయోగాలు ఒకవైపు చేపడుతూనే మరోవైపు అంతరిక్షంలో మానవ సహిత యాత్రలకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నారు. వీటన్నింటికీ తొలి అడుగుగా శనివారం చేపట్టే గగన్‌యాన్ టివి-డి1 ప్రయోగ విజయం మనకు అవసరమై ఉంది. ఇందుకు సంబంధించి శ్రీహరికోటలో ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. గురువారం సాయంత్రం ఆయన నేరుగా మిషన్ రెడీనెస్ రివ్యూ సమావేశంలో పాల్గొన్నట్లు తెలిసింది. శుక్రవారం సాయంత్రం రాత్రి 7.30 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించారు. పన్నెండున్నర గంటల కౌంట్‌డౌన్ తర్వాత శనివారం ఉదయం 8 గంటలకు శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి గగన్‌యాన్ టెస్టింగ్ రాకెట్ అంతరిక్షంలోకి దూసుకెళ్లనుంది. పూర్తిగా ద్రవ ఇంధనంతో రూపొందించిన ఒకే ఒక్క దశ కలిగిన ఈ రాకెట్ చిన్నదే అయినప్పటికీ భవిష్యత్‌లో పెద్ద ప్రయోజనాల కోసం ప్రయోగిస్తున్న కారణంగా శాస్త్రవేత్తలు పూర్తి దృష్టి కేంద్రీకరించారు. ఈ ప్రయోగం కేవలం 9 నిమిషాలలోపే పూర్తయ్యేలా శాస్త్రవేత్తలు ప్రణాళికలు సిద్ధం చేశారు. అందులో అంతరిక్షయానం చేయడంతో పాటు పారాచూట్ల సాయంతో క్రూమాడ్యూల్ పరికరం సముద్రంలోకి చేరే సమయం కూడా ఉంది. ఇంత తక్కువ వ్యవధిలో ప్రయోగం జరపడం ఒక విశేషం కాగా, సాధారణ రాకెట్లలాగా దూరప్రాంతాల వారికి ఇది కనిపించే అవకాశం తక్కువ. ఈ కారణంగా ఎక్కువమంది ప్రసార మాధ్యమాల ద్వారా వీక్షించే అవకాశం ఇస్రో కల్పిస్తోంది.

## వారం - వర్జ్యం

తేది : 21-10-2023, శనివారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్ల పక్షం
సప్తమి రా.9.53, పూర్వాషాఢ రా.7.54,
వ.శే.ఉ.7.31, వ.రా.3.30-5.02,
దు.ఉ.6.02-6.46
శుభసమయం ఉ.7.50-8.20, చిత్త కార్తె
రాహుకాలం ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** ఆకస్మిక ధనలాభం పొందుతారు. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**వృషభం:** ఆరోగ్యం, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు. టెండర్లలో పాల్గొంటారు.

**మిథునం:** కొత్త పనులకు శ్రీకారం చుట్టి సకాలంలో పూర్తి చేస్తారు. రెన్యువల్స్ లాభిస్తాయి.

**కర్కాటకం:** గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు. కాంట్రాక్టులు లభిస్తాయి.

**సింహం:** సూర్యనమస్కారాలు చేయండి. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**కన్య:** అనుకోని అతిథులను కలిసి కీలక సమాచారం అందుకొంటారు.

**తుల:** ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు ఎదురైన సన్నిహితుల సాయంతో పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** ఆర్థిక లావాదేవీలు నిరుత్సాహపరుస్తాయి. శ్రమకు తగిన ఫలితం కష్టమే.

**ధనుస్సు:** పనులు నెమ్మదిగా సాగుతాయి. భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**మకరం:** నూతన మిత్రులు పరిచయమై కొత్త వ్యాపారాలు ప్రారంభిస్తారు.

**కుంభం:** పాత బాకీలు వసూలవుతాయి. జీవిత భాగస్వామి నుండి ఆస్తి లాభం.

**మీనం:** ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు. సోదరుల నుండి ధన, వస్తులాభం పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



# భువనేశ్వరికి సంఘీభావం తెలిపిన పలువురు నేతలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,అక్టోబర్ 20, ప్రభాతవార్త :** నారా భువనేశ్వరికి పలువురు టిడిపి నేతలు, వివిధ వర్గాల ప్రజలు సంఘీభావం తెలిపారు. శ్రీకాకుళం, నెల్లిమర్ల, విజయనగరం, గోపాలపురం, చిత్తూరు,నగరితో పాటు ఇతర ప్రాంతాల నుండి వచ్చి భువనేశ్వరికి తమ మద్దతు తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్టుతో ప్రభుత్వాన్ని ప్రజలు తప్పుబడుతున్నారని, అరెస్టు చేసి ఆరు వారాలవుతున్నా ఆధారాలు చూపించడం లేదన్న చర్చ ప్రజల్లో ఉందన్న విషయాన్ని భువనేశ్వరి దృష్టికి తీసుకొచ్చారు. భువనేశ్వరిని కలిసిన వారిలో మాజీ ఎమ్మెల్యే ఎస్‌సివి నాయుడు, పంచాయతీరాజ్ చాంబర్ అధ్యక్షులు వైవీబీ రాజేంద్రప్రసాద్, వివిధ జిల్లాల నుండి సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం రాజమండ్రిలోని ఉమా మార్కండేయ స్వామి, దేవీచౌక్‌లోని బాల త్రిపుర సుందరి దేవిని భువనేశ్వరి దర్శించుకున్నారు. దర్శనం అనంతరం ప్రత్యేక పూజల్లో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నిమ్మకాయల చిన్న రాజప్ప, రాష్ట్ర కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్‌పాల్గొన్నారు.

# సామాజిక చైతన్యాన్ని కలిగించేందుకే సైకిల్ ర్యాలీ
## - ఆర్‌పిఎఫ్ డిఎస్‌సి టి.మురళీకృష్ణ

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 20 ప్రభాతవార్త** ఈ నెల 21న జరగనున్న పోలీసు సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకోవడంతోపాటు, సమాజంలో నెలకొన్న అపరిశుభ్రత, బాలలపై చిత్రహింసలు వంటి రుగ్మతలను, రూపు మార్చేందుకు ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా రైల్వే రక్షక దళం సైకిల్ ర్యాలీని నిర్వహించడం జరిగిందని రైల్వే ఆర్‌పిఎఫ్ డిఎస్‌సి టి.మురళీకృష్ణ వెల్లడించారు. పది మంది సభ్యులు గల తమ సైకిల్ ర్యాలీ బృందానికి, ఈ నెల 17న సికింద్రాబాద్‌లోని దక్షిణ మధ్య రైల్వే జోనల్ ఆర్‌పిఎఫ్ శిక్షణ కేంద్రంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఐజి/ప్రిన్సిపాల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్ ఆరోమా సింగ్ ఠాకూర్ సైకిల్ ర్యాలీని జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించగా, ర్యాలీ మాత్రం ఈ నెల 18 బుధవారం నుంచి శుక్రవారం ఉదయం వరకు నిరవదికంగా కొనసాగింది. ఈ సందర్భంగా స్థానిక రైల్వే స్టేషన్‌ప్రాంగణం, స్మారక జాతీయ పతాకం వద్ద ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమంలో అదనపు డిఆర్ఎం సుధాకర్, రైల్వే ఎస్పీ చౌడేశ్వరి, సీనియర్ డిఎస్‌టిటిఇ వై.పి.సింగ్, ఎఎస్‌సిబిపి మిశ్రా, డిఎస్‌ఆర్‌పి షేక్ అబ్దుల్ అజీజ్, ఎస్ఎంఆర్ జార్జ్ డానియల్, జిఆర్‌పిఆర్‌పి నాగేష్‌బాబు, ఆర్‌పిఎఫ్, జిఆర్‌పి పోలీసులు, సైకిల్ ర్యాలీలో పాల్గొన్న వారివారి కుటుంబ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ర్యాలీకి నాయకత్వం వహించిన డిఎస్‌సి మురళీ కృష్ణ మాట్లాడుతూ.. తొలిరోజు అయిన ఈ నెల 18న 176 కిలోమీటర్లు, రెండవ రోజు 19న, 110 కిలోమీటర్లు, మూడవ రోజు అయిన 20న శుక్రవారం 74 కిలోమీటర్లు వెరసి మొత్తం 360 కిలోమీటర్ల మేర సైకిల్ ర్యాలీని తమ బృందం విజయవంతంగా పూర్తి చేయడం ఆనందదాయకమన్నారు. సైకిల్ ర్యాలీ స్ఫూర్తి దాయకమని పేర్కొంటూ, రానున్న రోజుల్లో జరిగే ర్యాలీలో తాము సైతం పాల్గొంటామని రైల్వే ఎస్పీ చౌడేశ్వరి, సీనియర్ డిఎస్‌టిఇ సింగ్‌లు తెలిపారు. టి.మురళీకృష్ణ (డిఎస్‌సి) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సైకిల్ ర్యాలీలో, వెంకటేశ్వరరావు (డీజిల్ షెడ్ డిఎంఎం), పట్టణ ప్రముఖ ఆర్థోసర్జన్ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, ఐపిఎఫ్‌లు బెనయ్య, రమేష్ గౌడ్, ఎస్ఐపిఎఫ్‌సాయికిరణ్, ఎఎస్ఐపిఎఫ్‌లు డీజిపి కుమార్, అబ్రహం, డిఎస్‌సి కార్యాలయం ఆఫీస్ సూపరింటెండెంట్ ముజరఫర్, ఫిజికల్ డైరెక్టర్ గోపిలను రైల్వే ఎస్పీ చౌడేశ్వరి, అదనపు డిఆర్ఎం సుధాకర్‌లు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎ స్ఐపిఎఫ్‌లు ఆనందప్ప, జయప్రకాష్‌రెడ్డి, లక్ష్మి తిరుమల,రహీం, యోగా మాస్టర్ మునిస్వామి, అధిక సంఖ్యలో పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

# నవరాత్రి బ్రహ్మోత్సవాలు



# అలరించిన సాంస్కృతిక వైభవం

**తిరుమల,అక్టోబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల్లో అంగరంగవైభవంగా జరుగుతున్న శ్రీనివాసుడి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఆరవరోజు ఉదయం వివిధ రాష్ట్రాల కళాకారులు చేపట్టిన సాంస్కృతిక వైభవం భక్తులను కళ్ళకు కట్టిపడేసింది. టిటిడి హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో 12కళాబృందాల్లో 305మంది కళాకారులు పాల్గొని సంగీత, నృత్య ప్రదర్శనలతో భక్తులను పరవశింపజేశారు. మహారాష్ట్ర థానే ప్రాంతానికి చెందిన సెల్వరాజ్ బృందం ప్రదర్శించిన గోందల్ నాట్యవిన్యాసం భక్తులను సంభ్రమాశ్చర్యంలో ముంచెత్తింది. 20 సంవత్సరాల లోపు యువతీయువకులు మెరుపు వేగంతో అనేక గతులలో నృత్యాన్ని ప్రదర్శించి ఔరా అనిపించారు. ఎస్వీసంగీత నృత్యకళాశాల విద్యార్థులు ప్రదర్శించిన శ్రీరామపట్టాభిషేకం కనువిందు చేసింది. తణుకుకు చెందిన ఎన్.రాధిక ఆధ్వర్యలో నృత్యప్రదర్శన, తూర్పుగోదావరి జిల్లా నిడదవోలుకు చెందిన ఎన్.సరస్వతి బృందం డ్రమ్ముల నృత్యం, కర్నాటకకు చెందిన జ్యోతి ఎన్.హెగ్డే దాససంకీర్తన నృత్యం అలరించాయి. విశాఖపట్నంకు చెందిన డివిఎల్ శిరీష బృందం కోలాటం,రాజమండ్రికి చెందిన డి.గాయత్రి బృందం ప్రదర్శించిన గోపీకాకృష్ణుల నృత్యప్రదర్శన, విశాఖకు చెందిన బి.సాయిరోజాకుమారి కోలాటం, విజయవాడకు చెందిన వై,వనజ బృందం కోలాటం, తిరుమల బాలాజీనగర్‌కు చెందిన కె.శ్రీనివాసులు బృందం కోలాటం ఆకట్టుకున్నాయి.

# రాష్ట్రంలో వైఎస్సార్సీ ముఠా దోపిడీ రూ.3.20 లక్షల కోట్లు

## ప్రభుత్వానికి పావలా వస్తే .. తాడేపల్లి ప్యాలెస్‌కు ముప్పావలా ఆదాయం - ప్రభుత్వ సొమ్ము జీతంగా తీసుకునే సిఐడి అధికారులు చంద్రబాబుపై ఎలా విమర్శలు చేస్తారు - టిడిపి ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆరోపణ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,అక్టోబర్ 20, ప్రభాతవార్త :** నాలుగున్నరేళ్లలో వైసిపీ రూ.3.20 లక్షల కోట్లు రూపాయలు దోచుకుందని ఆ సొమ్మంతా తాడేపల్లి ప్యాలెస్‌కు చేరిందని టిడిపి ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆరోపించారు. జగన్ అవినీతిపై టిడిపి వచ్చాక విచారణ చేయిస్తామని, తప్పుడు కేసులు కాకుండా వాస్తవాలు వెలికి తీస్తామని స్పష్టం చేశారు. రాజమహేంద్రవరంలోని విద్యానగర్‌లో లోకేష్ క్యాంప్ కార్యాలయం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్ ప్రభుత్వానిది సంక్షేమం కాదు.. సంక్షోభం .కేంద్రం నుండి వివిధ ప్రాజెక్టులకు వచ్చిన లక్షా పదివేల కోట్లను పక్కదారి పట్టించారు. గ్రామ పంచాయతీలకు చెందిన రూ. 8,600 కోట్లు, నరేగాలో రూ.32వేల కోట్లు ఏమయ్యాయో తెలియడం లేదన్నారు. రూ.42వేల కోట్లతో రెండు విడతల్లో పూర్తవ్వాల్సిన జల్ జీవన్ మిషన్ ఆగిపోయిందని ఆరోగ్య సురక్ష కేంద్ర పథకం దాన్ని జగనన్న సురక్ష అంటూ రబ్బర్లు కట్ చేయిస్తున్నారని, లిక్కర్‌లో యేడాదికి రూ.6వేల కోట్లు దోచుకున్నారన్నారు. రూ.3వేలు చొప్పున పెన్షన్ ఇస్తానని వాగ్దానం చేసి ఆఖరి విడత కూడా పెంచలేదని, 60 లక్షల మంది పెన్షన్ లబ్ధిదారులు రూ.22వేల కోట్లు నష్టపోయారని, ఇసుకకు రసీదు ఇవ్వకుండా దొంగ వే బిల్లులు ఇస్తున్నారని, ఇసుకలో రూ.25వేలు కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. రూ.54వేల కోట్లు



విద్యుత్ భారాన్ని ప్రజలపై మోపడమే కాకుండా.. విద్యుత్ కొనాలన్న నెపంతో రూ.25వేల కోట్లు దోచుకున్నారని, బొగ్గు, విద్యుత్ కొనుగోలుకు అధికంగా డబ్బులు చెల్లిస్తున్నారని ప్రభుత్వానికి పావలా ఆదాయం వస్తే.. తాడేపల్లి ప్యాలెస్‌కు ముప్పావలా వెళ్తోందన్నారు. విశాఖ కేంద్రంగా భూకబ్జాలు విచ్చల విడిగా జరుగుతున్నాయని, భూ రికార్డులు తారుమారు చేస్తున్నారని వైసిపి ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డే స్వయంగా చెప్పారని, పది లక్షలు విలువ చేసే భూమిని రూ.50లక్షలు పెట్టి కొని ఇళ్ల పట్టాలంటూ దోచుకున్నారని ప్రజల్ని తప్పుదారి పట్టించడం కోసమే చంద్రబాబును జైల్లో పెట్టించారన్నారు. ఏ కాంట్రాక్టర్‌ను, కదిలించినా పనులు చేయడం లేదని .. పులివెందుల బ్యాచ్‌కు మాత్రమే పనుల బిల్లులు చెల్లిస్తున్నారని విద్యుత్ లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని నీటిపారుదల రంగం కుదేలై పంటలు ఎండిపోతున్నాయని, రైతులకు 9గంటలు విద్యుత్ ఇవ్వాలని నష్టపోయిన రైతులకు పరిహారం



# వేదాల్లో అనంతమైన విజ్ఞానం
## ఆచార్య దేవనాథన్

**తిరుమల,అక్టోబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** మనపూర్వీకులు అందించిన వేదాల్లో అనంతమైన విజ్ఞానం దాగి వుందని బెంగుళూరులోని సంస్కృత విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కెవి దేవనాథన్ తెలిపారు. వేలసంవత్సరాల క్రితమే సూర్యమండలం, భూమ్యాకర్షణ,గణితం, ఖగోళశాస్త్ర సంబంధిత విషయాలు వేదాల్లో తెలియజేశారని తెలిపారు. ఆదునిక వైద్యశాస్త్రానికి అందని ఎన్నో చికిత్సలను వేదాల్లో పొందు పరిచారని చెప్పారు. వర్షాలు, గ్రహణాల రాక, పశుపక్ష్యాదులకున్న శక్తులను వీటిలో తెలిపారని వివరించారు. శుక్రవారం ఉదయం తిరుమల నాదనీరాజన వేదికపై శ్రీనివాస వేదవిద్వత్ సదస్సులో భాగంగా ఆయన మాట్లాడుతూ అమృతత్వాన్ని, ఆనందాన్ని, ధైర్యాన్ని అందించే ఎన్నో విషయాలు వేదాల్లో ఉన్నాయని వివరించారు. ముందుగా చతుర్వేద పండితులు వేదపారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఉన్నద వేద అధ్యాయనసంస్థ ప్రాజెక్టు అధికారి డాక్టర్ ఆకెళ్ళవిభీషణశర్మ పాల్గొన్నారు.

# సమష్టిగా పని చేద్దాం: జగనన్నను మళ్లీ సిఎం చేద్దాం :ఎమ్మెల్యే మధుసూధన్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 20 ప్రభాతవార్త** వైకాపా నాయకులు, శ్రేణులు,కార్యకర్తలు సమిష్టిగా పని చేసి మళ్ళీ జగనన్నను సిఎం చేసుకుందామని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పిలుపు నిచ్చారు. శుక్రవారం రాత్రి పార్టీ



మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలి సమీక్షలో ఎమ్మెల్యే మధుసూధన్‌రెడ్డి

కార్యాలయంలో ఏర్పాటు చేసిన మళ్ళీ జగనన్నే సిఎం ఎందుకు కావాలనే పిలుపు మేరకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఎంఎల్‌సి డాక్టర్‌సిపాయి సుబ్రమణ్యం హాజరయ్యారు.ఈ సభలో మధుసూధనరెడ్డి మాట్లాడుతూ 175 నియోజకవర్గాల్లో రాబోవు ఎన్నికల్లో వైకాపా విజయదుంధుభిమోగించనున్నట్లు తెలిపారు.మరో సారి జగనన్న ముఖ్యమంత్రి కావటం తథ్యమన్నారు. ఇంటింటా అభివృద్ధి కార్యక్రమాలు ప్రచారం జరగాలి: గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని రీతిలో వైకాపా సారధ్యంలో అభివృద్ధి పరుగులు తీస్తుంది. పరిశ్రమలను తీసుకురావటంలో ప్రజాసంక్షేమ పథకాలు అమలు చేయటంలో తిరుగులేకుండా నిర్వహిస్తున్నారు. అంతేకాక జగనన్న పథకాల ద్వారా ప్రతి ఒక్కరికి ఖాతాల్లో సరాసరి జమచేస్తున్న ఘనత జగనన్నదే అన్నారు. మరి మనం చేస్తున్న మంచి ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మనం మంచి చేయటమే కాదు. చేసిన మంచిని ప్రచారం చేసుకోవాల్సి ఉందన్నారు.విస్తృతంగా ప్రచారం చేయటంలో గ్రామ మండల,నియోజకవర్గ స్థాయిలో కార్యకర్తలు, నాయకులు భాగస్వాములు కావాలని ఎంఎల్ఏ మధుసూధనరెడ్డి పిలుపు నిచ్చారు. ప్రభుత్వం ప్రకటించిన ఇంటింటికి పథకాలు, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాలు తాము అలుపు లేకుండా నిర్వహించామన్నారు. జగనన్న కుల మతాలు,పార్టీలు చూడకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందిస్తున్నారన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు.గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు పచ్చ చొక్కాల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడేదన్నారు.కానీ మన ప్రభుత్వం పథకాలు ప్రతి ఇంటికి చేరుతుందన్నారు. ప్రజలకు వారి మీద నమ్మకం కొల్పోయి గద్దె దించారన్నారు.2014-19లో చంద్రబాబునాయుడు ఇచ్చిన 600 హామీలు నెరవేర్చలేదన్నారు.కానీ జగనన్న ఇచ్చిన హామీలు నూరు శాతం అమలు చేసారన్నారు.జగనన్న నవరత్నాల హామీలను ప్రజలకు వివరించాలని పిలుపు నిచ్చారు.షెడ్యూల్ ప్రకారం గ్రామ సచివాలయ స్థాయిలో వైయస్ఆర్‌సిపి జెండా ఎగురవేసి పల్లె నిద్ర చేపట్టాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమాల్లో వైకాపా నాయకులు, ప్రజా ప్రతినిధులు,గృహసారధులు, మండల కన్వీనర్లు అనుబంధ విభాగాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# శేషాద్రివాసునికి రేపు స్వర్ణరథోత్సవం

**తిరుమల,అక్టోబర్ 20 ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లో సప్తగిరుల్లో కొలువైన శ్రీనివాసుడి నవరాత్రిబ్రహ్మోత్సవాల్లో మరో ముఖ్యమైన ఘట్టం స్వర్ణరథోత్సవం. ఎంతో పవిత్రమైన, ప్రాధాన్యత ఉన్న తొమ్మిదిరోజుల బ్రహ్మోత్సవాలలో ఎనిమిదవరోజు ఉదయం బంగారుదేవుడి బంగారురథోత్సవం జరుగుతుంది. సాక్షాత్తు శ్రీనివాసుడే స్వయంగా తిరుమలలో జరిగే కార్యక్రమాలను గమనిస్తారని పురాణాల్లో పేర్కొనబడింది. ఉభయదేవేరులతో మలయప్పస్వామి బంగారు రథంపై అధిష్టింపజేస్తారు. ఆలయ మాఢవీధులలో భక్తులే గుర్రాలుగా ఈ స్వర్ణరథాన్ని లాగి భక్తిపారవశ్యులవుతారు. శ్రీవారికి ఆలయం వద్ద నుండిఆలయతిరుమాఢవీధుల్లో భక్తులు అడుగడుగునా నీరాజనాలు సమర్పిస్తారు. నాలుగు బంగారుగుర్రాలు పూన్చిన బంగారురథంపై ఏడుకొండలదేవుడు విహరించనున్నాడు.

# విద్యుదాఘాతంతో తల్లీకుమార్తె మృతి

**శ్రీకాకుళం, అక్టోబర్ 20 ప్రభాతవార్త** విద్యుదాఘాతంతో తల్లీకుమార్తె మృతి చెందిన ఘటన శ్రీకాకుళం రూరల్ ఆదిత్యనగర్ కాలనీలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాలు మేరకు స్థానిక ఆదిత్య కాలనీ 5వ లైన్‌లో కేశవశెట్టి పార్వతి (45) తన కుమార్తె దీప్తి (18)తో కలిసి నివాసం ఉంటుంది. పార్వతి ఖాజీపేట సచివాలయం పరిధిలో ఔట్‌సోర్సింగ్‌లో పారిశుధ్య కార్మికురాలిగా పని చేస్తుంది. దీప్తి నగరంలోని ఓ నర్సింగ్ కళాశాలలో చదువుతుంది. అయితే గురువారం రాత్రి 9.45 గంటల సమయంలో దుర్గాదేవి దర్శనానికి వెళ్లిన వీరిద్దరూ ఇంటికి వచ్చారు. అదే సమయంలో ఇంటి పెరటిలో ఐరెన్ తీగలపై ఆరేసిన బట్టలు తీయడానికి వెళ్లిన పార్వతి విద్యుత్ షాక్‌కు గురై కొట్టుకుంటుంది. ఇది చూసిన దీప్తి వెళ్లి తల్లిని పట్టుకోగానే తాను కూడా విద్యుత్ షాక్‌కు గురైంది. వారి కేకలు విన్న స్థానికులు అక్కడికి చేరుకుని ఐరెన్ తీగలు తప్పించి 108 వాహనానికి సమాచారం అందించారు. వాళ్లు వచ్చి చూసేసరికి వారిద్దరూ మృతి చెందారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను రిమ్స్ మార్చురీలో ఉంచి ఔట్‌పోస్టు పోలీసులకు సమాచారం అందించారు. అయితే లైన్‌మెన్‌లు కమలహాసన్, లక్ష్మీనారాయణ మృతురాలి ఇంటికి వెళ్లి పరిశీలించగా ఇల్లంతా కరెంట్ వ్యాపించినట్లు గుర్తించారు.

# అలంపూర్ జోగుళాంబ అమ్మవారికి పట్టువస్త్రాలు
## సమర్పించిన కర్నూలు కలెక్టర్ డా.సృజన

**కర్నూలు, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** అలంపూర్ శ్రీ జోగుళాంబ అమ్మవారికి కర్నూలు జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పట్టువస్త్రాలు సమర్పించారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మూలా నక్షత్రంలో అలంపూర్ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి కళ్యాణోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరఫున కర్నూలు జిల్లా కలెక్టర్ పట్టు వస్త్రాలను సమర్పించారు.. ప్రతి ఏటా పట్టు వస్త్రాలు సమర్పించే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ కలెక్టర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా కలెక్టర్ తల్లిదండ్రులు రిటైర్డ్ ఐఎఎస్ అధికారి బలరామయ్య, సుగుణ, అత్త మామలు శంకర్ రెడ్డి, సుహాసిని, భర్త రవితేజ, కుమారుడు విహాన్, ఇతర బంధు మిత్రులతో కలిసి కలెక్టర్ పూజలు చేశారు. తొలుత శ్రీ జోగుళాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ చిన్ని కృష్ణ, దేవస్థానం కార్యనిర్వహణాధికారి పురేందర్ కుమార్, కర్నూలు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రామాంజనేయులు కలెక్టర్ దంపతులు, కుటుంబ సభ్యులకు ఆలయ మర్యాదలతో పూర్ణ కుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తొలుత శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామికి పూజలు, అభిషేకం చేశారు. అనంతరం శ్రీ జోగుళాంబ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు.. అర్చకులు ఆశీర్వచనం అందచేసిన అనంతరం శ్రీ జోగుళాంబ బ్రహ్మేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో కలెక్టర్ దంపతులు పాల్గొన్నారు..

# అంతర్జాతీయ ప్రమాణాలతో ఎస్వీమ్యూజియం: అధికారి కృష్ణారెడ్డి

**తిరుమల,అక్టోబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని దేశవిదేశాల్లోని భక్తులు దర్శించుకుని పరవశం చెందినంత మాదిరిగా తిరుమలలోని ఎస్వీమ్యూజియం సందర్శన కూడా



సంతృప్తికలిగించేలా తీర్చిదిద్దడం జరుగుతోందని ఎస్వీమ్యూజియం అధికారి కృష్ణారెడ్డి తెలిపారు. స్టేట్ ఆఫ్ ఆర్ట్‌టెక్నాలజీని వినియోగించి 3డి,7డి హంగులతో టిసిఎస్ 14, మ్యాప్ సిస్టమ్స్ 5 మొత్తం కలిపి 19 గ్యాలరీలతో ఎస్వీమ్యూజియం ఆధునీకరిస్తున్నట్లు చెప్పారు. గ్రౌండ్‌ఫ్లోర్‌లో తిరువీధులు,తిరుమల ఆలయ అనుభూతి, వాహనసేవలు, స్వామివారిసేవలు,సప్తగిరుల గ్యాలరీలు ఉన్నాయని, వీటిని బెంగుళూరుకు చెందిన మ్యాప్ సిస్టమ్స్ సంస్థ అభివృద్ధి చేస్తున్నారని వివరించారు. నవరాత్రిబ్రహ్మోత్సవాల్లో భాగంగా వివిధ విభాగాల అభివృద్ధిపై మీడియాకు వెల్లడించడంలో శుక్రవారం ఉదయం తిరుమల ఎస్వీమ్యూజియం ఆధునీకరణ, అభివృద్ధి గురించి కృష్ణారెడ్డి వెల్లడించారు. టిటిడి పిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఏపిఆర్ఒ నీలిమ, మ్యూజియం క్యూరేటర్ శివకుమార్‌తో కలసి ఆయన మాట్లాడుతూ మ్యూజియం గ్రౌండ్ ఫ్లోర్‌లో శ్రీవేంకటేశ్వరుడు, రాతివిగ్రహాలు, కాంస్యవిగ్రహాలు, దారువిగ్రహాలు, అన్నమయ్యరాగిరేకులు, పూరాతన నాణేల గ్యాలరీలు ఉన్నాయన్నారు. మొదటిఫ్లోర్‌లో ఆలయ శిల్పకళావైభవం, భక్తాగ్రేసరులు, వారి సేవలు, యుద్ధపరికరాలు, సంగీత వాయిద్యాలు, పూజాసామాగ్రి గ్యాలరీలు అద్భుతంగా అబ్బురపరిచేలా ఉన్నాయన్నారు. రెండవఫ్లోర్‌లో విరాట్ పురుషుడు బ్రహ్మ,మహేశ్వరులు, రుగ్వేదం, గ్యాలరీలు ఉన్నాయి. మూడవఫ్లోర్‌లో బ్రహ్మాండ గ్యాలరీ కొలువై ఉంది. మ్యూజియం పైభాగంలో 17పెద్ద గోపురాలు ఉన్నాయన్నారు. తాళ్ళపాకఅన్నమయ్య, మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ,పురందరదాస, రామానుజాచార్యులు, శంకరాచార్యులు, మధ్వాచార్యులుతోబాటు రామాయణ,మహాభారతం,భగవద్గీత వంటి మహాగ్రంధాలకు సంబంధించిన ఆసక్తికరమైన అంశాలను ప్రదర్శించినట్లు చెప్పారు. దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపుదిద్దుకుంటున్న ఈ మ్యూజియం అభివృద్ధి పనులు ఈ ఏడాది డిసెంబర్‌నాటికి పూర్తవుతాయన్నారు.

**FORM NO.14**
{See Regulation 33(2)}

**OFFICE OF THE RECOVERY OFFICER-I**
**DEBTS RECOVERY TRIBUNAL**
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sri Narayana Bhawan,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

**DEMAND NOTICE**
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

**RC/997/2019** **16.08.2023**

**Canara Bank, SME Branch, Sankaramatham Road, Visakhapatnam District.**
**Versus**
**M/s Yoshitha 'E' Systems & another**

To
**(CD-1) M/s Yoshitha 'E' Systems,** Rep. by its Prop. D No. 50-50-41, B S Layout, Near Gurudwara, Visakhapatnam District-530013.
**(CD-2) Sri. Salapu Appala Naidu, S/o Sri. Sanyasi Naidu, D No. 12-545, Arilova, Visakhapatnam District-530022.**

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in **OA/1211/2018 an amount of Rs.86,98,513.56 Ps** (Rupees eighty six lakhs ninety eight thousand five hundred thirteen and fifty six paisa only) along with pendentellite and future interest @ 11.30% p.a. compounded with monthly rests w.e.f 20.11.2018 till realization / date of payment and costs of Rs. 1,23,000/- (Rupees One lakh twenty three thousand only) has become due against you (Jointly and severally).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **23.10.2023** at **10:30 a.m**. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay,
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.

**(Given under my hand and the seal of the Tribunal, on this date: 16.08.2023)**
**(Avasarala Anil), Recovery Officer**

**FORM NO.14**
{See Regulation 33(2)}

**OFFICE OF THE RECOVERY OFFICER-I**
**DEBTS RECOVERY TRIBUNAL**
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sri Narayana Bhawan,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

**DEMAND NOTICE**
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

**RC/769/2019** **16.08.2023**

**Canara Bank, SME Branch,** Sankatamatham Road, Santhipuram, Visakhapatnam Dist.
**Versus**
**M/s Deep Sleep Coil Foam Mattresses & Pillows & another**

To
**(CD-1) M/s Deep Sleep Coil Foam Mattresses,** Rep. by its Prop. Smt. Lakshmi Pilli, D No. 32-3-31/1, Bhupesh Nagar, Allipuram, Visakhapatnam District-530004.
**(CD-2) Smt. Lakshmi Pilli, W/o P Demudu,** D No. 32-3-31/1, Bhupesh Nagar, Allipuram, Visakhapatnam District-530004.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in **OA/555/2018 an amount of Rs. 56,83,681/- (Rupees fifty six lakhs eighty three thousand six hundred and eighty one)** along with pendentellite and future interest @ 10.75% p.a. compounded with monthly rests w.e.f 06.04.2018 till realization / date of payment and costs of Rs. 88,005/- (Rupees eighty eight thousand and five only) has become due against you (Jointly and severally /Fully/Limited)
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **23.10.2023** at **10:30 a.m**. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay,
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.

**(Given under my hand and the seal of the Tribunal, on this date: 16.08.2023)**
**(Avasarala Anil), Recovery Officer**

**FORM NO.14**
{See Regulation 33(2)}

**OFFICE OF THE RECOVERY OFFICER-I**
**DEBTS RECOVERY TRIBUNAL**
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sri Narayana Bhawan,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

**DEMAND NOTICE**
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

**RC/627/2018** **18.08.2023**

**Canara Bank, Chettivanipalem Branch, Auto Nagar, Gajuwaka, Visakhapatnam District.**
Versus
**M/s P.S.R Enterprises and others**

To
**(CD-1) M/s P.S.R Enterprises,** Rep by its Managing Partner, Mr. Gogalampudi Punnaiah, D No. 24- 82-5, Sanath Nagar, Old Gajuwaka, Visakhapatnam Dist.
**(CD-2) Mr. Gogalampudi Punnaiah,** D No. 24-82-5, Sanath Nagar, Old Gajuwaka, Visakhapatnam District.
**(CD-3) Mrs. Gogalampudi Suguna,** D No. 24-82-5, Sanath Nagar, Old Gajuwaka, Visakhapatnam District.
**(CD-4) Mr. Gogalampudi Shyam,** D No. 24-82-5, Sanath Nagar, Old Gajuwaka, Visakhapatnam District.

In view of the Recovery Certificate dated 19.12.2018 issued in OA/109/2018 passed by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Vishakhapatnam as amount of Rs. 22,76,838.30 Ps (Rupees twenty two lakhs seventy six thousand eight hundred thirty eight and thirty paisa only) due against you together with pendentellite and future interest @ 16.75% p.a. compounded with monthly rests on the above said amount from 12.01.2018 till realization / date of payment with costs of Rs.60,000/- (Rupees Sixty thousand only) has become due against you (Jointly and severally /Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **23.10.2023** at **10:30 a.m**. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay,
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.

**(Given under my hand and the seal of the Tribunal, on this date: 18.08.2023)**
**(Avasarala Anil), Recovery Officer**

21-10Pg4 :Layout 1 1/1/02 11:40 AM Page 1



వార్త


రాజకీయాలను, నీతిని విడివిడిగా పరిగణించేవారు ఆ రెండింటిలో దేనినీ, ఎన్నటికీ అర్థం చేసుకోలేరు.

-రూసో

# ఆరాటమే కానీ పోరాటమేది?

మాదకద్రవ్యాల వ్యసనం వినాశానికి దారి తీస్తున్నదని దాన్ని సమష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని దశాబ్దాల కాలం నుండి పాలకులు పదేపదే చెబుతున్నా అంతకు రెట్టింపు స్థాయిలో విస్తరించిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఇటీవల కాలంలో ఈ వ్యసనం ఇరవైఏళ్ల లోపు పిల్లలపై తీవ్రప్రభావం చూపుతున్నది. మాదకద్రవ్యాల మత్తులో వారు ఏంచేస్తున్నారో వారికే తెలియని పరిస్థితుల్లో చేయరాని, చేయకూడని పనులకు పాల్పడుతూ అవి కప్పిపుచ్చుకునేందుకు హత్యలు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. ఇక్కడా, అక్కడా అనికాదు. ఇటు తెలంగాణలో, అటు ఆంధ్రప్రదేశ్‌లో కాకుండా దేశవ్యాప్తంగా ఆమాటకొస్తే ప్రపంచస్థాయిలో మాదకద్రవ్యాల ముఠాలు ప్రమాదకరంగా విస్తరిస్తున్నాయి.విదేశాల నుండి భారత్‌లోకి భారీఎత్తున మాదకద్రవ్యాలు దిగుమతి అవుతున్నాయని వాటిని నియంత్రించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పాలకులు పదేపదే చెబుతున్నారు. ముంబయిలో మొన్న ఆ మధ్య వెయ్యి కోట్ల రూపాయల విలువైన మాదకద్రవ్యాలను అధికారులు పట్టుకున్నారు. కొందరు వ్యక్తులను అరెస్టుచేశారు. హైదరాబాద్‌లో ఏకంగా వందకోట్ల రూపాయలకుపైగా విలువచేసే మాదకద్రవ్యాలు పట్టుబడ్డాయి. నగరశివారులోని ఒక పారిశ్రామికప్రాంతంలో ఒక ల్యాబ్‌లో మాదకద్రవ్యాలను తయారు చేస్తున్న ముఠాను డైరెక్టరేట్ ఆఫ్‌రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డిఆర్‌ఐ) పట్టుకున్నారు. ఒక ప్రయోగశాలను అద్దెకు తీసుకొని నిందితుడు మాదకద్రవ్యాలను తయారుచేసి సరఫరా చేస్తున్నట్లు బయటపడింది. వాస్తవంగా 2017లోనే ఈ మాదకద్రవ్యాల కేసులోనే పట్టుబడి జైలుకు వెళ్లిన నిందితుడు శిక్ష అనుభవించిన తర్వాత అదే వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాడు. మనదేశంలో పట్టుబడుతున్న ముఠాలకు విదేశాల్లోని బల్క్‌మాఫియాలతో సంబంధాలు ఉన్నట్లు అనేకసార్లు అధికారుల దర్యాప్తులో వెలుగుచూసింది. దేశవ్యాప్తంగానేకాదు ప్రపంచవ్యాప్తంగా ఈ వ్యాపారం విస్తరిస్తూనే ఉంది. అంతకంతకు పెరిగి సమాజాన్ని పట్టిపీడిస్తున్న మత్తుపదార్థాల వాడకం, వినియోగం ఆందోళన కలిగిస్తున్నది. మెక్సికో కేంద్రంగా రకరకాల మార్గాల్లో అన్ని దేశాల్లోకి ప్రవేశిస్తున్నది. యేటా కొకైన్,బ్రౌన్‌షుగర్ లాంటి మాదకద్రవ్యాలు దాదాపు పది, పదిహేనువందల టన్నుల వరకు ప్రపంచవ్యాప్తంగా సరఫరా అవుతున్నట్లు అనధికార అంచనాలను బట్టి తెలుస్తున్నది. గత పదేళ్లుగా ఎన్నోసార్లు కోట్లాది రూపాయల విలువైన మాదకద్రవ్యాలు పోలీసులకు పట్టుబడ్డాయి. ఇందులో కొందరి పెద్దల పేర్లు ప్రధానంగా సినీ ప్రముఖుల పేర్లు కూడా వెలుగుచూశాయి. ఇక మాదకద్రవ్యాల వ్యాపారంలో నైజీరియన్‌లు కీలకపాత్ర వహిస్తున్నట్లు పట్టుబడుతున్న కేసులే స్పష్టం చేస్తున్నాయి. జైలు శిక్ష అనుభవించి తిరిగి వచ్చిన వారు తిరిగి అదే వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. చట్టాల్లో ఉన్న లోపాలను ఉపయోగించుకొని కేసుల నుంచి బయటపడుతున్నారు. అంతేకాదు అధికశాతం కేసులు వీగిపోతున్నాయి. మరెన్నో కేసులు దర్యాప్తుల పేరుతో ఏళ్లతరబడి ఫైళ్లల్లో నిద్రపోతున్నాయి. మానవజాతిని ప్రధానంగా యువత భవిష్యత్‌ను అంధకారంలోకి నెడుతున్న ఈ రక్కసి విషయంలో నిర్లక్ష్యం వహించడం ఏమాత్రం సమంజసంకాదు. మహారాష్ట్ర, కర్ణాటక, ఒడిశా లాంటి రాష్ట్రాలనుంచి కూడా పెద్దఎత్తున మాదకద్రవ్యాలు నగరానికి చేరుకుంటున్నాయి. ఇనుప స్తంభాల్లో గంజాయి నింపి బయటకు కన్పించకుండానట్లు ,బోట్లతో బిగించి ఆపైన వెల్డింగ్ చేసి ఒడిశానుంచి పాతబస్తీకి కోటి రూపాయలకుపైగా విలువైన 430కిలోల గంజాయిని రాచకొండ పోలీసులు తాజాగా గురువారం నాడు పట్టుకున్నారు. మొత్తం మీద ఈ మాదకద్రవ్యాల విషవలయంలో బలైపోతున్నది యువతీయువకులే. ముఖ్యంగా ఎనిమిది, తొమ్మిది తరగతులు చదువుతున్న బాలబాలికలను ఒక వ్యూహం ప్రకారం ఎరవేసి ఈ మత్తులోకి దించుతున్నారంటే ఎంతవరకు వచ్చిందో ఊహించుకోవచ్చు. ఈ మత్తుకు అలవాటుపడిన పిల్లలను మాన్పించేందుకు ఆ తల్లిదండ్రులు పడుతున్న వ్యయప్రయసలు అన్నీఇన్నీకావు. అలా మాన్పించే ప్రయత్నంలో వారు పిల్లలను డాక్టరు దగ్గరకు తీసుకుపోకుండా ఉండలేరు. ఆ విషయం కాస్త పోలీసుల కంటపడితే ఎలాంటి కేసులు ఎదుర్కోవల్సివస్తుందనే భయంతో ఎంతటి మానసిక వేదనకు గురవుతున్నారో మాటల్లో చెప్పలేం. ఇక గంజాయి సాగు గూర్చి ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదేమో.ఉత్తరాంధ్ర జిల్లాల్లో అటవీ ప్రాంతంలో గంజాయిసాగు విస్తరించిపోతున్నది. ఎకరాల కొద్దీ గంజాయి సాగుచేసి ఒక వ్యూహం ప్రకారం రవాణా చేసి నగరాలకు చేరుస్తున్నారు. నిన్నగాక మొన్న తెలంగాణలో దాదాపు వెయ్యి కిలోలకుపైగా గంజాయి పట్టుబడింది. ఇలా ప్రతిరోజూ ఏదోఒకచోట తెలుగు రాష్ట్రాల్లో ఈ గంజాయి పట్టుబడుతూనే ఉంది. ముఖ్యంగా మొన్న కరోనా సమయంలో మాదకద్రవ్యాల వ్యాపారం ఊహకందకుండా పెరిగిపోయింది. మాదకద్రవ్యాల మత్తు కారణంగా నేరాలు పెరిగిపోతున్నాయి. ప్రమాదాలు చోటు చేసుకోవడానికి కూడా ఇదొక కారణం. మానవజీవనంతో ఆటలాడుకుంటున్న ఈ మాదకద్రవ్యాలను నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకుండా ఆచరణలోచూపాల్సిన తరుణమిది. ఇందులో ఏమాత్రం జాప్యం చేసినా ఈ జాడ్యం యువతపై తీవ్ర ప్రభావం చూపి నేరప్రవృత్తి పెరిగి అరాచకం ప్రబలే ప్రమాదం ఉందనే విషయం కేంద్ర, రాష్ట్రాల పాలకులు ఎంత తొందరగా గ్రహిస్తే సమాజానికి అంత మేలు. అంతేకాదు వీటిని నిరోధించే విషయంలో బాధ్యతంతా పాలకులపై వదిలివేయకుండా స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు, ప్రజాస్వామ్యవాదులు కలిసికట్టుగా కృషి చేయాల్సిన తరుణమిది.

ఒక కంటితో నిద్రపోతూ మరో కంటితో శత్రువులను కనిపెట్టి ఉండే ఎలుగుబంటిలా రాజు శత్రువులపట్ల ఎప్పుడూ జాగ్రత్తగా ఉండాలి.



శ్రీకృష్ణదేవరాయలు

ఏ విషయాన్నయినా అంకెలతో సమర్థించవచ్చు అంటాడు చతురతగల రాజనీతిజ్ఞుడు.



థామస్ కార్లైల్

## ప్రజావాక్కు

### పెరుగుతున్న ఫిర్యాదులు

తెలంగాణ రాష్ట్రంలో అక్టోబరు 9వ తేదీ నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. అప్పటి నుంచి పోలీసు అధికారులందరూ తనిఖీల్లో నిమగ్నమయ్యారు. అక్రమంగా నగదు, బంగారం మొదలైన వాటి తరలింపును అడ్డుకునేందుకు రాత్రిపగలు అనే తేడా లేకుండా ప్రతిరోజూ మూడు లేదా నాలుగు షిఫ్టుల్లో డ్యూటీలో ఉండి తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ నగరంలో పలు ప్రాంతాల్లో చెక్‌పోస్టులను ఏర్పాటుచేసి విస్తృతంగా తనిఖీలుచేపడుతున్నారు. కానిస్టేబుల్ అధికారి స్థాయి నుంచి మొదలు ఎస్సై, సీఐ, డిసిపి మొదలైన అధికారులందరూ చెకింగ్ పనుల్లో ఉండడం వల్ల పోలీసు స్టేషన్‌లలోఅధికారులెవ్వరూ అందుబాటులో ఉండడంలేదు.అందువల్ల ఫిర్యాదుల కోసం స్టేషన్‌కి వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కేవలం టైప్ రైటర్‌లు తప్ప మిగితా సిబ్బంది ఎవరూ ఉండకపోవడంతో పోలీసు స్టేషన్లన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయి. అందువల్ల బాధితుల ఫిర్యాదులను స్వీకరించి వాటిని నమోదుచేసివిచారణ జరిపే అధికారులే కరవయ్యారు. కావునతగినసిబ్బంది స్టేషన్‌లో ఉండేవిధంగాచర్యలు చేపట్టాలి.

-శ్రావన్ కూరపాటి, హైదరాబాద్

### పాతపెన్షన్ విధానానికే ఓటు

మెరుగైన పెన్షన్ విధానం కోసం సిపిఎస్ వద్దని ఒపిఎస్ అమలు చేయాలని దేశంలోనూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ ఉద్యోగులు,ఉపాధ్యాయులు పోరాటాన్నికొనసాగిస్తున్నారు.ఉద్యోగ విరమణ అనంతరం గౌరవప్రదమైన జీవితం కోసం పాతపెన్షన్ విధానంకావాలని ఉద్యోగులు,ఉపాధ్యాయులుడిమాండ్ చేస్తుండగాఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం మాత్రం పాతపెన్షన్ విధానం అమలు చేయడం వీలుకాదని చెబుతోంది. ఎన్నికల ముందు సిపిఎస్ రద్దుచేస్తామని ఇచ్చిన హామీని పక్కనపెట్టారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఒపిఎస్ అమలు చేస్తామన్న పార్టీకే రానున్న ఎన్నికల్లో ఓటు వేయాలని ఉద్యోగ,ఉపాధ్యాయసంఘాలు పిలుపునిస్తున్నాయి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### ఆరోగ్య స్కీమ్ అమలు చేయండి

ఎపి ఆదర్శ పాఠశాలల సిబ్బందికి ఆరోగ్యస్కీమ్ వర్తింప చేయాలి. అత్యవసర పరిస్థితుల్లో హెల్త్‌కార్డులు అవసరం ఏర్పడుతుంది. హెల్త్‌కార్డులజారీపైప్రీమియం చెల్లింపు ప్రక్రియ ప్రారంభించాలి. ప్రభుత్వ ఉద్యోగులందరికీ వర్తింప చేసే ఇతర స్కీముల్లాగే ఆదర్శ పాఠశాలల సిబ్బందికి కూడా అన్ని స్కీములు వర్తింప చేయాలి.

-పి.రాజు, శ్రీకాకుళం జిల్లా

### ఆహార భద్రత తనిఖీ చేపట్టాలి

నిత్యవసర సరుకులు, వస్తు సామాగ్రిని జనం, ప్రతి ఒక్కరూ వారి అవసరాలకు తగ్గట్టు కొనగోలు చేస్తారు. అది సాధారణ రోజుల్లో కంటే పండుగలు, పర్వదినాల్లో ఎక్కువగా కొంటారు. వాటికోసం చిన్నకిరాణా దుకాణాలు,పెద్ద సూపర్ మార్కెట్లలోకి వెళ్తారు. అయితే దసరా సమీపిస్తున్న వేళ వీటి వినియోగం పెరుగుతుంది. అది దృష్టిలో ఉంచుకొని వాటి వినియోగ తేదీ చూసుకోవాలి. ఎందుకంటే కొన్ని కిరాణాలు, సూపర్ మార్కెట్లలో కాలం చెల్లిన వస్తువు,సామాగ్రి అమ్మే అవకాశం ఉంటుంది. అదేవిధంగారాష్ట్రం జిహెచ్‌ఎమ్‌సిలో ఆహార భద్రత అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టాలి. వినియోగదారుల నాణ్యతగల వస్తు సామాగ్రి అందేలా చూడాలి.

-తలారి గణేష్, యదాద్రి జిల్లా

### అయోమయంలో గ్రూప్-1 అభ్యర్థులు

ఒకవైపు టీయస్‌పియస్సి నిర్వాకంమరోవైపు ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల గ్రూప్-1 అభ్యర్థులు అయోమయంలో పడ్డారు. గత యేడాది అక్టోబర్ 16న, జూన్ నెల 11న నిర్వహించిన గ్రూప్ 1 పరీక్షలు వరుసగా రద్దు కావడంతో భవిష్యత్తు ప్రణాళిక తెలియక గ్రూప్ 1 అభ్యర్థులు గందరగోళానికి గురవుతున్నారు. రెండవసారి నిర్వహించిన పరీక్షని సైతం హైకోర్టు రద్దుచేసి నెలరోజులైనప్పటికీ బోర్డుఇప్పటివరకు ఎలాంటి అప్పీలుకి వెళ్లలేకపోయింది. నిబంధనల ప్రకారం హైకోర్టు తీర్పు నచ్చకపోతే బోర్డు సుప్రీంకోర్టులో అప్పీల్ చేయాలి లేదా కోర్టు తీర్పు శిరసావహించాల్సి ఉంటుంది. బోర్డు నిర్వాకానికి తోడుగా ప్రభుత్వ నిర్లక్ష్యం కూడా అభ్యర్థుల పాలిట శాపంగా మారింది. తాజాగా రాష్ట్రంలో ప్రవళిక ఆత్మహత్య ఘటన నిరుద్యోగ వర్గాల్లో ఆవేదనతోపాటు ఆందోళన సృష్టించింది. పైగా ప్రవళిక మృతిని ప్రభుత్వం పక్కదారి పట్టించే ప్రయత్నం చేయడం శోచనీయం. ఇప్పటికైనా బోర్డు ప్రక్షాళన లేదా రద్దుపై ప్రభుత్వం ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది.

-పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

### ఎన్నికల్లో కొత్త నిబంధనలు తేవాలి

రాష్ట్రంలో జరగనున్న ఎన్నికల్లో మద్యం, డబ్బు, పంపిణీ జరగకుండా ఎలక్షన్ కమిషన్ కఠిన చర్యలు తీసుకోవాలి. ఎలక్షన్‌కోడ్ అమలులో ఉన్నన్నిరోజులు మద్యం, అమ్మకాలు జరగకుండా రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాలు బంద్ చేయాలి. గతంలో ఎన్నికల సమయంలో నకిలీమద్యం తాగి అనేకమంది పేదప్రజలు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే మద్యం, డబ్బు, పంపిణీ జరగకుండాకొత్త నిబంధనలు అమలులోకి తేవాలి.

-రంగు శశిగౌడ్, సిద్ధిపేట జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# వినండి భక్తుల గోడు.. కనండి దేవుళ్ల బాధ

దామెర్ల సాయిబాబ

భారతీయ సంస్కృతికి మారుపేరుగా భక్తివిశ్వాసాలకు నిలయాలుగా ప్రజాదరణ పొంది ఒకనాడు దేదీప్యమానంగా వెలుగొందిన దేవాలయాలు నేడు దీనావస్థకు చేరుకుంటున్నాయి. అన్నీవున్నా అల్లుడినోట్లో శని అన్నట్లు వేలాది కోట్ల రూపాయల ఆస్తిపాస్తులున్నా నిత్యపూజలకు కూడా నోచుకోలేక, కనీసం దీపం పెట్టే దిక్కులేక కళావిహీనంగా ఎన్నో దేవాలయాలు మిగిలిపోతున్నాయి. దీనావస్థకు చేరుకుంటున్నాయి. రాజకీయాల అవసరాల కోసం దేవుడిని, దేవాలయాలను, దైవభక్తిని దుర్వినియోగం చేసే దుష్టసంప్రదాయం ఆరంభమైనప్పటి నుంచి దేవాలయ వ్యవస్థ పతనం ప్రారంభమైందనే చెప్పొచ్చు.పవిత్రమైన హిందూదేవాలయ వ్యవస్థలో రాజకీయ జోక్యం పెరిగిపోతున్నకొద్దీ దేవుళ్లకు,భక్తులకు కష్టాలు పెరిగిపోతున్నాయి. ఎన్నోసార్లు ఈవిషయంలో హిందూ ధర్మాచార్యుల సభ ఆందోళన వ్యక్తం చేసింది. దేవాలయాలకు వచ్చే ఆదాయం దైవప్రచారానికి, ధార్మిక కార్యక్రమాలకు మాత్రమే ఉపయోగించాలని పలువురు పీఠాధిపతులు,మఠాధిపతులు ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశారు. దేవాలయ ఆస్తులను కాపాడేందుకు ఒక ఉద్యమం చేపట్టాల్సిన అవసరం ఉందని కూడా గతంలో పెద్దలు పిలుపునిచ్చారు. కానీ ఎవరు ఎంత అరిచి గీపెట్టినా, ఎన్ని హెచ్చరికలు చేసినా దేవాలయాల ఆస్తుల ఆక్రమణలు, దుర్వినియోగాన్ని నివారించలేకపోతున్నాయి.మరొక పక్క విఐపి సంస్కృతి పెరిగిపోతుండడంతో భక్తులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు.'ఒర్లి ఒర్లి వారుపోతారు వండుక తిని మనంపోదాం అన్నట్లుగా ఉంది పరిస్థితి.గతంలో ఎన్నో విదేశీ దాడులను ఎదుర్కొని, మరెన్నో ఆటుపోట్లను తట్టుకున్న దేవుళ్లు ఇప్పుడు స్వజనుల దోపిడీలను, దుర్మార్గాలను నివారించలేకపోతున్నారేమోననిపిస్తున్నది. రెండు తెలుగు రాష్ట్రాల్లో దాదాపు ముప్పైఆరువేలకుపైగా దేవాలయాలు ఉంటే అందులో పది శాతం దేవుళ్లు కూడా నిత్య పూజలు అందుకోలేకపోతున్నారని చెప్పొచ్చు. ఆస్తులు స్వాహా చేయడంతోపాటు వందలాది సంవత్సరాల చరిత్ర కలిగిన అపూర్వ శిల్పకళాఖండాలు ఉన్నదేవాలయ ప్రాంగణాల్లోని విగ్రహాలను పెకిలించుకుపోతున్నారు. గుప్తనిధుల కోసం మరొక పక్క తవ్వకాలు జరిగిపోతున్నాయి.ఈ ముఠాలు అప్పుడప్పుడు పోలీసులకు పట్టుబడుతున్నా అంతంత మాత్రంగానే చర్యలు తీసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా దేవుళ్లను, దేవుళ్ల ఆస్తులను పరిరక్షించాల్సిన అధికారగణం అంతగా పట్టించుకోకపోవడం బాధాకరం. ఇప్పటికీ దేవాలయాల భూములెన్ని? ఎవరి ఆధీనంలో ఉన్నాయి? వాటిపై రావాల్సిన ఆదాయం ఎంత? ఎంత వస్తున్నది? తదితరవివరాలు దేవాదాయశాఖ వద్ద స్పష్టంగా లేవని చెప్పొచ్చు.తెలిసినా బయట పెట్టరు. తెప్పిస్తున్నాం,పరిశీలిస్తున్నాం, తయారు చేస్తున్నామంటూ నెలలు కాదు సంవత్సరాల కొద్దీ కాలం గడుపుతున్నారు.గతంలో ఈ భూముల రికార్డులు ఎంతో పకడ్బందీగా నిర్వహించేవారు. వాటిపై వస్తున్న ఆదాయమెంత? ఎంత ఖర్చుపెడుతున్నారు? తదితర వివరాలు రికార్డు చేయడమే కాక జమాబందీ రూపంలో తనిఖీలు చేసేవారు. ఇప్పుడు రికార్డులు రాస్తున్నారేమోకానీ అవి ఏమేరకు వాస్తవమనేది ప్రశ్నార్థకమే. వందలాది ఎకరాల భూములున్న దేవాలయాల్లోని దేవుళ్లకు నిత్యపూజలు జరగడం లేదంటే ఏమనుకోవాలి? అంతేకాదు పట్టణాలు, నగరాల్లో లక్షలాది విలువ కలిగిన ఆస్తులు ఉన్న దేవుళ్లకు వస్తున్న ఆదాయాన్ని పరిశీలిస్తే విస్తుపోయే విషయాలు వెలుగుచూస్తాయి. ఎకరాకు బస్తా, రెండు బస్తాలు కౌలు ఇచ్చే సంప్రదాయం,అలాగే నగరాల్లోని భవనాలకు వందల్లోనే కిరాయిలు చెల్లిస్తున్న సంప్రదాయం నేటికీ కొనసాగుతున్నదంటే పరిస్థితి అర్థంచేసుకోవచ్చు.వాస్తవంగా గత దశాబ్దంగా భూముల విలువలు విపరీతంగా పెరిగిపోయాయి.వాటి ఆదాయం కూడా అంతకు రెట్టింపులో ఉంది. వాస్తవంగా భూముల రికార్డులకు సంబంధించి నిజాం కాలంలోనే ఒక నిర్దిష్టపద్ధతిలో నమోదు చేసేవారు.తెలంగాణాకు సంబంధించి హైదరాబాద్ రెగ్యులేషన్ కింద 1349 ఫస్లీ నుంచి తెలంగాణలోని మొత్తం దేవాలయాల భూముల రికార్డులు, వాటిపై వస్తున్న ఆదాయం తదితర వివరాలన్నీ నమోదు చేసేవారు. ఆదాయం, ఖర్చులకు సంబంధించి

**ఒక్క మాట**

కూడా ఆర్డీఓ స్థాయి అధికారితో జమాబందీ పేరుతో పరిశీలించేవారు. ఏమాత్రం దేవుని సొమ్ము భోంచేసినట్లు తేలినా శిక్షలు తీవ్రంగా ఉండేవి. అప్పుడు అటు ఆంధ్రప్రదేశ్‌లో మద్రాస్ యాక్ట్ అమలులో ఉండేది. ఆంధ్రప్రదేశ్ అవతరణ అనంతరం పాత చట్టాన్నే అమలుచేశారు. 1966లో పి.వి నరసింహారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 17/66చట్టం ద్వారా తెలంగాణ, ఆంధ్ర దేవాదాయ శాఖలను కలిపివేశారు.మొత్తం ఆ దేవాలయాల భూములకు సంబంధించి ఆనాటి ప్రభుత్వం వద్ద స్పష్టమైన రికార్డులు ఉండేవి. కానీ రానురాను భూములు అన్యాక్రాంతంకావడం, ఆక్రమణలు పెరిగిపోవడం, దీనికితోడు సంక్షేమం పేరుతో వివిధ కార్యక్రమాలకు ప్రభుత్వం ఇష్టానుసారంగా దేవుళ్ల భూములను కేటాయించడంతో పరిస్థితి అదుపుతప్పింది. ఇకపోతే భక్తులు సమర్పించుకునే కోట్లాది రూపాయల కానుకలు కొన్నిచోట్ల పక్కదారి పడుతున్నాయి. దేవుళ్ల హుండీలకు కూడా కన్నం పెడుతున్నారు. ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉన్న తిరుమల తిరుపతి వెంకన్న కూడా ఈ అవినీతిపరుల నుంచి తప్పించుకోలేకపోతున్నారు. పేరుకే అది స్వతంత్ర సంస్థ.వాస్తవంగా అధికారంలో ఉన్న నాయకులు ఏది ఆదేశిస్తే అది జరగాల్సిందే. అధికారులతో, రాజకీయ నేతలతో ఇలాంటి ప్రమాదం ఉంటుందని దేవుళ్లను, దేవుళ్ల ఆస్తులను కాపాడేందుకు అలాగే భక్తులు సమర్పించుకునే ప్రతిపైసా సద్వినియోగం చేసేందుకు ఎంతో ముందుచూపుతో పెద్దలు ధర్మకర్తల వ్యవస్థను ఏనాడో ఏర్పాటు చేశారు.ఎలాంటి జీతభత్యాలు, లాభాపేక్ష లేకుండా దేవుని సేవలో తరించిపోవాలని ఆశయాలు ఉన్నవారిని, భూవిరాళం సమర్పించుకున్నవారిని ధర్మకర్తలుగా నియమించేవారు. వారెంతో నీతినియమాలతో, నియమ నిష్టలతో, భక్తి విశ్వాసాలతో,సత్ప్రవర్తనతో ప్రజలకు ఎంతో ఆదర్శంగా, అనుకరణీయంగా ఉండేవారు. కానీ పంచాయతీరాజ్ వ్యవస్థ వచ్చిన తర్వాత గ్రామ రాజకీయాలు చోటుచేసుకోవడంతో ఆ ప్రభావం దేవాదాయ వ్యవస్థపైకూడా పడింది.ధర్మకర్తల మండళ్లు రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారిపోయాయి. వ్యక్తిగత గుణాలు, దైవచింతన వంటి ఉత్తమ గుణాలను పరిగణనలోకి తీసుకోకుండా తమ అనుయాయులను,పార్టీ కార్యకర్తలను, ఎన్నికల్లో నిలబడి ప్రజలచే తిరస్కరించబడినవారిని ధర్మకర్తల మండలిలో నింపడమే పనిగా నిర్ణయాలు తీసుకోవడం ప్రారంభించినప్పటి నుండిఆలయ వ్యవస్థ భ్రష్టుపట్టిందని చెప్పకతప్పదు.పేర్లురాసి ఇబ్బంది పెట్టడం ఎందుకుకానీ క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నవారిని, జైలుకు పోయివచ్చినవారిని ధర్మకర్తల మండలిలో నియమిస్తున్నారంటే అర్థంచేసుకోవచ్చు. ఉత్తరాంధ్రలో ప్రసిద్ధిగాంచిన సింహాచలఅప్పన్న దేవాలయానికి చెందిన వేలాది ఎకరాలు అన్యాక్రాంతమయ్యాయి. భద్రాచలం రామయ్యకు కూడా ఈ బాధలు తప్పలేదు. వందలాది ఎకరాలున్నా, వాటిద్వారా వస్తున్న ఆదాయం మాత్రం అంతంత మాత్రమే.ఇక్కడా అక్కడా అనికాదు అటు ఆంధ్రప్రదేశ్‌లోనూవేలాది ఎకరాల దేవుళ్ల భూములు అన్యాక్రాంతమయ్యాయి. తెలంగాణలో 87వేల230 ఎకరాల దేవాలయ ఆస్తులుంటే 13వేల ఎకరాలకు పైగా అన్యాక్రాంతమైనట్లు రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఈ భూములను స్వాధీనం చేసుకోవాలని ట్రిబ్యునళ్లు తీర్పు ఇచ్చినాఅమలుకు నోచుకోవడం లేదు.ఈ ఆక్రమణలకు అడ్డుకట్టవేసి దేవాలయాలకు ఆ భూములు అప్పగించి, విఐపిలపై చూపే శ్రద్ధలో పదోవంతు సాధారణ భక్తు లపై చూపితే అటుదేవుళ్లకు ఇటు భక్తులకు ఎంతో సేవ చేసినవార వుతారు. అంతేకాదు ధర్మకర్తలను నియమించేటప్పుడు వ్యక్తిగత ప్రవర్తన, సేవ ధర్మనిరతిని పరిగణనలోకి తీసుకోవాలి. దేవాలయాల ఆస్తులను పరిరక్షించే ఉద్యోగంలో భాగస్వాములవుదామనుకున్న విశ్వాసం ఉన్నవారిని ధర్మకర్తలుగా నియమిస్తే కొంతవరకైనా ఆస్తులకు రక్షణ ఏర్పడుతుంది. భక్తులకూ విశ్వాసం పెరుగుతుంది. ఇదే పరిస్థితి కొనసాగితే ఈ నిర్వాకం చూసి తాము భక్తితో సమర్పించుకుంటున్న కానుకలు సద్వినియోగం కావడంలేదని ప్రజలు విశ్వసిస్తే పరిస్థితి ఎటువైపు దారితీస్తుందో పాలకపెద్దలు ఒక్కసారి విజ్ఞతతో ఆలోచించాలి. ●

# పెద్ద పార్టీలకు చోటులేని చిన్న రాష్ట్రం

డాక్టర్ తిరునహరి శేషు

సెవెన్ సిస్టర్స్ఆఫ్ ఈస్ట్రన్ ఇండియాలో భారతీయ జనతాపార్టీ అధికారంలోలేని ఏకైక రాష్ట్రం మిజోరం. కానీ ప్రస్తుతం అధికారంలో ఉన్న మిజో నేషనల్‌ఫ్రంట్ మాత్రం ఎన్డీయే భాగస్వామ్య పక్షంగానే కొనసాగుతుంది. 11లక్షల జనాభాతో ఎనిమిది లక్షల ఓటర్లు ఉన్న మిజోరం శాసన సభకు నవంబర్ 7న ఎన్నికలు జరగబోతున్నాయి. 94.4 శాతం షెడ్యూల్డ్ తెగలు ఉన్న ఈరాష్ట్రంలో 90 శాతానికి మించి అక్షరాస్యత ఉంటుంది. క్రిస్టియన్ ఓట్లే పార్టీల గెలుపు ఓటమిలో కీలకంగా ఉంటాయి. అలాగే మయన్మార్ శరణార్థుల సమస్య మాదకద్రవ్యాల సరఫరా మణిపూర్ అల్లర్లు ఎన్నికలలో ప్రధాన అంశాలుగా నిలవబోతున్నాయి. 40శాసనసభ స్థానాలు ఉన్న మిజోరం రాష్ట్ర శాసనసభకు జరిగే ఎన్నికలలో అధికార మిజో నేషనల్ ఫ్రంట్ ప్రతిపక్ష జోరామ్ పీపుల్స్ మూమెంట్‌కాంగ్రెస్, బిజెపిలు పోటీపడుతున్నాయి.కానీ ప్రధాన పోటీమాత్రం స్థానిక పార్టీలైన మిజోనేషనల్ ఫ్రంట్ జెడిపిఎమ్ మధ్యనే ఉండబోతుంది. జాతీయ పార్టీలైన బిజెపి, కాంగ్రెస్ పార్టీలు చిన్న రాష్ట్రమైన మిజోరంలో నామమాత్రంగానే మిగిలే అవకాశాలు కనిపిస్తున్నాయి. పాలక ఎంఎన్‌ఎఫ్, ఎన్డీయే భాగస్వామ్య పక్షమైనప్పటికీ నాలుగు పార్టీలు విడివిడిగా అన్ని స్థానాలకు పోటీ చేస్తుండడం విశేషం.రాష్ట్రం ఏర్పాటైన తర్వాత 1989 నుండి ప్రతి రెండు పర్యాయాలకు ఒకసారి మిజోరంలో ప్రభుత్వం మారిపోతుంది. మిజోరంతోపాటు తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ లాంటి మరొక నాలుగు రాష్ట్రా లకు ఎన్నికలు జరగబోతున్న జాతీయ పార్టీలైన కాంగ్రెస్‌కి బిజెపికి మిజోరంపై పెద్దగా ఆశలు లేవు. జోరామ్ తంగా నాయకత్వంలోని మిజో నేషనల్ ఫ్రంట్ 1998లో మొదటిసారి మిజోరంలో అధికారంలోకివచ్చినతర్వాత బలమైన పార్టీగా ఎదగటమేకాదు.ఇప్పటికే మూడు పర్యాయాలు అధికారాన్ని చేజిక్కించుకొని నాలుగోసారి కూడా అధికారంలోకి రావడానికి ప్రయత్నాలు చేస్తుంది.2018 శాసనసభ ఎన్నికలలో 38 శాతం ఓట్లతో 26శాసనసభ స్థానాలలో గెలిచి అధికారంలోకి వచ్చిన మిజో నేషనల్ ఫ్రంట్ మరొకసారి అధికారాన్ని చేజిక్కించుకునే సూచనలే కనిపిస్తున్నాయి. మిజోరం శాసనసభ ఎన్నికలలో జాతీయ పార్టీలైన కాంగ్రెస్,బిజెపిల ప్రభావం నామమాత్రంగానే కనపడుతుంది.కాంగ్రెస్ నాయకుడైన లాల్ తన్హావాల మిజోరంకి 22సంవత్సరాలు ముఖ్యమంత్రిగా వ్యవహరించినా 2018శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ 5 శాసనసభస్థానాలలో గెలిచిఘోరమైన ఓటమిపాలైన దరిమిలారాబోయే శాసనసభ ఎన్నికలలో కూడా పుంజుకునే అవకాశం కనిపించడం లేదు.ఇటీవల రాష్ట్రంలో పర్యటించిన రాహుల్‌గాంధీ పర్యటనకి మంచి స్పందన వచ్చినా అది ఎంతవరకు కాంగ్రెస్ గెలుపుకి సహకరిస్తుందనేది సందేహమే. ఇక మిజోరంలో బిజెపి ఒకే శాసనసభ స్థానాన్ని కలిగి ఉంది. మణిపూర్ అల్లర్ల నేపథ్యంలో బిజెపి ఈసారి కూడా మిజోరంలో పెద్దగాప్రభావం చూపించలేకపోవచ్చు. కానీ స్థానిక పార్టీలైన ఎంఎన్‌ఎఫ్, జెడిపిఎం ఎవరు గెలిచినా ఎన్డీయే భాగస్వామ్య పక్షాలుగానే కొనసాగే అవకాశం ఉండటం కొంతమేరకు బిజెపికి రాజకీయంగా కలిసి వచ్చే అంశమే. మిజోరం శాసనసభ ఎన్నికలలో స్థానిక పార్టీలైన పాలక ఎంఎన్‌ఎఫ్ ప్రతిపక్ష జెడిపిఎమ్‌ల మధ్యనే ప్రధాన పోటీ జరగబోతుంది. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బిజెపిలు శాసన సభ ఎన్నికలలో నామమాత్రంగా మిగలబోతున్నాయి. ●

# ఆనాడే అమర పోలీసులకు నివాళులు



రావులపాటి సీతారాంరావు

పంతొమ్మిది వందల యాభై తొమ్మిది సంవత్సరం అక్టోబరు 21 నాడు అక్సాయ్‌చిన్ దగ్గర (లడక్ ప్రాంతం) చైనీయుల కాల్పులకు బలైన పదిమంది సిఆర్‌పియఫ్ కానిస్టేబుళ్ల స్మృతి చిహ్నంగా అమర పోలీసుల సంస్మరణ దినోత్సవాన్ని పాటిస్తున్నాం. ప్రతి రాష్ట్రంలో, కేంద్ర పాలిత ప్రాంతాలలో అక్టోబరు 21 పోలీసుల త్యాగాలకు నివాళులర్పించే దినంగా అప్పటి నుంచి గుర్తింపబడుతున్నది. కేవలం ఆనవాయితీ కార్యక్రమంగా కాకుండా నిజమైన నివాళులు ప్రజలందరూ అర్పించాలని పోలీసులు కోరుకోవడంలో తప్పులేదు.అయితే ప్రజలు పోలీసుల సేవలను అరకొరగా లెక్కిస్తూ వారి త్యాగాలను సరైన రీతిలో గుర్తించకపోవడం దురదృష్టకరం. పోలీసులు విధినిర్వహణలో తాము ఒక కార్యక్రమంగా ఈ సంస్మరణ దినాన్ని పాటిస్తున్నారు గాని ప్రజలను భాగస్వాములుగా చేయలేకపోతున్నారు.దానికి కారణాలున్నాయి. స్వాతంత్య్రం వచ్చిన ఇన్ని సంవత్సరాల తర్వాత కూడా పోలీసులు మనలోంచి వచ్చిన వారేగా మరి మన పోలీసులుగా మనసా వాచా ఎందుకు సొంతం చేసుకోలేకపోతున్నాం?ఈ విషయాన్ని ఆలోచించినప్పుడల్లా అటు రాజకీయనాయకులూ, ఇటు ప్రజలూ నిత్యం కారణంగానో, అకారణంగానో విమర్శించడం స్వతంత్ర భారతదేశంలోని పోలీసుల నైతికతను దెబ్బతీసింది.వల్లభాయ్ పటేల్ లాంటి గొప్ప హోంమినిస్టర్ కొన్నేళ్లు ఉన్నట్లయితే మన పోలీసులకు దేశంలో సముచిత స్థానంతోపాటు దిశాదశ ఏర్పడి ఉండేది. రక్షణ-వ్యక్తికీ, సమాజానికి అవసరం. అందుకే పోలీసులను రక్షకభటులుగా పిలుస్తున్నారు. నేరపరిశోధన, నిరోధన పోలీసులవిధి. శాంతి భద్రతల పరిరక్షణ వృత్తిలో మరో ముఖ్యవిధి.బందోబస్తు, వి.ఐ.పి డ్యూటీలతోపాటు అనేక రకాల పనులు పోలీసులకు ఒప్ప చెప్పడంవల్ల అసలు విధులను వారు నెరవేర్చలేని పరిస్థితి క్రమంగాఏర్పడింది. సెక్యూరిటీ పేరుతో పోలీసులు గన్‌మాన్‌ల రూపంలో రాజకీయ నాయకులతోపాటు ఇతర ముఖ్య నాయకులకు అంతరంగిక సేవకులుగా మారిపోయారు. గౌరవప్రదమైన బాధ్యత నుంచి దాదాపు ప్రైవేట్ సేవకులుగా ప్రజలు పన్నుల రూపంలో ఇచ్చిన డబ్బుల్లోంచి ప్రభుత్వపరంగా జీతాలు పొందుతూ స్వరూప స్వభావాలనే మార్చేసుకున్నారు. ఈ తరహా డ్యూటీల్లోంచి పాలకులు, పోలీసులకు విముక్తి కల్పించినప్పుడే పోలీసుల యూనిఫాంకు రంగూ దర్పం అబ్బుతుంది. సమాజ రక్షణకే పోలీసులను వాడుకోవాలి. వ్యక్తిగత రక్షణలకు స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్, నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్ లాంటి ప్రత్యేక దళాలను ప్రభుత్వాలు ఏర్పరుచుకోక తప్పదు. ఆర్మీ బార్డర్ అవతల దేశ భద్రతకు వినియోగించబడుతుంది. పోలీసులు దేశంలో ప్రజల ఆస్తులను, ప్రాణాలను, రక్షించడానికి నియమించబడిన వ్యవస్థ. ఆర్మీకి శత్రువులు ఎవరో తెలుసు! పోలీసులకు ప్రజలే అప్పుడప్పుడు తాత్కాలికంగా శత్రుస్థానాన్ని ఆక్రమిస్తారు. అందుకనే పోలీసు వృత్తి సున్నితం కఠినం కూడా!. ఈ మధ్యకాలంలో ఆర్మీలో కంటే పోలీసుల్లోనే ప్రాణనష్టం ఎక్కువగా ఉండటానికి కారణం మతకల్లోలాలు,తీవ్రవాదం, ప్రాంతీయవాదం, ఉగ్రవాదం లాంటి సమస్యలు ఏర్పడుతుండడం వల్లనే! డ్యూటీలో ప్రాణాలు కోల్పోతున్న పోలీసుల త్యాగనిరతని గుర్తించడానికే ఈ సంస్మరణ దినోత్సవం చేసుకోవడం జరుగుతున్నది. అయితే పోలీసులు చట్టానికి బద్ధులుగాఉండి వృత్తిని నిర్వర్తించాలి. అంతేగాదు రాజ్యాంగానికి జవాబుదారీగా ఉండాలి. అనేక కారణాల వల్ల పోలీసులు ఆవిధంగా ప్రస్తుతం ఉండలేకపోవడం కలవరపర్చే సమస్యగా భావించకతప్పదు. అనేక సంస్కరణలు, ప్రభుత్వాలు పోలీసులలో తెచ్చేందుకు కమిటీలు వేశాయి. కానీ




నేడు అమర పోలీసు సంస్మరణ దినోత్సవం

వారిచ్చిన మార్గదర్శకాలు చాలా తక్కువగా కార్యరూపం దాల్చాయి. పోలీసులకు కావల్సింది నైతికస్థైర్యం, చట్టానికి బాధ్యులుగా వ్యవహరిస్తున్నప్పుడు ప్రోత్సహించే పాలకులు, గౌరవ ప్రదమైన జీతభత్యాలు, మార్పుకు అనుగుణంగా శిక్షణ,మానవత్వం కోల్పోని పనితీరు, వ్యవహారశైలీ, వారి కుటుంబాల కనీస సౌకర్యాల పట్ల శ్రద్ధ, ఆరోగ్య రక్షణ లాంటివి చాలు. కానీ స్వాతంత్య్రం వచ్చిన తర్వాత పోలీసు వ్యవస్థకు ఇవి అరకొరస్థాయిలోనే లభ్యపడ్డాయి. జవహర్‌లాల్ నెహ్రూ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు వారి పార్టీకి సంబంధించిన పెద్దనాయకుడి కొడుకు ఒక చిన్న ట్రాఫిక్ సమస్యలో ఇరుక్కున్నప్పుడు ప్రధాన మంత్రి జోక్యాన్ని ఈ విషయంలో అభ్యర్థించినప్పుడు 'అది హోంమినిస్టర్ పరిధిలోనిది- ఆయనకు నేను చెప్పను- నువ్వు కూడా అడగొద్దు అని సలహా ఇచ్చి పోలీసులు చట్టానికి బాధ్యులు,చట్టపరిధిలో పనిచేయకపోతే మూల్యం చెల్లించక తప్పదు అని చెప్పారట! అలాంటి పాలకులు ఈ రోజుల్లో ఉంటారనుకోవడం యుగధర్మం కాదని కలలు కనటమే. కొన్ని సంవత్సరాల క్రితం ఒక మంత్రిగారిని కలిసిన తర్వాత పోలీసు అధికారి ఇంటికి అదే మంత్రి రావడం ఆ అధికారికి ఆశ్చర్యం కలిగించింది. వచ్చిన పని తెలుసుకున్న తర్వాత ఆశ్చర్యం లోంచి తేరుకోలేని పరిస్థితి. ఇంతకూ ఆ మనిస్టరుగారు చెప్పిందేమిటంటే 'మీరు పోలీసు అధికారిగా నన్ను చూడటానికి వసతి గృహానికి వచ్చారు- అది నా హోదాకు సంబంధించినది. నేనిప్పుడు నా వ్యక్తిగత పనికోసం పిటిషన్ ఇవ్వడానికి మీ నివాసానికి వచ్చాను. న్యాయమనిపిస్తే చేయమని అర్థిస్తున్నాను అని! ఆ రోజులు వేరు. ఈరోజులు వేరు అని అనుకోవడం తప్పు! ఆ మనుషులు వేరు ఈ మనుషులు వేరు అనిఅనుకోవాలి. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా సంస్కరణలను గురించి విశ్లేషించుకోక తప్పదు. పోలీసు వృత్తి 'హైరార్కీ' మీద ఆధారపడి ఉంది. పోలీసుశాఖ అధినేతను మాత్రమే అన్నిటికీ బాధ్యుడిగా ప్రభుత్వాలు చేయాలి. అంతేగాని కింద ర్యాంకుల వారిని దగ్గరకు తీసి ఆటబొమ్మలుగా చేసి స్వలాభం కోసం పోలీసువృత్తిని భ్రష్టుపట్టించకూడదు! పాతరోజుల్లో ఒక ముఖ్యమంత్రి ఒకసారి అర్జెంటు పనిఉందని అప్పటి డి.జి.పిని పిలిచి ఆ సంగతి మర్చిపోయి వేరే పనిలో నిమగ్నమై ఉన్నతరుణంలో చాలాసేపు వెయిట్ చేసిన ఆ అధికారి ముఖ్యమంత్రి గారికి చెప్పండి వారు అర్జెంట్ అని పిలిచారు.బహుశా ఆపని అర్జెంట్ దశను దాటినట్లుంది. నా అవసరం లేనట్లుంది. కానీ మరింత అర్జెంటు పని నా కోసం వెయిట్ చేస్తున్నది. ఆ పని చూసుకొని వస్తాను'అని జారుకున్నారట! ఆ రోజుల్లో మర్యాదనూ, తెగువనూ అధికారులు సమపాళ్లలో మేళవించే చతురతను ప్రదర్శించేవారు. పోలీసుల పని పాలకులు చేయకూడదు.అప్పుడే పోలీసులను నిలదీసే హక్కు పాలకులకు ఉంటుంది. ప్రజలకు పోలీసు వృత్తిపరంగా అప్పుడే దగ్గరయి 'ప్రజాపోలీసు'గా మారుతాడు. పోలీసు యూనిఫాం దర్పాన్ని ఇవ్వాలి కానీ అహాన్ని ఇవ్వకూడదు. ప్రజలను శిక్షించడం కాదు చట్టానికి అప్పచెప్పటం వరకే తమ బాధ్యత అనుకున్న నాడు పోలీసులు వృత్తిపరంగా గౌరవించబడుతారు. కొందరు పోలీసులు సమర్థించలేని, చట్టాన్ని ఉల్లంఘించే పనులుచేసి ప్రజల ఆగ్రహానికి గురవుతారు.ఆధారాలు లేకుండానే అరెస్టులు చేయడం,అరెస్టు అత్యవసరమైనప్పుడు అలసత్వం ప్రదర్శించడం, ప్రజలు సహించరు. నేరం, చట్టం, అరెస్టు ముడిపడి ఉన్నబంధం. ఆ ముడిని సున్నితంగా విప్పిచట్టప్రకారం నేరం చేసినవాడిని అరెస్టు చేసినప్పుడే పోలీసులను ఎవరూ విమర్శించలేరు. లాఠీ-పోలీసులకు ఇచ్చింది.ప్రజలు చట్టాన్ని గౌరవించే రీతిలో లాఠీనిచూపి వ్యవహరించడానికే!లాఠీని స్వప్రయోజనాలకు వాడుకుంటే ప్రజలే లాఠీలుగా మారుతారు. పోలీసువృత్తి సున్నితమైనదీ-అందర్నీ సంతృప్తి పర్చలేనిదీ! కఠినమైనదీ! తమ్ముడు తనవాడైనా ధర్మం తప్పకూడదన్న సామెత ఊరికే రాలేదు.అనుభవం రంగరించి వాడుకలోపెట్టిన సామెత!ఎన్నికబుర్లు చెప్పినా పోలీసులంతా తతిమ్మా ఉద్యోగుల మాదిరి ఒక్కరోజు సమ్మెపేరుతోపనికి దూరమైతే జనజీవనం అస్తవ్యస్తం కాకతప్పదు.అందుకే పోలీసులు క్రమశిక్షణ తప్పకూడదు.ప్రజలు పోలీసులను గౌరవప్రదంగా చూడక తప్పదు.పోలీసుల త్యాగాలను ప్రజలు హృదయపూర్తిగాసంస్మరించుకొనే స్థితిని పోలీసులే తమనుతాము సంస్కరించుకొని తేక తప్పదు.అప్పుడే పోలీసుల త్యాగం వృథా పోదు. అమరులకు నిజమే నివాళి అక్టోబరు 21నాడే కాదు ప్రతిరోజూ లభిస్తుంది.●

21-10Pg5:Layout 1 1/1/02 11:43 AM Page 1





## నిఠారీ హత్య కేసు.. మొనీందర్ పంథేర్ నిర్దోషిగా విడుదల

**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** సంచలనం సృష్టించిన నిఠారీ హత్య కేసులో నిందితుడైన మొనీందర్ సింగ్ పంథేర్ శుక్రవారం గ్రేటర్ నొయిడాలోని లుక్సర్ జైలు నుంచి విడుదలయ్యారు. ఈ కేసులో ఆయనను అలహాబాద్ హైకోర్టు గత వారంలో నిర్దోషిగా తీర్పు చెప్పింది. 65 యేళ్ల వ్యాపారి మొనీందర్ పంథేర్ జైలు నుంచి విడుదలైన వెంటనే ఎవరితోనూ మాట్లాడకుండా నేరుగా తన కారులో కూర్చుని వెళ్లిపోయారు. సంచలనం సృష్టించిన 2006 సంవత్సరంనాటి కేసులో అలహాబాద్ హైకోర్టు గత సోమవారం మొనీందర్ పంథేర్‌ను నిర్దోషిగా ప్రకటించింది. ప్రాసిక్యూషన్ ఎలాంటి ఆధారాలు చూపించలేకపోయిందని కోర్టు స్పష్టం చేసింది. పంథేర్‌ను విడుదల చేయాల్సిందిగా కోర్టు ఆదేశాలు అందాయని, విడుదలకు అవసరమైన లాంఛనాలు పూర్తిచేసి ఆయనను విడుదల చేస్తున్నామని లుక్సర్ జైలు సూపరింటెండెంట్ అరుణ్ ప్రతాప్‌సింగ్ తెలిపారు.

## ఒత్తిడి చేసి, సంతకం చేయించారు: ట్విట్టర్‌లో మహువా ఆరోపణ



**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** తృణమూల్ కాంగ్రెస్ ఎంపి మహువా మొయిత్రా రాజకీయంగా తీవ్రస్థాయి విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఆమెపై వస్తోన్న ఆరోపణలు దుమారం రేపుతున్నాయి. దీనిపై మహువా ట్విట్టర్ వేదికగా సంచలన ప్రకటనచేశారు. ప్రధానమంత్రి కార్యాలయం హీరానందానిపై ఒత్తిడి తెచ్చి, తెల్లకాగితంపై సంతకం చేయించిందని అందులో పేర్కొన్నారు. ఆ కాగితంలోని సమాచారమే తర్వాత మీడియాకు లీక్ అయిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్టను దెబ్బతీసేందుకు గౌతం అదానీని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా లక్ష్యంగా చేసుకున్నారని హీరానందాని గ్రూప్ సిఇఒ దర్శన్ హీరానందాని పేర్కొన్నారు. అదానీ సంస్థపై లోక్‌సభలో ప్రశ్నలు సంధించడానికి మొయిత్రాకు హీరానందాని నగదు చెల్లించారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అదానీ లక్ష్యంగా పార్లమెంటులో ప్రశ్నలడగటానికి మొయిత్రా పార్లమెంటరీ లాగిన్‌ను ఉపయోగించుకున్నట్లు ఓ అఫిడవిట్‌లో హీరానందాని అంగీకరించినట్లు తెలిపింది. దాంతో అఫిడవిట్ విశ్వసనీయతను మహువా ప్రశ్నించారు. అలాగే పలు ప్రశ్నలు సంధించారు.' హీరానందానికి సిబిఐ, ఎథిక్స్ కమిటీ, ఇతర ఏ దర్యాప్తు సంస్థ ఇంతవరకు సమన్లు పంపలేదు. అలాంటప్పుడు అతడు ఆ అఫిడవిట్ ఎవరికి ఇచ్చినట్లు, ఆ అఫిడవిట్ ఎందుకు అధికారిక లెటర్‌హెడ్ రూపంలో లేదు, దానిని హీరానందాని సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయలేదు. కానీ కొన్ని ప్రత్యేకించిన మీడియా సంస్థలకు మాత్రమే ఆ సమాచారం లీక్ అయింది. అదానీని ప్రశ్నించే ధైర్యం చేసే ప్రతి నేతను అణచివేసే చర్యల్లో ఇది భాగం' అని తనపై వస్తోన్న ఆరోపణలను తీవ్రంగా వ్యతిరేకించారు. ఇదిలా ఉండగా, హీరానందాని లేఖ ఇంకా తమకు అందలేదని పార్లమెంట్ ఎథిక్స్ కమిటీ చైర్మన్ వినోద్ సోంకార్ చెప్పినట్లు కూడా కథనాలు వెలువడ్డాయి.

## భారత్‌లోని ఆ నగరాల్లో జాగ్రత్త.. మరోసారి కెనడా కవ్వింపు

**న్యూఢిల్లీ, అక్టోబరు ,20:** భారత్‌లోని తమ దేశ పౌరులు అప్రమత్తంగా ఉండాలని కెనడా అడ్వైజరీ జారీ చేయడం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు, దౌత్య సిబ్బందిని తగ్గించిన నేపథ్యంలో ముంబయి, చండీగఢ్, బెంగళూరులో కాన్సులర్ సేవలను నిలిపివేసిట్లు ప్రకటించింది. భారత్, కెనడా మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తలు మరింత ముదిరేలా కన్పిస్తున్నాయి. భారత్‌లో తమ దౌత్య సిబ్బందిని



తగ్గించుకున్నట్లు అధికారికంగా ప్రకటించిన కెనడా.. ఆ కాసేపటికే భారత్‌లో తమ పౌరులు అప్రమత్తంగా ఉండాలంటూ అడ్వైజరీ జారీ చేసి చండీగఢ్‌లో అన్నిరకాల ఇన్-పర్సన్ సేవలను నిలిపివేసినట్లు ప్రకటించింది. ఇటీవల చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో .. భారత్‌లో మీడియా,సామాజిక మాధ్యమాల్లో కెనడాపై వ్యతిరేక వ్యక్తమవుతోంది. ఈ క్రమంలోనే కెనడా- వ్యతిరేక ఆందోళనలు, ప్రదర్శనలు జరిగే అవకాశాలున్నాయి. కెనడియన్లపై బెదిరింపులు, వేదింపులు జరగొచ్చు. అందువల్ల ఢిల్లీ , ఎన్‌సీఆర్ ప్రాంతాల్లో కొత్త వ్యక్తులతో మీరు (కెనడియన్లు) జాగ్రత్తగా ఉండండి. వారికి ఎలాంటి వ్యక్తిగత వివరాలు చెప్పొద్దు. బెంగళూరు, చండీగఢ్, ముంబయిల్లోనూ అత్యంతం జాగ్రత్తగా ఉండండి. ఇక సాధారణంగా పెద్ద నగరాల్లో విదేశీయులు, పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని కొందరు చోరీలకు పాల్పడుతుంటారు. అందుకే, రద్దీ ప్రదేశాలకు వెళ్లినప్పుడు అప్రమత్తంగా ఉండడ్డి అని కెనడా తమ అడ్వైజరీలో పేర్కొంది. ఆ నగరాల్లో సిబ్బందిని ఉపసంహరించుకున్న దృష్ట్యా,. బెంగళూరు, ముంబయి. చండీగఢ్ నగరాల్లో అన్ని రకాల ఇన్-పర్సన్ సేవలను నిలిపివేస్తున్నట్లు కెనడా తన అడ్వైజరీలో వెల్లడించింది. దీంతో ఈ నగరాలోలన వ్యక్తిగత కాన్సులర్ సేవలు తాత్కాలికంగా నిలిచిపోయాయని తెలిపింద. ఈ ప్రాంత్లోని కెనిడియన్లు ఏదైనా అమసరమైతే ఢిల్లీలోని కెనడా హై కమిషన్‌ను సంప్రదించాలని సూచింది.

## 'ఒకేదేశం ఒకే ఎన్నిక' పై 25న కమిటీ సమావేశం

**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** ఒక దేశం ఒకే ఎన్నికల్ను నిర్వహణపై విధివిధానాలను ఏర్పాటు చేసిన కమిటీ తదుపరి సమావేశం ఈ నెల 25న జరుగనుంది. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అధ్యక్షతన తొలి అధికారిక సమావేశం ఈ ఏడాది ప్రారంభంలో ఢిల్లీలోని ఆయన నివాసంలో జరిగింది. హోం మంత్రి అమితాషా న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ కూడా పాల్గొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 2014 నుంచి ఏక కాలంలో పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలను సమర్థిస్తూ వస్తున్నారు. ఏక కాలంలో అటు పార్లమెంటు, ఇటు రాష్ట్ర అసెంబ్లీలకుఎన్నికలు జరగడం వల్ల ఆర్థిక భారం తగ్గుతుందని, పథకాల అమలు సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలవుతుందని చెబుతున్నారు. ఒకదేశం ఒకే ఎన్నికల విధానంపై అధ్యయానానికి కమిటీ ఏర్పాటు చేసినట్టు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారా మంత్రి ప్రహ్లాద్ జోషి గత సెప్టెంబర్1న ప్రకటించారు. కమిటీ అధ్యక్షుడిగా రామ్‌నాథ్ కోవింద్ నియమితులయ్యారు. హోం మంత్రి అమిత్‌షా, కాంగ్రెస్ ఎంపీ అధీర్ రంజన్ చౌదరి రాజ్యసభ మాజీ ఎంపీ గులాం నబీ ఆజాద్, మాజీ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ ఎన్‌కె సింగ్, లోక్ సభ మాజీ సెక్రటరీ జనరల్ సుభాష్ సి.కశ్యప్, సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే, మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషన్ సంజయ్ కొఠారి ఈ కమిటీ సభ్యులుగా ఉన్నారు.

## మాన్యువల్ స్కావెంజర్స్ మరణిస్తే రూ.30లక్షల పరిహారం ఇవ్వాలి: సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 20:** మురుగు కాలువలను శుభ్రం చేసే క్రమంలో అనేక మంది మాన్యువల్ స్కావెంజర్స్ ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది.చేతులతో మురుగును శుభ్రం చేసే కార్మికులు (మాన్యువలన స్కావెంజర్స్) మృతి చెందితే వారి కుటుంబాలకు ప్రభుత్వం భారతీ పరిహారం అందజేయాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. చేతులతో మురుగు కాల్వలను శుభ్రం చేస్తూ అనేకమంది చనిపోతున్నారని, పలువురు వైకల్యానికి గురయ్యారంటూ ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఈ పిల్‌ను జస్టిస్ రవీంద్రభట్, జస్టిస్ అర్వింద్ కుమార్ బెంచ్ విచారించింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాన్యువల్ స్కావేంజింగ్‌ను సమూలంగా నిర్మూలించేలా చర్యలు తీసుకోవాల్షి అని ఈ సందర్భంగా ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. చేతులతో మురుగు కాలువలను శుభ్రం చేస్తూ మృత్యువాత పడిన వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం రూ.30లక్షల పరిహారం చెల్లించాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. మాన్యువల్‌గా పనిచేస్తూ శాశ్వతంగా వైకల్యానికి గురైనవారికిరూ.20లక్షల చొప్పున రకరకాల వైకల్యానికి 10లక్షల చొప్పున ఇవ్వాలని తెలిపింది.

## యుద్ధంలో హీరోలు ఉండరు.. కేవలం బాధితులే
## సౌదీ అరేబియా ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ టర్కీ అల్ ఫైసల్

**రియాద్, అక్టోబరు 20:** యుద్ధాల్లో హీరోలు ఉండరని కేవలం బాధితులు మాత్రమే మిగులుతారని సౌదీ అరేబియా ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ టర్కీ అల్‌ఫైసల్ అన్నారు. ప్రజాపోరాటాలు, శాసనోల్లంఘన ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన తెలిపారు. శాసనోల్లంఘన ఉద్యమం భారతదేశంలో బ్రిటిష్, తూర్పు యూరప్‌లో సోవియట్ రాజ్యాధికారాలను కూలదోశాయని ఆయన గుర్తు చేశారు. దురాక్రమణ ప్రాంతాల్లో ప్రజలకు సహాయ నిరాకణ చేసే హక్కు ఉంటుందని తెలిపారు. పాలస్తీనాలో ఇజ్రాయెల్ దురాక్రమణను ఖండిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇజ్రాయెల్ సైన్యం



దురంహకారం గాజాలో విధ్వంసం సృష్టిస్తోందని అన్నారు. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంపై భిన్నాభిప్రాయాలు వెలువడుతున్న నేపథ్యంలో ఫైసల్ అభిప్రాయం విలువైనదిగా పేర్కొంటూ ఆయన మాట్లాడిన విడియోను కాంగ్రెస్ నాయకుడు మనీష్ తివారీ ఎక్స్ (ట్విట్టర్)లో షేర్ చేశారు. ఇస్లామిక్ ప్రతినిధిగా పేర్కొంటూ పిల్లలు, మహిళలపై క్రూరంగా దాడులకు పాల్పడుతున్న హమాస్ చర్యలను ఖండిస్తున్నట్లు ఫైసల్ అన్నారు. అమాయక పిల్లలు, మహిళలు, వృద్ధులను హతమార్చడం ఇస్లామిక్ సాంప్రదాయానికి విరుద్ధమని పేర్కొన్న ఆయన.. పవిత్ర స్థలాలను అపవిత్రం చేయడాన్ని కూడా ఇస్లాం అంగీకరించబోదని స్పష్టం చేశారు. ఇజ్రాయెల్ ప్రభుత్వంపై నైతికతను ప్రదర్శించడం పట్ల ఆయన హమాస్‌ను విమర్శించారు. ఇజ్రాయెల్‌లాగే హమాస్ కూడా పాలస్తీనా అధికార వర్గాలను తక్కువగా అంచనా వేయడంపై ఆయన మండిపడ్డారు. పాలస్తీనా ప్రజలు దుస్థితికి శాంతియుత పరిష్కారం కోసం సౌదీ అరేబియా చేస్తున్న ప్రయత్నాన్ని విధ్వంసం చేసి హమాస్ తీరును ఫైసల్ తప్పుపట్టారు. పాలస్తీనా ప్రజలపై విచణారహితంగా బాంబుల వర్షం కురిపిస్తున్న ఇజ్రాయెల్ తీరుపై ఫైసల్ మండిపడ్డారు. పాలస్తీనా వెస్ట్‌బ్యాంకులో పిల్లలు, మహిళల పట్ల ఇజ్రాయెల్ సైన్యం చేస్తున్న మారణకాండపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఈ దారుణాలకు అమెరికా సైతం వంత పాడటాన్ని తప్పుపట్టారు. దాదాపు 75 యేళ్లుగా ఈ దారుణాన్ని పాలస్తీనా ప్రజలు భరిస్తున్నట్లు చెప్పారు. 1948 నాటి పాలస్తీనా దురంతం పేరుతో వెలుగులోకి వచ్చిన 2014నాటి ఓ పత్రికా కథనంలో ఇజ్రాయెల్ సేనల పాత్రను ఆయన ఎండగట్టారు. ఈ యేడాది కూడా మే నుంచి జులై మధ్య 67 మంది పిల్లలతో సహా దాదాపు 450 మంది పాలస్తీనియన్లను పొట్టన బెట్టుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రక్తపాతాన్ని తక్షణమే నిలిపివేయాలని కోరారు. పాలస్తీనా భూభాగాలను ఇజ్రాయెల్ ఆక్రమించడాన్ని ఖండిస్తున్నానని ఫైసల్ తెలిపారు. అల్-అక్సా మసీదులోని ప్రార్థనా స్థలాలను ఇజ్రాయెల్ ఆక్రమించడాన్ని తీవ్రంగా విమర్శించారు. పాలస్తీనా స్త్రీలు, పిల్లలు పురుషులను నిర్బంధించారని మండిపడ్డారు. పాలస్తీనియన్ల చేతిలో చనిపోతున్న ఇజ్రాయెలీల పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ.. పాలస్తీనియన్ల హత్యలపై కనీసం విచారం వ్యక్తం చేయని పాశ్చాత్య మీడియా తీరును ఆయన తీవ్రంగా ఖండించారు.

### హమాస్ అధికార ప్రతినిధి అరెస్ట్!

హమాస్ మిలిటెంట్ సంస్థకు చెందిన అధికార ప్రతినిధి హమాస్ యూసఫ్‌ను ఇజ్రాయెల్ దళాలు అరెస్టు చేశాయి. గురువారం వెస్ట్‌బ్యాంక్‌లో నిర్వహించిన దాడుల్లో అతడిని అదుపులోకి తీసుకొన్నాయి. హమాస్ కోసం పలు కార్యకలాపాలకుపాల్పడుతున్నాడన్న ఆరోపణలపై అదుపులోకి తీసుకొన్నట్లు ఇజ్రాయెల్ అంతర్గత భద్రతా సంస్థ షిన్‌బెట్ ప్రకటించింది. పాలస్తానాలో ప్రభావవంతమైన నేతల్లో యూసఫ్ ఒకరు. ప్రస్తుతం హమాస్ అధికార ప్రతినిధిగా వ్యవహరిస్తున్నాడు. వెస్ట్‌బ్యాంక్‌లో హమాస్‌కు చెందిన కీలకమైన 60మంది సభ్యులను ఇజ్రాయెల్ బంధించింది. గతంలో యూసఫ్ దాదాపు 24ఏళ్ల జైల్లోనే గడిపాడు. అంతర్జాతీయ మీడియాలో కూడా హమాస్ ప్రతినిధిగా ఇతడు తరచూ కనిపిస్తుంటాడు. ఇజ్రాయెల్ వాయుసేన దాడులు



ఆపితే హమాస్ 200 మంది బందీలను విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేస్తుందని ఇటీవల కెనడాకు చెంది దిగ్లోబ్ అండ్ మెయిల్‌కు ఇతడే వెల్లడించారు. మరోవైపు గాజాను దిగ్బంధించడం అక్కడే తీవ్రమైన ఇంధన, నీటి,విద్యుత్తు కొరత ఏర్పడింది. అక్కడ చాలా వైద్యశాలలు మూతపడుతున్నాయి. ఈ విషయాన్ని ఐరాసాకు చెందినది కోఆర్డినేషన్ ఆఫ్ హ్యూమానిటేరియన్ అఫైర్స్ వెల్లడించింది. గాజా కార్యకలాపాలు నిర్వహించే కేర్ సంస్థకు చెందిన 60 కార్యాలయాలు, ఆసుపత్రులు మూతపడ్డాయని పేర్కొంది. మరోవైపు కేర్ సంస్థ గాజా డైరెక్టర్ హిబా టిబి ఓ ఆంగ్ల వార్త సంస్థతో మాట్లాడుతూ మాకు చమురు, ప్రజలకు పరిశుభ్రమైన నీరు అవసరం.ప్రస్తుతం ఇవి లభించడం గాజాకు కష్టమైపోయింది. దీంతోపాటు వైద్యశాలలకు, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లకు ఇంధన అవసరం చాలా ఉంది. ఇక్కడ నీరు, ఇంధన, విద్యుత్తు లభిస్తే.. పరిస్థితి కొంత మెరుగుపడుతుంది. పలువురి ప్రాణాలు కాపాడం సాధ్యపడుతుంది. అని అన్నారు. మరోవైపు గాజాకు మానవతా సాయం తరలించే అంశంపై చర్చిందేందుకు ఐరాస డైరెక్టర్ జనరల్ ఆంటోనియా గెటెరస్ సినాయ్ చేరుకున్నారు. దాదాపు రెండు వారాల నుంచి గాజాకు నీరు, ఇంధనం, విద్యుత్, ఆహారం అందడం లేదని ఐరాస అధికార ప్రతినిధి ట్వీట్ చేశారు.

## కొంపముంచిన అభ్యంతరకరమైన వ్యాఖ్యలు.. విడిపోతున్న ఇటలీ ప్రధాని జంట



**రోమ్, అక్టోబర్ 20:** ఇటలీ ప్రధాని జార్జియా మెలోని తన భాగస్వామితో విడిపోతున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు సోషల్ మడియలో పోస్టు పెట్టారు. ఇటలీ ప్రధాని జార్జియా మెలోని తన భాగస్వామి ఆండ్రియా గియాంబ్రునోతో విడిపోతున్నారు. పదేళ్ల తమ బంధం ముగిసిపోయిందని సామాజిక మాధ్యమాల వేదికగా ఆమె ప్రకటన చేశారు. గియాంబ్రునో చేసిన వ్యాఖ్యలే ఈ బంధం బీటలు వారడానికి కారణమైందని తెలుస్తోంది.౹ ఆండ్రియా గియాంబ్రూనోతో పదేండ్ల నా అనుబంధం ఇప్పటితో ముగిసిపోయింది. కొంతకాలంగా మేం ప్రయాణించే దారులు మారాయి. ఆ విషయాన్ని గుర్తించే సమయం ఆసన్నమైంద్షి అంటూ ఆమె తన పోస్టులో పేర్కొన్నారు. వీరిద్దరికి ఒక కుమార్తె ఉంది. దేశంలో వెలుగుచూసిన సామూహిక అత్యాచార ఘటనల గురించి కొద్దినెలల క్రితం ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్రదుమారం రేపాయి.వాటిపై గియాంబ్రునో ఓ మీడియా ఛానల్‌తో మాట్లాడుతూ.' మీరు సరదా గడిపేందుకు వెళ్లినప్పుడు తాగుతారు అయితే అప్పుడు అతిగా మద్యం సేవించకుండా ఉంటే.. మీరు ఇబ్బందుల్లో పడ్డారు. అత్యాచారాన్ని నివారించాలంటే. మీరు స్పృహ కోల్పోకుండా ఉండాల్షి అంటూ వ్యాఖ్యలు చేశారు. అవి కాస్త తీవ్ర విమర్శలకు దారితీయడంతో..ఎమద్యం సేవించేందుకు, డ్రగ్స్‌కోసం యువత బయటకు వెళ్లొద్దని చెప్పడమే నా ఉద్దేశం. బయట చెడు వ్యక్తుల నుంచి తప్పించుకునేందుకు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.అని సమర్థించుకునే ప్రయత్నం చేశారు. ఇటీవల కాలంలో మహిళా ఉద్యోగులను ఉద్దేశించి ఆయన అసభ్యకరమైన భాష వాడిన రికార్డింగ్‌లు వెలుగులోకి వచ్చాయి. అయితే తన భాగస్వామి ప్రవర్తనతో తాను ఎలాంటి సమాధానం ఇవ్వనని ఇదివరకు జార్జియా స్పష్టం చేశారు.

## వడ్డీరేట్ల పెంపు తప్పదు: ఫెడ్ ఛైర్మన్

**వాషింగ్టన్, అక్టోబరు 20:** ప్రస్తుతం నెలకొన్న అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో పకడ్బందీ ఆర్థిక వ్యవస్థ ఏర్పాటుకు వడ్డీరేట్లు పెంచాల్సిందేనని యుఎస్ ఫెడ్ రిజర్వ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ అన్నారు. ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసేందుకు ఈ నిర్ణయం ఉపయోగపడుతుందని తెలిపారు. అమెరికా ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం కావాల్సి ఉందని పావెల్ సంకేతాలి చ్చారు. ఇందుకు రానున్న రోజుల్లో వడ్డీరేట్లు పెంచక తప్పదని ప్రకటిం చారు. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టినా ఇంకా ఆందోళనకర స్థాయిలోనే కొనసాగుతున్నదని పేర్కొన్నారు. ద్రవ్యోల్బణం రెండు శాతానికి పడిపోయేంత వరకు వడ్డీరేట్లు పెంచే అవకాశం ఉందన్నారు. ఫెడరల్ రిజర్వ్ గతంలో లాగా వడ్డీ రేట్లను పెంచకపోవచ్చనే అభిప్రాయాలు ఉండేవి. కానీ పావెల్ తెలిపిన వివరాలతో గ్లోబల్ మార్కెట్లు, ఇండియన్ మార్కెట్లు నష్టాల్లో ట్రేడయ్యాయి. ఫెడరల్ రిజర్వ్ బెంచ్ మార్క్ రుణ రేటు 22 సంవత్సరాల గరిష్ఠ



స్థాయికి చేరుకుంది. అమెరికా ఆర్థిక వ్యవస్థను మాంద్యంలోకి నెట్టకుండా ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడమే ఇప్పుడున్న లక్ష్యంగా తెలుస్తుంది. గత సంవత్సరం జూన్‌లో గరిష్టస్థాయికి చేరిన ప్రధాన ద్రవ్యోల్బణం, ప్రస్తుతం సగానికిపైగా తగ్గినప్పటికీ, వడ్డీరేటు పెంపు ప్రక్రియ దీర్ఘకాలికంగా కొనసాగవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అమెరికాలో టెక్ షేర్లలో వచ్చిన అమ్మకాల వెల్లువ అక్కడి మార్కెట్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. యుఎస్‌లోబాండ్ల రాబడులు మరింతపెరగడం కూడా ప్రతికూలంగా మారింది.

## మస్క్ సంపద రూ.1.30 లక్షల కోట్లు ఆవిరి

**వాషింగ్టన్, అక్టోబరు 20:** ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ సంపద భారీగా క్షీణించింది. టెస్లా షేర్ల పతనమే అందుకు కారణం. జులై-సెప్టెంబరు త్రైమాసికంలో టెస్లా ఫలితాలు ఇన్వెస్టర్లను నిరాశపర్చాయి. దీంతో కంపెనీ షేర్లలో అమ్మకాలు వెల్లువెత్తాయి. టెస్లా షేర్ల పతనంతో మస్క్ సంపద లో 16.1 బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.1.30 లక్షల కోట్లు ఆవిరయ్యాయి. అయినప్పటికీ బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం 210 బిలియన్ డాలర్లతో ప్రపంచంలో అత్యంత ధనవంతుడిగా కొనసాగుతున్నారు. ఈ యేడాది మస్క్ సంపద ఇప్పటి వరకు 70 బిలియన్ డాలర్లు పెరిగింది. టెస్లా షేర్లు ఏకంగా 9.3 శాతం క్షీణించి 220.11 డాలర్ల వద్ద స్థిరపడింది. మస్క్‌కు ఈ కంపెనీలో 13శాతం వాటాలున్నాయి. ఆయన సంపదలో అత్యధిక భాగం టెస్లా షేర్లదే. ఇతర కంపెనీల నుంచి వస్తున్న పోటీని తట్టుకొని నిలబడేందుకు టెస్లా గత కొన్ని నెలల్లో కార్ల ధరలను భారీగా తగ్గించింది. దీంతో జులై-సెప్టెం బర్ త్రైమాసికంలో కంపెనీ నికర లాభం లో ఏకంగా 44 శాతం క్షీణత నమోదైంది. ఆదాయం కూడా విశ్లేషకుల అంచనాలను అందుకోలేకపోయింది. ఈ నేపథ్యంలో టెస్లా షేర్లలో పతనం నమోదైంది. టెస్లా ఆర్థిక ఒడుదుడుకుల ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కోగల దంటూ ఇప్పటి వరకు చెప్పిన మస్క్ ఫలితాల ప్రకటన సమయంలో కీలక వ్యాఖ్యలు చేశారు. వడ్డీరేట్ల పెంపు వల్ల ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చాలా తీవ్రంగా ఉందని వ్యాఖ్యానించారు. దీని వల్లే గిరాకీ నెమ్మదించిందని తెలిపారు. ఎలాంటి సవాళ్లు ఎదురైనప్పటికీ, కస్టమర్లకు అందించాల్సిన 1.8 మిలియన్ల కార్లను డెలివరీ చేసి తీరతామని టెస్లా తెలిపింది.



## నష్టాలను వీడని స్టాక్ సూచీలు

**ముంబై, అక్టోబరు 20:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు శుక్రవారం నష్టాలతో ముగిసాయి. ఉదయమే ప్రతికూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లకు ఏ దశలోలనూ కొనుగోళ్ల మద్దతు లభించలేదు. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు సూచీలపై ప్రభావం చూపాయి. మరోవైపు అమెరికా లో బాండ్ల రాబడులు పెరగడం, అధిక ముడి చమురు ధరలు సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. మరోవైపు ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం ఇంకా కొనసాగుతుండడం కూడా మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపింది. చివరికి సెన్సెక్స్ కోటక్ మహీంద్రా బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, టిసిఎస్, ఎన్‌టిపిసి, హెచ్‌డి ఎఫ్‌సి బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, నెస్లే ఇండియా, ఏసియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, సన్‌ఫార్మా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఐటిసి, టాటా స్టీల్, హిందుస్థాన్ యూనిలీవర్, ఎస్‌బిఐ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎల్‌అండ్‌టి, యాక్సిస్ బ్యాంకు, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, టాటా మోటార్స్, విప్రో వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. టిటాగఢ్ రైల్ సిస్టమ్స్ లిమిటెడ్‌కు రూ.350 కోట్ల ఆర్డర్ లభించింది. కంపెనీషేరు విలువ 5.85 శాతం క్షీణించి రూ.841.75 వద్ద నిలిచింది. జులై-సెప్టెంబర్ త్రైమాసికంలో సిఎస్‌బి బ్యాంకు నికర లాభం 10శాతం పెరిగి 133 కోట్ల రూపాయలకు చేరింది. కంపెనీ షేరు 1.46 శాతం క్షీణించి రూ.360 వద్ద నిలిచింది. ఈ యేడాది రెండో త్రైమాసికంలో సెంచరీ టెక్స్‌టైల్స్ ఆదాయం 10.5శాతం తగ్గి 1,103 కోట్ల రూపాయలకు చేరింది. కంపెనీ షేరు 6.80 శాతం పడిపోయి 1,079 రూపాయల వద్ద నిలిచింది.



# వాణిజ్యం

## అధిక వడ్డీరేట్లు ఎంతకాలమో చెప్పలేం: శక్తికాంత దాస్

**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** ద్రవ్యోల్బణం కట్టడికి రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా తీసుకున్న కఠిన మానిటరీ పాలసీ నిర్ణయాల మూలంగా వడ్డీరేట్లు గరిష్ఠస్థాయికి చేరాయి. అయితే ఇవి ఎంత కాలం ఉంటాయనే దానిపై ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంతదాస్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతానికైతే వడ్డీ రేట్లు ఇదే స్థాయిలో ఉంటాయని, ఇంకెంతకాలం అదే స్థాయిలో కొనసాగుతాయన్న దానికి కాలమే సమాధానం చెప్పాలని ఆర్‌బిఐ గవర్నర్ అన్నారు. ఢిల్లీలో జరిగిన ఓ సదస్సులో శుక్రవారం ఆయన మాట్లాడారు. ద్రవోల్బణం కట్టడికి కేంద్ర బ్యాంకులన్నీ వడ్డీరేట్లు పెంచాయి. భౌగోళిక రాజకీయ అనిశ్చిత పరిస్థితులు తోడవ్వడంతో మరింత దూకుడుగా ముందుకెళ్లాయి. ఈ క్రమంలో ఆర్‌బిఐ కూడా 2022 మే నుంచి దాదాపు 250 బేసిస్ పాయింట్ల మేర రెపో రేటును పెంచింది. ఈ యేడాది ఫిబ్రవరి నుంచి మాత్రం వడ్డీరేట్లలో ఎలాంటి మార్పు చేయనప్పటికీ, ఇప్పటికే రెపోరేటు 6.50శాతానికి చేరింది. అయితే ఈ రేట్లు ఎంతకాలం స్థిరంగా ఉంటాయో అప్పుడే చెప్పలేమని, కాలమే దానికి సమాధానం చెప్పాల్సి ఉంటుందని శక్తికాంత దాస్ ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ద్రవ్యోల్బణం, వృద్ధి



నెమ్మదించడం, ఆర్థిక అస్థిరత వంటి పలు సవాళ్లను ఎదుర్కొంటోందని ఈ సందర్భంగా శక్తికాంత దాస్ పేర్కొన్నారు. క్రూడాయిల్ ధర పెరుగుదల, బాండ్ల రాబడి పెరగడం వంటి తాజా సవాళ్లు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కలవరపెడుతున్నాయని చెప్పారు. ఎటువంటి విపత్కర పరిస్థితుల్లో అయినా బ్యాంకులు కనీస మూలధన అవసరాలను తీర్చగలవన్నారు. పూర్తి ఆర్థిక సంవత్సరానికిగాను జిడిపి వృద్ధి రేటు 6.5శాతంగా నమోదు కావొచ్చని అంచనా వేశారు. ఇక రూ.2 వేల నోట్లకు సంబంధించి మాట్లాడుతూ ఇంకా రూ.10వేల కోట్ల విలువైన నోట్లు వెనక్కి రావాల్సి ఉందని చెప్పారు. ప్రస్తుతం 19 ఆర్‌బిఐ ప్రాంతీయ కార్యాలయాల్లో మాత్రమే ఈ నోట్లను స్వీకరిస్తున్న విషయం విదితమే.

## అదానీ సిమెంట్ లోన్ రీఫైనాన్స్

**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** హిండెన్‌బర్గ్ నివేదిక తర్వాత సడలిన ఇన్వెస్టర్ల విశ్వాసాన్ని చూరగొనడం కోసం అదానీగ్రూప్ అనేకచర్యలు చేపడుతోంది. తాజాగా ఆ దిశగా మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. దాదాపు 3.5 బిలియన్ డాలర్లు విలువ చేసే రుణాన్ని రీఫైనాన్స్ చేయడానికి అంతర్జాతీయ బ్యాంకులు అంగీకరించినట్లు కంపెనీ శుక్రవారం ప్రకటించింది. రీఫైనాన్స్ అంటే రుణగ్రహీతకు మరిన్ని అను కూలమైన షరతులతో పాత రుణ స్థానంలో కొత్త రుణాన్ని ఇవ్వడం. ఎసిసి, అంబుజా సిమెంట్‌ను కొనుగోలు చేయడం కోసం అదానీ గ్రూప్ వివిధ సంస్థల నుంచి రుణం తీసుకుంది. 3.5 బిలియన్ డాలర్ల ఆ రుణాన్ని రీఫైనాన్స్ చేయడానికి 10 అంతర్జాతీయ బ్యాంకులు ముందుకు వచ్చినట్లు అదానీ సిమెంట్ తెలిపింది. వీటి కాలపరిమితి మూడేళ్లని వెల్లడించింది. ఈ పరిణామంతో ఇన్వెస్టర్లలో విశ్వాసం బలపడడంతో పాటు తమ గ్రూప్ కంపెనీలకు మూలధన మద్దతు ఉన్నట్లు నిరూపితమైందని పేర్కొంది. కంపెనీలషేర్ల ధరలను పెంచడం కోసం అదానీ గ్రూప్ అవకతవకలకు పాల్పడిందంటూ ఈ యేడాది ఫిబ్రవరిలో అమెరికాకు చెందిన షార్ట్‌సెల్లర్ ఆరోపించిన విషయం విదితమే. దీంతో గ్రూప్‌లోని నమోదిత సంస్థల మార్కెట్ విలువ భారీగా కుంగింది. అప్పటి నుంచి ఇన్వెస్టర్ల విశ్వాసం చూరగొనడానికి కంపెనీ అనేక చర్యలు చేపట్టింది.

## ఇన్ఫోసిస్ 'గ్లోబల్ జనరేటివ్ ఏఐ ల్యాబ్'!

**ముంబై, అక్టోబరు 20:** ప్రస్తుతం వ్యాపారంలో అస్థిరతలు కొనసాగుతున్నప్పటికీ దేశీయ ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ తన భవిష్యత్తుకు బాటలు కొనసాగిస్తోంది. మారుతున్న వ్యాపార వాతావరణంలో కొత్త అవకాశాలను అంది పుచ్చుకునేందుకు సిద్ధమవుతోంది. తాజాగా ఇన్ఫోసిస్ గూగుల్ క్లౌడ్‌తో తన అనుబంధాన్ని విస్తరిస్తోంది. పరిశ్రమకు అవసరమైన ఏఐ పరిష్కారాలను, ప్లాట్‌ఫారమ్‌లను అభివృద్ధి చేయడానికి ఇన్ఫోసిస్ కొత్త గ్లోబల్ జనరేటివ్ ఏఐ ల్యాబ్‌లను సృష్టిస్తోంది. దీని కోసం 20వేల మంది ఉద్యోగులకు ఇన్ఫోసిస్ శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. గూగుల్‌వర్క్ స్పేస్ ద్వారా వెర్టెక్స్ ఏఐ, డ్యూట్ ఏఐలపై వారికి శిక్షణ అందిస్తోంది. తాజా శిక్షణ కార్యక్రమం ద్వారా అన్ని రకాల జనరేటివ్ ఏఐ ప్రాజెక్టు డెవలప్‌మెంట్, ఇంప్లిమెంటేషన్, మేనేజ్ చేసే నైపుణ్యాలు కలిగిన టెక్కీలను ఇన్ఫోసిస్ దీని ద్వారా సిద్ధం చేసుకుంటోంది. గూగుల్ క్లౌడ్, ఇన్ఫోసిస్ మధ్య కూటమి కొనసాగుతోంది. వీటి ద్వారా యాంటి మనీలాండరింగ్, మార్కెటింగ్, సప్లై చైన్ వంటి రంగాల్లో సేవలను మెరుగుపరిచేందుకు ఏఐ సూట్స్ తీసుకురావాలని చూస్తోంది. ఇన్ఫోసిస్ చాలా కాలంగా ఏఐ స్పేస్‌లో పెట్టుబడులు పెడుతోందని సిఇఒ సలీల్ పరేఖ్ పేర్కొన్నారు. ట్రాన్స్ఫార్మేటివ్ బిజినెస్ సొల్యూషన్స్ అందించడంలో ఏఐ తోడ్పడుతుందని అన్నారు. ఉత్పాదకతను వేగవంతం చేయడానికి మా అనేక ఆఫర్లలో దీనిని ఇంట్రిగ్రేట్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇన్ఫోసిస్ టోపాజ్, ఇన్ఫోసిస్ కోబాల్ట్ బలం, నైపుణ్యాన్ని ఉపయోగించుకుని ఎంటర్‌ప్రైజెస్ కోసం వ్యాపార పరివర్తనను ప్రారంభించడంలో జెన్ ఏఐ ప్లాట్‌ఫారమ్‌ల సూట్‌ను అభివృద్ధి చేయడానికి గూగుల్ క్లౌడ్‌తో కలిసి పని చేస్తుందని ఇన్ఫోసిస్ తెలిపింది.

## రూ.వెయ్యి నోటుపై ఆర్‌బిఐ కీలక ప్రకటన

**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** రూ.వెయ్యి కరెన్సీ నోట్లు తిరిగి మళ్లీ తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చాలా రోజుల నుంచి వార్తలు వస్తున్నాయి. పెద్ద నోట్లను రద్దు చేసి వాటి స్థానంలో తీసుకొచ్చిన రూ.2వేల నోటును కూడా చలామణిలోంచి ఉపసంహరించుకున్న క్రమంలో రూ.వెయ్యి నోటు తీసుకొస్తారన్న వానదలు మరింత పెరిగాయి. ఈ క్రమంలో తాజాగా ఈ విషయంపై క్లారిటీ ఇచ్చింది ఆర్‌బిఐ. ప్రస్తుతం రూ.వెయ్యి నోట్లను మళ్లీ ప్రవేశపెట్టే ఆలోచన ఏదీ తాము చేయడం లేదని స్పష్టం చేసింది. రూ.వెయ్యి నోట్లను మళ్లీ రీఇంట్రడ్యూస్ చేస్తారనే వార్తలు పూర్తిగా ఊహాజనితం అని కొట్టి పారేసింది. రూ.2వేల నోట్లను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించిన తర్వాత తెరపైకి రూ.1000 నోట్ల రీఎంట్రీ వార్తలు వచ్చాయి. ఈ అంశంపై అప్పుడే క్లారిటీ ఇచ్చారు రిజర్వ్ బ్యాంకు గవర్నర్ శక్తికాంత దాస్. 'ఆ వార్తలు పూర్తిగా ఊహాజనితం. ప్రస్తుతం అలాంటి ప్రతిపాదనలు ఏమీ లేవు' అని స్పష్టం చేశారు గవర్నర్ శక్తికాంత దాస్.

21-10Pg6exHMNWJQE:Layout 1 1/1/02 12:44 PM Page 1



# శ్రీశక్తి పీఠంలో మంత్రి ఆర్.కె.రోజా



**రామచంద్రాపురం, అక్టోబర్ 20 ప్రభాతవార్త:** రాయలచెరువు సమీపంలో వెలసియున్న శ్రీ శక్తి పీఠాన్ని శుక్రవారం రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి ఆర్.కె.రోజా సందర్శించారు. కుర్తాళం పీఠాధిపతి శ్రీసిద్ధేశ్వరానంద మహాభారతి స్వామి ఆధ్వర్యంలో దశరా మహోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో మాతాజీ రమ్యానంద భారతిని సందర్శించి ఆశీర్వాదం తీసుకున్నారు. పీఠం ప్రాంగణంలో వెలసియున్న మరకతశక్తి కాళీమాతాను, శేత వారాహిదేవిలను దర్శించుకున్నారు. స్వామీజీ మంత్రికి నూతన వస్త్రాలను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీఠం నిర్వహకులు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# గోనెపూడి గ్రామంలో వాగులో పడి అన్నదమ్ములు మృతి

**నరసరావుపేట, (పల్నాడుజిల్లా) అక్టోబర్ 20, ప్రభాతవార్త :** మండలంలోని గోనెపూడి గ్రామంలో ప్రమాదవశాత్తు అన్నదమ్ములు ఇరువురు వాగులో పడి మృతిచెందారు. గ్రామానికి చెందిన వెలుగు చెంచయ్య - కోటేశ్వరమ్మల దంపతులకు వెలుగు మణికంఠ, నవీన్ ఇరువురు కుమారులు. వారు గ్రామంలోని వాగు వద్దకు ఆడుకునేందుకు వెళ్ళారు. ప్రమాదవశాత్తు వాగులో పడి ఊపిరాడకపోవడంతో వారు మృతిచెందారు. కాగా గ్రామస్తులు వాగులో పడిన వారిని గుర్తించే సమయానికే నీటిలో ఊపిరాడక కనుమూసినట్లు కుటుంబసభ్యులు తెలియజేశారు. కాగా వారి మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# రాష్ట్రంలో సమగ్ర భూసర్వే విధానం బాగుంది : అస్సాం అధికారి గొట్మారె

**విజయవాడ, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** మన రాష్ట్రంలో జరుగుతున్న సమగ్రభూసర్వే విధానం భావితరాలకు సైతం మార్గదర్శిగా ఉందని అస్సాం ల్యాండ్ రికార్డ్స్, సర్వేడైరెక్టర్, పరిపాలనాసంస్కరణల, శిక్షణాశాఖ కార్యదర్శి శంతను పి.గొట్మారె కొనియాడారు. రాష్ట్రంలో జరుగుతున్న భూముల సర్వే విధానాన్ని అధ్యాయనం చేసేందుకు రాష్ట్రానికి వచ్చిన ఆయన గత రెండురోజులుగా క్షేత్రస్థాయిలో పర్యటించి సర్వేవిధానాన్ని పరిశీలించారు. శుక్రవారం విజయవాడలోని సర్వేసెటిల్‌మెంట్ భూరికార్డుల కమీషనర్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. రాష్ట్రసర్వేసెటిల్‌మెంట్, భూమిరికార్డుల కమీషనర్ సిద్ధార్థజైన్, అదనపు సంచాలకులు గోపాలకృష్ణరోణంకి కమీషనర్ కార్యాలయంలోని సెంట్రల్ క్వాలిటీ చెక్ ల్యాబ్‌ను గొట్మారెకు చూపించి అక్కడ



జరుగుతున్న రికార్డుల తనిఖీ విదానాన్ని ఆయనకు వివరించారు. విభిన్నస్థాయిల్లో జరుగుతున్న నాణ్యతాప్రమాణాల తనిఖీపట్ల గోట్మారె ప్రత్యేక ఆసక్తి కనపరచారు. సిద్ధార్ధజైన్ రాష్ట్రంలో దశలవారీగా జరుగుతున్న రీసర్వే పురోగతిని గోట్మారెకు వివరించారు. సర్వేప్రాజెక్టులో కీలకఅంశాలుగా ఉన్న మీభూమి పోర్టల్, రీసర్వే ఎండ్‌టూఎండ్ ప్రాసెస్, సర్వేకోసం విలేజ్ సర్వేయరల్ నియామకం, రీసర్వే బృందాల మొహరింపు, కార్స్‌నెట్ వర్క్, ఓఆర్ఐల ఉత్పత్తి, వెక్టరైజేషన్, గ్రౌండ్ ట్రూధింగ్, గ్రౌండ్‌వెరిఫికేషన్ ప్రక్రియ, వివాదాల పరిష్కర యంత్రాంగం, రీసర్వేరికార్డుల జనరేషన్ తదితర అంశాలను సిద్దార్ధజైన్ వివరించారు. ఈకార్యక్రమంలో సంయుక్త సంచాలకులు ప్రభాకరరావు, సర్వేఅకాడమీ వైస్‌ప్రిన్సిపాల్ కుమార్, కాకినాడ ప్రాంతీయ సంయుక్తసంచాలకులు కెజియా.కుమారి.

స్పెషల్ ఆఫీసర్ ఉదయభాస్కర్, సెంట్రల్ సర్వే ఆఫీస్ సహాయసంచాలకులు శ్రీనివాసరెడ్డి, ప్రాజెక్టుడైరెక్టర్ యం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సీమ రైల్వే సహకార సొసైటీ ఎన్నికల్లో 79 శాతం పోలింగ్

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 20 ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాలతోపాటు కర్ణాటక తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల పరిధి వరకు విస్తరించి ఉన్న గుంతకల్లు దక్షిణమధ్య రైల్వే ఉద్యోగుల సహకార పరపతి సొసైటీ పాలక మ ండలికి జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మొత్తం 5,585 ఓట్లకుగాను 4,426 ఓట్లు పోల్‌కాగా, మరో 202 పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో కలిపి గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో మొత్తం 79 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో మొత్తం 21 పోలింగ్ కేంద్రాల్లో జరిగిన పోలింగ్ వివరాలు ఇలా ఉన్నాయి. గుంతకల్లులోని సీనియర్ డిపిఓ కార్యాలయం పోలింగ్ కేంద్రంలో మొత్తం 551 ఓట్లు ఉండగా, 432 ఓట్లు పోల్ అయి 78 శాతం పోలింగ్ నమోదైంది. అలాగే ఎస్ఎంఆర్ పోలింగ్ కేంద్రంలో మొత్తం 474 ఓట్లకు గాను 307 ఓట్లు పోల్ అయి 65 శాతం పోలింగ్ జరిగింది. స్థానిక డీజిల్ షెడ్‌లో 387 ఓట్లకుగాను 348 ఓట్లు పోల్ అయి 90 శాతం పోలింగ్ నమోదైంది. సిటిటిఐ కేంద్రంలో 268 ఓట్లకుగాను 140 ఓట్లు పోల్ అయి 52 శాతం పోలింగ్ జరిగింది. యస్‌యస్‌ఇ/పివే కేంద్రంలో మొత్తం 279 ఓట్లకుగాను 205 ఓట్లు పోల్ అయి 73 శాతం పోలింగ్ జరిగింది. గుత్తి స్టేషన్‌లో మొత్తం 270 ఓట్లకు గాను 211 ఓట్లు పోల్ అయి 78 శాతం, డీజిల్‌షెడ్‌లో మొత్తం 433 ఓట్లకుగాను, 211 ఓట్లు పోల్ అయి 78 శాతం పోలింగ్ నమోదైంది. అనంతపురంలో మొత్తం 188 ఓట్లకు గాను 137 ఓట్లు పోల్ అయి 73 శాతం, మదనపల్లెలో 42 ఓట్లకుగాను 37 ఓట్లు పోల్ అయి 88 శాతం, పాకాలలో మొత్తం 83 ఓట్లకుగాను 60 ఓట్లు పోల్ అయి 72 శాతం, తిరుపతిలో మొత్తం 260 ఓట్లకుగాను 208 ఓట్లు పోల్ అయి 80 శాతం, సిఆర్ఎస్ తిరుపతిలో మొత్తం 465 ఓట్లకుగాను 418 ఓట్లు పోల్ అయి 90 శాతం పోలింగ్ నమోదైంది. రేణిగుంటలో మొత్తం 402 ఓట్లకుగాను 285 ఓట్లు పోల్ అయి 71 శాతం, ముద్దనూరులో 145 ఓట్లకుగాను 104 ఓట్లు పోల్ అయి 72 శాతం, కడపలో మొత్తం 249 ఓట్లకుగాను 168 ఓట్లుపోల్ అయి 67 శాతం, నందలూరులో మొత్తం 215 ఓట్లకుగాను 150 ఓట్లు పోల్ అయిన 70 శాతం పోలింగ్ జరిగింది. యాద్గిర్‌లో మొత్తం 213 ఓట్లకుగాను 158 ఓట్లు పోల్ అయి 74 శాతం, రాయచూరులో మొత్తం 313 ఓట్లకుగాను 246 ఓట్లు పోల్ అయి 79 శాతం, ఆధోనిలో మొత్తం 128 ఓట్లకుగాను 97 ఓట్లు పోల్ అయి 76 శాతం, డోన్‌లో మొత్తం 154 ఓట్లకుగాను 108 ఓట్లు పోల్ అయి 70 శాతం, జమ్మలమడుగులో మొత్తం 66ఓట్లకుగాను 54 ఓట్లు పోల్ అయి 88 శాతం ఓట్లు పోల్ అయ్యాయి.

# అభివృద్ధి నిరోధకుడు చంద్రబాబు : మంత్రి పెద్దిరెడ్డి

**చౌడేపల్లి, అక్టోబర్ 20 ప్రభాతవార్త :** రాష్ట్రాభివృద్ధి నిరోధకుడు, ప్రజాసంక్షేమ పథకాల ఆకంటకుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విమర్శించారు. బోయకొండ గంగమ్మకు ఆయన పట్టు వస్త్రాలందించినంతరం గంగాపురంలో నూతన ధర్మకర్తల మండలి సభ్యుల అభినందన సభ ఏర్పాటు చేసారు. ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పతంలో పయనిస్తోందన్నారు. ఓర్వలేని చంద్రబాబు నాయుడు కోర్టులకెళ్ళి కేసులు బనాయించి పనులు అడ్డుకొంటున్నాడన్నారు. ప్రతి ఇంటికీ నీరందించాలనే సంకల్పంతో ముందుకు వెళుతున్నామన్నారు. ఈప్రాంత నీటి కష్టాలను చూసిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి 3రిజర్వాయర్లు మంజూరు చేయించి పనులు చేపట్టామనీ, అయితే వాటిని అడ్డుకొనే క్రమంలో చంద్రబాబు కేసులు పెట్టారన్నారు. త్వరలో కేసులు తొలగిపోయి పనులు ప్రారంభించి మంచినీరు, సాగునీరు కొరతను అధిగమిస్తామన్నారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు బూటకపు హామీలతో వస్తారనీ, అతని జిమ్ముక్కులను ప్రజలు తిప్పికొట్టాలన్నారు. ఎన్నికల హామీలను నిలబెట్టుకోవడంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ముందుంటారన్నారు. ఆయన్ను మరలా ముఖ్యమంత్రిగా ప్రజలు ఎన్నుకొని మరింతగా అభివృద్ధి చెందేలా చూద్దామని ఆయన పిలుపునిచ్చారు. వైకాపా ప్రభుత్వానికి ముందు పుంగనూరు అభివృద్ధి తర్వాత ఏమి చేశామో అందరికీ తెలుసన్నారు. రాగల 40యేళ్ళ అభివృద్ధిని 4యేళ్ళల్లో చేశామనీ, మిగిలిపోయిన పనులు ఎన్నికల్లోపు చేసి చూపిస్తామన్నారు. పుంగనూరుకు బైపాస్, ఆర్టీసీ డిపో, ప్రతి గ్రామానికి తారు, సిమెంట్ రోడ్లు వంటి పనులు చేపట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలచిపోయామన్నారు. శక్తిక్షేత్రం బోయకొండ, అగస్తీశ్వరస్వామి ఆలయం, రాజనాలబండ, చౌడేపల్లిలోని మృత్యుంజయేశ్వరాలయం, వేణుగోపాలస్వామి ఆలయం వంటి చరిత్రగల ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణతో ముందుకు వెళుతున్నామన్నారు. రాబోయే ఎన్నికల్లో అభివృద్ధి నిరోధకులకు తగని గుణపాఠం చెప్పి వైఎస్.జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా నిలబెట్టి రాష్ట్రాన్ని మరింతగా అభివృద్ధి దిశగా పయనించేలా చూడాలన్నారు. చిత్తూరు ఎంపి ఎన్.రెడ్డెప్ప, తంబళ్ళపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, జడ్పీ ఛేర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, ఎమ్మెల్సీ భరత్, వైకాపా రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, రాష్ట్ర జానపద కళల అభివృద్ధి కార్పోరేషన్ ఛేర్మన్ కొండవీటి నాగభూషణం, రాష్ట్ర దృశ్యకళలు అకాడమీ సభ్యుడు కూరపర్తి అంజిబాబు, పికెఎం హుడా ఛేర్మన్ వెంకట్రెడ్డి, బోయకొండ ఛేర్మన్ నాగరాజరెడ్డి, జడ్పీటీసీ నడింపల్లి దామోధర్‌రాజు, రాష్ట్ర పాల ఏకరిల కార్పోరేషన్ సభ్యుడు లడ్డు రమణ, చౌడేపల్లి, పుంగనూరు ఎంపిపిలు గాజుల రామ్మూర్తి, అక్కిసాని భాస్కర్‌రెడ్డి, నాయకులు మిద్దింటి శంకరనారాయణ, కృష్ణమూర్తి, చంద్రారెడ్డి యాదవ్, తొండా శ్రీరాములు, బోయకొండ రఘు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శివయ్యసేవలో వివియస్ లక్ష్మణ్

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 20 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో శుక్రవారం రద్దీ ఓ మోస్తరుగా ఉంది. అతిధులు ఽకూడా గణనీయంగా వచ్చారు.అధికారికంగా దేవస్థానం అందించిన సమాచారం మేరకు 20వేల మంది భక్తులు దర్శించుకున్నారు. తిరుమలేశుని సన్నిధిలో బ్రహ్మోత్సవాలు జరుగుతున్నా భక్తుల సంఖ్య గణనీయంగా తగ్గింది.వరుస సెలవుల సందర్భంగా వచ్చే భక్త జనులు కూడా రాలేదు.దాంతో వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్లను సుదర్శనం చేసుకున్నారు. శుక్రవారం ప్రముఖ మాజీ క్రికెటర్ వివియస్ లక్ష్మణ్ కుటుంబసభ్యులతో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.అమ్మవారికి శుక్రవారం సందర్భంగా బంగారు చీర అలంకారం చూపరులకు వేయి కళ్ళు చాలవన్నట్లు తీర్చి దిద్దారు.అధికారికంగా అందించిన సమాచారం మేరకు రాహుకేతుదోష నివారణ పూజలు 1921 జరిగాయి ఇక అభిషేకాలు ఽకూడా పరిమితంగా



ఉండటంతో భక్తులు సుదర్శనం చేసుకున్నారు. స్వామి అమ్మవార్ల అభిషేకాలు 38 జరిగాయి.అలాగే ఏకాదశ రుద్రాభిషేకాలు 20జరిగినట్లు పేర్కొన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తులకు భక్తి పారవశ్యం కల్పించుటకు దసరా సందర్భంగా అమ్మవారి గర్భగుడి ఎదురుగా ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు ఇట్టే ఆకట్టుకుంటుంది. ఒక్కొక్క రోజు ఒక్కొక్క అలంకారంతో బొమ్మల కొలువు రూపొందించటంతో భక్తులు భక్తి భావంతో దర్శించుకుంటున్నారు. అంతేకాక మూల విరాట్లు జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారుకు బంగారుచీర అలంకారం వజ్రకిరీటం కన్నులుమిరుమిట్లు గొల్పుతుంది. ఇక ఆలయంలోని బెజవాడ కనకదుర్గమ్మ విగ్రహం వద్ద అలంకారాలు అకట్టుకుంటున్నాయి.దసరా సందర్భంగా ఆలయానికి నిత్య కళ్యాణం పచ్చతోరణం అన్నట్లు మామిడి చెట్లు, అరటిచెట్లతో ముస్తాబు చేసారు.

# కాత్యాయని అలంకారంలో జ్ఞాన ప్రసూనాంబ నవరాత్రి ఉత్సవాలతో ఆలయాల్లో సందడి

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 20 ప్రభాతవార్త** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో పండగలు సంబరాల్ని నింపుతున్నాయి. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో అమ్మవారు జ్ఞాన ప్రసూనాంబ దేవిగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. శుక్రవారం నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జ్ఞాన ప్రసూనాంబ దేవిని కాత్యాయని అలంకారం నిర్వహించారు.ఈ అలంకారం భక్తుల్ని ఇట్టే ఆకట్టుకునేటట్లు తీర్చి దిద్దారు. ఇక్కడ వెలసిన దేవేరి శివయ్యకొసం తపస్సు చేసి జ్ఞానాన్ని పొందిందికాబట్టి జ్ఞాన ప్రసూనాంబగా వెలసి భక్తుల మనోరథాన్ని తీర్చుతున్నారు. శుక్రవారం ఉదయం రాహుకాల సమయంలో దేవి ఆలయాలు మహిళా భక్తులతో కిట కిట లాడాయి.కనకాచలంపై వెలసిన దుర్గమ్మ ఆలయానికి వేకువజాము నుంచి భక్తులు బారులు తీరారు. పట్టణ నలుమూలల నుంచి మహిళలు ముత్యాలమ్మగుడివీధి, పిట్టలవారి సందు మార్గంలోంచి కొండపైకి చేరుకున్నారు. అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. పిండిదీపాలను వెలగించారు. అమ్మవారికి విశేష అలంకారాలు జరిపారు. ఈ ఏడాది ఉత్సవాలకు సంబంధించి ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధికారులు, సిబ్బంది, అర్చకులకు స్పష్టమైన ఆదేశాలు జారి చేసారు. వచ్చిన భక్తులు దర్శనం చేసుకునేందుకు వీలు కల్పించటమే కాకుండా సకల సదుపాయాలు



కల్పించాలన్నారు.ఆలయంలోనే కాకుండా అనుబంధంగా కూడా పలు ఆలయాలు వెలసి ఉన్నాయి. ఇక్కడ దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విశేష అలంకారాలు నిర్వహిస్తున్నారు. పోటీలు పడి అలంకారాలు జరుపుతున్నారు. ఆలలయానికి అనుబంధంగా ముత్యాలమ్మ ఆలయం ఏడు గంగమ్మల ఆలయం అలాగే కనకాచలంపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయాలు ఉన్నాయి. పూర్వ కాలం నుంచి దసరా ఉత్సవాలంటే కనకాచలంపై వెలసి దుర్గమ్మ ఆలయమే చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు గుర్తింపు.ఇక్కడ 9 రోజులపాటు ఉత్సవాలను నిర్వహించటం ఆనవాయితి. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో నియమించిన శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి అనుబంధంగా ఉన్న ఆలయాలకు మహాకుంభాభిషేకం నిర్వహిస్తున్నారు. సాధారణంగా 12 సంవత్సరాలకొక మారు నిర్వహించాల్సిన మహాకుంభాభిషేకాలు శాస్త్ర ప్రకారం నిర్వహించటం లేదు.ఈ దుస్థితిని గుర్తించిన ప్రస్తుత శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి,ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రతి ఆలయానికి మహాకుంభాభిషేకం నిర్వహించాలని నిర్ణయించి నూతనత్వాన్ని కల్పించారు. ఈ ఏడాది నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహిళల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేసారు.ఉత్సవాలకు భారీ ఎత్తున మహిళలు హాజరై మొక్కులు తీర్చుకుంటున్నారు.ఇక ముత్యాలమ్మగుడి వీధిలని ముత్యాలమ్మ ఆలయంలోనూ, ఏడుగంగమ్మలు వెలసిన ఆలయాల్లో విశేష పూజలు నిర్వహిస్తున్నారు.

# సబ్ జూనియర్స్ బాల్ బ్యాడ్మింటన్‌లో ఆంధ్ర జట్టు విజయకేతనం

## 24 రాష్ట్రాలు పాల్గొన్న జాతీయ స్థాయి పోటీల్లో ఛాంపియన్‌షిప్ కైవసం రన్నర్స్‌గా నిలిచిన బాలికల జట్టు -జాతీయ స్థాయిలో రాణిస్తున్న రాష్ట్ర క్రీడాకారులు

**నగరి, అక్టోబరు 20 ప్రభాతవార్త:** జాతీయ స్థాయి సబ్ జూనియర్స్ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో బాలుర విభాగంలోను, డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ పోటీల్లోను ఆంధ్ర జట్టు విజయకేతనం ఎగురవేసి ఛాంపియన్‌షిప్‌ను గోల్డ్ మెడల్స్‌ను కైవసం చేసుకుంది. జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి బాలాజీ శుక్రవారం వివరాలను వెల్లడించారు. బాల్ బ్యాడ్మింటన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు ప్రతి ఏడాది నిర్వహించే పోటీల్లో భాగంగా ఈ



ఏడాది ఛత్తీస్‌ఘడ్ బిలాయ్‌లోజాతీయ స్థాయి పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ నెల 15 తేదీ నుంచి 19 తేదీ వరకు నిర్వహించిన ఈ పోటీల్లో 24 రాష్ట్రాలకు చెందిన జట్లు పాల్గొన్నాయన్నారు. తొలి నుంచి ప్రతిభను కనబరస్తూ అన్ని జట్లు ఓడిస్తూ ఫైనల్‌కు చేరుకున్న జట్టు ఫైనల్స్‌లో తెలంగాణ జట్టును ఓడించి ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకుందన్నారు. అలాగే డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్‌లోను ఆంధ్ర జట్టు ఛాంపియన్ అయిందన్నారు. బాలికల జట్టు ప్రతిభను చాటి ఫైనల్‌కు చేరుకున్నా తమిళనాడు జట్టుతో ఓటమిపాలవడంతో రన్నర్‌గా నిలిచిందన్నారు. క్రీడలకు, క్రీడాకారులకు అత్యంత ప్రోత్సాహం లభిస్తుండడంతో ఈ సాధన సాధ్యమైందన్నారు. ఛాంపియన్‌గా నిలిచిన బాలుర రాష్ట్ర జట్టులోను, రన్నర్‌గా నిలిచిన బాలికల రాష్ట్ర జట్టులోను ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరచారు. జిల్లా నుంచి బాలుర విభాగంలో చిత్తూరు జిల్లా, నగరి పట్టణానికి చెందిన కె.సి.తేజేష్, బాలికల విభాగంలో తిరుపతి జిల్లా పెళ్ళకూరు మండలం అక్కగారిపేటకు చెందిన ఆర్.ప్రశాంతి రాష్ట్రజట్టులోస్థానం పొంది జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిభకనబరచి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. జాతీయస్థాయిలో నిర్వహించిన పోటీలో అత్యంత ప్రతిభ కనబరచి ఛాంపియన్ షిప్ సాధించిన ఆంధ్ర, రాష్ట్ర జట్టుకు రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి రోజా ప్రశంసలు అందజేశారు. రాష్ట్ర క్రీడాకారులు ఇతర రాష్ట్రాల వారికంటే ముందంజలో ఉంటారని నిరూపించారన్నారు.

# పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలి




నగరిలో దీక్ష చేస్తున్న ఉపాధ్యాయులు

**నగరి, అక్టోబరు 20 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు నగరి డివిజన్ పరిధిలోని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరవధిక దీక్ష శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారం చేపట్టిన ఒక్క వారంలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని ప్రతిపక్షనేతగా హామీ ఇచ్చినటువంటి ముఖ్యమంత్రి ప్రస్తుతం తన హామీ నిలబెట్టుకోవాలని పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలని ఉద్యోగ ఉపాధ్యాయ భవిష్యత్‌కు అత్యంత ప్రమాదకరంగా ఉన్నటువంటి సీపీఎస్, జీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి ఉద్యోగ ఉపాధ్యాయ భవిష్యత్‌కు భరోసా కల్పించాలని దీక్షలో పాల్గొన్న పలువురు నాయకులు పేర్కొన్నారు. ఎన్నికల్లో హామీ ఇవ్వని పలు రాష్ట్రాలు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రస్తుతం పునరుద్ధరిస్తున్నాయి. ఇటువంటి సందర్భంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులకు ఆమోదయోగ్యం కానటువంటి, విధి విధానాలు కూడా లేనటువంటి జీపీఎస్ విధానాన్ని ప్రస్తుతం అమలు చేయకుండా ఆపి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని గట్టిగా కోరడం జరిగింది. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తే భవిష్యత్‌లో అంటే రాబోయే వంద సంవత్సరాల్లో పెన్షనర్లకై ఖర్చు పెట్టేటువంటి ప్రభుత్వ వ్యయం భారీగా పెరిగి అది ఆర్థిక సంక్షోభానికి దారి తీస్తుందని ఇప్పుడు ఉన్న ప్రభుత్వం నేతలు మోసపూరితమైనటువంటి ప్రకటనలు చేస్తున్నారు ఇది ఉద్యోగ ఉపాధ్యాయులు ఖండిస్తున్నారు. 2024 జరగబోయే ఎన్నికల్లో పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసేటటువంటి పార్టీలకే ఉద్యోగ ఉపాధ్యాయ కుటుంబాలు పూర్తి మద్దతు ఇస్తుందని ఓట్ ఫర్ ఓపీఎస్ నినాదంతో ఉద్యోగ ఉపాధ్యాయ కుటుంబ సభ్యులు కలసి ముందుకు వెళ్తారని ప్రస్తుత ప్రభుత్వానికి హెచ్చరించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎన్.మణిగండన్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు కె.కుప్పరాజు, కె.వంశీకృష్ణ, నగరి మండల కామ్రేడ్స్ మాసిలామణి, యువరాజు, హరిదాసు, ఆనందయ్య, షణ్ముగం, ఎస్.గాయత్రి, బి.జె.సురేష్‌బాబు, విజయ కుమార్, మణి, ఇక్బాల్, పి.ప్రకాష్, నింద్ర మండల కామ్రేడ్స్ భువనేశ్వరి విజయపురం మండలం కామ్రేడ్స్ సి.రవి, కె.రూబెన్, టి.ఎన్.జనార్ధన్, చంద్రకళ, పి.సుధ, రామకృష్ణ, జి.సురేష్‌బాబు, ఎం.జి.సురేష్, పూర్ణచంద్ర, నగరి డివిజన్ పరిధిలోని యూటీఎఫ్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ అంతటా వైఎస్సార్సీకి అనుకూలంగా ఉంది

## -జగన్మోహనరెడ్డి పరిపాలనలో ప్రతి ఇంటికి మేలు జరిగింది : ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, అక్టోబర్ 20, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ అంతటా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉందని, ప్రతి ఇంటికి మేలుచేసిన ఘనత కేవలం సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డికి మాత్రమే దక్కుతుందని ప్రభుత్వవిప్, టిటిడి పాలక మండలి సభ్యులు, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని బి కన్వెన్షన్ హాలులో శుక్రవారం జరిగిన వైఎస్ఆర్‌సిపి కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కుల, మత, ప్రాంత పార్టీలకు అతీతంగా ప్రతి ఇంటికి మేలు చేసే విధంగా సిఎం జగనన్న పరిపాలన కొనసాగుతోందని, ప్రజలకు ఆయనపట్ల గల సదభిప్రాయాన్ని ప్రతి కార్యకర్తల ప్రతి ఇంటికి తీసుకువెళ్ళి రాబోవు ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చెయ్యాలని ఉదయభాను కోరారు. సిఎం సహకారంతో జగ్గయ్యపేట నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధిపథంలో నడిపిస్తున్నామన్నారు. అయినప్పటికీ అభివృద్ధి పనులు జరుగుతుంటే ఓర్వలేక, మంచిపేరు వస్తుందేమోనన్న భయంతో ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ వారు అభివృద్ధి పనులకు అడ్డుపడుతూ కోర్టుల్లో పిటీషన్లు వేస్తున్నారని ఆరోపించారు. ఎవరు ఎన్ని రకాలుగా అడ్డుపడినా అభివృద్ధి పనులను అమలుచేస్తున్నామన్నారు. ఇప్పటికే ప్రజల చిరకాల వాంఛగావున్న పాసింజర్ రైలు గురించి ఢిల్లీ వెళ్ళి అక్కడ రైల్వేశాఖ మంత్రిని, రైల్వేశాఖ చైర్మన్‌లతో మాట్లాడి అతి త్వరలో పాసింజర్ రైలు ఏర్పాటుకు తాము చేసిన కృషి ఫలిస్తోందని సంతోషం వ్యక్తం చేశారు. పర్యాటక కేంద్రంగా ఊరచెర్వును రూ.5 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని, రూ.75 లక్షలతో షాదీఖానా ఏర్పాటు, రూ.2.50 కోట్లతో టిటిడి కళ్యాణ మండప నిర్మాణం, రూ.14 కోట్లతో ఫోర్‌లైన్ నిర్మాణం, రూ.3 కోట్లతో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి, రూ.1 కోటితో రెండు నూతన అర్బన్ హెల్త్ సెంటర్ల ఏర్పాటు ఇప్పటికే జరిగిందన్నారు. పెనుగంచిప్రోలు మండలంలో మూడు కోట్లతో మంచినీటి పైపులైన్ ఏర్పాటుచేసి ప్రతి ఇంటికి పంపులు మంజూరు చేస్తున్నామన్నారు. వత్సవాయి మండలంలో రూ.4 కోట్లతో మంచినీటి పైపులైన్లు ఏర్పాటుచేస్తున్నామన్నారు. వైఎస్ఆర్‌సిపి రీజనల్ కో-ఆర్డినేటర్, ఎంఎల్‌సి మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలంతా పార్టీకి అనుకూలంగా ఉండటం వలన అక్కడ జగనన్నను, ఇక్కడ ఉదయభానును మంచి మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. గ్రామాల్లో పార్టీ కార్యకర్తలు, నాయకుల మధ్య చిన్నచిన్న అభిప్రాయబేధాలు ఉండటం సహజమేనని వాటిని చర్చల ద్వారా పరిష్కరించుకుని అందరూ కలిసి పార్టీ విజయానికి పాటుపడాలని విజ్ఞప్తిచేశారు. కాగా సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కెడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, యార్డు చైర్మన్ మానేపల్లి నాగబ్రహ్మం, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు. పట్టణంలో విప్ ఉదయభాను ఏర్పాటుచేసిన రాజన్న ఉచిత భోజన కార్యక్రమంలో శుక్రవారానికి 80వ రోజుకు చేరుకోగా 850 మంది పేదలు, అనాధలు, నిరాశ్రయులు, కార్మికులు భోజనంచేసి ఆకలి తీర్చుకున్నారు.




వైఎస్ఆర్‌సిపి కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

# బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

## ● హైదరాబాద్ నుంచి మహారాష్ట్రకు స్మగ్లింగ్

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త :** హైదరాబాద్ నుంచి ఇతర ప్రాంతాలకు రేషన్ బియ్యం స్మగ్లింగ్ ఆగడం లేదు. నగరంలోని పలు ప్రాంతాల నుంచి తక్కువ ధ రకు సేకరించిన రేషన్ బియ్యాన్ని జహీరాబాద్‌లో దాచవుంచి అక్కడి నుంచి ఎక్కువ ధరకు మహారాష్ట్రలో అమ్ముతున్న వైనం ఇది. ఇద్దరు వ్యక్తులు ఈ గోల్‌మాల్ వ్యవ హారానికి పాల్పడుతుండగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు రట్టుచేశారు. ఈ సందర్భంగా 23,500 కిలోల రేషన్ బియ్యం బస్తాలతో పాటు దీనిని తరలిస్తున్న ఇద్దరు నేరగాళ్ల తో పాటు లారీని కూడా జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు శుక్రవారం మీడియాకు వెల్లడించారు. ఓల్డ్ మలక్‌పేట్‌కు చెందిన మహమ్మద్ ఇమ్రాన్ (30) ఓ రౌడీషీటర్. రేషన్ బియ్యం స్మగ్లింగ్‌లో ఆరితేరిన ఇతనిపై ఇప్పటికే అనేక కేసులున్నాయి. స్థానికంగా పాన్ షాప్‌ను నిర్వహించే ఇ తను ఇదే సమయంలో రేషన్ బియ్యం స్మగ్లర్‌గా ఆరితేరాడు. మలక్‌పేట్‌తో పాటు చుట్టుపక్కన గల ప్రాంతాలలో మురికివాడల ప్రజల నుంచి కిలో ఏడు రూపాయల చొప్పున రేషన్ బియ్యం కొని దానిని జహీరాబాద్‌లోని ఓ గోదాములో దాచి వుంచే వాడు. ఆ తరువాత ఇదే బియ్యాన్ని 30 రూపాయలకు కిలో చొప్పున అమ్ముతుంటా డు. ఈ బియ్యాన్ని మహారాష్ట్రలోని నాందేడ్‌కు చెందిన సమద్ బేగ్ అమీర్ బేగ్ (22) అనే మరో స్మగ్లర్ కొనేవాడు. ఇతను ఈ బియ్యాన్ని మహారాష్ట్రలో మరింత ఎక్కు వ ధరకు అమ్ము తుంటాడు. కాగా ఇమ్రాన్ కొన్ని రోజులుగా ఆయా ప్రాంతాల మురికి వాడల నుంచి 23వేల 500 కిలోల రేషన్ బియ్యాన్ని ఖరీదు చేశాడు. ఈ బియా ్యన్ని ఒక లారీలో లోడ్ చేసి జహీరాబాద్‌కు తరలిస్తుండగా సమాచారం అందుకున్న సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ నేతృత్వంలోని పోలీసు బృందం, పౌర సరఫరాల విభాగం అధికారులు గురువారం రాత్రి మలక్‌పేట్ వద్ద దాడిచేసి పట్టుకున్నారు.




టాస్క్‌ఫోర్స్ పోలీసులకు పట్టుబడిన రేషన్ బియ్యం, ఇద్దరు స్మగ్లర్లు



## సరస్వతీ దేవిని దర్శించుకున్న కాయల



విశాఖపట్నం, అక్టోబర్ 20, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 24వ వార్డు నక్కవానిపాలెం రేశపువానిపాలెం గ్రామస్థులు గ్రామ కమిటీల ఆహ్వాన మేరకు ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంటరెడ్డి రేసపువానిపాలెం శ్రీ భూలోకమాత దేవి, శ్రీ శాంతి స్వరూపిణి దుర్గాదేవి, గాంధీ నగర్ లక్కీ యూత్ - మిగతా 11లో

## శ్రీవిద్యాలక్ష్మీ అలంకరణలో కనకమహాలక్ష్మీ



విశాఖపట్నం, అక్టోబర్ 18, ప్రభాతవార్త

శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శరన్నవరాత్రి మహోత్స వములు శ్రీ అమ్మవారి దేవస్థానం శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవ ములలో భాగంగా శుక్రవారం శ్రీ దేవి నవరాత్రి మహోత్సవ సంకల్పం మండపారాధన, కలశస్థాపన, సప్తశతి, మహావిద్యా, శ్రీ చక్ర నవావరణా ర్చన పూజలు మహాలక్ష్మి హోమం జరుపబడింది. శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవములలో శ్రీ అమ్మవారు శ్రీ విద్యా లక్ష్మి అమ్మవారి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. విశాఖపట్నం వారులుగా కాగా శ్రీ అమ్మవారికి 9రోజులు అలంకరిం చుటకు పట్టు చీరులు లక్కీ షాపింగ్ మాల్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్, విశాఖ పట్నం సమర్పించారు. శుక్రవారం శ్రీ అమ్మవారిని దర్శించుకున్న ప్రము ఖులులలో సిహెచ్ వంశీకృష్ణ యాదవ్ ఎమ్మెల్సీ - మిగతా 11లో

## ఐటీ పరిశ్రమలకు అడ్డాగా విశాఖ

### - ఎంపీ విజయసాయి రెడ్డి



విశాఖపట్నం, అక్టోబర్ 20, ప్రభాతవార్త ప్రతినిధి :

అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గుర్తింపు పొందిన విశాఖ నగరం ఇప్పుడు ఐటీ పరిశ్రమలకు ప్రధాన కేంద్రంగా మారుతోందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి వి.విజయసాయి రెడ్డి అన్నారు. సోషల్ మీడియా వేదికగా శుక్రవారం పలు అంశాలను ఆయన వెల్లడించారు. ప్రముఖ ఐటీ దిగ్గజ సంస్థ విప్రో విశాఖలో కార్యకలాపాలను విస్తరిస్తోందన్నారు. ఈ మేరకు ప్రాజెక్టు లావెండర్ పేరుతో సంస్థ అధికారంగా ప్రకటించిందన్నారు. డేటా సెంటర్‌గా అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తోందని 1000 సీట్లతో విస్తరిం చాలని నిర్ణయించిందన్నారు. ప్రభుత్వంతో జరిపిన చర్చలు సఫల మైనట్లు తెలిపారు. సంస్థ విశాఖ బ్రాంచ్ వీడిఐ, క్లౌడ్ ప్రాజెక్టుల కేంద్రంగా కొనసాగుతోందన్నారు. ఇటీవల ప్రముఖ ఐటీ దిగ్గజ సంస్థ ఇన్ఫోసిస్ కార్యాలయాన్ని సీఎం జగన్ చేతులమీదుగా ప్రారంభోత్సవం చేసిన సంగతి విధితమే. దిగ్గజ సంస్థల రాకతో విశాఖకు అనేక ఐటీ కంపెనీలు క్యూ కడుతున్నాయని ఆయన చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నేరుగా పేదల ఖాతాల్లోకి 2.38 లక్షల కోట్లు జమ చేసిందన్నారు. పారదర్శకతే ప్రామాణికంగా ఒక్క రూపాయి అవినీతి లేకుండా నాలుగేళ్లలో అక్కచెల్లెమ్మలు ఖాతాల్లో నగదు జమచేసిన ఘనత సీఎం దేనని పేర్కొన్నారు.

# ప్రజారోగ్యమే జగనన్న సురక్ష లక్ష్యం

### - వైసిపి పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్



11లో



## గిరిజన ప్రాంతాల్లో సిసి రోడ్లు ప్రారంభించిన బూడి



12లో

## విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

### - నాలుగో తరగతి సెక్యూరిటీ పారిశుధ్య సిబ్బందికి -బట్టలు, మిఠాయిలు పంపిణీ



11లో

## చంద్రబాబు అరెస్టు ముమ్మాటికీ కుట్రే

### -టిడిపి దక్షిణ నియోజకవర్గ ఇన్చార్జి గండి బాబ్జీ



11లో

## విశాఖ రైల్వేస్టేషన్లో బేబీ ఫీడింగ్ సెంటర్

### -ప్రారంభించిన ఎంపీ జీవీఎల్



11లో

## రాజకీయ పార్టీలకు అతీతంగా పథకాలు

### -అందించిన ఘనత వైకాపాది-బస్సుయాత్రను విజయవంతం చేయండి
### -వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి పిలుపు



11లో

## వై ఏపీ నీడ్స్ జగన్‌పై సమీక్ష సమావేశం

### -ప్రాంతీయ సమన్వయకర్త డా.వై.వి.సుబ్బారెడ్డి



11లో

### జగనన్న ఆరోగ్య సురక్షతో...

## ప్రతి పేద వాడికి ఉచిత వైద్యసేవలు

### - గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి



12లో

## విశాఖలో తరచూ టిడిపి నేతల హౌస్ అరెస్ట్

### -ఎక్కడికి కదలనివ్వకుండా అడ్డుకుంటున్న పోలీసులు -దీనిపై హైకోర్టు ఆశ్రయించిన గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం, అక్టోబర్ 20, ప్రభాతవార్త

విశాఖపట్నంలో తరచు టిడిపి నేతలను హౌస్ అరెస్ట్ చేయడంతో పాటుగా ఎక్కడికి కదలనివ్వకుండా పోలీసులు అడ్డుకుంటున్నారు. ఈనేపథ్యంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హైకోర్టును ఆశ్రయించారు. ఈ సందర్భంగా ఆయన స్వేచ్ఛగా బయటకు వెళ్లేందుకు ఎలాంటి అడ్డంకులు చెప్పరాదని పోలీసులు నేరుగా జోక్యం చేసుకోరాదంటూ శుక్రవారం హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది.

## సరస్వతీదేవి అలంకరణలో కన్యకాపరమేశ్వరి

-1500 మంది విద్యార్థులచే సరస్వతి పూజలు



11లో






## అనకాపల్లి జోన్ అభివృద్ధి పనులపై కమిషనర్ సమీక్ష



11లో

## విజేత స్కూల్‌లో సరస్వతీదేవి పూజ



**ఆరిలోవ, అక్టోబర్ 20, ప్రభాతవార్త**

స్థానిక 11వ వార్డు ఆరిలోవ ప్రాంతంలో ఉన్న విజేత స్కూల్‌లో స్కూల్ అధినేత వై.సి. రాజు ఆధ్వర్యంలో ఘనంగా సరస్వతీ దేవి పూజ కార్యక్రమం నిర్వహించారు. జ్ఞాన సరస్వతి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి చిన్నారులకు ఉచితంగా సామూహిక అక్షరాభ్యాస నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్, పలక, బలపం ప ంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పదో వార్డులో మహాఅన్నదానం

**ఆరిలోవ, అక్టోబర్ 20, ప్రభాతవార్త**



స్థానిక 10వ వార్డు పాత డైయిరీ ఫారం వద్ద దసరా నవరాత్రుల పురష్కరించుకొని శుక్రవారం మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైఎస్సా ఆర్ సీపీ సీనియర్ నాయకులు అక్కరమాని వెంకటరావు హాజరై భక్తులు ఆయన చేతులు మీదుగా ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు వైదా నారాయణరావు, కంట్రెడ్డి కన్నబాబు, కంటుబోతు తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులచే సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాలు

**విశాఖపట్నం అక్టోబర్ 20, ప్రభాతవార్త**

శ్రీకరకచెట్టు పోలమాంబ అమ ్మవారి దేవస్థానంలో మంగళధ్వని మంత్రాలతో అత్యంత వైభవంగా శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్స వాలు, ధర్మప్రచార వారోత్స వాలు సాంప్రదాయరీతిలో ఘనంగా జరుగుతున్నాయి. సన్నిధిలో వేంచేసి ఉన్న పోలమాంబ కుంచుమాంబ, నిలమాంబ అమ్మవార్లకు ఉత్స వమూర్తికి ఉపాలయాల్లో ఉన్న అమ్మవార్లకు శ్రీ దుర్గాదేవికి ప్రత్యేక పూజలు కుంకుమార్చనలు జరిపి చండీహోమాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మూలా నక్షత్రం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో చిన్నారులచే సామూహికంగా అక్షరాభ్యాసాన్ని నిర్వమించారు అక్షరాభ్యాసంలో పాల్గొన్న చిన్నారులకు దేవస్థానం తరుపున పలకలను చాక్పీసులను చాక్లెట్లను అమ్మవారి లడ్డు ప్రసాదాన్ని అందజేయడం జరిగింది. సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా శ్రీ వెంకట అన్నమాచార్య సేవా ట్రస్ట్ మహిళా బృందంచే కోలాటం , నాట్య దీపిక అకాడమీ విద్యార్థులచే కూచిపూడి నృత్య ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ వ్యాఖ్యాతగా వ్యవహరించగా ఆలయ ఈవో కే గాయిత్రి ఆలయ చైర్మన్ శంకర్‌రెడ్డి ఆలయ అర్చకులు సిబ్బంది నగరానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## తిరుపతి బ్రహ్మోత్సవాలలో పేటకు చెందిన

### హరిప్రియ మిత్రమండలి కోలాటం!!

### ప్రత్యేక ఆకర్షణగా సంజన ప్రియహాసినీ వేషధారణ



**పాయకరావుపేట, అక్టోబర్ 20 ప్రభాతవార్త**

తిరుమల తిరుపతి దేవస్థానం బ్రహ్మోత్స వాల్లో అనకాపల్లిజిల్లా పాయకరావుపేటకు చెందిన హరిప్రియ మిత్రమండలి కోలాటం నిర్వహించింది. ఈకోలాటం పలువురు భక్తులను ఆకట్టుకుంది. ఈకోలాటంలో శ్రీకృష్ణవేషదారణ వేసిన సంజనప్రియహాసినీ భక్తులను ప్రత్యేకంగా ఆకట్టుకుంది. విశాఖపట్నంనకు చెందిన దాససాహిత్యప్రాజెక్టు గురువర్యులు శర్మ, శిరీష ఆధ్వర్యంలో హరిప్రియ మిత్రమండలి తిరుపతిలో ఈకోలాటం నిర్వహించింది. పాయకరావుపేటకు చెందిన హరిప్రియ మిత్రమండలి సభ్యులు నిర్వహించిన కోలాటం టివీలుద్వారా వీక్షించిన పలువురు స్థానిక భక్తులు కోలాట నిర్వహకులను అభినందించారు.

## పాల్తేరులో జగనన్న ఆరోగ్య సురక్ష

**పాయకరావుపేట, అక్టోబర్ 20 ప్రభాతవార్త**



మండలంలోని పాల్తేరు గ్రామం లోని సచివాలయం-1పరిధిలో జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని గ్రామసర్పంచ్ గోసలకృష్ణ ప్రారంభించారు. జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్న పాఠశాల ప్రాంగణంలో పలువురు ఆరోగ్యపరీక్షలు చేయించకున్నారు. ఆరోగ్యసురక్ష కార్యక్రమం జరగడానికి ముందు గ్రామంలో వాలంటీర్లు సచివాలయ సిబ్బంది ఇంటింటా తిరిగి అనారోగ్యంగా ఎవరు ఉన్నారో వారిని గుర్తించారు. వారికి జగనన్న సురక్ష పథకం క్రింద బుధవారం నిర్వహించిన మెడికల్ క్యాంపులో ఫ్యామిలీకాన్సె ప్ట డాక్టర్‌తో పాటు మరోఇద్దరు డాక్టర్లు వైద్యపరీక్షలు చేపట్టారు. పరీక్షలు అనంతరం పేషెంట్లుకు ఉన్న రోగాన్ని బట్టి అవసరమైతే ఆరోగ్యశ్రీ పథకంక్రింద వైద్యసేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఎండీఓ సాంభశివరావు అన్నారు. ఇంటింటికీ తిరిగి వాలంటీర్లు సచివాలయసిబ్బంది రోగులు ఎవరైనా ఉంటే జల్లెడపట్టి వెతకాలని సిఎం జగన్మోహన్‌రెడ్డి మండలస్థాయి అధికారులకు ఆదేశాలు జారీచేససిన సంగతి తెలిసిందే. ఇప్పటివరకూ జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం విజయవంతంగా నడిచింది. తమకు వైద్యసేవలు సక్రమంగా అందించడం లేదని ఎవరువద్దనుండి పిర్యాదులు రాలేదు. ఇదేవిధంగా అధికారులు జాగ్రత్తలు తీసుకుంటే రోగుల సమస్యలు పరిష్కారం అవుతాయని పలువురు భావిస్తున్నారు. ఈకార్యక్రమంలో ఇవోపిఆర్‌డి సత్యనారాయణ, సచివాలయ-1సిబ్బంది పలువురు ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

## వైవిసుబ్బారెడ్డిని కలిసిన బోడపాటిశ్రీను

**పాయకరావుపేట, అక్టోబర్ 20 ప్రభాతవార్త**



ఉత్తరాంధ్రారీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డిని సౌత్‌సెంట్రల్‌రైల్వే జెడ్‌ఆర్‌సిసి సభ్యులు తుని టౌన్‌ఎస్సీ సెల్‌కన్వీనర్ బోడపాటిశ్రీను మర్యాదపూర్వరంగా కలిసి పుష్పగుచ్ఛం చేతికి అందించారు. నర్సీపట్నం పార్టీకార్యాలయానికి ఉత్తరాంధ్రారీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి విచ్చేసారు. సుబ్బారెడ్డికి తాను పార్టీకి చేసిన సేవాకార్యక్రమాలను విపులంగా వివరించడం జరిగిందని అలాగే ఇందుకు సంభందించిన ఫైళ్ళను సుబ్బారెడ్డికి చూపించినట్లు బోడపాటిశ్రీను ఈసంధర్భంగా తెలియచేసారు.

## దుర్గామల్లేశ్వరి అలయంలో సరస్వతి అమ్మవారిగా ప్రత్యేక అలంకరణ

**మాకవరపాలెం అక్టోబరు 20 ప్రభాతవార్త ః**



శరన్ననవరాత్రి ఉత్స వాల్లో భాగంగా మాకవరపాలెం బి.సి కాలనీలో వేంచేసిన దురా ్గమల్లేశ్వరి అలయంలో శుక్రవారం 6వ రోజు మూలనక్ష్మిత్రం అమ్మవారిని సరస్వతి అమ్మవారిగా అలంకరణ చేసారు. ఈమేరకు శుక్రవారం సరస్వతి అవతారంలో అలంకరించిన అమ్మవారిని భక్తులు ఉదయం నుంచి అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. అయల ప్రదాన అర ్చన స్వాములు కొమ్మనమంచి మల్లికార్జునశర్మ అధ్వర ంలో దసరా నవరాత్రి ఉత్స వాలు ప్రతీ రోజు వేధమంత్రోచ్చరణ నడుమ కార్యక్రమాలు అత్యంత సాంప్రదాయ పద్దతిలో సాగుతున్నారు. ఈరోజు మూలానక్ష్మిం సరస్వతి అమ్మవారి అలంకరణ కావడంతో విధ్యార్థ ్ధులచే పుస్తక పఠన కార్యక్రమం చేయించారు. దుర్గామల్లేశ్వరి అలయంలో అమ్మవారికి పలురకాలు వంటకాలతో అమ్మవారికి 108 రకాల పిండి వంటకాలతో కూడిన సారే పెట్టి భారీ ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమంలో మాకవరపాలెం బి,సి కాలనీ నుంచి గ్రామంలో ప్రదాన కూడల్లిలో భారీగా సారే ఊరేగింపు ప్రత్యేక అకర్శనగా నిలిచింది.


## చిన్నారులచే సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాలు

**విశాఖపట్నం అక్టోబర్ 20, ప్రభాతవార్త**

శ్రీకరకచెట్టు పోలమాంబ అమ ్మవారి దేవస్థానంలో మంగళధ్వని మంత్రాలతో అత్యంత వైభవంగా శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్స వాలు, ధర్మప్రచార వారోత్స వాలు సాంప్రదాయరీతిలో ఘనంగా జరుగుతున్నాయి. సన్నిధిలో వేంచేసి ఉన్న పోలమాంబ కుంచుమాంబ, నిలమాంబ అమ్మవార్లకు ఉత్స వమూర్తికి ఉపాలయాల్లో ఉన్న అమ్మవార్లకు శ్రీ దుర్గాదేవికి ప్రత్యేక పూజలు కుంకుమార్చనలు జరిపి చండీహోమాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మూలా నక్షత్రం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో చిన్నారులచే సామూహికంగా అక్షరాభ్యాసాన్ని నిర్వమించారు అక్షరాభ్యాసంలో పాల్గొన్న చిన్నారులకు దేవస్థానం తరుపున పలకలను చాక్పీసులను చాక్లెట్లను అమ్మవారి లడ్డు ప్రసాదాన్ని అందజేయడం జరిగింది. సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా శ్రీ వెంకట అన్నమాచార్య సేవా ట్రస్ట్ మహిళా బృందంచే కోలాటం , నాట్య దీపిక అకాడమీ విద్యార్థులచే కూచిపూడి నృత్య ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ వ్యాఖ్యాతగా వ్యవహరించగా ఆలయ ఈవో కే గాయిత్రి ఆలయ చైర్మన్ శంకర్‌రెడ్డి ఆలయ అర్చకులు సిబ్బంది నగరానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.


## నేడు దళిత నేత చెనాన అప్పలరాజు సంస్మరణ సభ



**జగదాంబ, అక్టోబర్ 20, ప్రభాతవార్త**

ఇటీవల స్వర్గస్తులైన ప్రముఖ దళిత ఉద్యమ నేత చెన్నా అప్పలరాజు సంస్మరణ సభ ఈనెల 21న దయం 11 గంటలకు జిల్లా పరిషత్ ఎదురుగా గల ది స్టే గెస్ట్‌హౌస్‌లో జరగనుందని ఆయన కుమారుడు చెన్నా జయసారథి తెలిపారు.ఆయన పలువురు బాట్టం శ్రీరామమూర్తికొప్పుల శ్రీరాములు, ఎన్‌ఎస్‌ఎన్ రెడ్డి వంటి ప్రముఖులతో కలిసి ప్రజా సమస్యలపై ,సోమాజిక అభివృద్ధిపై పోరాటాలుచేసి ప్రత్యేక గుర్తింపు పొందారు.

## విశాఖ ఎయిర్‌పోర్ట్‌లో హైజాక్ కలకలం...

### -రంగంలోకి దిగిన భద్రతా దళాలు...

**జగదాంబ, అక్టోబర్ 20,ప్రభాతవార్త**

విశాఖ విమానాశ్రయం అసలే డిఫెన్స్‌కు చెందినది కావడంతో అక్కడ భద్రతా చాలా కట్టుదిట్టంగా ఉంటుంది. అలాంఒటి విమానాశ్రయంలో విమానం హైజాక్‌కు గురైంది. హైజాకర్లుహెచ్చరించడంతో ప్రయాణికులు అందరూ బెంబేలెత్తిపోయారు. విమానం టేక్‌ఆఫ్‌కి సిద్ధంగా ఉంది. విమానంలో ప్రయాణికులు ఒకటే అరుపులు, కేకలు. దీంతో సమాచారం ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్‌కి అందింది. అక్కడ నుంచి యుద్ధ ప్రాతిపదికన క్షణాల్లో భద్రతా దళాలకు ఆ సమాచారం చేరింది. వెంటనే నావికాదళం, విమారాశ్రయ భద్రతా బలగాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భద్రతా దళిలు క్షణం ఆలస్యం చేయకుండ్ రష్ అయ్యాయి. చాకచక్యంగా భద్రతా బలగాలు విమానాశ్రయంలోకి, అనంతరం విమానంలోకి చొచ్చుకు వెళ్ళాయి. ప్రాణాలకు తెగించి భద్రతా బలగాలు హైజాకర్లపై ఒత్తిడి పెంచాయి. విమానం టేక్ ఆఫ్ కాకుండా సాంఒతిక పరిజ్ఞానంతో రన్వేమీద నిలిపివేయగలిగాయి. ప్రయాణికుల ప్రాణాలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా హైజాకర్లని అదుపులోకి తీసుకోగలిగాయి. దీంతో ఒక్కసారిగా ప్రయాణికులు అందరూ ఊపిరి పీల్చుకున్నారు. విమానాశ్రయంలో గురువారం సాయంత్రం జరిగిన ఈ దృశ్యాన్ని చూసిన వాళ్ల షాక్‌కు గురికాక తప్పదు.

ఆగండి....ఆగండి.. ఇదంతా నిజం అనుకున్నారు. .. ఇది ఒక మాక్‌డ్రిల్ మాత్రమే.ఏదైనా విమానం హైజాక్ గురైనప్పుడు కానీ, ఏదైనా భారీప్రమాదానికి గురై రపయాణికులు మృత్యువాత పడ్డప్పుడు తక్షణం భద్రత బలగాలు స్పందించాల్సి న తీరు,అనుసరించాల్సి న ఎస్ఒపిల గురించి ఏటా అన్ని విమానాశ్రయంలో ఇలాంటి మాక్‌డ్రిల్‌లు నిర్వహిస్తుంటారు. భద్రతా బలగాల సన్నద్ధత, సమర్తత వ్యూహాల, ప్రణాళికల సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి ఇలాంటి మాక్‌డ్రైవ్‌లు దోహదం చేస్తుంటాయి.

ఐఎన్‌ఎస్ డేగాలో.....

విశాఖలో నేవి, ఆర్మీ బలగాలు వినియోగించే విమానాశ్రయం పేరు ఐఎన్‌ఎస్ డేగా, అంటే ఇండియన్ నేవల్ ఎయిర్‌స్టేషన్-డేగా అని. అక్కడ భద్రతా బలగాల అనుమతి లేకుండా చామ కూఆ దూరదు. అలాంటి ఐఎన్‌ఎస్ డేగాలో యాంటి హైజాక్ మాక్‌డ్రిల్ నిర్వహించింది. నేషనల్ సివిల్ ఏవియేషన్ సెకూరిటీ వింగ్. అత్యవసర పరిస్థితుల్లో ఎలా వ ్యవహరించాలన్న విషయాలపై అవగాహన కల్పించాలన్నదే ఈ మాక్‌డ్రిల్ లక్ష్యం. ఎయిర్ పోర్ట్‌లవద్ద వివిధ దశలలో భద్రతా బలగాలు పహారాకాస్తుంటాయి. సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స, సిఐఎస్ఎఫ్, మెరైన్‌కమాండోలుతోపాటు ఇండియన్ ఎయిర్ ఫోర్స్, ఇండియన్‌నేవీ దళాలు నిరంతరం పహారాకాస్తూ ఉంటాయ్.ఈ సెక్యూరిటీ జెన్సీలు ఇండియన్ నేవ కి చెందిన ఓ విమానంతో సృష్టించిన మాక్ సిట్యువేషన్‌తో ఈ యాంటీ -హైజాక్ ఎక్స ర్‌సైజ్ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా, రాష్ట్రప్రభుత్వ సంస్థల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు అధికారులు తెలిపారు. గతంలో జరిగిన, ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతంజరుగుతున్న ఘటనలను దృష్టిలో ఉంచుకుని హైజాక్ బెదిరింపులను ఎదుర్కోవడానికి ఆకస్మిక ప్రణాళిక, సామర్థ్యాన్ని పరీక్షించడం ఈ తరహా మాక్‌డ్రిల్‌ల ముఖ్యలక్ష్యం అని అధికారులు వెల్లడించారు.

## టర్నర్ సత్రం కు మహర్ధశ

**విశాఖపట్నం, అక్టోబర్ 20, ప్రభాతవార్త**

విశాఖ మెయిన్ రోడ్డు లో ఉన్న టర్నర్ సత్రం కు మహర్ధశ పట్టింది. గత 30ఏళ్ళగా ఆదాయార్జణలో వెనుకబడ్డ టర్నర్ చౌల్ట్రీ తన వార్షిక ఆదాయాన్ని 40లక్షల నుంచి 75లక్షల రూపాయలు వరకు పెంచుకోగలిగింది సత్రం కు ఆగ్నేయ వాయువ్య భాగంలో ఉన్న ఖాళీ స్థలాలు నుంచి ఎటువంటి ఆదాయం ఇదివరలో వచ్చేది కాదు దేవాదాయ ధర్మాదాయశాఖ ఉన్నతాధికారులు సహాకారంతో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పి ప్రసన్నలక్ష్మి చొరవ తీసుకుని ఇరువైపులా ఉన్న ఖాళీ స్థలాలను మే 22వ తేదీన వేలం వేశారు వాయువ్య భాగం టీఎస నెంబర్ 502 లోని 664 చదరపు గజాల ఖాళీ స్థలంబహిరంగ వేలం వేయగా రసపూర్ణ ఫుడ్స్ నెలకు ఒక లక్షా 76వేల రూపాయలు చెల్లింపుపై దుర్గాప్రసాద్ అనే వ్యక్తి 11ఏళ్ళకు లీజుకు హక్కునున పొందారు. గత 30 ఏళ్ళగా సత్రం కు ఆదాయం లేకపోగా అభివృద్ధి పనులు కూడా అంతం మాత్రమే జరుగుతాయి వచ్చాయి. సత్రం ఆదాయం పెరగడంతో పేదలకు విద్య వైద్యంకు తగు సహాకారం అందించే అవకాశం ఏర్పడింది సత్రం ఆవననలో ఉన్న తహసీల్దార్ కార్యాలయం కూడా గత కొన్నేళ్లుగా అద్దె చెల్లించకపోవడంతో సత్రం యాజమాన్యం కోర్టులో కేసు వేసింది. దీంతో ఈనెల 10వ తేదీ న రెవిన్యూ విభాగం అద్దె బకాయి మొత్తం పది లక్షల రూపాయలు సత్రంకు జమజేసింది సత్రం ఆవరణలో ఉన్న దేవదాయశాఖ డిసి, ఏసీ కార్యాలయాలు కళ్యాణ మండపం అద్దెలు కూడా చౌల్ట్రీకి జమ అవుతున్నాయి. ఈవో ప్రసన్నలక్ష్మీ తీసుకున్న చోదవ నేపధ్యంలో సత్రం అభివృద్ధి వైపు అడుగులు వేస్తోంది.

## ఆకట్టుకున్న స్వరగీతిక సినీ గీతాలాపన

**జగదాంబ, అక్టోబర్ 20, ప్రభాతవార్త**

స్వర గీతిక సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి ప్రేక్షకులను అకట్టుకుంది. ఈ కార్యక్రమాన్ని సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ సన్‌మూర్తి,గాయకుడు భయ్యాశ్రీనివాస్,సంస్థ వ్యవస్థాపకులు పట్నాలరాజారావు, కెఎల్‌రావు తదితరులు కలిసిజ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భక్తి సినీ పాటలు పాడి స్థానిక కళాకారులు ఆద్యంతం అలరించారు.మదన మనోహర సుందరనారి...పేరిట తెలుగుగీతాలు ...బహుత్ ప్యార్ కర్‌హై శీర్షికన హిందీగీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో గాయకుడు లోకేష్, జర్నలిస్టు చింతాప్రభాకర్, గాయని గాయకులు శ్యాంసుందర్ పట్నాయక్, బొమ్మిడిసత్యనారాయణ, రాంబాబు, ఆదిలక్ష్మి, రాజారావు,, జిలాని, ఎమ్మెస్ మాధవ్, లావణ్య, రేణుక, కందర్పరాధ,సుజాత, గౌరీ, శ్రీదేవి,ఐ.శ్రీదేవి తదితరులు పాల్గొని వివిధ చిత్రాల్లోని మధురమైన పాటలను ఆలపించారు.

## 29న మెగా రక్తదాన శిబిరం

**జగదాంబ, అక్టోబర్ 20, ప్రభాతవార్త**

విశాఖ గాయనీ, గాయకుల సాంస్కృతిక సంస్థ , అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో ఈనెల 29వ తేదీన ఉదయం 9 గంటల నుంచి జిల్లాకలెక్టర్ కార్యాలయం వెనుక ఉన్న రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంక్ అసోసియేషన్ వద్ద నిర్వహించనున్నట్టు అధ్యక్షులు భయ్యాశ్రీనివాస్, కార్యదర్శి డి.భూపతిరావు, గాయకులు ఫణిభూషణ్, కృష్ణంరాజు,ఎం.వి.ఆర్.నాగేశ్వరరావు ఒకప్రకటనలో తెలిపారు.

## ప్రజల ఆరోగ్య భద్రతే మన సీఎం లక్ష్యం -కె కె రాజు





**విశాఖపట్నం, అక్టోబర్ 20, ప్రభాతవార్త**

ప్రజా ఆరోగ్య భద్రతే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి పనిచుస్తున్నారని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేయబడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా శుక్రవారం భాగంగా ఈరోజు విశాఖ ఉత్తర నియోజకవర్గం రేసపువానిపాలెం డా వైయస్ ఆర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యుపిహెచ్‌సి) సచివాలయం పరిధికి సంబంధించి జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ కా ్యంపు నిర్వహించారు. ఈక్యాంపులో ముఖ్య అతిధిగా కె కె రాజు పాల్గొన్నారు. ఈసందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజల ఆరోగ్య భద్రతకు ముఖ ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అనేక విధాలుగా కృషి చేస్తున్నారని అన్నారు. వైఎస్‌ఆర్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా అనేక వ్యాధులను ఈ పథకంలోకి చేర్చడం జరిగిందని ఒక్క రూపాయి నుంచి ఎంత ఖర్చైన కూడా అమలయ్యే విధంగా సమూల మార్పులు తీసుకు రావడం జరిగింది ఆయన అన్నారు. ఒకవేళ ఆ వైద్యం ఆరోగ్య శ్రీ లోకి రాని ఎడల హాసి ్పటల్ లో వైద్యం చేయించుకుని దానికి సంబంధించిన బిల్స్ సీఎం కార్యాలయానికి సబి ్మట్ చేస్తే సియంఆర్ ఎఫ్ ద్వారా ఆ ఖర్చులు రియంబరె ్సమెంట్ పెట్టుకునే విధంగా కూడా ఈ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. ఈకార్యక్రమంలో 25వ వార్డు కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్ 14వ వార్డు కార్పొరేటర్ కె అనిల్‌కుమార్ రాజు, ఏపిడి దుర్గాప్రసాద్ సాడి కేశవ్, మురళీకృష్ణ,రెడ్డి, అమర్‌రెడ్డి, బాబుసన్నీ, జీవీఎంసీ అధికారులు, సచివాలయం సిబ్బంది, మెడికల్ సిబ్బంది వాలంటీరీ సిబ్బంది పాల్గొన్నారు.







# అరకుఎంపి గొడ్డేటిమాధవి నిధులతో.. డౌనూరులో నూతనబోరు నిర్మాణపనులు



కొయ్యూరు, అక్టోబర్20, ప్రభాతవార్త

అరకుఎంపి గొడ్డేటిమాధవి నిధులతో మండలంలోని డౌనూరులో శుక్రవారం మంచినీటిబోరు నిర్మాణానికి సంభంధించి ఎంపి గొడ్డేటిమాధవి ఆదేశాలమేరకు స్థానికవైసిపినేతలు పనులను ప్రారంభించారు. ఈ సంధర్భంగా సచివాలయకన్వీనర్,వైసిపినేత సురేష్‌పట్నాయక్ మాట్లాడుతూ- గ్రామప్రజలు తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఎదుర్కొంటున్న విషయాన్ని ఎంపి మాధవి దృష్టికి తీసుకెళ్లినవెంటనే ఆమె స్పందించి నిధులను మంజూరుచేసారన్నారు. దీనితో బోరునిర్మాణపనులను ప్రారంభించినట్టు తెలిపారు. ఈ సంధర్భంగా ఎంపి మాధవికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలియజేసారు. కార్యక్రమంలో వైసిపిబూత్ కన్వీనర్ పొట్టికపోతురాజు, నూకరాజు, సింహాచలం, కుమారి, హనుమంతురావు తదితరులు పాల్గొన్నారు.

# ఎం.మాకవరంలో విజయవంతంగా జగనన్నఆరోగ్యసురక్ష



కొయ్యూరు, అక్టోబర్20, ప్రభాతవార్త

మండలంలోని ఎం.మాకవరం గ్రామసచివాలయంలో శుక్రవారం జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. చుట్టుప్రక్కల గ్రామాలనుండి వచ్చిన ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీచేసారు. ఈ సంధర్భంగా ఎంపిపి బడుగురమేష్ మాట్లాడుతూ–మహత్తరమైన ఇటువంటి సురక్ష కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగసపర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చినతల్లి, చింతలపూడి సర్పంచ్ రమాదేవి, ఎంపిటిసి రత్నం, సూరిబాబు, రాజు, సోమన్నదొర, గౌరి, వైద్యసిబ్బంది,అంగనవాడికార్యకర్తలు, సచివాలయసిబ్బంది, వాలంటీర్లు, వైసిపినేతలు పాల్గొన్నారు.

# హెల్పింగ్‌హ్యాండ్స్,అల్లూరిసంఘం చేయూత..!

## బాధితకుటుంబానికి రూ.10వేలు ఆర్థికసాయం



కొయ్యూరు, అక్టోబర్20, ప్రభాతవార్త

ప్రార్థించే పెదవులుకన్నా, సాయంచేసే చేతులుమిన్న'అని ఆ సంఘాలసభ్యులు మరోమారు నిరూపించారు. ఓ బాధితకుటుంబానికి రూ.10వేలు ఆర్థికసాయమందించి, ఆ కుటుంబానికి చేయూతనిచ్చి తమ మానవతాదృ క్ఫధాన్ని చాటుకున్నారు. వివరాలిలా ఉన్నాయి. ఇటీవల మండలంలోని చిట్టింపాడు గ్రామానికిచెందిన సెగ్గెరమణబాబు అనేవ్యక్తి రోడ్డుప్రమాదానికి గురై మృతిచెందాడు. దీనితో ఆ కుటుంబం నిస్సహాయస్థితికి చేరుకుంది. మృతిచెందిన సెగ్గెరమణబాబు భార్య, ముగ్గురుపిల్లల సంతానం దిక్కుతోచని స్థితిలో ఉండటంతో విషయం తెలుసుకున్న హెల్పింగ్‌హ్యాండ్స్, అల్లూరి యువగిరిజనసేవా సంఘం ప్రతినిధులు టి.మల్లేసు, సన్యాసిరావు, కురుజుశ్రీను,రామరాజు, నూకరాజు, మల్లయ్య, దావీదు, సత్తిబాబు, గ్రామపెద్దలు, యూత్‌సభ్యులు శుక్రవారం బాధితకుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయమందించారు.

# గిరిజనాభివృద్ధికి రూ.20వేల కోట్లు వ్యయం..!



## 'గిరి'జీవనవిధానమెరుగుకు ఆర్థికవనరులు అవసరం

## రూ.4కోట్లతో కాఫీప్రాసెసింగ్‌యూనిట్‌కు డిప్యూటిసిఎం రాజన్నదొర శంఖుస్థాపన

కొయ్యూరు, అక్టోబర్20, ప్రభాతవార్త

గిరిజనాభివృద్ధికి రూ.20వేలకోట్లు ఖర్చుచేస్తున్నామని, గిరిజ నుల జీవనవిధానం మెరుగుపడేందుకు మరిన్ని ఆర్థికవనరులు అవసరమని రాష్ట్రగిరిజనసంక్షేమశాఖామంత్రి, ఉపముఖ్యమంత్రి పీడికరాజన్నదొర అభిప్రాయపడ్డారు. శుక్రవారం మండలంలోని డౌనూరులో రూ.4కోట్లతో నిర్మించనున్న కాఫీప్రా సెసింగ్ యూనిట్ నిర్మాణానికి ఆయన శంఖుస్థాపన చేసారు. ఈ సంధర్భంగా ఏర్పాటుచేసిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ–దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రప్రభుత్వం ఆర్థికసహాయ పథకాలు ఏర్పాటుచేస్తుందన్నారు. అమ్మఒడి, ఆసరా, చేయూత వంటి ఎన్నోసంక్షేమపథకాలను అమలుచేస్తున్న ఘనత సిఎంజగన్‌దేనన్నారు. అర్హులైన ప్రతీఒక్కరూ ప్రభుత్వపథకాలను సద్వినియోపర్చుకోవాలని కోరారు. అరకుకాఫీకి ప్రపంచంలోనే డిమాండ్ పెరిగేస్థాయి ఆసన్నమైందన్నారు. గిరిరుచులను కాఫీద్వారా ప్రపంచానికి రుచిచూపిస్తున్నామన్నారు. ఏజన్సీలో ఆర్గానిక్ కాఫీ సాగును ప్రోత్స హిస్తున్నామన్నారు. ఢిలీలో జరిగిన 20దేశాలప్రతినిధులసభలో అరకుకాఫీని ప్రధానమంత్రి మోడీ బహుమతిగా ఇచ్చారని గుర్తుచేసారు. గిరిజనరైతులు తర్ధికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. జీసిసిద్వారా కాఫీ ప్రొసెసింగ్ చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. తాను రెండున్నరేళ్లు చింతపల్లి జీసిసిమేనేజర్‌గా పనిచేసినా ఇక్కడినుండి సాలూరు కూరగాయలు పట్టుకెళ్లానని ఆయన గుర్తుచేసుకున్నారు. గిరిజనరైతులకు రుణాల్విలాని జీసిసిఅధికారులకు సూచించారు. రూ.500కోట్లతో జీసిసివ్యాపార కార్యకలాపాలు సాగిస్తుందన్నారు. పసుపును కొనుగోలు చేయాలని జీసిసిఅధికారులకు సూచించారు. ప్రస్తుతం రెండులక్షల ఎకరాల్లో కాఫీసాగుజరుగుతోందని, మరో లక్షఎకరాలకు విస్తరింప చేయనున్నామని వివరించారు. రూ.4కోట్లతో సమీకృతకాఫీ ప్రొసెసింగ్ యూనిట్ నిర్మాణం చేస్తున్నామన్నారు. రూ.20వేలకోట్లు గిరిజనాభివృద్ధికి ఖర్చుచేసామన్నారు. 82లక్షలమంది గిరిజనులకు లబ్ధిచేకూరుతుం దన్నారు. ఆరునెలల్లో యూనిట్ పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పార్లమెంటుసభ్యురాలు గొడ్డేటిమాధవి, ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి, అరకుఎమ్మెల్యే శెట్టిఫాల్గుణ, జెడ్పీచైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, ఐటిడిఎపిఒ అభిషేక్, జిసిసిఎండి సురేష్‌కుమార్, ఎమ్మెల్సీ రవిబాబు తదితరులు మాట్లాడుతూ–గిరిజనాభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. కార్యక్రమంలో గిరిజనసంక్షేమశాఖ డిడి కొండలరావు, ఎంపిపి బడుగురమేష్, వైసిపి అప్పలవెంకటరమణ, ఇఇ డివిఎంకొటేశ్వర్, జెఇ రామకృష్ణ, తహశీల్దార్ తిరుమలరావు, ఎంపిడిఒ లాలంసీతయ్య, ఎంపిటిసి బిడిజలుఅప్పారావు, సర్పంచ్ పొట్టికభవాని తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి ఉపాధి పథకం అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

జగదాంబ, అక్టోబర్ 20, ప్రభాతవార్త

కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న ప్రధానమంత్రి ఉపాధి పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఖాదీ విలేజ్ ఇండస్ట్రీ కమిషన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్.ఎస్.పేక్ స్పష్టం చేసారు. శుక్రవారం విశాఖ నగర పరిధిలో కెవి ఐసి డివిజనల్ ఆఫీస్ విశాఖపట్నం ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. ఖాదీ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా దూరోజులపాటు జరుగనున్న ఈ ఎగ్జిబిషన్‌లో ఇప్పటి వరకు పియంఇజిపి పథకం కింద సబ్సిడీతో కూడుకున్న రుణాన్ని అందుకుని తయారుచేసిన ఉత్పత్తులు ప్రదర్శనను అమ్ముకునే వీలుగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ముందుగా మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులకు వ్యాపారం గురించి ప్రోత్సాహించడానికి ఉద్దేశించిన పథకం ఎంతోప్రయోజనకరమన్నారు. గ్రామీణప్రాం తాల్లో 35 శాతం, పట్టణప్రాంతంలో 25 శాతం సబ్సిడీతో అన్ని రకాల వ్యాపారాలకు రుణాలు పొందవచ్చునన్నారు. ఎగ్జిక్యూటివ్ టి.ప్రభాకర్ మాట్లాడుతూ ఎగ్జిబిషన్‌ను నిర్వహించడం ద్వారా మరింతమంది లబ్ధిదారులు ముందుకు వచ్చేలా ఆశాభావం వ్యక్తం చేసారు. విశాఖపట్నం డివిజన్ కార్యా లయంలో ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. కార్యక్రమంలో జిల్లా కో ఆర్డి నేటర్ ఎం.సత్యనారాయణతోపాటు ఖాదీ బండారు, ఆప్కో, ఏటికొప్పాక లక్కబొమ్మలు, ఆర్గానిక్ ఆయిల్స్ వంటి ఉత్పత్తులకు సంబంధించిన వ్యాపారస్తులు పాల్గొన్నారు.


## రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్స్ మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పాత్రికేయులు కావలెను.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

– 35 ఏళ్ళ లోపు వయస్సు
– స్థానికంగా నివాసం
– ఇంటర్ లేదా డిగ్రీ
– ప్రజా జీవన స్థితిగతులపై అవగాహన

**రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు**

విశాఖపట్నం జిల్లా పరిధిలో ఖాళీగా ఉన్న మండల కేంద్రాల వివరాలు జి.మాడుగుల, డుంబ్రిగుడ, దేవీపట్నం, గంగవరం,వై.రామవరం,మారేడుమిల్లి, అనంతగిరి

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 25-10-2023 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త కార్యాలయంలో ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకావలెను.

'వార్త' కార్యాలయము
సంప్రదించాల్సిన ఫోన్ నెం. 9440084974


# అక్రమ కట్టడంపై జగనన్నకు చెబుదాంలో ఫిర్యాదు

## -అస్మదీయులపై అభిమానం- తస్మదీయులపై ప్రతాపం





గోపాలపట్నం, అక్టోబర్ 20, ప్రభాతవార్త

మహావిశాఖ 90వ వార్డు 469నెంబర్ సచివాలయం పరిధి బుచ్చిరాజుపాలెం గ్రామంలో జీవీఎంసీ నిబంధనలను బేఖాతరు చేస్తు రహదారిని ఆక్రమించడం అదనపు అంతస్తును నిర్మిస్తు చేపడుతున్న కట్టడంపై శుక్రవారం జగనన్న చెబుదాం కార్యక్రమంలో స్థానికులు ఫిర్యాదు చేశారు. స్థానిక సచివాలయం ప్లానింగ్ కార్యదర్శి జివిఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు అక్రమ కట్టడానికి కొమ్ముకాస్తునడడం ఎన్నిమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో విసిగి వేసారిన స్థానికులు ఏకంగా జగనన్న కు చెబుదాం లో నేరుగా ఫిర్యాదు చేశారు. ఇందుకుగాను ఫిర్యాదును నమోదు చేస్తుకున్న సదరు సిబ్బంది విఎస్‌పి20 23102 01301 నంబర్ ను కేటాయించడంతోపాటు 15రోజులుగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

**అస్మదీయులపై అభిమానం తస్మదీయులపై ప్రతాపం:**

ఇది ఇలా వుండగా 8వ జోన్ జీవీఎంసీ టౌన్‌ప్లానింగ్ సిబ్బంది పనితీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తమకు అనుకూలంగా వ్యవహారం జరిగితే చూసిచూడనట్టు వ్యవహరించడం లేదంటే మందీ మార్థలంతో వెళ్లి నిర్థాక్షిణ్యంగా కూల్చేస్తుండడం చర్యనియాంశంగా మారింది. శుక్రవారం పొర్లుపాలెం గ్రామంలో ఇండివిద్యువల్ బిల్ ్డింగ్ నిర్మాణం రోడ్డుకు రెండు అడుగులను ముందుకు వచ్చిందని కాలమ్స్ను సైతం కూల్చేసారు. అలాగే గురువారం విమానగర్‌లో అదనపు అంతస్తును కూల్చేసారు నిబంధనలను పాటించని వారిపై చర్యలు తీసుకోవడం తప్పకాదుగాని అందరికి అదే వర్తించేలా విధులు నిర్వహించాల్సిన సిబ్బందిని బుచ్చిరాజుపాలెం బహుళ అంతస్తుల భవనపై అవ్యాజమైన ప్రేమ కురిపిస్తుండడం విమర్థలకు దారితీస్తుంది ఈ వ్యవహారంలో పెద్ద మొత్తం చేతులు మారినట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అవసరమైన చర్యలు చేపట్టాలని స్థానికులు కొరుతున్నారు.

# ఎస్‌బిఐ కార్డ్ పండుగ ఆఫర్-2023

జగదాంబ, అక్టోబర్ 20, ప్రభాతవార్త

భారతదేశపు అతిపెద్ద ప్యూర్–ప్లే క్రెడిట్‌కార్డ్ జారీచేసే ఎస్‌బిఐ కార్డ్, పండుగసీజన్–2023 కోసం భారతదేశంలోనే తన కార్డ్ హోల్డర్స్‌కోసం అనేక అద్భుతమైన ఆఫర్లను ప్రకటించింది. లక్షలమంది ఎస్‌బిఐ కార్డ్ వినియోగదారులు సుమారు 2200 మర్చంట్ ఫండెడ్ , క్యాష్‌బ్యాక్ ఆఫర్లను, ఆన్లైన్, టైర్2, టైర్3 నగరాలతో సహా ప్రముఖ నగరాలలోని ఆఫ్‌లైన్ వర్తకుల నుండి అందుకోవచ్చు. ఆఫర్ల యొక్క ఈ విస్తృత వ్యాప్తిలో వినియోగదారు వినిమయాలు, ఉబైల్స, ల్యాప్‌టాప్స్, ఫ్యాషన్, ఫర్నిచర్, ఆభరణాలు సరుకులతో సహా అనేక ప్రముఖ క్యాటగరీలు ఉంటాయి. అనేక మారు ్య బ్రాండ్‌సతో లా ఈఎంఐ ఫోకస్టెడ ఆఫర్లను ఎస్‌బిఐ కార్డ్ అందుబాటులోకి తీసుకొచ్చింది. దీంతో కార్డ్ హోల్డర్లు సులభంగా భారీ కొనుగోళ్ళు చేయగలుగుతారు.

# డెంటల్,మెడికల్ శిబిరానికి విశేష స్పందన

## -ఉచితంగా వైద్యపరీక్షలు, మందుల పంపిణి

జగదాంబ, అక్టోబర్ 20, ప్రభాతవార్త

అనీల్ నీరుకొండ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ సంగివలస భీమునిపట్నం, విశాఖజిల్లా జెఎన్ఎన్‌యుఆర్ఎం కాలనీ మారికవలస కొత్తకాలనీ వైట్ బిల్డింగ్ ప్రాంతంలో డెంటల్ మెడికల్ క్యాంపు శుక్రవారం ఉదయం నుండి సాయంత్రం 4 గంటల వరకు పై హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్యశిబిరానికి విచ్చేసిన రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందచేసారు. ఈ డెంటల్ మెడికల్ వైద్యశిబిరంలో డాక్టర్‌లు రీనా, ఎస్‌కె.ఫహీన్,వి.ధీరజ్,పి.ముస్తాక్ ఖాన్, సిహెచ్ రఘురాం, కె.భావన, ప్రిన్సిపాల్ వంశీకృష్ణ తదితర వైద్యులు పాల్గొని వైద్య సేవలందించారు.

# పిరమల్ ఎంటర్‌ప్రైజెస్ ఎన్సీడీ ట్రాంచ్ ఐ ఇష్యూ విడుదల

జగదాంబ, అక్టోబర్ 20, ప్రభాతవార్త

పిరమల్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ ఎన్‌బిఎఫ్‌సి హోల్‌సేల్, రిటైల్ రుణాలను అందించడంలో నిమగ్నమై ఉంది, అక్టోబర్ 16 2023 ట్రాంచ్ ఐ ప్రాస్పెక్టస్‌ని దాఖలు చేసింది.అక్టోబర్ 16,2023 (సెల్ఫ ప్రాస్పెక్టస్'తో పాటు 'ప్రాస్పెక్టస్‌గా సూచిస్తారు. పబ్లిక్ ఇష్యూకోసం రూ.వెయ్యి ముఖ విలువకలిగిన రీడీమ్ చేయదగిన, నాన్ కన్వర్టబుల్ డిబెంచర్‌లు.బేస్ ఇష్యూపరిమాణం రూ.200 కోట్లుగ్రీన్ షూ ఆప్షన్‌తో రూ.800 కోట్లు మొత్తం 1000కోట్ల వరకు ట్రాంచ్ ఐ ఇష్యూ అక్టోబర్ 19–2023 గురువారం ప్రారంభమయ్యింది. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ఇష్యూ, లిస్టింగ్ (నాన్‌కన్వర్టబుల్ సెక్యూరిటీస్) నిబంధనలకు అనుగుణంగా నవంబర్2–2023న ముగుస్తుంది.

# గీతంలో ప్రపంచ కూచిపూడి దినోత్సవం

## –ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు



విశాఖపట్నం , అక్టోబర్ 20, ప్రభాతవార్త

ప్రపంచ కూచిపూడి నృత్య దినోత్సవం సందర్భంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని ఫైన్ అండ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రముఖ కూచిపూడి నృత్య కళాకారిణి కళారత్న ఎ బి బాలకొండలరావు హాజరయ్యారు కూచిపూడి నృత్యానికి ప్రపంచ వా ్యప్త గుర్తింపు తేవడంలో స్వర్గీయ వెంపటి చిన సత్యం చేసిన కృషి కారణం అన్నారు. భారతీయ కళారూపాలలో ఒకటిగా తెలుగు నేలపై పుట్టిన కూచిపూడి నృత్య రీతి ఎందరో కళాకారులను తయారు చేసిందన్నారు. నృత్య కళ ద్వారా భారతీయ సంప్రదాయాలను పరిరక్షించడంతో పాటు యువతలో ఏకాగ్రత వ ్యక్తిత్వ వికాసం సాధ ్యపడుతుందన్నారు. ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్ వైద్య విద్యను అభ్యసించే విద్యార్థులు సహితం నృత్య కళను అనుసరించవచ్చునన్నారు. విశాఖలో కూచిపూడి కళాక్షేత్రం ఏర్పాటులో డాక్టర్ ఎమ్ వి వి ఎస్ మూర్తి కృషి చేశారని ప్రస్తుతం గీతం విశ్వవిద్యాలయం ప్రత్యేక విభాగం ద్వారా విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం అభినందనీయం అన్నారు.కార్యక్రమంలో గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం ప్రసంగిస్తూ గీతంలో చేరిన ప్రతి విద్యార్థి తమ అసక్తి కొనసాగించేలా నృత్య సంగీతం విభాగాలను బలోపేతం చేశామన్నారు. భారతీయ కళలను సజీవంగా ఉంచడంలో కళాకారుల పాత్ర కీలకం అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమనీటీస్ అండ్ సోషల్ సైన్సెస్‌సైన్స్ అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ కె చిన్నయసూరి మాట్లాడుతూ భారతీయ కళలు దేశ సంస్కృతిని ప్రతిబింబించడంతో పాటు యువతలోమంచి సాంద్రాయాలను నెలకొల్పేవిగా ఉంటాయన్నారు. సంప్రదాయ నృత్య సంగీత రూపాలతో మానసిక ప్రశాంతత ఏకాగ్రత ఆరోగ్య సూత్రాలు ముడిపడి ఉన్నాయన్నారు. గీతంలో వివిధ కోర్సులు అభ్యసించే విద్యార్థులు తమ స్కూల్ ద్వారా సంగీతం నృత్యంలో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఈసందర్భంగా గీతం ఫైవ్ అండ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ విభాగం విద్యార్థులు డాక్టర్ కె మాల్యద పర్యవేక్షణలో కూచిపూడి నృత్యాలు ప్రదర్శించారు. డాక్టర్ నిఖిత శ్రీవల్లి గాత్ర సహకారం ఆనంద్ శ్రీహరి మృందంగ సహకారం అందించారు. నృత్య ప్రదర్శనలు చేసిన విద్యార్థులకు వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి ముఖ ్యఅతిధిగా చేతుల మీదుగా సర్టిఫికేట్‌లను అందజేశారు. ప్రపంచ కూచిపూడి నృత్య దినోత్సవం సందర్భంగా ప్ర ముఖ కూచిపూడి నృత్య కళాకారిణి కళారత్న ఎ బి బాలకొండలరావును గీతం వైస్ ఛాన్సలర్ సన్మానించారు

# ఉపాధి పనుల్లో అవకతవకలు సామాజిక తనిఖీల్లో వెల్లడి



కశింకోట,అక్టోబర్ 20 ప్రభాతవార్త

మండలంలో జరిగిన ఉపాది పనుల్లో అవకతవకలు జరిగినట్లు శుక్రవారం కశింకోట మండలం పరిషత్ కార్యాలయంలో జరిగిన సామాజిక తనిఖీల్లో వెల్లడయ్యింది ప్రతి గ్రామంలో పనులు చేయకుండా సంతకాలు లేకుండా ఉపాధి కూలీలకు డబ్బులు చెల్లించినట్లు సామాజిక తనిఖీల్లో తేలింది అధికారులు ఈ సందర్భంగా వారు నుండి 17262 రూపాయలు రికవరీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ ఏపీడి రోజా రాణీ వైసీపీ నాయకులు కలగా గున్నాయ్యనాయుడు మలసాల కిషోర్ ఎంపీడీవో వివి.రవికుమార్ ఏపీఓ శివ వైస్ ఎంపీపీ పెంటకోట జ్యోతి శ్రీ నివాసరావు నమ్మి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# రమణాశ్రమంలో అక్షరాభ్యాసం

పాయకరావుపేటరూరల్, అక్టోబర్ 20 ప్రభాతవార్త



శ్రీరమణమహర్షి ఆశ్రమంలో 5ఏళ్ళలోపు చిన్నారులకు శ్రీసరస్వతీవిద్యాసేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు నిత్యాన్నదాత గొర్రెలశివరామకృష్ణ చేతులమీదుగా శుకృవారం అక్షరాభ్యాసం కార్యక్రమం చేసారు. చిన్నారులకు ముందుగా శ్రీరమణమహర్షి చిత్రపటం వద్ద ప్రార్ధనలు ఆచరింపచేసారు. తదుపరి అక్షరాభ్యాసం కార్యక్రమం చేపట్టారు. ఈసంధర్భంగా నిత్యాన్నదాత గొర్రెలశివరామకృష్ణ మాట్లాడుతూ చిన్నపిల్లలకు రమణాశ్రమంలో విద్య, ఆరోగ్యపరంగా ప్రత్యేకశ్రద్ధ తీసుకోవడం జరగుతుందన్నారు. ప్రతి ఆదివారం క్రమం తప్పకుండా యోగాభ్యాసన చేయించడం. అలాగే క్రమశిక్షణతో నడుచుకోవడం, నీతికథల భోదన ఉంటుందన్నారు. మంచి చెడుల తారతమ్యంపట్ల చిన్న వయస్సునుండే వారికి సం గ్రహంగా తెలియచేస్తే వీటిని గ్రహించిన చిన్నపిల్లలు బుద్ధివికశించి సన్మార్గంలోనే నడుచు కుంటారన్న సదుద్ధేశంతో ఈతరహా కార్యక్రమాలు చేపడుతున్నట్లు శివరామకృష్ణ తెలియచేసారు.

# ఎం.మాకవరంలో విజయవంతంగా జగనన్నఆరోగ్యసురక్ష



కొయ్యూరు, అక్టోబర్20, ప్రభాతవార్త

మండలంలోని ఎం.మాకవరం గ్రామసచివాలయంలో శుక్రవారం జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. చుట్టుప్రక్కల గ్రామాలనుండి వచ్చిన ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీచేసారు. ఈ సంధర్భంగా ఎంపిపి బడుగురమేష్ మాట్లాడుతూ–మహత్తరమైన ఇటువంటి సురక్ష కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగసపర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చినతల్లి, చింతలపూడి సర్పంచ్ రమాదేవి, ఎంపిటిసి రత్నం, సూరిబాబు, రాజు, సోమన్నదొర, గౌరి, వైద్యసిబ్బంది,అంగనవాడికార్యకర్తలు, సచివాలయసిబ్బంది, వాలంటీర్లు, వైసిపినేతలు పాల్గొన్నారు.

# అవగాహన పెంచుకుంటే తక్కువ ఖర్చుతోనే పౌష్టికాహారం తయారు



మాకవరపాలెం అక్టోబరు 20 ప్రభాతవార్త ః

తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉండే చిరుధాన్య లుతో మంచి పోషకాహారం తయారుచేసే పద్దతిపై అవగాహన అవసరమని తహశీల్ధార్ ఎం.వి.ప్రసాద్‌రావు అన్నారు. ఈమేరకు శుక్రవా రం మండలంలోని శెట్టిపాలెం సచివాలయ పరిది లో జగనన్న అరోగ్యసురక్ష కార్యక్రమం జరిగింది. తహశీల్ధార్ ప్రసాధ్‌రావు ఎంపిడిఓ అరుణశ్రీ పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో మాకవరపాలెం పిహెచ్‌సి వైధ్యులు ప్రత్యేక వైద్యనిపుణులు సురక్షా కార్యక్రమానికి వచి ్చన వారికి వైద్యపరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు పంపిణి అందజేసారు. ఈసందర్భంగా ఐసిడిఎస్ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన పౌష్టికాహార స్టాల్ ప్రత్యేక అకర్శణగా నిలిచింది. ఈసందర్భంగా అంగనవాడి కార్యకర్తలు తయారుచేసి ప్రధర్శించిన పౌష్టికాహార వంటలను ఎంపిడిఓ తహశీల్ధార్‌లు పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్ల ్డడుతూ ఐసిడిఎస్ కార్యకర్తలు చిరుదాన్యాలు అందుబాటులో ఉంటే తక్కువ ఖరు ్చతో ఎక్కువగా ఉపయోగపడే వంట కాలు తయారు విధానం చూపించడం పట్ల వారిని అభినందించారు.అరోగ్యకరమైన అహారం అందు బాటులో ఉంటే వస్తువుల్లో అధికంగా ఉంటుందని తహశీల్ధార్ అభిప్రాయపడ్డారు. ఈసందర్భంగా జరిగిన శిభిరానికి 405మంది వైద్యపరీక్షలు చేయగా వారిలో 21మందిని ఇతర అసుపత్రులకు మెరుగైన వైద్యానికి సిఫార్సు చేయడం జరిగిందని సి.హెచ్.ఓ రమేష్ తెలిపారు. కార్యక్రమంలో పంచాయితీ విస్తరణాధికారి సీతామహలక్ష్మి ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సరోజ అంగనవాడి కార్యకర్తలు వెంకటలక్ష్మి పాల్గోన్నారు.

# సంతమార్కెట్‌వద్ద ఘనంగా సరస్వతీదేవి పూజాకార్యక్రమం



నక్కపల్లి, అక్టోబర్ 20 ప్రభాతవార్త

నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు సంతమార్కెట్‌వద్ద శుకృవారం సరస్వతీదేవి పూజాకార్యక్రమం ఘ నంగా నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతి ఏడాది మాదిరిగానే ఈఏడాది కూడా సంత మార్కెట్ వద్ద మూలానక్షత్రం నాడు నిర్వహించే సరస్వతీదేవి పూజాకార్యక్రమం పెద్దసంఖ్యలో విద్యా ర్థులచే చేపట్టారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు లక్ష్మీనారాయణ, రజితదేవి దంపతులు పుస్తకాలు, అట్టలు తదితర విద్యాసామగ్రిని అందచేసారు. ఈపూజాకార్యక్రమాన్ని అర్చకులు శ్రీనివాస్ నియమనిష్టలతో నిర్వహించారు. చందకశ్రీనివాస్, కమిటీసభ్యులు ఈపూజాకార్యక్రమంలో పాల్గొన్నారు.

# నక్కపల్లి 50పడకల ఆసుపత్రిని సందర్శించిన డాక్టర్ బంగారయ్య

నక్కపల్లి, అక్టోబర్ 20 ప్రభాతవార్త





నక్కపల్లి 50పడకల ఆసుపత్రిని కెజిహెచ్‌పూర్వవైద్యులు, వైసీపీనాయకులు డాక్టర్ బంగారయ్య సంద ర్శించారు. ఈసంధర్భంగా ఆసుపత్రిలో అందించే సేవల గురించి వైద్యసిబ్బందిని అడిగితెలుసు కున్నారు. రోగులను పరామర్శించి వారికి అందే వైద్యసేవలగురించి ఆరాతీసారు. ప్రస్తుతం ఆసుపత్రిలో అనేక రకమైన వైద్యసదుపాయాలు అందుతున్నాయని ఇక్కడ రోగులకు మంచి వైద్యం అందుతుం దన్నారు. రోగులకు అందించే వైద్యంపట్ల రోగుల సంభందీకులు హర్షం వ్యక్తంచేస్తున్నట్లు డాక్టర్ బంగారయ్య తెలిపారు. భవిష్యత్‌లో ట్రామాకేర్‌సెంటర్ కూడా ఏర్పాటుచేసి సిటీస్కాన్ అందుబాటులోకి తీసుకువస్తే రోడ్‌ప్రమాదాల కారణంగా తలకు బలమైన గాయాలు తగిలిన వారందరినీ కూడా తక్షణమే మంచి వైద్యం అందించి వారందరి ప్రాణాలు కాపాడవచ్చు అని డాక్టర్ బంగారయ్య అభిప్రాయపడ్డారు.

## రాష్ట్రప్రభుత్వానికి ఏమాత్రం రైతులపట్ల చిత్తశుద్ధి ఉన్నా

# కరువు మండలంగా నక్కపల్లిని ప్రకటించాలి



నక్కపల్లి, అక్టోబర్ 20 ప్రభాతవార్త

నక్కపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం అనకాపల్లిజిల్లా ప్రధానకార్యదర్శి ఎంఅప్పలరాజు డిమాండ్‌చేసారు. శుకృవారం నక్కపల్లి మండలంలో కాగితగ్రామంలో రైతులు వేసిన ఎండిపోయిన వరిపొలాలను పరిశీలించారు. రైతులు వరిపంటవేయడానికి ఎకరానికి 30నుండి 35వేలరుపాయల వరకూ ఖర్చుచేసారని అయితే వర్షాలులేక పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. నక్కపల్లి మండలంలో ఖరీఫ్‌సీజన్లో 5వేల125 ఎకరాల్లో వరిసాగుచేయాల్సి ఉండగా కేవలం 1,219 ఎకరాల్లో మాత్రమే వరిసాగు చేసారని అంతేకాకుండా 49.1శాతం మాత్రమే వర్షపాతం నమోదైందన్నారు. అంతేకాకుండా మండలపరిషత్‌సర్వ సభ్యసమావేశంలో కూడా నక్కపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని తీర్మానం కూడా చేసారని తెలిపారు. రాష్ట్రప్రభుత్వానికి ఏమాత్రం రైతులపట్ల చిత్తశుద్ధి ఉన్నా వెంటనే నక్కపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి ఆదుకోవాలని డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో రైతులు పివీరబాబు, డిఅప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# డిప్యుటేషన్‌పై గుమస్థా బదిలీపై ఉత్తర్వులు జారీ

## రిలీవ్‌చేయకుండా అధికారులు తాత్సారంచేస్తున్నారంటూ

## భీమ్‌సేన ఆధ్వర్యంలో అంబేథ్కర్ విగ్రహం వద్ద దళితనేతలు నిరసన





పాయకరావుపేట, అక్టోబర్ 20 ప్రభాతవార్త

డిప్యుటేషన్‌పై గుమస్థా బదిలీపై ఉత్తర్వులు జారీచేసినా రిలీవ్‌చేయకుండా అధికారులు తాత్సా రం చేస్తున్నారంటూ భీమ్‌సేన ఆధ్వర్యంలో అంబేథ్కర్ విగ్రహం వద్ద దళితనేతలు నిరసన తెలియచేసారు. బదిలీచేసిన పాయకరావుపేట పంచాయితీ గుమస్థా ప్రతాప్‌కు మార్‌సాహూ 10రోజులు గడుస్తున్నప్పటికీ ఎందుకు రిలీవ్ చేయలేదని ఎమ్మెల్యే గొల్లబాబూరావు దృష్టికి తీసుకువెళ్ళేందుకు వెళ్ళిన భీమ్‌సేన ఉమ్మడిజిల్లాల ప్రధానకార్యదర్శినైన తనను ఎమ్మెల్యే గొల్లబాబూరావు బైటకు పొమ్మన్నారని నాకు మెడపట్టి బైటకు గెంటినంత అవమానం జరిగిందని నెలపర్తిఅర్జున్ ఆవేదన వ్యక్తంచేసారు. ఉత్తరాంధ్రాజిల్లాల ప్రధాన కార్యదర్శి నెలపర్తిఅర్జున్‌కు జరిగిన అవమానం అలాగే బదిలీ అయిన పాయకరావుపేట గుమస్థాసాహూల్‌ను వెంటనే రిలీవ్ చేయాలని డిమాండ్‌చేస్తూ భీమ్‌సేన ఆధ్వర్యంలో దళితనాయకులు అంభేథ్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా భీమ్‌సేన ఉమ్మడిజిల్లాల ప్రధానకార్యదర్శి నెలపర్తిఅర్జున్ మాట్లాడుతూ బదిలీఅయిన పేటగుమస్థా సాహూల్ రిలీవ్‌చేయడంలో జాప్యం చేస్తున్న ఎండీఓ, పంచాయితీ ఇవోలను తక్షణం సస్పెండ్ చేయాలని అర్జున్ డిమాండ్ చేసారు. పాయకరావుపేట పంచాయితీని గుమస్థా సాహూల్ పూర్తిగా అవినీతిమయం చేసారని ఏపనికోసం వెళ్ళినా డబ్బులుకోసం డిమాండ్‌చేస్తున్నారని అలాంటి వ్యక్తిని కాపాడేందుకు కొంతమంది అధికారులు చేస్తున్న ప్రయత్నాన్ని తీవ్రంగా విమర్శించారు. ఎమ్మెల్యే గొల్లబాబూరావు సైతం గుమస్థా సాహూల్ ఇక్కడనుండి రిలీవ్ చేయడాన్ని మొదట సమర్ధించారని మళ్ళీ గుమస్థా రిలీవ్ చేయలేదని ఎమ్మెల్యే దగ్గరకు వెళితే తనను బైటకు పొమ్మని నిర్మొహమాటంగా చెప్పారని ఎమ్మెల్యే సైతం వారికి తొత్తిగా మారారని అన్నారు. ఒకదళిత ఎమ్మెల్యే అయి ఉండి ఒక దళితనాయకుడు సమస్య చెప్పేందుకు వెళితే సమస్య వినకుండా ఒకదళిత నాయకుడని చూడకుండా బైటకు పొమ్మని అనడం తనను తీవ్రంగా అవమానానికి గురిచేసినట్లు అనిపించిందని అన్నారు. పాయకరావుపేటలో అన్నికులాలు ఎప్పుడూ ఐక్యంగా ఉంటాయని అన్నారు. రాష్ట్రంలో 59కులాలు ఉన్నప్పటికీ పాయకరావుపేటలో ప్రధానంగా మూడేదళితకులాలే ఉన్నాయని అన్నారు. నియోజకవర్గంలో 70వేల మంది దళిత ఓటర్లు ఉన్నారని ఈఓటర్లు అంతా దళిత నాయకుడు అయిన తనపై వివక్షత చూపిన ఎమ్మెల్యే గొల్లబాబూరావుకు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపుఇచ్చారు. ఈసమస్యను తాడేపల్లి వరకూ తీసుకువెళ్తానని అన్నారు. గుమస్థా సాహూల్‌ను ఇంకా రిలీవ్‌చేయకపోవడంపై కలెక్టర్ దృష్టికి కూడా తీసుకువెళ్తానని అర్జున్ అన్నారు. భీమ్‌సేన రా ష్ట్రసీనియర్ దళితనాయకుడు పల్లావిలియంకేరి, మండలప్రధానకార్యదర్శి గారాచంటి, అనకాపల్లిజిల్లాప్రధానకార్యదర్శి జొన్నకూటిసూరిబాబు, జిల్లాకార్యదర్శి వేమగిరిలక్ష్మణ్, మండలకోకన్వీనర్ తుమ్మలపల్లికుమార్ మాట్లాడుతూ దళితనియోజకవర్గంలోదళితులు పట్ల అవమానకరంగా వ్యహరించడం ఎవరికీ మంచిపద్ధతి కాదని అన్నారు. ఈకార్యక్రమంలో భీమ్‌సేన యూత్‌అధ్యక్షులు చిరుకూరినూకరాజు, ఏనుగుపల్లిఅప్పారావు, గారారమణ, కాళ్ళరఘురాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు వరం..జగనన్న ఆరోగ్య సురక్ష : డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు



మాడుగుల, అక్టోబర్20, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగ నన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలకు వరమని ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసు కోవాలని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం కే కోటపాడులో నిర్వహించిన జగ నన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించి డాక్టర్లు, వైద్య సిబ్బంది, రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి కె.సీట్లు అందజేశారు. ప్రతి ఇంటికి వాలంటీర్లు వెళ్లి సర్వే చేసి ఆరోగ్య వివరాలు నమోదు చేసుకుని వైద్య శిబిరాలు నిర్వహించి ఉచితంగా 105 రకాల మందులు అందజేస్తున్నామని, 17 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, పేదల ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వానికి శ్రద్ధ ఉందనేందుకు ఈ కార్యక్రమం నిదర్శనమని ఆయన తెలిపారు. పింద్రంగి గ్రామంలో ఎక్కడికక్కడ మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేసి ప్రజల అడుగాక ముందే వారి అవసరాలను తెలుసుకుని రోడ్లు డ్రైనేజీ, ప్రాధాన్యత భవనాలు ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు.

### అమ్మ వారి సన్నిధిలో డిప్యూటీ సీఎం

అనంతరం మండలంలోని ఎ కోడూరులోని అమ్మవారిని దర్శించుకుని అన్నసంతర్పణ కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందజేశారు. తదుపరి దేవరపల్లి మండలంలోని మండలంలోని చింతలపూడి లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను మంత్రి పరిశీలించారు. అరోగ్య సురక్ష శిబిరాల వల్ల ప్రజలకు అవసరమైన మందులు, టానిక్కులు, ఇంజెక్షన్లలను రోగులకు వైద్య పరీక్షలు అనంతరం అందజేస్తారని గిరిజన ప్రాంతాల్లో సైతం వైద్య సేవలు అందిస్తున్న ఒకే ఒక ప్రభుత్వం వైసీపీ అని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి రెడ్డి జగన్ మోహన్, జెడ్పీటీసీ కర్రీ సత్యం, మండల అధికారులు, వైద్యాధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గోన్నారు.

## జగనన్న సురక్ష సద్వినియోగపరుచుకోండి



మాడుగుల, అక్టోబర్ 20, ప్రభాతవార్త

అందరికీ ఆరోగ్యం చేకూర్చాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను ప్రతి ఒక్కరు సద్వినియోగపరుచుకోవాలని ఎంపీపీ వి రామధర్మజ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన మాడుగుల మండలం ముకుందపురం గ్రామంలో నిర్వహించిన ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడారు అనంతరం వివిధ స్టాల్స్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాలంనాయుడు ఆధ్వర్యంలో వైద్య నిపుణులు సిబ్బంది రోగులకు సేవలు అందించారు. అవసరమైన వారికి బీపీ షుగర్ తనిఖీలు నిర్వహించారు. నేత్ర రోగులను కూడా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ దండి నాగరత్నం, మండల ఉపాధ్యక్షుడు కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గజపతినగరంలో ధర్మశ్రీ ఇష్టాగోష్టి సమావేశం



చోడవరం అక్టోబర్ 20, ప్రభాతవార్త

వార్డుల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు పడుతున్న చోడవరం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు కరణం ధర్మశ్రీ శుక్రవారం చోడవరం మండలం గజపతినగరంలో పర్యటించి కార్యకర్తలతోనూ స్థానికలతోనూ, ఈష్టా గోష్టి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల్లో నెలకొన్న సమస్యలను గ్రామస్తులు ప్రస్తావించారు వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే చెప్పారు. అలాగే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరు చేసిన నిధులతో చేసిన అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. అభివృద్ధికి సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రానున్న రోజుల్లో కూడా ప్రతి ఒక్కరు అండగా నిలిచి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్య రావు, డీసీఎంఎస్ చైర్మన్ పల్ల నర్సింగరావు, మాజీ జెడ్పిటిసి బి సూర్యనారాయణ పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

## పర్యాటక రంగంపై ప్రభుత్వాలు మరింత దృష్టి సారించాలి

### నేషనల్ మీడియా ఇంటర్నేషనల్ అఫైర్స్ సలహాదారు దేవులపల్లి అమర్



అరకులోయ, అక్టోబర్ 20, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రకృతి సిద్ధమైన సహజ వన రులు వున్నందున పర్యాటక అభివృద్ధికి అవకాశాలు ఉన్నాయని, పర్యాటక రంగాన్ని సరైన రీతిలో ప్రపం చానికి పరిచయం చేయటం ద్వారా ఆదాయం లభి స్తుందని జాతీయ మీడియా అంతర్జాతీయ వ్యవహా రాల సలహాదారు దేవులపల్లి అమర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. శుక్రవారం అల్లూరి జిల్లా పర్యటనలో భాగంగా అరకు చేరుకున్న అమర్ ను ఏపీయు డబ్ల్యూజే అరకు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎల్ బి వెంకటే శ్వరరావు, కార్యవర్గ సభ్యులు కాపుగంటి హరిబాబు, పైడ్రాజు, జగదీష్, రామారావు, లక్ష్మణ, అప్పారావు తదితరులు మర్యాద పూర్వకంగా కలిశారు. తనను కలిసిన విలేకరులతో అమర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పర్యాటక రంగంపై మరింత దృష్టి సారించాలని, పర్యాటకులకు రవాణా, వసతి, కమ్యూనికేషన్ లాంటి సౌకర్యాలు కల్పిస్తే పర్యాటకులు పెరిగి రెవెన్యూ పెరుగుతుందని తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగానికి ప్రాధాన్యత ఇచ్చి రవాణా, కమ్యూనికేషన్ విస్తరింపజేసిందని తెలిపారు. రాష్ట్ర విభజన తరువాత రాష్ట్రం ఆర్థికంగా వెనుకబడిన మాట వాస్తవమేనని, అయినప్పటికీ ఆర్థిక ప్రగతి కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పూర్తయితే విశాఖపట్నం పరిసర ప్రాంతాల అభివృద్ధికి అవకాశం పెరుగుతుందని, విదేశీ పర్యాటకులు పెరుగుతారని తెలిపారు. అరకు అందాల కారు కు సంస్కృతి సంప్రదాయాలు ఎంతగానో ఆకట్టుకున్నాయని వివరించారు. కాగా అరకులోయ పర్యటనకు విచ్చేసిన నేషనల్ మీడియా ఇంటర్నేషనల్ అఫైర్స్ సలహాదారు దేవులపల్లి అమర్‌కు డి.పి.ఆర్.ఓ. పి.గోవిందరాజులు కలుసుకొని స్వాగతం పలికారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి

### నిరవధిక దీక్షలకు ఆదివాసీ గిరిజన సంఘం మద్దతు



అరకులోయ, అక్టోబర్ 20, ప్రభాతవార్త

ఏపీ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఆధ్వర్యంలో సిపిఎస్ రద్దు చేయాలి జిపిఎస్ మాకొద్దు ఓపిఎస్ అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నిరవధిక దీక్షల్లో భాగం గా శుక్రవారం అరకులోయ మండల కేంద్రంలో ఉపాధ్యాయులు నిరవధిక దీక్షల చేపట్టారు. ఈ దీక్షలకు ఆదివాసి గిరిజన సంఘం సంపూర్ణ మద్దతు తెలియ జేశారు. ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి బాలదేవ్ మాట్లాడుతూ ఉపాధ్యా యుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చారని కానీ గ్యారెంటీ లేని జిపిఎస్ ఇస్తామని ప్రకటించడం అన్యాయమన్నారు. ఓపిఎస్ అమలు చేయాలని, గిరిజన ప్రాంతంలో జీవో నెంబర్ 3 పునరుద్దరణ చేసి నూరుశాతం రిజర్వేషన్ అమలు చేయాలని, నూతన విద్యా విధానం రద్దుచేసి పదిమంది పిల్లలు ఉన్న ప్రతి గ్రామానికి పాఠశాల ఏర్పాటు చేసి ఉపాధ్యాయులను నియమించాలని, గిరిజన స్పెషల్ డీఎస్సీ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షులు జి బుజ్జిబాబు యుటిఎఫ్ జిల్లా మండల నాయ కులు రాంబాబు బాబురావు బాలకృష్ణ బొంజుబాబు విజయకుమార్ రామ్‌చందర్ మోహనరావు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం ఐటీడీపీ కార్మికులు ఆందోళన




అరకులోయ, అక్టోబర్ 20, ప్రభాతవార్త

అరకులోయ తహసీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం సిఐటియు ఐటీడీఏ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు దాడి రాజు మాట్లాడుతూ తక్కువ వేతనాలతో కార్మికులు పనిచేస్తున్నారని, ధరలు పెరగడంతో వేతనాలను సరిపోవడం లేదని అన్నారు. తక్షణమే కార్మికులందరికి కనీస వేతనం చట్ట ప్రకారం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికి పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని అన్నారు. 2011, 12 సంవత్సరంలో పద్మాపురం, కొత్తవలస ఫారంలో పనిచేస్తున్న కార్మికుల వద్ద పీఎఫ్ పేరుతో వేతనంలో పర్సంటేజ్ కటింగ్ చేసి పిఎఫ్ కార్యాలయంకు చెల్లించకుండా ఐటిడి అధికారులు ఎగ్గొట్టారని, తక్షణం తిరిగి కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. కోట్ల ఆదాయం వస్తున్న కార్మికులకు జీతాలు పెంచడం లేదని, కనీస సౌకర్యాల చట్టప్రకారం అమలు కావడం లేదని తెలిపారు. ఐటీడీఏ పనిచేస్తున్న కార్మికులందరికి సమానంగా వేతనాలు సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్‌కి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, గురుబాబు, సునీల్ మంగళయ్య, జయరాజ్, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.



నక్కపల్లి మండలంలో చేరిన వైఎస్ఆర్ సిపి నాయకులు మాజీ ఉపమాక దేవస్థానం చైర్మన్ పెంకుల రాజు, మాజీ సర్పంచ్ వెదుళ్ళ పాపారావు లతోపాటు పలువురిని అభినందించిన టిడిపి రాష్ట్ర మహిళా నేత వంగలపూడి అనిత ఉన్న దృశ్యం.... (నక్కపల్లి, ప్రభాతవార్త)

## రాష్ట్రాభివృద్ధి తెదేపాతోనే సాధ్యం......

### చంద్రబాబు అవసరం రాష్ట్రానికి ఉంది -రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత -టిడిపిలో చేరిన పెంకుల రాజు, వెదుళ్ళ పాపారావు బృందం



ఎస్.రాయవరం, అక్టోబర్20,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాగుపడాలన్నా, రాష్ట్ర ప్రజలకు మంచిరోజులు రావాలన్న మళ్ళీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని, అలాగే మాజీ ముఖ్యమంత్రి తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అవసరం ఇప్పుడు రాష్ట్రానికి ఉన్నదని మాజీ ఎమ్మెల్యే, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యురాలు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత అన్నారు. శుక్రవారం ఉదయం అడ్డురోడ్డులోని పార్టీ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో వైకాపా నుండి వచ్చిన నక్కపల్లి మండల సభ్యులను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో వంగలపూడి అనిత పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వైకాపా నుండి టిడిపిలో చేరిన వారిలో ఉప్మాక దేవస్థానం మాజీ చైర్మన్ చిలువూరి రామ సూర్యనారాయణరాజు (పెంకులరాజు), చిట్టిబట్ల అగ్రహారం మాజీ



సర్పంచ్ వెదుళ్ళ పాపారావు, ప్రస్తుత వైస్ సర్పంచ్ దేశెట్టి భాస్కరావు,ఆరవ వార్డు మెంబరు వెదుళ్ళ బాబూరావు, న్యాయంపూడి గ్రామానికి చెందిన నాయకులు నాగనబోయిన సంజీవరావు, నాగనబోయిన నాగేశ్వరరావు, మాజీ వైస్ ప్రెసిడెంట్ రెడ్డి రమణలను పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న నాలుగు మండలాల నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఎంతో రాజకీయ అనుభవమున్న పెంకులరాజు లాంటి వ్యక్తులు పార్టీలోకి రావడం ఆనందదాయకమన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్నదుర్మార్గపు పాలనపై ప్రజల్లో అవగాహన ఉందన్నారు. నలభై రోజులుగా వైకాపా ఆడుతున్న చంద్రబాబు అరెస్టు కుట్రలో మనమంతా నిమగ్నమై ఉంటే వాళ్ళు మన ఓట్లు తొల గింపులో ఉన్నారు. బూత్ స్థాయి ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆగిన మన కార్యక్ర మాలన్ని దసరా నుండి ప్రజల్లోకి తీసుకెళ్ళాలని దిశానిర్ధేశనం చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీ నాయుడు,మాజీ ఎంపిపి వినోద్ రాజు, పార్టీ జిల్లా నాయకులు కురందాసు నూకరాజు, గింజల లక్ష్మ ణరావు, కొప్పిశెట్టి బుజ్జి, మండలపార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం, పెదిరెడ్డి చిట్టిబాబు, జానకి శ్రీను, కొప్పిశెట్టి కొండబాబు, ఎన్ వెంకటరాజు, కెవి సత్యన్నారాయణ,గుర్రం రామకృష్ణ, కోన అప్పల రాజు, కర్రి చందు, పల్లెలబుజ్జి, అయినంపూడి అప్పలరాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నక్కపల్లి గురుభవానీ దొరబాబుకు సన్మానం



నక్కపల్లి, అక్టోబర్ 20, ప్రభాతవార్త

నక్కపల్లి బందారు పేట దుర్గా భవానీ పీఠం గురుభవానీ అల్లాడ దొరబాబును గురువారం రాత్రి ఉపమాక దుర్గా భవానీ పీఠం తరపున గురుభవానీ దవరసింగి రాంబాబు సత్కరించారు. దుర్గమ్మ శేష వస్త్రం బహూకరించారు. భవానీ దీక్షాపరుల కోసం దొరబాబు సేవలందిస్తున్నారని ప్రశంసించారు. హిందూధర్మం పరి రక్షణలో భవానీ దీక్షాపరులు ఎంతో కీలకపాత్ర పోషిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో అల్లాడ కొండ, సన్యాసిరావు, అంబి, అప్పారావు మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

## ఆ..పంచాయతీ కార్యదర్శిని బదిలీ చేయకండి.. ఎండిఓకు వినతి



నక్కపల్లి, అక్టోబర్ 20, ప్రభాతవార్త

గ్రామ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతున్న గ్రామ పంచాయతీ కార్యదర్శులు బదిలీ చేయడానికి ప్రయ త్నించడం దారుణమని తక్షణమే బదిలీలని నిలుపుదల చేయాలని కోరుతూ శుక్రవారం ఎండిఓ శ్రీనివాస రావుకు జిల్లా మైనారిటీ వైఎస్సార్సీపీ అధ్యక్షులు తాజ్ ఉద్దీన్ బాబా, ఎంపీటీసీ సభ్యులు గొర్లదుర్గ, మైనారిటీ నాయకులు నాగూర్ మీరా, షేక్ అన్సర్, లతీఫ్, మదీనా తదితరులు కలిసి వినతి పత్రం అందజేశారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు నీతిగా పనిచేస్తున్న వ్యక్తిని బదిలీ చేయడం సరైనది కాదని బదిలీ నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. అక్రమంగా బదిలీ చేస్తే ఉద్యమించక తప్పదని హెచ్చరించారు అనంతరం సచివాలయంలో జరుగుతున్న పలు విషయాలపై ఇబ్బందులు పడుతున్న సంఘటనలపై మహాత్మా గాంధీ విగ్రహం వద్ద వినతిపత్రం చేసి నిరసన తెలియజేశారు. స్పందించిన ఎండిఓ న్యాయం చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## జగనన్న ఆరోగ్య సురక్షతో..... ఉచిత వైద్యసేవలు : ఎండిఓ శ్రీనివాసరావు



నక్కపల్లి, అక్టోబర్ 20, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్షతో..... ప్రతీపేదవారికి ఇంటివద్దే ఉచిత వైద్యసేవలు అందుతున్నాయని ఎండిఓ శ్రీని వాసరావు అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గం అమలాపురం సచివాలయం పరిధిలో శుక్రవారం నిర్వ హించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎండిఓ శ్రీనివాసరావు మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి లు మాట్లాడారు. ముందుగా ఐసిడిఎస్ పిఓ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోషకాహార అవగాహన స్టాల్‌ను పరిశీలించారు. అభివృద్ధి, సంక్షేమం వైకాపాతోనే సాధ్యం అని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి వైద్యరంగానికి అధిక ప్రాధాన్యత నిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముందుగా పంచాయతీ కార్యదర్శి తోపాటు ఎండిఓ శ్రీనివాసరావు, తహశీల్దార్ అంబేద్కర్, ఏవో దెందుకూరు సీతారామరాజు, సర్పంచ్ పెదపూడి శంకర్రావు, ఉప సర్పంచ్ గంట నరసింగరావు, వార్డు సభ్యులు వైఎస్ఆర్సిపి నాయకులు సురకాసుల గోవిందు, మాజీ సర్పంచ్ రామలక్ష్మి తదితరుల ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మక జరుగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం శిబిరంలో వైద్యులు పలు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు యలమంచిలి తాతబాబు, ఎంపీటీసీ తంగెళ్ల కృష్ణ, సచివాలయ బాధ్యులు కురందాసు నానాజీ, రోకళ్ళ శ్రీనివాసరావులతోపాటు పలువురు వివిధ శాఖల సిబ్బంది, డాక్టర్లు, ఏఎన్ఎంలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్ని తాకిన దుర్గమ్మ బోనాల సంబరం



నక్కపల్లి, అక్టోబర్ 20, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం సీహెచ్ ఎల్ పురం గ్రామంలో శుక్రవారం ఉదయం దుర్గాదేవి బోనాల సంబరం ఘనంగా జరిగింది.అనేక మంది మహిళలు తమ శిరస్సుపై అమ్మవారి బోనాలను వుంచి ఊరేగింపు చేశారు.ఈ గ్రామంలో వున్న గురు భవానీలు, భవానీ దీక్షాపరుల ఆధ్వర్యంలో అమ్మవారి బోనాల ఊరేగింపు కార్యక్రమం జరిగింది.ముందుగా అమ్మవారి ఉత్సవమూర్తికి గురు భవానీలు ప్రత్యేక పూజలు చేశారు. తదుపరి దుర్గమ్మ ఆలయంలో బోనాలు సమర్పించారు.

## ఘనంగా కుంకుమ పూజలు



నక్కపల్లి, అక్టోబర్ 20, ప్రభాతవార్త

శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవంలో భాగంగా మండ లంలోని కాగిత గ్రామంలో శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక కుంకుమార్చనలు జరిగాయి. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కుంకుమ పూజలు నిర్వహించారు. మూలా నక్షత్రం సందర్భంగా శుక్రవారం సాయంత్రం అమ్మవారి ఆలయంలో ప్రత్యేక సరస్వతి దేవి పూజా కార్యక్రమం ఆలయ నిర్వహకులు ఘనంగా నిర్వహించారు.

## సచివాలయాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



నర్సీపట్నం, అక్టోబర్ 20, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సమరన్ రాజ్ శుక్రవారం నర్సీపట్నంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మున్సిపల్ కమిషనర్ రవిబాబుతో కలిసి వార్డు సచివాలయం, అంగన్వాడీ కేంద్రం, రేషన్ డిపో తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది అందిస్తున్న సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులు తనిఖీ చేశారు.

## మృతిని కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సహాయం



పాడేరు,అక్టోబర్20, ప్రభాతవార్త

ఆగస్టు 20న పాడేరు ఘాట్ రోడ్‌లో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి అభిషేక్ రూ.10 లక్షలు ఆర్థిక సహాయాన్ని విడుదల చేశారు. పాడేరు మండలం బరిసింగి పంచాయతీ కొత్త ఊరు గ్రామానికి చెందిన సీస కొండబాబు ఆగస్టు 20న పాడేరు ఘాట్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయన కుమారుడు సీస విశ్వేశ్వరరావుకు ఐటీడీఏ పీవో వి అభిషేక్, పాడేరు ఎమ్మెల్యే కే భాగ్యలక్ష్మి, జిల్లా పరిషత్ అధ్యక్షురాలు జె.సుభద్ర చేతుల మీదుగా శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఎ పీవో వి ఎస్ ప్రభాకర్ రావు, జిసిసి చైర్ పర్సన్ శోభ స్వాతిరాణి, ఎంపీపీ అనూష దేవి, చింతపల్లి సర్పంచ్ డి. పుష్పలత, గొందురు సర్పంచ్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ జగన్‌ను ముఖ్యమంత్రిని చేసుకోవాలి : వైసీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి



నర్సీపట్నం, అక్టోబర్ 20, ప్రభాతవార్త

మళ్లీ జగన్ను ముఖ్యమంత్రిని చేసుకోవాలని వైసిపి ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వి.సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం నర్సీపట్నం స్టేడియంలో ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ జగన్ ఎందుకు కావాలని అనే కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైన వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ సం క్షేమ పథకాలను అవినీతిరహితంగా అందిస్తున్నామన్నారు. కులాలు, మతాలు, రాజకీయాలు చూడ కుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత వైసిపికి దక్కుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, చిన్ మైనార్టీలకు 70 శాతం సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో 1.20లక్షల కుటుంబాలు ఉంటే కోటి 15 లక్షల కుటుంబాలకు సంక్షేమ పతశాల ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో మళ్లీ ఎమ్మెల్యేగా ఉమాశంకర్ గణేష్ భారీ మెజార్టీతో గెలిపించుకోవా లన్నారు. ఎమ్మెల్యే గణేష్ ముఖ్యమంత్రి జగన్ కి కుటుంబ సభ్యుడి వారని, దీనికి గణేష్ నిజాయితీయే కారణమని కొనియాడారు. నర్సీపట్నం నియోజకవర్గంపై ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేకమైన అభిమానం ఉందన్నారు. నియోజకవర్గంలో రూ.1750. కోట్లతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించారన్నారు. రూ.500 కోట్లతో మెడికల్ కళాశాల మంజూరు చేయడం. జరిగింద న్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో వైసిపి విజయం సాధిస్తుందన్నారు. వైసిపి శ్రేణులంతా ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు. అనే కార్యక్రమాన్ని ప్రతీ గ్రామంలోని తీసుకువెళ్లి అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. అలాగే సామాజిక స్సు యాత్ర ద్వారా వైసిపి శ్రీశ్రీ ప్రభుత్వ విజయాలను వివరిస్తానన్నారు. నర్సీపట్నం ఎమ్మెల్యే శంకర్ గణేష్ మాట్లాడుతూ సైకో చంద్రబాబు, హైకో అయ్యన్నపాత్రుడులు అధికారం పోయేసరికి మతిభ్రమించి మాట్లాడుతున్నారన్నారు. వాడు రాజకీయ నీక్ష పెట్టిన ఎన్టీఆర్ ను వెన్నుపోటు పొడిగించి చంద్రబాబు, అయ్యన్నపాత్రుడు అన్నారు. సీఎం జగన్ పేరు చెబితే చంద్రబాబుకు, అయ్యన్నపాత్రుడులకు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు. టీడీపీ హయాంలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన దోపిడి. దొంగల చంద్రబాబు, అయ్యన్నపాత్రుడులు మాత్రమేనన్నారు. 2019 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు ఏ విధంగా బుద్ధి చెప్పారో అదే విధంగా 2024 ఎన్నికల్లో కూడా మరింత బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. నియోజకవర్గంలో పోటీ చేసే దమ్మున్న పార్టీ వైసిపి అన్నారు. 2024 ఎన్నికల్లో ఈ -రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి మళ్లీ ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు. వైసిపి జిల్లా అధ్యక్షులు బిడ్డెడ ప్రసాద్ ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, నవరత్న పథకాల నారాయణమూర్తి, నర్సీపట్నం, మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి -వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, జగనన్న సచివాలయల కన్వీనర్ తమరాన శ్రీము వైసిపి పట్టణ అధ్యక్షులు ఏలా శివ, కౌన్సిలర్లు, నియోజకవర్గ ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపిటీసీలు, సర్పంచ్లు, నాయకులు పాల్గొన్నారు.

## అవంతి చొరవతో రైతులకు సత్వర పరిహారం



విశాఖపట్నం, అక్టోబర్ 20, ప్రభాతవార్త

మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పద్మనాభం మండల రెవెన్యూ కార్యాలయంలో ల్యాండ్ పూలింగ్‌లో భూములు ఇచ్చిన రైతులకు రిజిస్ట్రేషన్ పట్టాలు పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంను ఉద్దేశించి ఎంఆర్వో వేణు మాట్లా డుతూ పద్మనాభం మండలంలో ల్యాండ్ పూలింగ్ ద్వారా భూములు ఇచ్చిన రైతులకు ప్రభుత్వం పరిహా రంగా ఉడా అప్రూవుడ్ లే అవుట్ భూమిని రిజిస్ట్రేషన్ చేసి చేసి పత్రాలను త్వరితగతిన అందించాలని మన శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశాలు జారీ చేయడం తో భీమిలి నియోజకవర్గం మూడు మండలాలలో కెల్లా పద్మనాభం మండలంలో 450 మంది రైతులకు సత్వరమే పంపిణీ చేయడం జరిగిందని ఇందులో అవంతి శ్రీనివాసరావు కృషి ఎనలేనిదని మాట్లాడారు. కార్యక్రమంను ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ జగనన్న పాలనలో వివక్ష లేదని, పార్టీలు చూడకుండా దళారి వ్యవస్థ లేకుండా ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, జగనన్న కోలనీ నిర్మాణం విషయంలో మన నియోజకవర్గంలో మూడు మండలాల్లో 2 వేలు ఎకరాలు అందులో పద్మనాభం మండలంలో భూమిని ల్యాండ్ పూలింగ్ ద్వారా రైతులు స్వేచ్ఛందంగా 450 ఎకరాలు తమ భూమిని ఇవ్వడం జరిగిందని వారికి సత్వరమే పరిహారం అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి నేను పదే పదే చెప్పడంతో ఆయన ప్రత్యేక దృష్టి పెట్టి సత్వర పరిహారం అందించెలా చేసారని, రాష్ట్రంలో అక్కడ జగనన్న భీమిలి లో ఇక్కడ నేను ఉండగా ప్రజలకు మంచి చేయడానికి అలసత్వం చూపడం జరిగిందని, మంచి పాలన అందించడానికి ముందు ఉంటానని, రాబోయే దినాల్లో బోగాపురం ఎయిర్ పోర్ట్, విశాఖ జిల్లా రాజధానిగా వస్తున్న తరుణంలో భూములు బంగారమయం కాబోతుంది కనుక ఎవరెన్ని ప్రలోభాలు ఆశలు చూపినా అమ్మ వద్దని, రైతులు విషయంలో అలా ఇలా అయిందని కొంత మంది కావాలని చేసిన తప్పుడు ప్రచారంలో ఎలాంటి నిజం లేదని ఎవరెన్ని తప్పుడు ఆరోపణలు ప్రచారాలు చేసిన దానికి సరైన పని తీరుతో ఈవిధమైన పాలన అందించడమే మాకు తెలుసునని మళ్ళీ అందరి దీవెనలతో రాబోయే ఎన్నికల్లో గెలిచి ఇదే నియోజకవర్గంలో మరిన్ని సేవలు అందిస్తానని మాట్లాడారు. అనంతరం అవంతి చేతులు మీదుగా భూములు ఇచ్చిన వారికి ఉడా అప్రూవుడ్ లే అవుట్ పట్టాలు పంపిణీ చేయడం జరిగింది. యంఆర్వో వేణు గోపాల్ రెవెన్యూ యంత్రాం గం వైసిపి శ్రేణులు సచివాలయం కన్వీనర్‌లు గృహ సారథులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## జగనన్నకు చెబుదాం ప్రత్యేక స్పందనకు విశేష స్పందన



పాడేరు,అక్టోబర్20,ప్రభాతవార్త

మండల కేంద్రంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం ప్రత్యేక స్పందనకు విశేష స్పందన లభించింది. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక స్పందన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ మాట్లాడుతూ స్పందనలో స్వీకరించిన సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపించాలని ఆదేశించారు. గిరిజన సమస్యల పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు జవాబుదారీగా ఉండాలన్నారు. ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి.ఎస్.ప్రభాకర్, వెంకటేశ్వరరావు, గిరిజన సంక్షేమశాఖ ఉపసంచాలకులు ఐ.కొండలరావు, పంచాయతీరాజ్ ఈఈ టీ కొండయ్య పడాల్, పిఐయుఈఈ లావణ్య కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్బిఎస్ నంద్, జిల్లా పంచాయతీ అధికారి కొండలరావు, డివిజనల్ పంచాయతీ అధికారి పీ.ఎస్ కుమార్, డిఆర్డిఏ పిడి వి.మురళి, జిల్లా ఉద్యానవనాధికారి రమేష్ కుమార్ రావు, చింతపల్లి ఎంపిడిఓ ఆశాజ్యోతి, తహశీల్దార్ పాత్రుడు.వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### స్పందనలో స్వీకరించిన ఫిర్యాదులు...

అన్నవరం పంచాయతీ కూర్మన్నపాకలు గ్రామానికి చెందిన పి.బలరాం, కె.మత్స్య రాజు కూర్మన్న పాకల గ్రామానికి బీటీ రోడ్డు నిర్మించాలని వినతిపత్రం సమర్పించారు. కొయ్యూరు మండలం రాజేంద్రపురం పంచాయతీకి చెందిన సిగ్గే బావ సాయి జయంతి బ్లాక్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఉద్యోగానికి దరఖాస్తు చేశారు. చింతపల్లి ప్రెస్కుల అధ్యక్షులు డి.సతీష్, సెక్రెటరీ ఎస్.వనరాజు, పలువురు ప్రెస్ క్లబ్ సభ్యులు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. తాజంగి పంచాయతీ బాసంగి కొత్తూరు గ్రామానికి చెందిన లింగమూర్తి ఆర్ఓఎఫ్ ఆర్ పట్టాలు మంజూరు చేయాలని వినతి పత్రం అంద జేశారు. చౌటుపల్లి పంచాయతీ వి.కొత్తూరు గ్రామానికి చెందిన సాగిన గంగనపడాల్ వి కొత్తూరు గ్రామానికి అంగన్వాడీ భవనం, వాము గడ్డ నుండి చౌటపాడు వరకు సిసి రోడ్ నిర్మించాలని వినతి పత్రం అందజేశారు. కొత్తపాలెం పంచాయితీ పెదపాకల గ్రామానికి తాగునీటి సదుపాయం కల్పించి సిసి రోడ్ నిర్మించాలని కిలో రమేష్, కిలో భీమరాజు వినతిపత్రం సమర్పించారు. సురవరం గ్రామానికి చెందిన బురిటి కుసరాజు, బి.గంగాధర్ నిమ్మలపాలెం నుండి సోమవారం వరకు రోడ్డు పనులు మధ్యలో ఆగిపోయాయని రోడ్డు పనులు పూర్తి చేయాలని వినతిపత్రం సమర్పించారు. కొమ్మంగి పంచాయతీ గ్రామానికి చెందిన పాంగి కుస్తాయి వృద్ధాప్య పింఛన్ కోసం దరఖాస్తు చేశారు.

## ఆన్లైన్ క్లాసులకు విశేష స్పందన : ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని



పాడేరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త

సిఆర్ మీడియా అకాడమి అకాడమి ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు చెప్పారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు పర్యటనలో భాగంగా పాడేరు చేరుకున్న అకాడమి ఛైర్మన్‌ను పిఎంఆర్సి అతిధి గృహంలో డిపిఆర్ఓ పి. గోవింద రాజులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ జర్నలిస్టులకు అకాడమి తరుపున శిక్షణలు అందిస్తున్నామన్నారు. జర్నలిస్టులకు వారి వారి స్వంత జిల్లాలో శిక్షణ ఇవ్వడంతో పాటు ఆన్లైన్ శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతోందని, ఆన్లైన్ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్ ప్రధానం చేస్తున్నామని వివరించారు. ప్రతి శనివారం వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను రప్పించి సంబంధిత అంశాల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతోందని, జర్నలిస్టులు, జర్నలిజంపై ఆసక్తి ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని కోరారు. అదేవిధంగా జర్నలిస్టుల హెల్త్ ఇన్సూరెన్స్ పథకాన్ని జర్నలిస్టులు సద్వినియోగం చేసు కోవాలన్నారు. ఈ పథకం కింద జర్నలిస్టు రూ. 1250లు చెల్లిస్తే సమాచార పౌర సంబంధాల శాఖ ప్రభుత్వం తరపున మరో రూ.1250లు చెల్లిస్తుందని, తద్వారా అన్ని నెట్ వర్క్ ఆసుపత్రిలలో ఉచిత చికిత్సలు పొందవచ్చన్నారు. అంతే కాక నిబంధనలు మేరకు ఇన్సూరెన్స్ క్లెయిం చేసుకోవచ్చన్నారు. జర్నలిస్టులు ఈ పథకాన్ని వినియోగించు కోవాలని సూచించారు. చైర్మన్‌ను కలిసిన వారిలో డిపిఆర్ఓ వెంట సీనియర్ సహాయకులు పలకా శ్రీనివాస రావు, జూనియర్ సహాయకులు పి.సంధ్య, సిబ్బంది కె. మోహన రావు, పి. వరలక్ష్మి తదితరులు ఉన్నారు.

## ప్రధానమంత్రి ఆది ఆదర్శ గ్రామయోజనలో 138 గ్రామాల అభివృద్ధికి ప్రతిపాదనలు

పాడేరు,అక్టోబర్20, ప్రభాతవార్త

ప్రధానమంత్రి ఆది ఆదర్శ గ్రామ యోజన పథకంలో 138 గ్రామాల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా ప్లానింగ్, మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామంలో రూ. 20 లక్షల 38వేల వ్యయంతో అభివృద్ధి పనులు చేస్తామన్నారు. విలేజ్ డెవలప్మెంట్ ప్లాన్ పక్కాగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఐటిడిఎపిఓ వి అభిషేక్. సహాయ ప్రాజెక్టు అధికారులు వి.ఎస్ ప్రభాకర్, ఎం.వెంకటేశ్వరరావు, గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఐ.కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యమే జగనన్న సురక్ష లక్ష్యం

విశాఖపట్నం అక్టోబర్ 20, ప్రభాతవార్త

జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో 91వ వార్డు బుచ్చిరాజుపాలెం యు పి హెచ్ సి పరిధిలో ని సుసర్ల కాలనీ సచివాలయం కు సంబంధించి సెయింట్ ఆన్స్ పాఠశాల ఆవరణములో అదే విధంగా ఉదయం జీవీఎంసీ కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు ఆధ్వ ర్యంలో గోపాల పట్నం ప్రాథమిక పాఠశాలలో నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఏపిఎంఎస్ఎంఈడిసి చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యమే జగనన్న సురక్ష లక్ష్యం అని అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించిన ఈజగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన కోరారు. దేశంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ప్రజలకు తెలియజేశారు. ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకుని మందులను అందజేశారు. కార్యక్రమం ఈ రోజుతో అయిపోయేది కాదని నిరంతరం వైద్యఆరోగ్య సిబ్బంది మీకు ఇస్తూ మిమ్మల్ని పర్యవేక్షిస్తారని వారికి తెలియజేశారు. ఈకార్యక్రమంలో 91వ వార్డు అధ్యక్షులు గుని శెట్టి శ్రీనివాసరావు 92వ వార్డు అధ్యక్షులు గొర్రె అప్పలస్వామి నాయుడు 90వ వార్డు అధ్యక్షులు నమ్మి శ్రీను, 90వ వార్డు ఇంచార్జ్ చుక్క ప్రసాద్‌రెడ్డి 90 వార్డు సీనియర్ నాయకులు శ్రీనివాస్ రాజు, పాత గోపాలపట్నం శంకర కార్యకర్తలు అభిమానులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్టు ముమ్మాటికీ కుట్రే

విశాఖపట్నం, అక్టోబర్ 20, ప్రభాతవార్త

చంద్రబాబు అరెస్టు ముమ్మాటికి కుట్రే అని శాసనసభ మాజీ సభ్యులు దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గండి బాబ్జి అన్నారు శుక్రవారం జగదాంబ కూడలిలో దక్షిణ నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గండి బాబ్జి అన్నారు. శుక్రవారం జగదాంబ కూడలిలో దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గండి బాబ్జి నాయకులు కార్యకర్తలు మొకాలుపై కూర్చుని నల్ల బెలూన్ లు ఎగురవేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్ట్ జరిగి 41రోజులు జరిగిందని దీనిని వ్యతిరేకిస్తూ వాడ వాడలా నిరసనలు మారుమోగుతున్నాయన్నారు. చంద్రబాబు అరెస్ట్‌తో కక్ష సాధింపు జరుగుతోందని అన్నారు. ఎసిబి న్యాయస్థానం చెబితే గాని కనీస సౌకర్యాలు కల్పన జరగలేదన్నారు ప్రజలు అంతా గమనిస్తున్నారని ఎప్పుడూ ఈ జగన్‌కి బుద్ధి చెప్పాలా అని ఎదురు చుస్తూన్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# విశాఖ రైల్వేస్టేషన్లో బేబీ ఫీడింగ్ సెంటర్

విశాఖపట్నం, అక్టోబర్ 20, ప్రభాతవార్త

నవజాతి శిశువుల కోసం తెలుగు రాష్ట్రాల్లో మొదటిసారిగా విశాఖ రైల్వేస్టేషన్లో శుక్రవారం బీజేపీ ఎంపీ జి.నరసింహారావు చే చైల్డ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశాఖపట్నం రైల్వే స్టేషన్లో నవజాతి శిశువులకు పాలిచ్చేందుకు ఏ విధమైనటువంటి ఇబ్బంది ఎదురుకుండా మాతృమూర్తులకు అవసరమైన టువంటి విధంగా ఏర్పర్చబడిన బేబీ ఫీడింగ్ సెంటర్‌ను బిజెపీ ఎంపీ జీవీఎల్ ప్రారంభించారు. రైళ్లల్లో ప్రయాణించేటప్పుడు లేదా పబ్లిక్ ప్రాంతాల్లో శిశువులకు పాలిచ్చేందుకు మాతృమూర్తులకు ఏ విధమైన ఇబ్బంది లేని విధంగా ఈరకమైన ఏర్పాటు చేసినందుకుగాను నిర్వాహకులను రైల్వేశాఖ కూడా వారికి సహకరించి ఉచితంగా స్థలాన్ని ఇవ్వటమే కాక వారికి అవసరమైన విద్యుత్ సదుపాయాన్ని కూడా కలిగించినందుకు జీవీఎల్ రైల్వేశాఖను అభినందించారు. విశాఖ రైల్వే వారిని ఆదర్శంగా తీసుకుని రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో కూడా అన్ని రైల్వేస్టేషన్లలోనూ బస్‌స్టేషన్‌లలో ఇదే విధమైన సౌకర్యాన్ని కలుగచేయాలని ఎంపీ జీవీఎల్ ప్రభుత్వానికి సూచించారు.

# విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

విశాఖపట్నం, అక్టోబర్ 20, ప్రభాతవార్త

విజయదశమి పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్ డాక్టర్ ఏ. మల్లికార్జున శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ సంతోషంగా విజయదశమిని జరుపుకోవాలని ఆకాంక్షించారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్‌లోని సమావేశమందిరంలో కలెక్టరేట్ నాలుగో తరగతి సెక్యూరిటీ పారిశుధ్య సిబ్బందికి విజయదశమి పర్వదినం సందర్భంగా బట్టలు మిఠాయిలు జాయింట్ కలెక్టర్ కెఎస్ విశ్వనాథన్ డిఆర్ఓ కె. మోహన్ కుమార్‌తో కలిసి పంపిణీ చేశారు. సిబ్బందికి దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ అన్నింటా శుభం చేకూరాలని ఆయన అన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి అని ఎప్పటికైనా మంచిదే అంతిమ విజయమని మానవాళికి చాటి చెప్పిందని ఆయన తెలిపారు. దసరా పండుగలో మన సాంప్రదాయం సంస్కృతితో పాటు ఆత్మీయత ఉందని ఈ పర్వదినాన్ని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అభివృద్ధి దిశగా జిల్లా పయనించాలని సమగ్రాభివృద్ధి సాధించాలని సమగ్రాభివృద్ధి సాధించాలన్నారు.

# వై ఏపీ నీడ్స్ జగన్‌పై సమీక్ష సమావేశం

విశాఖపట్నం, అక్టోబర్ 20, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆధ్వర్యంలో శుక్రవారం నియోజకవర్గం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో వై జగన్ నీడ్స్ జగన్ అనే కార్యక్రమంపై సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రాంతీయ సమన్వయకర్త డాక్టర వై వి సుబ్బారెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రెసిడెంట్ బొడ్డేడ ప్రసాద్, ఎంపీ బి సత్యవతిమ్మ, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి జోన్ అభివృద్ధి పనులపై జివిఎంసి కమిషనర్ సమీక్ష

విశాఖపట్నం అక్టోబర్ 20, ప్రభాతవార్త

జివిఎంసి పరిధి అనకాపల్లి జోన్‌లో చేపడుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని జివిఎంసీ కమిషనర్ సీఎం సాయికాంతవర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు శుక్రవారం ఆయన అనకాపల్లి జోన్ పరిధిలో ఎన్ హెచ్ 5 రాజుపాలెం వల్లూరు సుంకరమెట్ట నెహ్రూ చౌక్, గండాల జంక్షన్ పెరుగు బజార్ రైల్వే అండర్ పాత్ రింగ్ రోడ్డు తదితర ప్రాంతాలలో అధికారులతో కలిసి పర్యటించారు. ఈసందర్భంగ కమిషనర్ ఎన్ హెచ్ 5 రాజుపాలెం నుంచి వల్లూరు వరకు రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా నిర్మించిన తారు రోడ్డును సుంకరమెట్ట జంక్షన్ నుంచి హై జంక్షన్ వరకు రోడ్డు జరగకుండా మార్పు నెహ్రూ చౌక్ జంక్షన్ నుంచి గుండాల జంక్షన్ వరకు సెంట్రల్ మీడియం అభివృద్ధి పనులు పెరుగు బజార్ 50అడుగుల రోడ్డు విస్తరణ మొదలైన అభివృద్ధి పనులను పరిశీలించారు. రైల్వే అండర్ పాత్ నుంచి రింగ్ రోడ్డు వరకు సెంట్రల్ మీడియం ఫుట్ పాత్, విద్యుత్ దీపాలు, పచ్చదనం పెంపొందించడం మొదలైన వాటి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పార్లమెంట్ నిధులతో నిర్మిస్తున్న ఎన్టీఆర్ స్టేడియంలో గర్ల్స్ అథ్లెట్ డార్మెంటరీ నిర్మాణ పనులను పరిశీలించారు. స్టేడియంలో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని స్థానిక కార్పొరేటర్ మండపాటి సునీత కమిషనర్ దృష్టికి తీసుకు రాగా ఆయన పరిశీలిస్తామన్నారు. శారద నగర్ నందు శాంతి పార్కును మరింత అభివృద్ధికి తీసుకురాగా ఆయన పరిశీలిస్తామన్నారు. శారదనగర్ నందు శాంతి పార్కును మరింత అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అనకాపల్లి జోనల్ కార్యాలయంలో ఇంజనీరింగ్ పట్టణ ప్రణాళిక జోనల్ కమిషనర్ సంబంధిత కాంట్రాక్టర్ తో సమీక్ష నిర్వహించి అభివృద్ధి పనులు 15రోజుల్లో పూర్తి చేసి రోడ్లను అందంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. అనకాపల్లి జోనల్ కార్యాలయం కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి పరిచేందుకు మౌలిక వసతులు లైన మరుగుదొడ్లు ఫ్లోరింగు, పెయింటింగు, ఫర్నిచర్ రిపేర్లు మొదలైన పనులు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జోనల్ కమిషనర్ వెంకటరమణ ను కమిషనర్ ఆదేశించారు. ప్రధాన ఇంజనీర్ రవి కృష్ణంరాజు, డిప్యూట ఈడైరెక్టర ఆఫ్ హార్టికల్చర్ ఎం దామోదరావు జోనల్ కమిషనర్ వెంకటరమణ, అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఝాన్సి లక్ష్మి, కార్యనిర్వహణ ఇంజనీర్ శేఖర్, ఉప కార్యనిర్వహణ ఇంజనీరు వేణుగోపాల్ టిపిఓ జనార్దన్ అసిస్టెంట్ ఇంజనీర్ సుమిత్ర హార్టికల్చర్ ఆఫీసర్లు పల్లవి, తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతీ దేవి సన్నిధిలో కాయల

7వ పేజీ తరువాయి..

ఆసోసియేషన్ పలు ఆలయాలలో వెంకటరెడ్డి సరస్వతి దేవి అవతారాన్ని దర్శించుకుని పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది అనంతరం కాయల వెంకటరెడ్డి మాట్లాడుతూ ఏపీలో ముఖ్యంగా ఉత్తరాంధ్రలో మాత్రం చిన్న చిన్న దేవాలయాల్లో కూడా ఘనంగా దేవి నవరాత్రులు జరుపుకుంటారు. ఇలా పండుగ వేడుకలలో ప్ర జలతో శుక్రవారం మీలో ఒకడిగా పూజలో పాల్గొనడం చాలా ఆనందంగా వుందన్నారు. ప్రజలందరికీ ఆ దుర్గదేవి ఆశీస్సులు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారని కాయల వెంకటరెడ్డి మాట్లాడారు. జెసిఎస్ మండల ఇంచార్జి మురళీకృష్ణరెడ్డి రేశపువానిపాలెం గ్రామ ప్రెసిడెంట్ బేరి గురునాథ్‌రెడ్డి కోటేశ్వరరెడ్డి బొడిరెడ్డి లక్ష్మణరెడ్డి అర్జునరావు ప్రసాద్ హనుమంత్ రావు వైకుంట రావు సుధాకర్ , కనకరెడ్డి గుప్తా ప్రసాద్ రాజేశ్, ట్రావెల్స్ రెడ్డి పొట్నూరు వాసుబోయి రాజశేఖరరెడ్డి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీలకు అతీతంగా పథకాలు

పాడేరు/ చింతపల్లి, అక్టోబర్ 20, ప్రభాతవార్త:

రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వానిదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల ప్రాంతీయ సమన్వయ కర్త, మాజీ టిటిడి చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం చింతపల్లి ఆర్అండ్‌బి కార్యాలయం ఆవరణలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సామాజిక బస్సు యాత్ర సన్నాహక సమావేశం పాడేరు ఎమ్మెల్యే, అల్లూరి జిల్లా వైసిపి అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మిఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రాంతీయ సమన్వయక్త వైవి సుబ్బారెడ్డి హాజరై పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. దేశంలో ఎక్కడా అమలు చేయని అభివృద్ధి సంక్షేమ పథకాలు రాష్ట్రంలో గ్రామ, వార్డు, సచివాలయంఏర్పాటు చేసి గ్రామ వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రతీ ఒక్కరికి అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించడమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాల్లో అవినీతికి తావులేకుండా పరిపాలన సాగిస్తున్న ఏకైక నాయకుడు జగన్మోహన్‌రెడ్డి అని వైవి సుబ్బారెడ్డి అన్నారు. నాడు నేడు ద్వారా విద్యాలయాలను ఆదునీకరించి విద్యా వ్యవస్థలో నూతన ఒరవడికి నాంది పలకడమే కాకుండా ఆంగ్ల మాద్యమంలో విద్యావ్యవస్థను తీర్చిదిద్దిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కిందన్నారు. మన్య ప్రాంతంలో మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యంగా పాడేరులో 500 కోట్ల రూపాయలతో వైద్యకళాశాలఅలాగే చింతపల్లిలో వంద పడకల ఆస్పత్రి నిర్మాణాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ప్రతీ మారుమూల గ్రామాల్లో ఉన్న గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తీసుకువచ్చి అమలు చేస్తున్నామన్నారు. మన్యంలో బాక్సైట్ మైనింగ్ వంటి వాటి వలన నష్టం వాటిల్కలకుండా గత ప్రభుత్వాలు తీసుకువచ్చిన జిఓ నెం 97ను రద్దు చేయడం జరిగిందని సుబ్బారెడ్డి గుర్తు చేసారు. గత ప్రభుత్వాలు దోచుకోవడం దాచుకోవడం మినహా ప్రజలకు చేసేది ఏమీలేదన్నారు. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా చట్టం ముందు సమానమేనని ఆయన స్పష్టం చేసారు. స్కిల్ స్కాంలో చంద్రబాబు తప్పు చేయబట్టే నేడు రాజమండ్రి జైల్‌లో రిమాండ్‌ఖైదీగా ఉన్నారన్నారు. ప్రతీ పక్ష పార్టీలు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నాయని దీనిని పార్టీ శ్రేణులు తిప్పికొట్టాలన్నారు. సామాజిక న్యాయం కోసం ఈనెల 26వ తేద ఈ నుంచి బస్సు యాత్ర చేపడుతున్నామని ఈ బస్సు యాత్రను పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు దిశనిర్ధేశం ప్రాంతీయ సమన్వయ కర్త వైవి సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన పాడేరు ఎమ్మెల్యే, అల్లూరి జిల్లా వైసిపి అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యంగా గిరిజన ప్రాంతంలో గతంలో ఎప్పటికీ ఉన్నటువంటి పరిపాలనా వ్యవస్థల గమనిస్తూ ఉన్నామన్నారు. పాలనలో తీసుకువచ్చిన సమూల మార్పులు పాలనా వికేంద్రీకరణ నిర్ణయాల వలన గ్రామ సచివాలయం, వాలంటీర్ వ్యవస్థద్వారా ఇప్పటి వరకూ సంక్షే అభివృద్ధి ఫలాలు పొందని గ్రామాలను కూడా ఈ రోజు పొందే విధంగా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వ్యవస్థలను మార్చగలిగారన్నారు. అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించాలనే లక్ష్యంతో అనేక కార్యక్రమాలు వైసిపి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. సంక్షేమపథకాలు అందించడంలో అర్హత ఒకటే ప్రామాణికంగా అత్యంత ఆదర్శవంతమైన పాలనతో అవినీతికి తావు లేకుండా అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి అన్నారు. సిఎం జగన్ చేస్తున్న అబివృద్ధి కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తూ అవినీతి రహిత పాలన అందిస్తున్నారని ఆమె అన్నారు. ఈ నెల 26వ తేదీ నుంచి ప్రారంభం కానున్న బస్సు యాత్ర పాడేరు నియోజకవర్గంలో 30వ తేదీన ఉంటుందని ఈ యాత్ర విజయవంతానికి పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో 175 స్థానాలకు 1765 వైసిపి గెలిచే విధంగా పార్టీ శ్రేణులు శ్రమించాలన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి విశాఖజిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, ఎమ్మెల్సీ డాక్టర్ కుంభా రవిబాబు, ఎమ్మెల్సీ, విప్ అప్పిరెడ్డి, జిసిసి చైర్‌పర్సన్ డాక్టర్ శోభ స్వాతిరాణి, ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు, ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు, పాడేరు నియోజకవర్గ పరిశీలకుఫరూక్, ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు డా.మత్స్యరాస వెంకటలక్ష్మి, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డేటి ప్రసాద్, స్థానిక ఎంపిపి అనితాదేవి, జెడ్పీటిసి పోతురాజు బాలయ్య, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు దురియాపుష్పలత, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అచ్చుత్, జల్లి సుధాకర్, వెంగలరావు, గోపీనాద్, మండల పార్టీ అధ్యక్షులు మోరి రవి, గుణబాబు పాడేరు నియోజకవర్గంలో ఉన్న జెడ్పీటిసిలు, ఎంపిపి, ఎంపిటిసిలు, సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సరస్వతీదేవి అలంకరణలో కన్యకాపరమేశ్వరి

జగదాంబ, అక్టోబర్ 20, ప్రభాతవార్త:

వన్‌టౌన్‌లో గల కురుపాం మార్కెట్ ప్రాంతంలో గల కన్యకాపరమేశ్వరి దేవాలయంలో జరుగుతున్న వాసవి దేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో ఆరవ రోజు శుక్రవారం అమ్మవారిని సరస్వతి దేవి రూపంలో అలంకరించి భక్తులకు దర్శనం కలిగించినట్టు ఆలయ సంఘ అధ్యక్షకార్యదర్శులు ఆరిశెట్టిదినకర్, గ్రంథి రామకృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో తెల్లవారుజామున అమ్మవారి మూల విరాట్‌కు 108రకాల ద్రవ్యాలు , వివిధ రకాల రసములతో ప్రత్యేక అభిషేకంగావించి అమ్మవారిని వివిధ రకాల పూలతో, 108 స్వర్ణపుష్పములతో నివేదన గావించారు. అనంతరం దేవస్థాన ఆసాన మండపంలో 1500 మంది విద్యార్థులచే సరస్వతి పూజలు దేవస్థానం అర్చకులు ఆర్‌బివి కుమార్‌శర్మ నేతృత్వంలో విడతల వారీగా జరిపించారు. దీనిలో ఎల్కేజి నుంచి పిజి వరకు చదువుతున్న విద్యార్థులు పాల్గొనడం విశేషం. సాయంత్రం వాసవి క్రమిక దుర్గాదేవి అమ్మవారికి భక్తులచే స్వయంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు, చండీహోమం జరిపించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటి చైర్మన్లుపూసర్ల సురేష్ కుమార్, సుగ్గు అరుణ్‌కుమార్, దోమా వెంకట సతీష్‌కుమార్ కంకటాల సతీష్, దుర్గానూకేశ్వరరావు, దేవస్థాన మహిళ విభాగం సభ్యులు కట్టమూరి ప్రసన్న, కుంచంసత్యవతి తదితరులు పాల్గొన్నారు. రేపు అమ్మవారు శాకంబరీ దేవి అలంకరణ ఉంటుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

# శ్రీవిద్యాలక్ష్మీ అలంకరణలో కనకమహాలక్ష్మీ

7వ పేజీ తరువాయి..

రాష్ట్ర దేవదాయ శాఖ ట్రిబ్యునల్ చైర్మన్ కె. వెంకటలక్ష్మి హరినాథ్ ఉన్నారు. విద్యాలక్ష్మి అమ్మవారి అలంకరణ ప్రత్యేకత దృష్ట్యా పూజలో ఉంచిన పెన్నులను శ్రీ అమ్మవారికి దర్శించుకున్న చిన్నపిల్లలకు పంపిణీ చేయుట జరిగింది. శనివారం గజలక్ష్మి అలంకరణలో శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి లక్ష గాజుల పూజ నిర్వహించబడును. ఈకార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారిణి కె శిరీష ధర్మకర్తల మండలి చైర్మన్ కె సింహాచలం ధర్మకర్తలు బి. సత్యరూపవాణి, బి. వెంకటరత్నం, ఎం. ధనలత బి అనురాధ, ఎస్. సతీష్, వి.మారుతీప్రసాద్, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి, కె తిరుమలేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా లక్ష కుంకుమార్చన

**- ముఖ్యఅతిథిగా హాజరైన యనమల దంపతులు**

అన్నవరం, అక్టోబర్ 20 ప్రభాతవార్త:



కాకినాడ జిల్లా తొండంగి మండలం ఏవినగరం గ్రామంలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత కల్యాణవెంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో శుకృవారం శరన్నవరాత్రులలో భాగంగా లక్షకుంకుమార్చన కార్యక్రమం అంగరంగవైభవంగా చుట్టుప్రక్కలనుంచి వచ్చిన భక్తులతోఎంతో ఘనంగా జరిగింది. వచ్చిన భక్తులందరూ స్వామివారి అమ్మవారిని దర్శించుకుని అనంతరం మహాఅన్నదాన వరభక్తులు అమ్మవారి తీర్థప్రసాదాన్ని స్వీకరించారు. శాసన మండలి ప్రతిపక్ష నాయకులు యనమల రామకృష్ణుడు కుటుంబ సభ్యులు ఆలయ కమిటీ చైర్మన్ యనమల నాగేశ్వరరావు, యనమల మురళీకృష్ణ అధికసంఖ్యలో భక్తజనులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసారు.

# సింహాచలం దేవస్థానం పాలక మండలి సమావేశం



సింహాచలం, ప్రభాతవార్త:

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరహాలక్ష్మినృసింహస్వామివారి దేవస్థానం సుధీర్ఘకాలం సుమారు 7నెలలు తరువాత పాలకమండలి సమావేశం జరిగింది. సమావేశంలో అజెండాలో ఉన్న 80 అంశాలకు గాను 4 మినహా మిగిలిన అంశాలన్ని సభ్యుల ఆమోదం పోందినట్లు పాలక మండలి అనువంశిక ధర్మకర్తల పి.అశోక్‌గజపతి తెలిపారు. దేవస్థానంలో జరిగిన జరుగుతున్న పనులన్నీ శాశ్వతంగా ఎందుకు చేయడంలేదు. మాస్టర్‌ప్లాన్‌ను ఎందుకు అనుసరించి పరిగణలోకి తీసుకుని శాశ్వత కట్టడాలు చేయటం లేదని సభ్యులు శ్రీనుబాబు సంబంధిత విభాగంను ప్రశ్నించారు. అదే విధంగా సామన్య భక్తులకు ఉచిత వసతి గృహాలేవని ?ఈ ఏడాది చందనయాత్రలో జరిగిన వైఫల్యాల విచారణ ఏమైందని,? గత ప్రభుత్వ హయాంలో పంచగ్రామాల్లో రిపేర్లుకు అనుమతి మంజూరు చేశారని, ఈ ప్రభుత్వానికి ఆ అవకాశం ఎందుకు ఇవ్వడంలేదని ప్రత్యేక ఆహ్వానితుడు చందుయాదవ్ అధ్యక్షులు వారిని ప్రశ్నంచారు. అందుకు అద్యక్షులు వారు అదంతా కోర్టు ,ప్రభుత్వం ఆదేశాలపై ఆధారపడి ఉందని సున్నితంగా సమాధానం ఇచ్చారు. అనంతరం అధ్యక్షులు ,సభ్యులు ఎలక్ట్రిక్ బస్సును ప్రా రంభించారు. కార్యక్రమంలో ఈ.ఓ.శ్రీనివాసమూర్తి ,ఎ.ఈ.ఓలు ,ఇంజినీరింగ్ అధికారలు పాల్గొన్నారు.

# శ్రీ భగవాన్ పత్యసాయిబాబా వారి అవతార ప్రకటన దినం

**-పాడేరు నుంచి గడుగుపల్లి వరకూ వేలాది మందితో పాదయాత్ర**

**-యాత్రను జెండా ఊపి ప్రారంభించిన కొట్టగుల్లి సింహాచలం నాయుడు**





పాడేరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త:

శ్రీ భగవాన్ పత్యసాయిబాబా వారి అవతార ప్రకటన దినం సందర్భంగా అక్టోబర్ 20వ తేదీ పవిత్ర దినం సందర్భంగా వందలాది మంది సాయిరామ్ భక్తులతో పాడేరు నుండి హుకుంపేట మండలం గడుగుపల్లి ఆశ్రమం వరకూ పాదయాత్ర శుక్రవారం నిర్వహించారు. ఈ యాత్రను పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు. ఈ పాదయాత్ర అంతా భగవన్నాస్మరణ చేస్తూ నిర్వహించారు. గిరిజన ప్రాంతంలో సాయిరాం ట్రస్ట్ ద్వారా అధ్యాత్మిక సేవలో భాగంగా గ్రామాల్లో మంచినీటి సదుపాయాలు కల్పించడానికి కృషి చేయడం అలాగే గిరిజన గ్రామాలు సన్మార్గంలో నడిచే విధంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా సాయి రాం ట్రస్ట్ కన్వీనర్ గణేష్, జిల్లా సేవాదళ్ కో ఆర్డీనేటర్ బి.ప్రతాప్ కుమార్, సాయిరాం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మల్కాపురం గ్రామ కంఠం స్థలంలో అనధికార భవన నిర్మాణం



గాజువాక, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

16కులాలకు చెందిన మల్కాపురం గ్రామ కంఠం స్థలంలో ఒక వర్గం అక్రమంగా భవన నిర్మాణం చేపట్టడం దుర్మార్గపుచర్య అని, ఇది మిగిలినవారిని చేతగానివారిలా చూడడమే అని మల్కాపురం విజ్ఞానమండలి యాదవ సంఘం కార్యవర్గ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేసారు. శుక్రవారం మల్కాపురం విజ్ఞానమండలిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మల్కాపురం నగరాల వీధిలో ఉన్నటువంటి 16కులాలకు చెందిన గ్రామ కంఠం స్థలంలో ఒక వర్గం అక్రమంగా భవనిర్మాణం చేపట్టడం దారుణమని, ఇది మల్కాపురం గ్రామంలో ఉన్నటువంటి 16కులాలకు చెందినదని, దీనిపై అన్ని కులాల వారికి హక్కు వుందని కార్యవర్గ సభ్యులు తెలిపారు. హెచ్‌పిసియల్ నిర్మాణం కాకముందు అక్కడ 16కులాలు వారు వివిధ వృత్తులు చేసుకుంటూ జీవించేవారని అందులో ప్రధాన కులాలు యాదవకులం, శెట్టిబలిజి, జాలారి, రెడ్డి, ఒడబలిజి, తెలకుల, పల్లీలు, నగరాలు, మాదిగ, మాల, విశ్వబ్రహ్మణ తదితర కులాలు వారు ఒక గ్రామంగా నివసించి ఉండేవారని అన్నారు. హెచ్‌పిసియల్ నిర్మాణం కొరకు అక్కడ ఉన్నటువంటి గ్రామాన్ని 1927సం.లో ప్రస్తుతం ఉన్న మాల్కపురంనకు తరలించారని, అప్పటి గ్రామస్తుల అవసరాలకోసం సుమారు 30ఎకరాల స్థలం అప్పుడున్న 16కులాలకు కేటాయించారని తెలిపారు. ఈ కేటాయించిన స్థలం మల్కాపురం ప్రకాష్ నగర్ ప్రాంతంలో కొంత, మల్కాపురం మార్కెట్ సమీపంలో కొంత, మల్కాపురం నగరాల వీధిలో కొంత భాగం ఉంది. ఈ కేటాయించిన స్థలంలో అమ్మవారి పండగలు, అలాగే గ్రామానికి అవసరమైన సమస్యల పరిష్కరించుకునేందుకు సమావేశాలు నిర్వహించేందుకు, తదితర గ్రామఅభ్యుదయాలనికి ఉపయోగపడేవిధంగా ఏర్పాటు చేసారు. అయితే మొదటిగా తరలించే పెద్దింటి అమ్మవారి పండగనిమిత్తం, పూజల నిర్వాహానకు తదితర అవసరాల నిమిత్తం కేటాయించిన స్థలంలో మిగిలిన కులాలను పక్కన పెట్టి ఒక సామాజిక వర్గం తన అవసరాలకోసం ఎవరిని సంప్రదించకుండా అక్రమంగా భవనం నిర్మాణం చేపట్టడం మిగిలిన కులాలను తక్కువగా చూడడమేనని, వారిని మోసం చేయడమేనని కార్యవర్గ సభ్యులు ఆవేధనలు వ్యక్తం చేసారు. ఇంతవరకు అన్ని కులాల వారు అన్నదమ్ములలాగ ఉండేవారమని ప్రతీ 5సం.లకు జరిగే ఉఊరు అమ్మవారి పండగలను సైతం కలిసి జరుపుకునేవారమని అయితే ఇటువంటి ఎకచక్రాధిపత్యం వలన కులాలు మద్య విభేదాలు వచ్చే అవకాశం ఉందని, ఇది 16కులాలు వారు గమనించాలని కోరారు. తక్షణమే అక్రమ నిర్మాణం అపాలని, గ్రామకంఠం స్థలంలో నిర్మాణం చేపడితే తాము న్యాయ పోరాటానికి సిద్దపడవలసి వస్తుందని అన్నారు. ఇప్పటికైన 16కులాల సమావేవం ఏర్పాటు చేసి అందరి నిర్ణయం మేరకు చర్యలు తీసుకోవాలని లేనియెడల, పై స్థాయిలో ముందుకు పోతామని విజ్ఞానమండలి యాదవ సంఘం తీసుకున్న నిర్ణయానికి అక్రమ నిర్మాణం చేపట్టిన సామాజిక వర్గానిదే బాధ్యత అని కార్యవర్గ సభ్యులు తెలిపారు.

# జనసేనలో 40 కుటుంబాలు చేరిక

**విద్యార్థికి నగదు సాయం అందించిన జనసేన నేతలు**

రాజవొమ్మంగి, అక్టోబరు 20, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం వంచంగి గ్రామంలో శుక్రవారం 40 కుటుంబాలు జనసేన పార్టీలోకి చేరారు. రాజవొమ్మంగి మండల పార్టీ అద్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు పార్టీలో చేరిన వారికి జనసేన కండువాలను వేసి ఆహ్వానించారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి వారంతా పార్టీలోకి చేరారని త్రిమూర్తులు అన్నారు. అనంతరం చికిలింత గ్రామానికి చెంది ప్రమాదవశాత్తూ గాయపడి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసేవలు పొంది ఇంటికి వచ్చిన విద్యార్థి జుర్రా రిషివర్ధన్‌కు రూ.5వేలును జనసేన పార్టీ తరుపున డివిజన్ నాయకులు కుర్ల రాజశేఖర్‌రెడ్డి అందించారు. ఈకార్యక్రమంలో మండల అద్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు, రంపచోడవరం డివిజన్ నాయకులు కుర్ల రాజశేఖర్‌రెడ్డి, కొంతం శ్రీనివాస్, అడ్డతీగల మండల నాయకులు కుప్పాల జయరాం, పొడుగు సాయి, గంగవరం మండల అద్యక్షులు కుంజం సిద్ధు, రాజవొమ్మంగి మండల యువజన అద్యక్షులు కొచ్చా లోకేష్, మండల నాయకులు పోకల మల్లికాసులు, కొప్పాన శివ, పల్లి చిట్టిబాబు, జానకి దుర్గాప్రసాద్, మాకిరెడ్డి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.



## క్రీడలు మానసిక వికాసానికి తోడ్పడతాయి : ఎస్సై పార్ధసారథి



ఎటపాక, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

క్రీడలు మానసిక వికాసానికి తోడ్పడతాయి అని స్థానిక ఎస్సై పార్ధసారథి అన్నారు. మండల పరిధిలోని బోజ్జిగుప్ప గ్రామంలో జిల్లా యువ మోర్చ ప్రధాన కార్యదర్శి మోడే సతీష్ కల్లూరి కృష ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన మోడీ వాలిబాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. క్రీడలు చదువునకు అదనపు అర్హత అన్నారు. చదువుతో పాటు క్రీడలు కూడా చాలా ముఖ్యం అని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి నోముల రామారావు, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు చింత దుర్గా రావు, మండల అధ్యక్షుడు పెరమయ్య తదితరులు పాల్గొన్నారు.

## కరాటేపై అందరిలో ఆసక్తి : సినీ నటుడు సుమన్



గాజువాక, అక్టోబర్ 20,ప్రభాతవార్త

వయసుతో సంబంధం లేని విద్య కరాటే అని దీని పట్ల ప్రతి ఒక్కరిలో ఆసక్తిని పెంపొందించే ప్రయత్నం చేస్తున్నట్లు సినీ నటుడు సుమన్ తల్వార్ అన్నారు. వచ్చే నెలలో విశాఖలో అంతర్జాతీయ కరాటే టోర్నమెంట్ జరగనుందని తెలిపారు. కూర్మన్నపాలెంలోని ఏజీఆర్ ఫిట్ నెస్ సెంటర్ ఆవరణలో జరిగిన వడోక్తై కరాటే దోజో ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సుమన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీడలపై మక్కువ చూపు తూనే ఆత్మరక్షణకు తోడ్పడే కరాటేను నేర్చుకోవాలని సూచించారు. చిన్న వయసులోనే చాలా మంది ఆసక్తి చూపడం చూస్తుంటే యుద్ధ కళలను ఎంతగానో ఆదర్శిస్తున్నట్టు కనిపిస్తుందన్నారు. సమాజంలో ఎన్నో ఘటనలు జరుగు తున్న ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలకు తోడు మన వంతుగా ఆ కళను నేర్చుకోవాలని అప్పుడే సమాజంలో ధైర్యంగా తిరగవచ్చని అన్నారు. నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగ రావు, సిహెచ్ సతీశ్ కుమార్, స్టీల్ ప్లాంట్ జనరల్ హాస్పిటల్ జీఎం ఏపీ నవీన్ కుమార్, చీఫ్ జనరల్ మేనేజర్ కెహెచ్ ప్రకాష్, సి.అన్నజగాన్, సిహెచ్ గోవర్ధన్, ఏ.రాజేశ్వరి పాల్గొన్నారు.

## భవానీ మాలధారణ విశిష్టమైనది : సుమన్ తల్వార్



గాజువాక, అక్టోబర్ 20, ప్రభాతవార్త

జీవీఎంసీ 71వ వార్డు కుంచమాంబ కోలనీలో భవానీ భక్తుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గమ్మను సినీ నటుడు సుమన్ తల్వార్ దర్శించుకున్నారు. నియోజకవర్గ భాజపా కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావుతో కలిసి ఆయన పూజలో పాల్గొన్నారు. అనంతరం సుమన్ మాట్లాడుతూ ప్రజల్లో రోజురోజుకూ భక్తిభావం పెరుగుతోందని అన్నారు. నవరాత్రుల్లో అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో యువత పాల్గొనాలని పిలుపునిచ్చారు. అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్టేనని అన్నారు. సతీష్ కుమార్, రాము, బ్రహ్మాజీ, తిరుమల రావు, శ్రీను, బుస, సతీశ్, వాసు, అప్పారావు పాల్గొన్నారు.

## పరిపాలన రాజధాని ముసుగులో విశాఖను దోపిడీ చేయడమే వైసీపీ లక్ష్యం : మాజీ ఎమ్మెల్యే పల్లా



గాజువాక, అక్టోబర్ 20,ప్రభాతవార్త

పరిపాలన రాజధాని ముసుగులో ఉత్తరాంధ్రకి పట్టుగొమ్మ అయినటువంటి విశాఖపట్నంను దోచుకు తినడమే వైసిపి ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందని, దానికి పూర్తి బాధ్యత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదే అని విశాఖ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పాత గాజువాక శిబిరం వద్ద తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ 41వ రోజు నిరసనకు సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి సైకో చర్యల వలన ఈ రాష్ట్రంలో ప్రజలకు వ్యవస్థల పైన గౌరవం నమ్మకం పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వం ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నిన 2024 ఎన్నికల్లో రాజకీయ చరమగీతం తప్పదు అన్నారు. కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గం పరిశీలకుడు ఇన్నార్టి ప్రసాదుల శ్రీనివాసరావు. నాయకులు గంటకోట అప్పారావు. కర్రి దసేంద్ర, తమరి శివప్రసాద్, డిడి సత్య రావు, కోవ వెంకట్రావు, స్వర్ణపురి రాంబాబు, ఎస్ సరోజిని, ఉరుకుటి ఉప్పకనితి సన్యాసమ్మ, బెల్లంకొండ రాజేన రోజు, పెద్దాడ సరోజినీ, తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ చార్జీలు తక్షణమే తగ్గించాలి : మాజీ ఎమ్మెల్యే పల్లా డిమాండ్



గాజువాక, అక్టోబర్ 20 ప్రభాతవార్త

నాలుగున్నర సంవత్సరాలలో రూ.46 వేల విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిలువ దోపిడీ చేసిందని మాజీ ఎమ్మెల్యే, విశాఖ పార్లమెంటరీ తెదేపా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆరోపించారు. విద్యుత్ చార్జీలు తగ్గించాలని కోరుతూ పాత గాజువాక జంక్షన్లో గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి విద్యుత్ చార్జీలపై మోసపూరితమైన హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన మరుక్షణం రకరకాల చార్జీలతో రాష్ట్ర ప్రజలను ఆర్థికంగా దోచుకుంటున్నాడని రాష్ట్ర ప్రభుత్వ తీరును తప్పుపట్టారు. ప్రజలను ఇంతలా మోసం చేసిన ప్రభుత్వం దేశంలో మరొకటి లేదని అన్నారు. వైకాపా ప్రభుత్వం తప్పకుండ తగిన మూల్యం చెల్లించక మానదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి పుచ్చ విజయకుమార్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పులి వెంకటరమణారెడ్డి, 86వ ఇంచార్జ్ నల్లూరి సూర్యనారాయణ, వార్డ్ అధ్యక్షులు కర్రి దసేంద్ర, రత్తి వాసు, మహిళా నాయకులు స్వర్ణపురి రాంబాయి, ఊరుకోటీశ్వ, కె.సన్యాసమ్మ, సరోజిని, పి సరోజిని తదితరులు పాల్గొన్నారు.


## జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రతీపేదవారికి ఉచిత వైద్యసేవలు: ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

గాజువాక, అక్టోబర్ 20, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రతీపేదవారికి ఇంటివద్దే ఉచిత వైద్యసేవలు అందుతున్నాయని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. గాజువాక నియోజకవర్గంలో 73,75,86,87వార్డులలో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ పరిధిలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో తిప్పల నాగిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమం వైకాపాతోనే సాధ్యం అని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి వైద్యరంగానికి అధిక ప్రాధాన్యత నిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి, గాజువాక జోనల్ కమిషనర్ పొందూరు సింహాచలం, ఏఎంహెచ్వో శిరీష్, పార్టీ మండల ప్రెసిడెంట్లు పల్లా వెంకటరావు, మహమ్మద్ గౌస్, బోడ్డ గోవింద్, 73వ వార్డు కార్పొరేటర్ సుజాత, 86వ వార్డు అధ్యక్షులు దాము సుబ్బారావు, 86 వార్డు కార్పొరేటర్ కోటేశ్వరరావు 87వ వార్డు ఇంచార్జ్ కోమటి శ్రీనివాసరావు, 75 వార్డ్ గొందేసి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రెడ్డిజగన్నాధం, డాక్టర్లు, ఏఎన్ఎంలు, జీవీఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర నూతన కార్యవర్గం

పీఎం పాలెం, అక్టోబర్ 20, ప్రభాతవార్త




ప్రైమరీ ప్రధానోపాధ్యాయుల సంఘం విజయవాడ ఎపిటిఎఫ్ భవనంలో సమావేశం అయి రాష్ట్ర శాఖ నూతన కార్యవర్గ ఎన్నుకొంది. రాష్ట్ర అధ్యక్షులుగా బలివాడ ధనుంజయ ఉపాధ్యక్షులుగా జీటీవీ సుదర్శన్ పట్నాయక్ హనుమంతరావు అలిముల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు బషీర్ గౌరవ అధ్యక్షులుగా సత్యనారాయణ కార్యదర్సులు కరీముల్లా లక్ష్మీనారాయణ నేమల రమణ నాగేశ్వరరావు విజయకుమార్ వీరారెడ్డి సలహాదారు తవుడు నాగశేషు మహిళ ప్రతినిధి ఝాన్సీలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికైన్నారు.

## గిరిజన ప్రాంతాల్లో సిసి రోడ్లు ప్రారంభించిన డిప్యూటీ సిఎం బూడి

మాడుగుల, అక్టోబర్20, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల దేవరపల్లి మండలంలోని గిరిజన గ్రామాలైన కొత్తూరు రోడ్డు నుండి చిన్న కోరాడ పెద్ద కోరాడలో 800 మీటర్ల పొడవైన సిసి రోడ్డును వంతువానిపాలెం గ్రామంలోని సీసీ రింగ్ రోడ్డును ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు శుక్రవారం ప్రారంభించారు. సుమారు రూ.20 లక్షల వ్యయంతో ఈ రోడ్లను నిర్మించారు. ఈ గ్రామాలకు గతం నుండి సరైన దారి సౌకర్యం లేక నానా అవస్థలు పడుతున్నామని గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విచ్చేసిన మంత్రికి గ్రామస్తులు విన్నవించారు. వారి సమస్యను విన్న మంత్రి రోడ్ల నిర్మాణాలు చేపట్టి తరువాతే వారి గ్రామానికి తిరిగి వస్తానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం గిరిజనులకు రోడ్డు నిర్మాణం పూర్తి చేసి ఆయా రోడ్లను ప్రారంభించి ద్విచక్ర వాహనంపై చక్కర్లు కొట్టారు. ఇచ్చిన మాట నెరవేర్చి అన్ని విధాల గ్రామల అభివృధి కోసం పాటు పడుతున్న మంత్రిని స్థానిక ప్రజలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కర్రీ సత్యం స్థానిక ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.



గొలుగొండ శాఖ గ్రంథాలయంలో దసరా సెలవుల శిక్షణ శిబిరం సందర్భంగా బుక్ రీడింగ్ స్టోరీ టెల్లింగ్ నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమం గ్రంథాలయ అధికారి రాజబాబు ఆధ్వర్యంలో నిర్వహించబడినది. (గొలుగొండ, ప్రభాతవార్త)

## సరస్వతీ దేవిగా చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారు

### ఆలయ ప్రాంగణంలో భారీ అన్నసంతర్పణ కార్యక్రమం పాల్గొన్న నాలుగు వేల మంది భక్తులు



పీఎం పాలెం, అక్టోబర్ 20, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవములు ఆరవ రోజు అమ్మవారి ఆలయంలో పూజా కార్యక్రమాలు అన్నసంతర్పణ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ముందుగా అమ్మవారి విరాట్‌కు పంచామృత సుగంధ ద్రవ్యాలు అభిషేకం, వందల సంఖ్యల బిందెల జలముతో కుంభాభిషేకం జరిపించడం జరిగింది అనంతరం ఈరోజు మూలా నక్షత్రం అమ్మవారి రోజు కావడంతో సరస్వతీదేవిగా అలంకరించడం జరిగింది. అనంతరం సహస్ర కుంకుమార్చనలు నీరాజన మంత్రపుష్పం ప్రసాదాలు వితరణ చేయడం జరిగింది, మరియు సూర్య నమస్కారాలు, ఖడ్గ మాలా హెూమం, నీరాజన మంత్రపుష్పం, మొదలగు కార్యక్రమాలు ఆలయ అర్చకులు పట్నాల సుబ్బారావు శర్మ, హరిప్రసాద్ శర్మ, బృందం నిర్వహించడం జరిగింది. చంద్రంపాలెం వాస్తవ్యులు కీశే పిల్లా అచ్చన్న అక్కయ్యమ్మల కుమారులు పిల్లా పోతరాజు లక్ష్మి, పిల్లా సూరి పాతుడు సత్యవతి, పిల్లా వెంకటరమణ అమ్మాజీల కుటుంబ సభ్యులు ధన సహాయంతో ఆలయ ప్రాంగణంలో భారీ అన్నసంతర్పణ కార్యక్రమం జరుపబడింది. సాయిప్రియా గార్డెన్ వాస్తవ్యులు, జక్కం శ్రీధర్, మాలతి దంపతులు, తౌటియ్య, లక్ష్మిబాయ్ కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయంతో ఆలయంలో ప్రసాదాలు ఏర్పాటు చేసి భక్తులకు పంపిణీ చేయడం జరిగింది. సాయంత్రం ఆలయంలో సహస్ర దీపారాధన కుంకుమార్చనలు నీరాజన మంత్రపుష్పం మొదలగు కార్యక్రమాలు నిర్వహించారు. ఈరోజు విశాఖపట్నం జి.ఆర్.పి డి.ఎస్.పి బి.మోహనరావు సతీసమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు, వారికి ఆలయ కమిటీ ప్రతినిధులు శాలువాతో సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నదాతలు పిల్లా పోతరాజు, పిల్లా సూరి పాత్రుడు, పిల్లా వెంకటరమణ, మాజీ కార్పొరేటర్ జగుపిల్లి అప్పలరాజు, ఆలయ ధర్మకర్త పిల్లా చంద్రశేఖర్, కమిటీ ప్రతినిధులు పిల్లా సూరిబాబు, ఎస్.ఎన్.మూర్తి, పి.వి.జి.అప్పారావు, నాగోతి తాతారావు, పిల్లా శ్రీనివాసరావు, దుక్క వరం, పిల్లా మోహన్ శివకృష్ణ, పిల్లా వెంకటరమణ, పోతిన పైడిరాజు, పోతిన శివ, గూడేల రాజు, పిల్లా సన్యాసిరావు, దుర్గాశి సోంబాబు, యస్.ఆర్.బాబు, కేశనకుర్తి అప్పారావు, పిల్లా రమణ, పిల్లా రాజు, మరుపిల్లి ఆనంద్, బంక వాసు, పిల్లా శ్రీను చంద్రంపాలెం గ్రామ పెద్దలు పిల్లా శ్రీనివాసరావు, పీస రామారావు, బి.సత్యన్నారాయణ, జగుపిల్లి నాని, బోగవిల్లి నాని, పిల్లా సత్యన్నారాయణ సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పిల్లా కృష్ణమూర్తి పాత్రుడు, మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతరావు, ఆలయ ముఖ్య సభ్యులు జగుపిల్లి అప్పారావు, పిల్లా వెంకటరమణ, పిల్లా అప్పన్న, గూడేల కామేశ్వరరావు, యం.వెంకటరావు, గరె రామారావు, పిల్లా లక్ష్మణ పాత్రుడు, మరుపిల్లి బుల్లిబాబు, యస్.రమేష్, సతీష్, ఎస్.శ్రీను, పిల్లా శ్రీను, కనకరావు, పిల్లా రామారావు, పిల్లా అప్పారావు, బొల్లు అప్పారావు, పోతిన అచ్చియ్యపాత్రుడు పి.రాంబాబు, అమ్మవారి సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ క్యాన్సర్‌పై అవగాహనా సదస్సు



పీఎం పాలెం, అక్టోబరు 20, ప్రభాతవార్త

బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన నెలను పురస్కరించుకుని రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు మధురవాడ స్వతంత్ర నగర్‌లో శుక్రవారం వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో బెస్ట్ క్యాన్సర్ పైన అవగాహన సదస్సు నిర్వహించారు. విప్రో మద్దతుతో కుశాల్ ప్రాజెక్ట్ కింద వాసవ్య మహిళా మండలి మహిళలకు నిర్వహించిన కార్యక్రమంలో రొమ్ము స్వీయ–పరీక్ష పద్ధతులను తెలియజేసారు. ఆడపిల్లలకు తప్పకుండా ఏడాదికి ఒకసారి క్యాన్సర్ పరీక్షలు చేయించడంతో పాటు, జీవితంలో ఆరోగ్యకరమైన అలవాట్లు చేసుకోవాలని తెలిపారు. తల్లి, చెల్లి, భార్య ఆరోగ్యంపై కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిందిగా వాసవ్య మహిళా మండలి సభ్యులు కోపారు కోరారు. వాసవ్య మహిళా మండలి కోఆర్డినేటర్ కెవి పార్వతి, ఎస్ఎల్ఎఫ్ ఆర్పీ లావణ్య, ఉమెన్ పోలీసు అధికారి రాధిక, పొదుపు సంఘ సభ్యులు హాజరైయ్యారు.

## అత్యంత వైభవంగా జరిగిన దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ట .. అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే గణేష్



గొలుగొండ, అక్టోబర్ 20, ప్రభాతవార్త

చోద్యం గ్రామంకు ఆనుకొని ఉన్న కొండపై నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ దుర్గా దేవి అమ్మవారి ఆలయంలో అత్యంత వైభవంగా శుక్రవారం ఉదయం విగ్రహ ప్రతిష్ట కావించారు. ఆలయ ప్రారంభోత్సవానికి నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ హాజరయ్యారు. గత మూడు రోజులుగా హెూమాలు నిర్వహిస్తూ ప్రత్యేక పూజలు ద్వారా అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం కు శ్రీకారం చుట్టారు. శుక్రవారం ఉదయం తొమ్మిది గంటల ముప్పై ఐదు నిమిషాలకు అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వేద పండితుల మధ్య కన్నుల పండుగగా సాగింది. బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ బొందల రాజు ఆధ్వర్యంలో నిర్మాణం తలపెట్టి గ్రామ పెద్దలు, ప్రజలు సహకారంతో ఆలయం పూర్తి చేశారు. శుక్రవారం జరిగిన ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం భక్తులకు కన్నుల పండుగగా అమ్మవారి ఆశీర్వాదం కోసం బారులు తీరారు. నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ మధ్యాహ్నం సమయంలో ఆలయానికి వచ్చి జడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబుతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. బొందల రాజు తలంచి ఒక యజ్ఞంలా శ్రీ దుర్గా దేవి అమ్మవారి ఆలయం నిర్మాణం పూర్తి చేయడం భక్తులు వరంగా భావించాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ ప్రాంతంలోనే ఎంతో ఇలవేల్పుగా విరాజిల్లాలని అన్నారు. విగ్రహ ప్రతిష్ట అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. అలాగే భారీ అన్న సమారాధన ఏర్పాటు చేసి సుమారు 5000 మందికి పైగా ప్రసాదం అందేలా ఏర్పాటు చేశారు. ఇక్కడ ఏర్పాట్లను బొందల రాజుతో పాటు, శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఆలయ చైర్మన్ బొందల నూకరత్నం పర్యవేక్షణలో వైస్ ఎంపీపీ సుర్ల ఆదినారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు పోతల సత్యనారాయణ, సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు లగుడు శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

## గ్రామం గ్రామం అంతా టిడిపిలోకి

### 130 కుటుంబాలు 600 ఓటు బ్యాంకు ఉన్న గ్రామం ఎగిరిన పసుపు జెండాలు


### -తెలుగుదేశం కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన సివేరి దొన్నుదొర



ముంచంగిపుట్టు, అక్టోబర్ 20, ప్రభాతవార్త

జగన్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా చంద్రబాబు నాయుడు ఆశయాలు నచ్చి 130 కుటుంబాలు 600 ఓటు బ్యాంకు ఉన్న ఒక గ్రామం గ్రామమే శుక్రవారం తెలుగుదేశం పార్టీలోకి చేరింది. వారికి తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సివేరి దొన్నుదొర తెలుగుదేశం కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ముంచంగిపుట్టు మండలం మాకవరం పంచాయతీ సేబులగూడా గ్రామానికి వాసులంతా దొన్నుదొర ఆధ్వర్యంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు ఆశయాలు నచ్చి పార్టీలోకి చేరినందుకు వారందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా బాబుతో నేను కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దొన్ను దొర మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుందని ప్రభుత్వాన్ని మళ్లీ స్థాపించబోతుందని జగన్ నిరంకుశ పాలనపై ప్రజలందరూ విసిగి చెందిపోయారన్నారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన జగన్మోహన్ రెడ్డి లాంటి ముఖ్యమంత్రి దేశంలోనే ఎక్కడా లేరని ఆయన అన్నారు. మూడు రాజధానుల పేరుతో కాలయాపన చేయడమే తప్ప ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని ఏమిటో అని అంటే చెప్పలేని దౌర్భాగ్య పరిస్థితిని జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చారన్నారు. గిరిజనులకు తీరని అన్యాయం చేస్తున్నా జగన్మోహన్ రెడ్డి పట్ల ఆదివాసీల అంత ఆగ్రహంగా ఉన్నారన్నారు. అసలైన గిరిజనులను అన్యాయం చేయాలనే ఉద్దేశంతోనే బోయ వాల్మీకి, బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో కలపడాన్ని ఆదివాసి జాతి మొత్తం వ్యతిరేకిస్తుందని ఆయన అన్నారు. తన రాజకీయ లబ్ధి కోసం మళ్లీ ప్రభుత్వాన్ని స్థాపించాలనే కుట్రలతో బోయవాల్మీకి బెంతు వరియాలను ఎస్టి జాబితాలో కలిపేందుకు తీర్మానించారని ఆయన అన్నారు. అందుకే తెలుగుదేశం పార్టీ వైపు అనుభవం ఉన్న నాయకుడి పాలన వైపు గిరిజనలంతా ఆసక్తి చూపుతున్నారని ఆయనతో కలిసి పని చేయడానికి సంసిద్ధత వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రామమూర్తి, పెదబయలు మాజీ ఎంపీపీ వెచ్చంగి కొండయ్య, ముంచింగిపుట్ మండల అధ్యక్షులు బలరాం, పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, లక్ష్మి పేట సర్పంచ్ లక్కే అశోక్ కుమార్, వనభసింగి సర్పంచ్ లక్ష్మణరావు, సీతకుంట సర్పంచ్ మాధవరావు, రంగబయలు సర్పంచ్ దనియ, పెదబయలు ఎంపిటిసి బొంజుబాబు, జోలాపూర్ మాజీ సర్పంచ్ రామస్వామి, చండల్ మాజీ ఎంపిటిసి కుమార్, మాజీ సర్పంచ్ సుబ్బారావు, మహిళ నాయకులు మహిళ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ భూర్జ లక్ష్మి, రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ నిర్మల, అసెంబ్లీ అధికార ప్రతినిధి నీరజా, అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షురాలు వార్డు మెంబర్ గంగమ్మ, తులవతి, తెదేపా నాయకులు చిన్ని, అర్జున్, మధు దొర, నీలంబరావు, వంతల చిన్నయ్య, పాంగి కామేశ్వర రావు, లోకిరామ్ వంతల లక్ష్మణరావు ముఖి గోపాలరావు మాకవరం పంచాయితీ నాయకులు, కార్యకర్తలు రఘుపతి పడాల్, గోవర్ధన్ ప్రసాద్, గణపతి, సింహాచలం సీతారాం, నరసింహమూర్తి కామేశ్వరరావు, రమేష్, రంజిత్ శ్రీనాథ్, పూర్ణచంద్ర, సుందర్ లైకోన్, పరశురాం గోపాల్ రావు, కోచో చంద్రశేఖర్, కోచో రాజకుమార్, కోచో శ్రీను బి సేయు లోబో ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ మత్స్య లింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్



హుకుంపేట, అక్టోబర్ 20, ప్రభాతవార్త

హుకుంపేట మండలం మఠం పంచాయతీలో గల ప్రముఖ పుణ్య క్షేత్రం మత్స్య గుండంలోని శ్రీ శ్రీ మత్స్య లింగేశ్వరా స్వామి వారిని శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మి నేని శ్రీనివాసరావు దంపతులు దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు, వీరికి ఆలయ కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో దేవాలయానికి ఆహ్వానించారు. ఈ సందర్బంగా ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు మాట్లాడుతు ఉత్తరాంధ్ర జిల్లాలో ప్రశాంతమైన వాతావరణంలో ఉన్న ఆధ్యాత్మిక ప్రాంతం మత్స్య గుండం ను సందర్శించడం ఆనందంగా ఉందన్నారు, ఆలయ చరిత్ర, మత్స్య గుండం విశిష్ట తను ఆలయ కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్బంగా వారికి ఆలయ కమిటీ సభ్యులు సన్మానం చేసి, మత్స్య గుండం దేవాలయ చరిత్ర పుస్తకాన్ని అందించారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు టీ అప్పారావు, ఏం సూర్య నారాయణ నాయుడు, కమిటీ సభ్యులు పీ మత్స్య కొండ బాబు, ఏం సింహచలం, ఏం గోపాల పాత్రుడు, ఏం రామ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## 114 మంది పూర్వపు విద్యార్థులు అపూర్వ కలయిక

### పూర్వపు గురువులను ఘన సన్మానం -విద్యార్థులను కొనియాడిన పూర్వపు గురువులు



ముంచంగిపుట్టు, అక్టోబర్ 20, ప్రభాతవార్త

మండల కేంద్రంలో గల స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల1లో 2005–2006 పదవ తరగతి బేస్కు చెందిన 114 మంది విద్యార్థులు ఒకే వేదికపై అపూర్వ కలయిక శుక్రవారం చోటు చేసుకుంది. విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులైన మన్మధరావు అప్పలకొండ పూర్ణచంద్రరావు కామేశ్వర రావు ఆదినారాయణ రాధాకృష్ణ సూర్యనారాయణలకు పూర్వపు విద్యార్థులు దుస్సాలవలు కప్పి ఘనంగా సత్కరించారు. పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమ వద్ద విద్యాబుద్ధులు నేర్చుకుని కొంత మందివివిధ ఉద్యోగంలో స్థిరపడడం సంతోషకరమని పూర్వ విద్యార్థులు కలయిక ఉపాధ్యాయులు మమ్మల్ని గుర్తుపెట్టుకుని పిలవటం ఎన్నటికీ మరిచి పోలేని జ్ఞాపకమని వారు విద్యార్థులను కొనియాడారు. అల్లూరి జిల్లా అనకాపల్లి జిల్లా విజయనగరం శ్రీకాకుళం హైదరాబాద్ అమరావతి వేరే రాష్ట్రాల్లో సైతం వివిధ ఉద్యోగంలో పాత్రికేయ రంగంలో, పోస్టల్ శాఖలో పోలీస్ శాఖలో తదితర ఉద్యోగులతో పాటు వ్యవసాయ రంగంలో స్థిరపడినటువంటి పూర్వపు విద్యార్థులు ఒకేచోట కలుసుకొని గత తీపి జ్ఞాపకలను గుర్తు చేసుకున్నారు,సుమారు 17సం.ల క్రితం పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసి వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వపు విద్యార్థులు కలయిక అపూర్వమని పలువురు విద్యార్థులు పేర్కొన్నారు. అనంతరం ఒకరికొకరు ఆప్యాయతకు పలకరించుకుని ఎవరెవరు ఎక్కడెక్కడ స్థిరపడ్డారు ఒకరి మరొకరి కుటుంబ సభ్యుల ఓగాక్షనములు తెలుసుకొని సంతోషంగా ఉత్సాహంగా ఉల్లాసంగా అపూర్వ కలయికలో పూర్వ విద్యార్థులు గడిపారు. అందరూ పూర్వ విద్యార్థులు ఒకేచోట సహపంక్తి భోజనాలు చేసుకుని ప్రతి సంవత్సరం ఇదే విధంగా అందరూ ఒకే చోట కలుసుకోవాలని తీర్మానించుకున్నారు.

## గ్రామాల అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేయాలి : ఎంపీపీ



హుకుంపేట, అక్టోబర్ 20, ప్రభాతవార్త

గ్రామాల అభివృద్ధికి నాయకులు అధికారులు కలిసికట్టుగా పనిచేయాలని ఎంపీపీ కూడా రాజబాబు కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సర్వసభ సమావేశానికి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ప్రజాప్రతినిధులతో కలిసి అధికారులు గ్రామాల అభివృద్ధికి పాలుపంచుకోవాలని సూచించారు. అనంతరం అన్ని శాఖల ప్రభుత్వ అధికారులతో మండలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. అధికారులతో సమీక్ష నిర్వహిస్తుండగా వైస్ ఎంపీపీ సుడిపల్లి కొండలారావు మండలం లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులకు తెలియకుండా పనులు చేస్తున్నారని అలాగే మారుమూల ప్రాంతాల్లో తారు రోడ్డు సౌకర్యము లేవని డ్రైనేజీ, మంచినీటి, సమస్యలు ఎక్కువగా ఉందని, అదే కాక మండలంలో లైసెన్స్ లేకుండా చిన్న చిన్న పిల్లలు ఆటోలు మితిమీరిన వేగంతో నడుపుతూ ప్రమాదాలు కారకులవుతున్నారని, అదే కాక మండలంలో కొట్నాపల్లి, వై గరుడ పల్లి, హుకుంపేట, ప్రాంతాలలో అక్రమ రవాణా ఇసుక కోరీలను ఆపాలని ఆయన అధికారులను కోరారు. దీంతో స్పందించిన అధికారు లతో ఎంపీపీ మాట్లాడుతూ మండలంలో అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజాప్రతినిధులకు అధికారులకు సమన్వయ లోపం జరగకుండా ఉండాలంటే అందరికీ తప్పక సమాచారం అందించాలని ఆయన కోరారు.

## మహిళా సాధికారిక విభాగం మహిళా హక్కులపై అవగాహన కార్యక్రమం

యలమంచిలి, అక్టోబర్ 20, ప్రభాతవార్త

పట్టణంలోని గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికార విభాగం మహిళా హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు మహిళా చట్టాలు వాటి ఉపయోగాలు గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు న్యాయవాది కే శ్రీనివాసరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళల హక్కు, చట్టాలు గురించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో మహిళా సాధికారిక విభాగం కన్వీనర్ బి.లక్ష్మీనరసింహ అధ్యాపకులు విజయలక్ష్మి కే సుజాత నాగలక్ష్మి పూజ తేజస్విని విద్యార్థులు పాల్గొన్నారు.


## చంద్రబాబుకు మంచి జరగాలి : పప్పల చలపతిరావు



యలమంచిలి, అక్టోబర్ 20, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ నిరసనగా మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు ఆదేశాలతో నియోజవర్గం ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పిలుపుతో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కొలుకులూరి విజయబాబు, పాదయాత్ర 12వ రోజు ఉదయం 8.30 గంటలకు యలమంచిలి మండలం సైకిల్ పాలెం గ్రామపంచాయతీ పరిధిలో నల్లమారమ్మ గుడి చిన్న సైకిల్ పాలెం, సైకిల్ పాలెం, చినకొక్కరాపల్లి, అన్ని గ్రామాల్లో దేవాలయంలో దర్శించుకుని పాదయాత్రగా వెళ్లి దర్శించుకుని చంద్రబాబు త్వరగా విడుదల కావాలని ఆ దేవుడి దయతో చంద్రబాబు మంచి జరగాలని కోరుకుంటూ దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అంగన్వాడి ఉపాధ్యక్షురాలు రాజానారాయణమ్మ , యలమంచిలి పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, క్లస్టర్ ఇంచార్జ్ ఆడారి ఆదిమూర్తి, బోద్దపు శ్రీనివాసరావు, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, మాజీ కౌన్సిలర్ పందూరిశ్రీను, ఊడి రామకృష్ణ, జనసేన రూరల్ పార్టీ అధ్యక్షులు లాలం సోమనాయుడు చందక మంగరాజు, చందక అప్పలనాయుడు, అప్పికొండ అప్పలనాయుడు, ఎం.నాగేశ్వరరావు, ఇల్లా ప్రకాష్‌రావు, ఎం అప్పారావు, ఏ బాబురావు, తప్పెట్ల శ్రీను, బంగారు దేవుడు, తదితరులు పాల్గొన్నారు


## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం



పెదబయలు, అక్టోబర్ 20, ప్రభాతవార్త

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జామిగూడా గ్రామ సచివాలయ పరిధిలో జరిగినది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి మండల పరిషత్ అధ్యక్షులు బొండా వరహాలమ్మ, స్థానిక సర్పంచ్ తెరవాడ కన్నమ్మ, స్థానిక ఎంపిటిసి గడు తురు నిర్మల, వారి చేతుల మీదుగా కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది. ఈరోజు జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంనకు 552 మంది నమోదు అయ్యింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీపీ బోండా వరహాల అమ్మ వారు మాట్లాడుతూ గడచిన 20 దినములుగా పారామెడికల్ సిబ్బంది అయినటువంటి ఏఎన్ఎం ఎమ్మెల్యే హెచ్‌పి ఆశా వర్కర్లులు, గ్రామ వాలంటీర్లు సచివాలయ సిబ్బందితో కలిసి ప్రతి గ్రామంలో ఉన్నటువంటి ఇంటింటా తిరిగి ప్రజలకు అవసరమైన వైద్యానికి సంబంధించిన సమాచారంను సేకరించి వారందరికీ టోకెన్లు ఇచ్చి ఈరోజు జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో వారందరిని తీసుకువచ్చి విశాఖపట్నం నుంచి వచ్చిన, స్థానిక వైద్యాధికారుల చేత వారందరినీ ప్రత్యేకమైన వైద్య పరీక్షలు నిర్వహించి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగినది. కార్యక్రమంలో హాజరైన ప్రజలకు భోజన వసతిని ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు బొండా వరహాలమ్మ, స్థానిక సర్పంచ్ తెరవాడ అన్నమ్మ, స్థానిక మండల ప్రాదేశిక సభ్యులు గడుతూరి నిర్మల, ఇఓఆర్ డి.నరసింగరావు, ఆర్ఐ సింహాచలం, సిడి పిఓ రాజేశ్వరి, వైస్ సర్పంచ్ కిల్లు కామేశ్వరరావు వైసీపీ నాయుకులు తెరవాడ, వెంకట్రావు, పంచాయతీ కార్యదర్శి రమ్యజ్యోతి వారు సచివాలయ సిబ్బంది గ్రామ వాలంటీర్లు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## సరస్వతి దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన వాసవి మాత



మాడుగుల, అక్టోబర్ 20, ప్రభాతవార్త

దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మాడుగుల వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో జరుగుతున్న కార్యక్రమాల్లో ఆరవ రోజు శుక్రవారం అమ్మవారు సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అంతర్జాతీయ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎస్ శ్రీనివాసరావు, స్థానిక నాయకులు కమిటీ ప్రతినిధులు కెవిపి ఆంజనేయులు, కే దేవి ప్రసాద్, కే హరిబాబు, బి నాగు, కే అప్పన్న, ఎస్ శ్రీను పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక అక్షరాభ్యాసాలు

చోడవరం అక్టోబర్ 20, ప్రభాతవార్త

దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజు మూలా నక్షత్రం పురస్కరించుకొని చోడవరం శ్రీ స్వయంభు విఘ్నేశ్వర స్వామి వారి సన్నిధిలో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దేవాదాయ శాఖ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అనేక మంది చిన్న పిల్లలకు అక్షరాలు దిద్దించారు. సరస్వతి దేవి పూజ పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు ఆలయ ప్రధాన అర్చకుడు కొడమంచిలి చలపతి తెలిపారు.

## పంచాయతీరాజ్ రోడ్లపై ధర్మశ్రీ సమీక్ష

చోడవరం, అక్టోబర్ 20, ప్రభాతవార్త

చోడవరం మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ పంచాయతీరాజ్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చోడవరం నియోజవర్గంలో ఉన్న అన్ని రోడ్లకు సంబంధించిన విషయాలు తెలుసుకొని రోడ్లను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్, ప్రాజెక్టు, డ్వామా, ఎండిఓ శ్యాంసుందర్ పాల్గొన్నారు.

# దుర్గాదేవి ఆలయంకు పోటెత్తిన భక్తులు

శృంగవరపుకోట, అక్టోబర్ 20 ప్రభాతవార్త



విజయదశమి నవరాత్రుల వేడుకలలో భాగంగా ఐదవ రోజు శుక్రవారం అమ్మవారు సరస్వతిదేవి అవతారంలో దర్శనమిచ్చారు. ఈ మేరకు ఎస్.కోటలోని దుర్గాదేవి ఆలయం భక్తులతో పోటెత్తింది. తెల్లవారు జామున ఐదు గంటల ప్రాంతం నుంచే అమ్మవారికి ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి కుంకుమ పూజలు నిర్వహించారు. ఎస్.కోటతో పాటు మండలంలోని పలు ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి కుంకుమ పూజలు నిర్వహించారు. ఎస్.కోటతో పాటు మండలంలోని పలు ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. మొత్తం మీద అమ్మవారి ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతో ఆలయం వద్ద వేడుకలు సంతరించుకుంది.

# ప్రజల సమస్యకు క్షేత్రస్థాయిలోనే పరిష్కారం : జిల్లా కలెక్టర నిశాంత్‌కుమార్

కురుపాం, అక్టోబర్ 20 ప్రభాతవార్త



ప్రజల సమస్యలకు క్షేత్రస్థాయిలోనే పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కురుపాం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జగనన్నకి చెబుదాం కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి.విష్ణు చరణ్, రెవెన్యూ డివిజనల్ అధికారి కె.హేమలతతో కలిసి ప్రజల నుంచి ఆర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం నిమిత్తం, ప్రజలు తమ సమస్యలు తెలియజేయుటకు జిల్లా కేంద్రానికి రాకుండా, జిల్లా అదికారులే ప్రజలకు అందుబాటులో వచ్చుటకు మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం ఏరాపటు చేయడం జరిగిందన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో 93 వినతులు రాగా వాటిలో ఎక్కువగా ప్రజలు తమ గ్రామ సమస్యలు, రోడ్డు హౌసింగ్, వ్యక్తిగత సమస్యలు పరిష్కారం వినతులు అందజేశారు. సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి ఆదేశాలు సూచనలు చేశారు. విలేకరుల తమకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కలెక్టర్‌కు కోరారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం అనంతరం మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. నాడు-నేడు, హౌసింగ్, మంచినీటి సరఫరా పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మండల ప్రత్యేక అదికారులు రక్తహీనత గల వారి జాబితా సచివాలయం నందు ప్రదర్శిస్తున్నది లేనిది తనిఖీ చేయాలని రక్తహీనత గల వారిని సచివాలయం సిబ్బందికి ఇద్దరూ లేక ముగ్గురు చొప్పున అప్పగించి పర్యవేక్షణ చేసేటట్లు చూడాలన్నారు. ఈ విషయంలో అశ్రద్ధ చూపే సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా అధికారులు, తహశీల్దార్ రమేష్‌కుమార్, ఎంపిడిఒ మండల స్థాయి అధికారులు, ఎంపిపి ఎస్.పద్మావతి అధికారులు పాల్గొన్నారు.

# సరస్వతి దేవి అవతారంలో పూజలు అందుకున్న అమ్మవారు

లక్కవరపుకోట, అక్టోబర్ 20 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని శ్రీ సీతారామ ఆలయంలో నిర్వహిస్తున్న దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం అమ్మవారు సరస్వతి దేవి అవతారంలో పూజలు అందుకున్నారు. ఈ సందర్భంగా వేద పండితులు అక్కాజోష్యుల శ్రీహరి శర్మ ఆధ్వర్యంలో సామూహిక అక్షర అభ్యాస కార్యక్రమం సరస్వతి హోమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని పలు గ్రామాల నుంచి తల్లిదండ్రులు తమ పిల్లలను తీసుకొచ్చి అక్షరాభ్యాసం చేయించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. సాయంత్రం అమ్మవారికి కుంకుమ పూజలు మహిళలు నిర్వహించారు. అమ్మవారి గ్రామ ప్రదక్షిణ ఊరేగింపు 25వ తేదీన ఉంటుందని ఆ రోజు గ్రామస్తులు సహకారంతో అన్న సమారాధన ఏర్పాటు చేస్తున్నట్లు శ్రీహరి శర్మ తెలిపారు.

# హమాలీలకు దసరా బోనస్, కూలీ డబ్బులు తక్షణమే చెల్లించాలి

పార్వతీపురం, అక్టోబర్ 18 ప్రభాతవార్త :



జిల్లాలో సివిల్ సప్లయి కార్పొరేషన్ పరిధిలో ఏడు పాయింట్లలో పని చేస్తున్న దాదాపు 300 మంది హమాలీలకు ఆగస్టు, సెప్టెంబర్ నెలల కూలీ రేట్లు, ఎగమతి దిగుమతి చార్జీలు, దసరా బోనస్, స్వీట్ ప్యాకెట్లు ఇంతవరకు అందజేయకపోవడంతో వారు తీవ్ర ఇబబందులు పడుతున్నారని ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లయి హమాలీస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి.కామేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక సిపిఐ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ దసరా బోనస్‌పై ఆదేశాలు వచ్చి 15 రోజులు దాటిన ఇంతవరకు అమలు చేయకపోవడం అన్యాయమని తెలిపారు. దీంతో పాటు యూనిఫాంలు ఇచ్చి, వారికి కుట్టు కూలీ డబ్బులు ఇవ్వలేదన్నారు. హమాలీలకు ఇచ్చే కూలీ డబ్బులు ఇవడంలో అధికారులు ప్రతిసారి ఇబ్బందులు పెడుతున్నారని, గట్టిగా అడిగితే మిమ్మల్ని తీసి కొత్తవారిని వేసుకుంటామని బెదిరిస్తున్నారన్నారు. హామీలీలపట్ల సివిల్ సప్లయి అధికారులు మానవతా దృక్పథంతో ఆలోచన చేయాలని కోరారు. హమాలీల సమస్యలు పరిష్కారంలో జాయింట్ కలెక్టర కలుగజేసుకుని వారికి న్యాయం చేయాలని ఆయన కోరారు.

# నిరుపేదల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ ధ్యేయం

## విజయనగరం ఎం.పి బెల్లాన చంద్రశేఖర్

గరివిడి, అక్టోబర్ 20 ప్రభాతవార్త

నిరుపేదల ఆరోగ్య సంరక్షణే వైకాపా సర్కార్ ధ్యేయమని విజయనగరం పార్లమెంటు సభ్యుడు బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. చీపురుపల్లి నియోజకవర్గం గరివిడి మంలం తాటిగూడలో శుక్రవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎం.పి పాల్గొని ప్రసంగించారు. నిరంతరం పేదల బగుకులు మెరుగు కోసం జగన్మోహన్‌రెడ్డి తపిస్తుంటారన్నారు. పేదల అభ్యున్నతికి పాటుపడే ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని ఆయన పేర్కొన్నారు. అబాగ్యుల బతుకుల్లో వెలుగు నింపే జగనన్నకు ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని, ఆశీర్వదించాలని కోరారు. తొలుత శిబిరంలో రోగులతో మాట్లాడారు. ఆరోగ్య స్థితి తెలుసుకున్నారు. సురక్ష ప్రాధాన్యతను వివరించారు. వైద్యం పేదల ముంగిటకు వచ్చిందన్నారు. వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. వంటకాలు పరిశీలించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో ఆరోగ్య వంతులుగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు, ఎంపిపి మీసాల విజయలక్ష్మి ప్రతిని మీసాల విశ్వేశ్వరరావు, సర్పంచ్ యడ్ల రమణమ్మ, తాటిగూడ పిఎసిఎస్ అద్యక్షుడు యడ్ల అప్పారావు, వైకాపా అధ్యఒఉడు కొణిశి కృష్ణంనాయుడు పొన్నాడ కుమార్, డిసిసిబి డైరెక్టర శివుకు కాంతారావు, ఎంపిడిఒ గొర్లె బాస్కరరావు, గరివిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, వైద్య సిబ్బంది తదితరులు వైకాపా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరి సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం : ఎంఎల్ఏ బడ్డుకొండ అప్పలనాయుడు

నెల్లిమర్ల, అక్టోబరు 20 ప్రభాతవార్త



ప్రతి ఒక్కరి సంపూర్ణ ఆరోగ్యమే తమవైసిపి ప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని ఒమ్మి గ్రామంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, దక్షిణ మధ్యరైల్వే సలహా మండలి సభ్యుడు , వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములునాయుడు దంపతుల ఆద్వర్యంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంజరిగింది. ఈ శిబిరానికిఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడుతో పాటు ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు) ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. శిబిరానికి హాజరయిన రోగులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ శిబిరం ద్వారా అవసరమైన వారికి ఉచితంగా శస్త్రచికిత్సలుతోపాటు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని వారు వివరించారు. శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నేరుగా ప్రజల వద్దకే నిపుణులైన వైద్యులను తీసుకురావడం జరుగుతున్నదని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని అప్పలనాయుడు, డాక్టర్ సురేష్‌బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, అంబళ్ల శ్రీరాములునాయుడు దంపతులతో పాటు జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, వైస్‌ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారికి వైకుంఠంనాయుడు , పార్టీ నాయకులు, ఎంపీడీఓ గిడుతూరు రామారావు, వివిధ శాఖల అధికారులు, వైద్యులు సాయిరామ్, సాయి నందిని ,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎండిపోతున్న వరిపొలంపై అప్రమత్తంగా ఉండాలి

నెల్లిమర్ల, అక్టోబరు 20 ప్రభాతవార్త



మండలంలోని చంద్రంపేట,టెక్కలి, బూరాడపేట, పారసాం గ్రామాల్లో సకాలంలో వర్షాలు పడక నీటి తడి లేక ఎండిపోతున్న వరి పొలాలను మడల వ్యవసాయాధికారి ఎం.పూర్ణిమ శుక్రవారం పరిశీలించారు ఎండిపోతున్న వరి పొలంలో మల్లీ కె (13.0-45) ఎకరాకు రెండు కిలోలు పిచికారీ చేసుకోవాలని సూచించారు. అలాగే కొన్ని చోట్ల పాముపొడ తెగులు, దోమపోటు ఉన్నట్లు గుర్తించామని అన్నారు. పాము పొడ తెగులు నివారణకు హేక్సకనాజోలు ఎకరాకు 400 మిల్లీ లీటర్లు , దోమ పోటు నివారణకు ఎకరాకు 300 గ్రాములు అసిపేట్ పొయలు తీసి మొదళ్ల వద్ద తడిచే విధంగా పిచికారీ చేయాలని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో ఎఇఒ హేమమహేష్, విఎఎ వేణు, పాల్గొన్నారు.

# అన్నసమారాధన కార్యక్రమాలు గొప్ప సామాజిక సేవ

## రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జనా ప్రసాద్

నెల్లిమర్ల, అక్టోబరు 20 ప్రభాతవార్త



పండుగలు, ఉత్సవాలు, పూజా కార్యక్రమాలను పురస్కరించుకుని అన్నసమారాధన కార్యక్రమాలను నిర్వహించడం గొప్ప సాంప్రదాయమని, ఈ కార్యక్రమాలు గొప్ప సామాజికసేవ అని రాష్ట్రవిశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జనా ప్రసాద్ అన్నారు. నగరపంచాయితీ పరిధిలోని తామస్‌పేటలో నిర్వహిస్తున్న దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పూజల నిర్వహణకమిటి అధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమాన్ని జనా ప్రసాద్ లాంఛనంగాప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో దైవ చింతన , ఆధ్యాత్మిక భావన పెరగాలని అన్నారు. ఆద్యాత్మిక కార్యక్రమాలవల్ల సమాజంలో ఐక్యత, సమగ్రత పెరుగుతాయని అన్నారు. ఈ తరహా కార్యక్రమాల నిర్వహణ భవిష్యత్తులో కూడా కొనసాగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమాలకు తన వంతు సహకారంఎల్లప్పుడూ ఉంటుందని జనా ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటి ప్రతినిధులు తీడ శ్రీనివాసరావు, తిప్పాన అప్పలరాజు, పెంటపల్లి రామారావు, కమిటి సభ్యులు, యువకులు,మహిళా భక్తులు పాల్గొన్నారు

# సత్యనారాయణ స్వామి ఆలయంలో ఘనంగా కుంకుమార్చన

నెల్లిమర్ల, అక్టోబరు 20 ప్రభాతవార్త



మండలంలోని కొత్తపేటలో ఇటీవల నూతనంగా నిర్మించిన శ్రీరమా సహిత వీరవెంకట సత్యనారాయణ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న శ్రీదుర్గమ్మ శరన్నవ రాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి ఇందులో భాగంగా శుక్రవారం అమ్మవారిని సరస్వతి దేవిగా ప్రత్యేక అలంకరణ చేశారు. అలాగే కుంకుమార్చన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఆలయ ధర్మకర్త సురేష్ కొండేటి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కుంకుమార్చనకు మహిళా భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# బడుగు బలహీన వర్గాలకు అందుబాటులో జగనన్న సురక్ష

మెంటాడ, అక్టోబర్ 20 ప్రభాతవార్త



మండలంలోని ఇప్పలవలస గ్రామ పంచాయతీలో గేదెల సతీష్, గేదెల రామకృష్ణ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పంచాయతీలో ఉన్న ప్రజలందరూ తమకున్న సమస్యలను డాక్టర్లకు చూపించుకుని మెరుగైన వైద్యం అందించేలా స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు మండల ఎంపిపి రెడ్డి సన్యాసినాయుడు సూచించారు. ప్రజలతో ప్రతి టేబుల్ వద్దకు వెళ్ళి పరిశీలన చేసి జగనన్న సురక్ష ఈ కార్యక్మమంలో మెరుగైన వైద్యం ప్రజందరికీ ఉచితంగా అందుబాటులో ఉంటుందని వైఎస్సార్ ఆరోగ్యశ్రీ యాప్ అందరూ డౌన్‌లోడ్ చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమానికి విచ్చేసిన వైస్ ఎంపిపిలు నాయకులు వైద్య సిబ్బంది రెవెన్యూ సిబ్బంది సచివాలయ సిబ్బంది వాలంటరీ సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతు సాధికార సంస్థ సహకారంతో మౌళిక విద్య

గరుగుబిల్లి, అక్టోబర్ 20 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రైతు సాధికార సంస్థ సహకారంతో, ఆంధ్రరపదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలోని పూర్వ ప్రాథమిక విద్య మొదలుకొని ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్య, యూనివర్సిటీ స్థాయి వరకు ప్రకృతి వ్యవసాయానికి సంబంధించి విద్యా ప్రణాళికను రూపొందించి అభివృద్ధి చయడానికి వీలుగా నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ జాతీయ సభ్యుడు డాక్టర్ డి.వి.రాయుడతో ఇటీవల రచయిత వర్క్‌షాప్‌లో తయారు చేసి డ్రాఫ్ట్ సిలబస్‌పై చర్చించినట్లు ఆంధ్రప్రదేశ్ రైతు సాధికార సంస్థ ద్వారా రాష్ట్ర కన్సల్టెంట్‌గా నియమింపబడిన డాక్టర్ పారినాయుడు తెలిపారు. నేడు గోరంట్లలోని ఆర్.వై.ఎస్.ఎస్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో రచయితలతో పాటు ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆర్.వై.ఎస్.ఎస్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి బి.రామారావుతో కలిసి పూర్వ ప్రాథమిక నుంచి ఉన్నత పాఠశాల వరకు రెగ్యులర్ సిలబస్‌కు అనుబంధంగా చేర్చవలసిన అంశాల గురించి, ప్రకృతి వ్యవసాయ ప్రణాళిక మీద చర్చించారు. ఈ కార్యక్రమంలో రచయితలు నల్లా బాలకృష్ణ, మంచిపల్లి గోపీనాథ, ఇత్రకారుడు తుంబలి శివాజీ పాల్గొన్నట్టు పారినాయుడు తెలిపారు. ఈ ప్రణాళికఅమలుకోసం స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ డ్రైనింగ్ సహకారంతో రాష్ట్రస్థాయి కమిటీని ఏర్పాటు చేయాల్సిందిగా కమీషనర్ పాఠశాల విద్యను కోరినట్లు పారినాయుడు తెలిపారు.

# డీఎస్సీ ప్రకటన ఎన్నికల కోసమేనా..?

## డీసీసీ అధ్యక్షుడు సరగడ రమేష్‌కుమార్

విజయనగరం అర్బన్, అక్టోబర్ 20 ప్రభాతవార్త



ఎన్నికలు సమీపిస్తున్న వేళ నిరుద్యోగాలకు కుచ్చుటోపి వేయుటకు జగన్మోహన్‌రెడ్డి సర్కార్ సిద్ధపడుతుందని విజయనగరం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేష్‌కుమార్ అన్నారు. నాలుగున్నరేళ్ళ మౌనంగా ఉండి రాష్ట్రంలో టీచర్ పోస్టులు ఖాళీలు లేవని అబద్దపు ప్రకటన చేసి ఎనినకల సమీపిస్తున్న వేళ డిఎస్సీ అంటూ కొత్త నాటకం ఆడుతున్నారని జిల్లా అద్యక్షుడు రమేష్ కుమార్ అన్నారు. జగన్మోహన్‌ఎడ్డి పాదయాత్ర సమయంలో రాష్ట్రలో 23 వేల పోస్టులు ఖాళీలు ఉన్నాయని వైసిసి అదికారంలో రాగానే వచ్చిన వెంటనే మెగా డిఎస్సీతీస్తామని చెప్పి ఇన్నాళ్ళు ఎందుకు మౌనం వహించారని ఆయన ప్రశ్నించారు. విద్యాశాఖమంత్రిగా ఆదిమూలపు సురేష్ ఉండేటప్పుడు డిఎస్సీ ఊసేలేదన్నారు. ఆ బాధ్యతలు బొత్స సత్యనారాయణ తీసుకున్న తరువాత ఇదిగో డిఎస్సీ అదిగో డిఎస్సీ అంటూ రెండేళ్ళుగా నిరుద్యోగాలతో ఆడుకున్నారన్నారు. రాష్ట్రలో ఉపాద్యాయుల కొరల తేదని కేవలం 717 పోస్టులు మారతమే ఖాళీగా ఉన్నాయని శాసనమండలి సాక్షిగా చెప్పిన మంత్రి రోజుకో మాట మారుస్తూ ఇప్పుడు రాష్ట్రంలో 18,520 టీచర్ పోస్టులు ఖాళీలు ఉన్నాయని ప్రకటనలు చేయడం వెనుక అంతర్యార్థం ఏమిటని అడిగారు. కానీ ఎన్నికల వేల విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మాత్రం అదిరిపోయే ప్రకనటలోత నిరుద్యోగాలకు బెంబేలెత్తిస్తున్నార న్నారు. వెయ్యి పోస్టుల ప్రకటన కూడా మెగా డీఎస్సీ అంటారా? అని బొత్స సత్యనారాయణని ప్రశ్నించారు.

# జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యురాలిగా మాజీ మంత్రి అరుణ

గజపతినగరం, అక్టోబర్ 20 ప్రభాతవార్త



జనసేన రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యురాలిగా గజపతినగరానికి చెందిన ఆ పార్టీ నాయకురాలు మాజీ మంత్రి పడాల అరుణ నియమితులయ్యారు. ఈ మేరకు నియామక పత్రానిన ఆ పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ శుక్రవారం నేరుగా అరుణకు అందజేశారు. ఎందుకు సంబంధించి నిధులు, బాద్యతలు కూడా వివరించారు. ఈ పదవికి అదనంగా ఉంగటూరు నియోజకవర్గం పార్టీ ఇన్‌చార్జిగా కూడా నియమించారు. ఇందుకు సంబందించిన విధివిదానాలను, పార్టీ అభివృద్ధికి ఆ నియోజకవర్గంలో తీసుకోవాల్సిన చర్యలను ఆమెకు పవన్‌కల్యాణ్ వివరించారు. పడాల అరుణకు జనసేనలో ప్రాధాన్యం ఉన్న రాజకీయ వ్యవహారాల కమిటీలో పదవి లబించడం పట్ల సరా వ్రత్రా హార్షం వ్యక్తం అవుతుంది.

# దేవి ఆలయంలో అక్షరాభ్యాసాలు

సీతంపేట,అక్టోబర్ 20 ప్రభాతవార్త



మండల కేంద్రం సీతంపేటలో వెలిసిన శ్రీ సంతోషిమాత దేవాలయంలో చిన్నారులకు అక్షరాభ్యస కార్యక్రమం నిర్వహిం చారు. దేవి నవరాత్రి ఉత్స వాలలో భాగంగా తల్లిరోజైన శుక్రవారం ఆలయ అర్చకులు వేమకోటి సాయిశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలతో పాటు సామూహిక అక్షరాభ్యసాలు, పుస్తకాల పంపిణి చేసారు. చిన్నారులు విద్యావంతులు కావాలని కోరుతు తల్లిదండ్రులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు,భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

# నిధుల మంజూరులో వివక్ష తగదు

వేపాడ, అక్టోబర్ 20 ప్రభాతవార్త



మండలపరిషత్ నిధులు కేటాయింపులో ఎంపిటిసిల పట్ల వివక్ష చూపడం మంచిది కాదంటూ నీలకంఠరాజపురం, బానాది ఎంపిటిసి సభ్యుడు వి.వి. చినరామునాయుడు, గొంప తులసి, ఎంపిపి దొగ్గ సత్యవంతుడుని నిలదీశారు. శుక్రవారం వేపాడ మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎంపిటిసిలుగా ఎన్నికై రెండేళ్ళు దాటిగనా తమ గ్రామాలకు మండల పరిషత్ నిధులు మంజూరు చేయడంలో ఎందుకు వివక్ష చూపుతున్నారని ఇది మంచి పద్ధతి కాదంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి రాజకీయాలకతీతంగా గ్రామాలను అభివృద్ధి చేస్తున్నప్పటికీ మండల పరిషత్‌లో రాజకీయ వివక్ష చూపడం ఎంతవరకు సమంజసమని వారు నిలదీశారు. అందుకు ఎంపిపి స్పందిస్తూ గతంలో తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నిధులు మంజూరు చేయలేదని ఆ బాధ మీకు తెలియాలని ఈ విధంగా వ్యవహరిస్తున్నట్లు ఆయన సభా ముఖంగా ప్రకటించడంతో బానాది ఎంపిటిసి మండిపడ్డారు. గతంలో ఏది జరిగినప్పటికీ ఇప్పుడు మీరు కక్ష తీర్చుకుంటున్నారనా అని ఎదురుదాడికి దిగారు. అందుకు ఎమ్మెల్సీ రఘురాజు ఇరువర్గాలకు నచ్చ చెప్పడం, గ్రామాల్లో అభివృద్ధి పనులకు సంబంధించి అంచనాలు ఇవ్వండి నిధులు మంజూరు చేస్తామని ఎంపిపి హామీ ఇవ్వడంతో ఎంపిటిసి సభ్యుడు శాంతించారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయంలో తనకు ప్రత్యేక గది కేటాయించాలని మంత్రి చెప్పినప్పటికీ కేటాయించకపోవడం, కనీసం మర్యాద కూడా ఇవ్వకుండా వ్యవహరిస్తే ఎలా అంటూ జడ్పీటీసీ శానపతి అప్పలనాయుడు అసహనం వ్యక్తం చేశారు. మండల సమావేశాల్లో సమస్యలు చెప్పడమే తప్ప పరిష్కారం కానప్పుడు ఎందుకు సమావేశాలు నిర్వహించడం అంటూ ముకుందపురం సర్పంచ్ నాగిరెడ్డి కనకరాజు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా నీలకంఠరాజపురం, నల్లబెల్లి గ్రామ సచివాలయాలకు ఒకే విఆర్ఒ నిధులు నిర్వహిస్తున్నారని, ఇన్‌చార్జి పేరుతో ఆ విఆర్ఒ సక్రమంగా నిధులు నిర్వహించడం లేదని దీంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికైనా అధికారులు స్పందించి దిగువస్థాయి సిబ్బందికి పత్యేక ఆదేశాలు ఇవ్వాలని చినగుడిపాల సర్పంచ్ బోజంకి రామునాయుడు, నల్లబెల్లి సర్పంచ్ కుటుంబ సభ్యులు చిరంజీవిరావు తహశీల్దార్ కె.ప్రసన్నకుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ బిఎస్ఎన్కే పట్నాయక్, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు పలు శాఖాధికారులు పాల్గొన్నారు.

# కృషి విజ్ఞాన కేంద్రానికి భూములను తీసుకోవద్దు

దత్తిరాజేరు, అక్టోబర్ 20 ప్రభాతవార్త



మండలంలోని చిన చామలాపల్లి రెవెన్యూ సర్వేనెంబర్ 1,2,3,4 100,101లో 50 ఎకరాల భూమిని కృషి విజ్ఞాన కేంద్రం నిర్మాణ భూసేకరణ ప్రక్రియ నిలిపివేయాలని సీపీఎం జిల్లా ప్రదాన కార్యదర్శి తమ్మినేని సీతారాం అన్నారు. మానాపురం సంతల్లో స్థానిక విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గొర్రెలు మేకలు పెంపకమే జీవనాధారంగా జీవిస్తున్న కుటుంబాల పొట్ట కొట్టొవద్దని ఎన్నో సంవత్సరాలు నుంచి ఈ భూమిని నమ్ముకుని యాదవుల బతుకుతున్నారని అటువంటి భూమిని ప్రభుత్వం తీసుకుంటే ఊరుకునేది లేదని భూ ప్రక్రియ నిలుపుదల చేయకపోతే నిరాహారదీక్ష చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కూలీ సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు, మాజీ ఎంపిటిసి మనా ్యల ఎరుకునాయుడు రైతులు పాల్గొన్నారు.

# నేడు పోలీసు అమరవీరుల దినోత్సవం

విజయనగరం కార్పొరేషన్, అక్టోబర్ 20 ప్రభాతవార్త



శత్రుదేశాల నుంచి దేశాన్ని కాపాడే వీర జవానులు, దేశంలో శాంతి భద్రతలను రక్షించే పోలీసు బలగాలు దేశానికి విన్మృతవైన సేవలందిస్తున్నాయి. 1959 అక్టోబర్ 21న హిమాలయాల్లోని అక్సా య్‌చివ్ అనే ప్రాంతంలో గస్తీ తిరుగుతున్న 10 మంది సిఆర్పీఎఫ్ జవానులను శత్రు దేశ సైనికులు హతమార్చాయి. అప్పటి నుంచి దేశ భద్రతకు ప్రాణ త్యాగాలు చేసిన పోలీసు వీరులకు స్మరించుకుంటూ ప్రతీ సంవత్సరం అక్టోబర్ 21న అమర వీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుం టున్నాం. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోతున్న పోలీసుల సంఖ్య ప్రతీ ఏడాది పెరుగుతూనే ఉంది. అయినప్పటికీ, పోలీసులు విధి నిర్వహణలో రాజీలేని పోరాటాలను జరిపి తీవ్రవాద చర్యలను ఎదురించడంలోనూ, శాంతి భద్రతల పరిరక్షణలోను కీలకమైన పాత్రను పోషిస్తూ ఉన్నారు. విజయనగరం జిల్లా పోలీస్‌శాఖలో ఇప్పటి వరకు శాంతి భద్రతల పరిరక్షణలో ఒకరు, తీవ్రవాద ప్రతీకార దాడులలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ప్రజల కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీసులు నేడు భౌతికంగా మన మద్య లేకున్నా, పోలీశాఖకు వారు చేసిన సేవలు శ్లాఘనీయం.







# ఇజ్రాయెల్‌లో ఇండియన్ సూపర్ ఉమెన్..



కంటికి రెప్పలా కాపాడారు ఇజ్రాయెల్‌లో హోమ్ నర్స్‌లుగా పనిచేస్తున్న కేరళకు చెందిన సబిత, మీరా మోహన్‌లు... దక్షిణ ఇజ్రాయెల్.. గాజా సరిహద్దుకు రెండో కిలోమీటర్ల దూరంలో ఉన్న నిర్ ఓజ్ కిల్బుట్జ్ పట్టంలో ఒక ఇంట్లో 85 సంవత్సరాల షాలిక్, 76 సంవత్సరాల రహెల్ దంపతులకు నలుగురు పిల్లలు. పిల్లలు వేరు వేరు ప్రాంతాలలో ఉంటున్నారు. రహెల్ అనారోగ్యంతో బాధపడుతోంది. ఆమెను చూసుకోవడానికి ఆ రోజు ఆ ఇంట్లో సబిత, మీరా మోహన్ అనే ఇద్దరు హోమ్‌నర్స్‌లు ఉన్నారు. ఉదయం ఆరున్నర ప్రాంతంలో సైరన్ మోత వినిపించింది. ప్రజలు బాంబ్ షెల్టర్‌లలో తల దాచుకోవాలని చెప్పే సైరన్ అది. 'ఆ ఉదయం సైరన్ మోగేసరికి గుండెల్లో రైళ్లు పరుగెత్తాయి. సెకండ్ల వ్యవధిలో సేఫ్టీరూమ్‌లోకి వెళ్లాలి. ఇంతలో రహెల్ కుమార్తె నుంచి ఫోన్ వచ్చింది. బయట పరిస్థితి భయానకంగా ఉంది అని ఆమె చెప్పింది. మాకు ఏం చేయాలో తోచలేదు. ఇంటిముందు, వెనుక తలుపులకు తాళాలు వేసి అమ్మానాన్నలను తీసుకొని, పాస్‌పోర్ట్, డైపర్‌లు, యూరిన్ పాట్, మందులతో సెక్యూర్ రూమ్‌లోకి వెళ్లాలని ఆమె చెప్పింది. షాలిక్, అనారోగ్యంతో ఉన్న రహేల్‌ను నడిపించుకుంటూ షెల్టర్ రూమ్‌లోకి వెళ్లాం. ఈలోపే మిలిటెంట్‌లు ఇంట్లోకి ప్రవేశించారు. అద్దాలు బద్దలు కొట్టారు. వస్తువులు ధ్వంసం చేశారు. షెల్టర్‌రూమ్‌పై కాల్పులు జరుపుతున్నారు. ఐరన్ డోర్ వెనకే మా శరీరాలను గట్టిగా ఆనించి ఎన్నో గంటలపాటు నిల్చున్నాం. అదృష్టవశాత్తు ఐరన్ డోర్ ధ్వంసం కాలేదు. ధ్వంసం అయి ఉంటే ఎవరి ప్రాణాలు మిగిలేవి కావు' అంటూ ఆ భయానక ఘటనను గుర్తు తెచ్చుకుంది 39 సంవత్సరాల సబిత. కేరళకు చెందిన సబిత, మీరా మోహన్‌ల సాహసం, మానవత్వం గురించి ఢిల్లీలోని ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం ఇండియన్ సూపర్ ఉమెన్ అంటూ ప్రశంసించింది. ❑

**బతికి ఉంటే బలుసాకు తిని బతకవచ్చు.** అనుకునే భయానక పరిస్థితుల్లో ఉండి కూడా, తమకు ఏమైనా ఫరవాలేదు. నిస్సహాయులైన వృద్ధదంపతులకు ఏమీ కాకూడదని వారిని

# నేటి అలంకరణ

## శ్రీ లలితా త్రిపుర సుందరి



" ప్రాతఃస్మరామి లలితా వదనారవిందం
బింబాధరం పృథుల మౌక్తిక శోభినాశమ్
ఆకర్ణదీర్ఘ నయనం మణికుండలాఢ్యం
మందస్మితం మృగమదోజ్జ్వల ఫాలదేశమ్"

దసరా ఉత్సవాలలో ఏడవ రోజున అమ్మవారిని శ్రీ లలితా త్రిపురసుందరీ దేవిగా అలంకరిస్తారు. త్రిపురాత్రయంలో రెండో శక్తి లలితా అమ్మవారు. దేవీ ఉపాసకు లకు ఈమె ముఖ్యదేవత. త్రిగుణాతీతమైన కామేశ్వర స్వరూపం లలిత త్రిపురసుందరీదేవి అమ్మవారు. శ్రీ పార్వతి, శ్రీలక్ష్మి, శ్రీ సరస్వతిల శక్తులతో కూడిన దివ్యశక్తులను కలిగిన మాతగా శ్రీ లలితా త్రిపురసుందరీదేవి దర్శనమిస్తుంది. పంచదశాక్షరీ మహామంత్ర అధిష్ఠాన దేవతగా లలిత త్రిపురసుందరిని ఆరాధిస్తారు. సకల లోకాతీతమైన కోమలత్వం కలిగిన మాతృమూర్తి ఈ అమ్మవారు. చెరుకుగడ, విల్లు, పాశాంకుశాలను ధరించిన రూపంలో కుడివైపున శ్రీలక్ష్మీదేవి, ఎడమ వైపున శ్రీసరస్వతీదేవి సేవలు చేస్తుండగా లలితాదేవి భక్తులను అనుగ్రహిస్తుంది. ఇరు ప్రక్కల లక్ష్మీ సరస్వతు లను వుంచుకొని, మనం ప్రార్థించిన వెంటనే దారిద్ర్య దుఃఖాలను తొలగించి, సకల ఐశ్వార్యాభీష్టాలను ఈ అమ్మ వారు సిద్ధింపజేస్తుంది. ఈమె శ్రీవిద్యా స్వరూపిణి. సృష్టి, స్థితి, సంహార రూపిణి, కుంకుమతో నిత్యపూజలు చేసే సువాసినులకు(ముత్తైదువలు) ఈ తల్లి మాంగల్య సౌభాగ్యాన్ని ప్రసాదిస్తుంది.

**అలంకారం :** అమ్మవారిని గంధపు వర్ణంతో పట్టు చీరతో అలంకరిస్తారు.

**మంత్రం:** "ఓం ఐం హ్రీం శ్రీం శ్రీమాత్రేనమః " అనే మంత్రాన్ని 108సార్లు జపించాలి. శ్రీచక్రానికి లలితా అష్టోత్తరంతో కుంకుమార్చన చేస్తూ పూజించాలి.

**నివేదన :** గారెలు నివేదన చెయ్యాలి. మాంగల్యబలం కోరుతూ సువాసినిలకు పూజ చేయ్యాలి.

**–భట్టిప్రోలు నటరాజకుమార్, ప్రభాతవార్త, విజయవాడ**

# అందమైన దుర్గమ్మ నగలు





శరన్నరాత్రులు అద్వితీయమైన అందం.. అమ్మది. దసరా ఉత్సవాల్లో మాత్రమే అలంకరించే ఈ నగలతో.. బెజవాడ దుర్గమ్మ అందం రెట్టింపవుతుంది. స్వర్ణకవచం, అభయముద్రలు, త్రిశూలంతో స్వర్ణకవచాలంకృత దుర్గాదేవి మెరిసిపోతుంటే, బాల త్రిపుర సుందరీదేవి బంగారు కిరీటం, ముత్యాల హారాలతో మురిసిపోతుంది. ఇక సరస్వతీదేవి రూపం.. బంగారువీణ, పగడాల హారం, వడ్డాణంతో చూడ్డానికి రెండుకళ్లూ సరిపోవు. కాసులపేరు పూలజడ ఏ రూపానికైనా ఒదిగిపోతాయి. బతుకమ్మ, దసరా అంటేనే దాండియా, గర్బా నృత్యాల కోలాహలం! ఈ నవరాత్రులూ యువతులు, మహిళలు 'దాండియా ఆటలు ఆడ.. సరదా పాటలు పాడ..' అంటూ తమ ఆటపాటలతో అమ్మవారిని ప్రసన్నం చేసుకుంటుంటారు. అయితే ఈ సరదా ఆటల్లో దాండియా స్టిక్స్ ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంటాయి. ఎందుకంటే చాలామంది అమ్మాయిలు సాధారణ కోలలతో పాటు వివిధ రకాలుగా అలంకరించిన దాండియా స్టిక్స్‌ని ఎంచుకోవడానికి ఆసక్తి చూపుతుంటారు. వారి అభిరుచులకు తగినట్లుగానే ఏటికేడు ఆకర్షణీయంగా ముస్తాబై అతివల మనసు దోచుకుంటుంటాయివి.







# వెన్న ముద్దల బతుకమ్మ



బతుకమ్మ సంబురాల్లో 8వ రోజైన వేపకాయ బతుకమ్మ అని పిలుస్తారు. తంగేడు, గునుగు, తదితర పూలను ఎనిమిది ఎత్తుల్లో పేర్చి, గౌరమ్మను వాటిపై పెడతారు.

**ఈ రోజు నైవేద్యం :** బెల్లం దంచి, నువ్వులు, వెన్న కలుపుతారు, వాటి ముద్దలు చేస్తారు









# బరువు తగ్గడం లేదా..

కొంతమంది ఎన్ని ప్రయత్నాలు చేసినా పెద్దగా బరువు తగ్గరు. అన్నీ సరిగ్గానే చేస్తున్నా కదా అనుకుంటారు. అందుకు గల కారణాలేంటో తెలుసుకుందామా ...

అతిగా వ్యాయామాలు చేయడమే. ఎంత చక్కటి వర్కవుటైనా.. ఇన్నిసార్లు.. ఇంతసేపు చేయాలనే నియమం ఉంటుంది. అలా కాకుండా త్వరలో బరువు తగ్గాలని మితి మీరి వర్కవుట్లు చేస్తే అనారోగ్యాల బారిన పడతారు. కాబట్టి క్రమపద్ధతిలో చేయాలి. మధ్య మధ్యలో విరామాలూ తప్పనిసరి.

**నిద్ర లేకపోవడం..** కంటి నిండా నిద్ర పోకపోతే జీవక్రియల వేగం నెమ్మదిస్తుంది. ఒత్తిడి పెరుగుతుంది. నిద్రలేమి వల్ల కూడా బరువు పెరుగుతారని పరిశోధనలు చెబుతున్నాయి. రోజులో కనీసం ఏడు నుంచి ఎనిమిది గంటల నిద్ర ఉండేలా చూసుకోవాలి. అలాగే రోజూ ఒకే సమయానికి నిద్రపోయేందుకు ప్రయత్నించాలి.

**సరిపడా తినక..** అవును మీరు చదివింది కరెక్టే. మీ శరీరానికి సరిపడా ఆహారం తీసుకోకపోతే మీ మెదడు ఇప్పటికే ఉన్న కొవ్వు నిల్వలను ఎక్కువగా ఖర్చు చేయదు. జీవ క్రియలూ మందగిస్తాయి. దాంతో కెలొరీలు ఖర్చుకావు. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారు ఆహారం మానేయకుండా పోషకభరితమైన, ఆరోగ్యకరమైన ఆహారాన్ని మితంగా తీసుకోవాలి.

**అతిగా తినడం..** బరువు తగ్గాలనుకునే వాళ్లు ఆహారం మీద నియంత్రణ తెచ్చుకోవాలి. ఆకలిని పెంచే జ్యూస్‌లు, కెలోరీలు ఎక్కువగా ఉండే శీతల పానీయాలు తీసుకోవద్దు. వీటికి ప్రత్యామ్నాయంగా నీళ్ల తాగండి. పోషకాలుండే ఆహారం మితంగా తీసుకోండి.



**పిండి పదార్థాలు ..** కార్బోహైడ్రేట్స్ ఎక్కువగా ఉండే బియ్యం, చక్కెర, బ్రెడ్ లాంటివి వీలైనంత వరకు తగ్గించాలి. వీటి నుంచి అందే పోషకాలు తక్కువ. అలాగే ఎక్కువ మొత్తంలో గ్లైసిమిక్ లభ్యమవుతుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను పెంచి బరువు తగ్గకుండా తడ్డుకుంటుంది. కాబట్టి వాటికి ప్రత్యామ్నాయాలను ఎంచుకోవాలి.❑

# పిల్లల్లో రేచీకటి - 2



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

**నిర్ధారణ :** రక్త పరీక్షలు, ఎక్స్ రే, కంటి పరీక్షల ద్వారా వ్యాధిని నిర్ధారించవచ్చు.

**జాగ్రత్తలు – చికిత్స** :..... ఆరునెలల నుండి ఆరేళ్ల వయస్సు లోపు పిల్లల్లో విటమిన్ 'ఎ' లోపం లేకుండా ముందే ఆహార పదార్థాల్ని ఇవ్వాలి.

చూపులో తేడా ఉన్నప్పుడు కంటి డాక్టర్ దగ్గరకెళ్లి కంటి కండరాల పనితీరు, దృష్టి స్పష్టత, ఐబాల్ కాంతికి ఎలా స్పందిస్తుంది. కంటి ఆరోగ్యం గురించి ముందు జాగ్రత్తలు తీసుకోవాలి.

విటమిన్ 'ఎ' డ్రాప్స్ ఎక్కువగా వాడరాదు. విటమిన్ 'ఎ' శరీరంలో ఎక్కువ కావడాన్ని హైపర్ విటమినోసిస్ 'ఎ' అంటారు. దీనివల్ల కూడా వికారం, వాంతులు, తలనొప్పి, న్యూరాలాజికల్, సమస్యలు, లివర్‌వాపు, ఎముకలు బలహీనమైన వాపురావడం, విరగడం, కన్‌ఫ్యూజన్, నోటిలో అల్సర్స్ ఏర్పడతాయి. కాబట్టి కంటి చూపు మెరుగు కాగానే విటమిన్ 'ఎ' లోపాన్ని సరిదిద్దనట్లే కాబట్టి డాక్టర్ల పర్యవేక్షణలో ఆహార పదార్థాల ద్వారా విటమిన్ 'ఎ) అందివ్వడం అన్ని విధాలా మంచిది.

అవసరాన్ని బట్టి కంటిఅద్దాలు, కాంటాక్ట్‌లెన్స్, సర్జరీ, మందులు వాడుకోవాల్సి ఉంటుంది. కారణాన్ని బట్టి చికిత్స చేయాల్సి ఉంటుంది.

ప్రెగ్నెన్సీ గా ఉన్నప్పుడే తల్లికి పోషకాహార లోపం లేకుండా విటమిన్ 'ఎ' ఇవ్వగలిగితే చాలా వరకు పుట్టుకతో లోపాలు రాకుండా ఆరికట్టవచ్చు.



**హోమియో చికిత్స:** ఆర్జెంటమ్ నైట్రికం : కనురెప్పలు పుండువలె ఉండి దళసరిగ, ఉబ్బరించి ఉండి ఉదయాన అంటుకొనిపోతాయి. రేచీకటి, వెచ్చని గదిలో కన్నులు త్వరగా అలిసిపోతాయి. చూపు సరిగా కన్పించక తలనొప్పి, కండ్లు చికిలింఇ చూడడం ఉండే పిల్లకు మంచి మందు.

**రానన్క్యులస్ :** పగలు అంధ్యత్వం ఉంటుంది. కన్నుల ముందు పొగమంచు ఉన్నట్లు రాత్రిళ్లు ఉంటుంది. కనుగ్రడ్లయందు బరువుగా, పొపస్పిగా, మంటగా ఉందే వారికిది ఉపయోగపడే మందు

**సల్ఫర్ :** ..నడినెత్తిన వేడిగా ఉంటుంది. కన్నుల్లో మంట బాధ, ఎర్రబడడం, చర్మ వ్యాధులతో మురికిగా ఉండే పిల్లలు ముందుకు వంటి నడచునట్టి, కూర్చుందు నట్టి వారికిది ఉపయోగపడే మందు.

**స్ట్రమోనియం :** కన్నులు బాగా తెరుచుకొని ప్రకాశవంతంగా ఉంటాయి. కనుపాపలు చాలా పెద్దవై దేన్ని గ్రహించలేవు. చీకటిలో, ఒంటిరిగా ఉన్నప్పుడు భయంతో నడువలేరు. నిద్ర నుంచి లేవగానే భయంతో చుట్టి చూడడానికి కాంతికి యిష్టం లేనట్లుంటారు. పిల్లల్ని కోపపడినపుడు వారి కనుపాపలు పెద్దవై ఆడ్డ వస్తువులు సరిగా కనపడక అస్పష్టంగా మాట్లాడుతారు.

**ఆసిడ్ నైట్రికమ్ :** శారీరక మానసిక నీరసం, నిద్రలేమి బలబద్ధకం, తేలికగా జలుబు దీర్ఘ వ్యాధులతో బాధ పడే వారిలో కన్పించే విటమిన్ ఎ' లోపానిది మంచి మందు కంటిలో పుల్లముక్క గ్రుచ్చుకున్నట్లుండి ఆందోళనతో కండ్లు మూసుకొని, నులుముకొనే పిల్లలికిది మంచి మందు. ఇవేగాక వ్యాధి లక్షణాల్ని బట్టి బెల్లడోనా, పచ్చటిల్లా, లెకోపోడియం, మెడోరినమ్, యంగ్రేషియ మందుల్ని వాడుకోవచ్చు. ❑

ఆరోగ్య భాగ్యం

# పండగను పిల్లలకు పరిచయం చేద్దామా ?



భారతదేశంలో ముఖ్యమైన పండగల్లో దసరా ఒకటి. చెడుపై మంచి విజయాన్ని సాధించిన రోజుగా విజయదశమిగా సంబరాలు చేసేఉకుంటాం. వేడుకలేనా.. మరి వాటి వెనక ఉన్న కథలూ పిల్లలకి తెలియాలిగా! కాబట్టి...

- దసరాలో సరస్వతి పూజ చేస్తాం కదా! పిల్లలను పూజలో వారి పుస్తకాలను ఉంచమనండి. అవి దేవీ స్వరూపమని చెప్పండి. పుస్తకాలను, చదువును గౌరవించడం నేర్చుకుంటారు.
- దేశంలో విజయదశమి నాడు కొన్ని ప్రాంతాల్లో రావణ దహనం నిర్వహిస్తారు కదా! ఇంట్లో పిల్లలతో రావణుడి బొమ్మను తయారు చేయించి, దాని వెనక కథను చెప్పండి. మధ్యలో తమ మార్చుకోవాల్సిన చెడు లక్షణాలనూ ఉదహరిస్తే సరి. తీరు మార్చుకోవడానికి ప్రయత్నిస్తారు.
- మీ పిల్లలకి తమ స్నేహితులను ఆహ్వానించమని చెప్పండి. అందరినీ కూర్చోబెట్టి దసరాల సంబంధిత కథలనరు చెప్పండి. ఆసక్తిగా వింటారు. పూర్తయ్యాక ప్రశ్నలు వేస్తానని చెబితే ఇంకా ఉత్సాహం చూపిస్తారు. అయితే గెలిచిన వారికి బహుమతులూ ఇవ్వాలి మరి.
- పిల్లలకు ఆహ్లాదంతో పాటు ఉత్తేజాన్ని కలిగించే కార్యకలాపాలను చేయించాలి. అందుకు పూజా మందిరం పూజా స్థలంలో పువ్వులతో రంగోలి వేయమని చెప్పాలి. పని పంచుకోవడం తెలియడమే కాదు.. మీకూ సాయంగా ఉంటారు.
- దసరాకి కొందరికి బహుమతులు ఇచ్చే అలవాటు ఉంటుంది. పిల్లలతో ఇప్పించానుకుంటే వారితోనే సిద్ధం చేయించండి. స్వయంగా బొమ్మలు, గ్రీటింగ్ కార్డులు వంటివి తయారు చేయిస్తే ఇంకా మంచిది. రంగులు వేసిన మట్టి దీపాలు ఇప్పించినా సరే స్వయంగా ఇచ్చామన్న భావన వారికీ కలుగుతుంది వారి సృజనాత్మకతా బయటపడుతుంది.
- పూజా ప్రసాదాల తయారీలో సాయం చేయయనండి. వారితో లడ్డూలు చుట్టించి బంధువులకి, స్నేహితులకి పంచేలా చేయాలి. పిల్లల సందడితో ఇల్లంతా ఆహ్లాదంగా మారుతుంది.
- కొందరు పిల్లలు సౌకర్యంగా లేవంటూ సంప్రదాయ దుస్తులను ధరించరు. వాటి తయారీ, వాటితో ముడిపడిన మన సంప్రదాయాల గురించీ చెప్పండి. వేయించాక ఇంట్లో వాళ్లందరినీ ఎలా ఉందో అడిగి కనుక్కోమనండి. అందరూ బాగుంది అంటే వాళ్లూ ఉత్సాహంగా వేసుకుంటారు. ❑

శ్రీకాకుళం వార్త 25 Glorious years



# వ్యాపారవేత్త ప్రత్తి రాజేష్ మృతిపై సమగ్ర దర్యాప్తు చేయాలి

ఇచ్ఛాపురం, అక్టోబర్ 20 ప్రభాతవార్త



గత నెల 29న దాసన్నపేటలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన వ్యాపారవేత్త ప్రత్తిరాజేష్ మృతిపై సమగ్ర దర్యాప్తు చేయాలని నియోజకవర్గ జనసేన నాయకుడు దాసరి రాజు డిమాండ్ చేశారు. పార్టీ కార్యాలయంలోవిలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రాజేష్ తల్లి విమల, అన్నయ్య నరేష్ కూడా హాజరయ్యారు. అందరితో కలిసి మెలిసి ఉంటూ క్రీడల్లో పాల్గొంటూ సేవా కార్యక్రమాలు చేసే రాజేష్ ఆకస్మిక మృతిపై మొదటి నుంచి అనుమానాలు ఉన్నప్పటికీ సరైన ఆధారాలు దొరక్క వేచి చూశామని మృతుని శరీరంపై గాయాలతో కూడిన ఫోటోలు చూస్తే ఇది ముమ్మాటికీ హత్యగానే భావిస్తున్నామని అన్నారు. కొంత మంది వ్యక్తులు వ్యవస్థలను చేతిలోకి తీసుకుని వెనుక ఉండి నడిపిస్తున్నారని అనుమానం వ్యక్తం చేశారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు తాను చేస్తున్న పోరాటంలో తనకు కూడా ప్రాణహాని తలెత్తవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. రాజ్యాంగం బద్దంగా లా అండ్ ఆర్డర్ ను పరిరక్షించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. మృతుడు మరణానికి ముందురోజు వరకు తిరిగిన రాజీయ స్నేహితులు కూడా దీనిపై ఏమీ స్పందించకపోవడంతో ఆధారాలు దొరికిన తర్వాత తాను సోషల్‌మీడియాలో పెట్టిన పోస్టులు చూసి తల్లి, అన్నయ్య తనను సంప్రదించి వచ్చారని అన్నారు. ఉన్నతాధికారులు ఈ విషయమై సమగ్ర దర్యాప్తు చేసి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. 48 గంటల్లోగా కేసు విచారణ చేపట్టకపోతే పోరాటం ఉధృతం చేస్తామని ప్రతి ఇంటికి వెళ్లి అన్ని వివరాలు వివరిస్తామని బంద్ కు కూడా పిలుపు ఇస్తామని అన్నారు. మృతుని ఒంటిపై ఉన్న గాయాలు చూస్తే దారుణంగా హింసించి చంపి ఉంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. ఇదే విషయమై తల్లి విమల, అన్న నరేష్ కూడా రాజేష్ మరణంపై అనుమానాలు నివృత్తి చేసి సమగ్ర విచారణ చేసి న్యాయం చేయాలని కోరారు.

# అలరించిన సంగీత విభావరి

ఇచ్ఛాపురం, అక్టోబర్ 20 ప్రభాతవార్త



గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన సంగీత విభావరి అలరించింది. స్థానిక కాశీల ధనవతి గాత్రం అందించారు. ఆలిండియా కళారంగ కార్యనిర్వాహక సభ్యులు తిప్పన ధనుంజయరెడ్డి కీబోర్డు, దలవరాయి రవికుమార్ మృదంగం వాయిద్య సహకారం అందించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.

# వైఎస్సార్ సీపీ సామాజిక న్యాయ బస్సు యాత్రలో సభ్యులు పాల్గొనాలి

ఇచ్ఛాపురం, అక్టోబర్ 20 ప్రభాతవార



ఈ నెల 26న ఇచ్ఛాపురం నుంచి చేపట్టనున్న ఉత్తరాంధ్ర మంత్రుల బృందం సామాజిక న్యాయ బస్సుయాత్రలో స్వయంశక్తి సంఘ సభ్యులు భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి కోరారు. ఈ మేరకు ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్క సభ్యులు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సాలిన ఢిల్లీ, వట్టిన ఆడిట్ ఉద్యోగులు ప్రకాశరావు పట్నాయక్, మెప్మా మిషన్ మేనేజర్ జానకిరామారావు, సీఓలు బాలరాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

ఇచ్ఛాపురం, అక్టోబర్ 20 ప్రభాతవార్త



అమ్మవారి షష్టి నక్షత్రం, మూల నక్షత్రం సందర్భంగా గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో గల జ్ఞానసరస్వతి ఉపాలయంలో సామూహిక అక్షరాభ్యాసాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 6వ రోజు కాత్యాయని రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఫకీరుపేట దుర్గాదేవి మండపం వద్ద విశేష పూజలు జరిగాయి. తులసిగాంలో బోడిదేవి అమ్మవారు సరస్వతీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

# రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు డొంకూరు విద్యార్థులు

ఇచ్ఛాపురం, అక్టోబర్ 20 ప్రభాతవార్త



ఇటీవల టెక్కలిలో జరిగిన జిల్లాస్థాయి ఖోఖో పోటీల్లో రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ ఖోఖో పోటీలకు డొంకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఐదుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. వై.లోకేష్, వై.చరణ్, వై.గోపి, వై.భవానీలు ఈ నెల 23 వరకు తిరుపతి, యాదమరిలో జరగనున్న పోటీల్లో పాల్గొంటారు. వీరిని ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

# జగనన్న సమగ్ర భూసర్వేను సద్వినియోగం చేసుకోవాలి

## సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు

ఆమదాలవలస, అక్టోబర్ 20 ప్రభాతవార్త



సచివాలయ పరిధిలోని గ్రామాల్లో ఉన్న ప్రజలు జగనన్న సమగ్ర భూసర్వేను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కట్యాచార్యులపేట సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు అన్నారు. శుక్రవారం ఆయన గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామచంద్రరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న జగనన్న సమగ్ర భూసర్వే పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ గ్రామ కంఠాల గుర్తింపు ద్వారా నిరుపేద రైతులకు గ్రామీణ ప్రజలకు సంపూర్ణ భూహక్కు లభిస్తుందన్నారు. ఈ భూహక్కు కలిగిన వెంటనే క్రయ విక్రయాలు జరుపుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్షతో మెరుగైన ఆరోగ్యం

ఆమదాలవలస, అక్టోబర్ 20 ప్రభాతవార్త



జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు మెరుగైన ఆరోగ్యం అందుతుందని వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ అన్నారు. మండలంలో జొన్నవలస గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష ముగింపు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఆయన పరిశీలన చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడానికి సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ వైద్య సేవలు ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు సకాలంలో అందుతున్నాయని తెలిపారు. ప్రజలు ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి, సర్పంచ్‌లు గొంటి కృష్ణ, రాయి చిన్నారావు, ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు, ఈఓపిఆర్‌డి డి.గోవిందరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామకంఠం గుర్తింపు వేగవంతం చేయాలి

## బూర్జ వైస్ ఎంపీపీ బుడుమూరు సూర్యారావు

బూర్జ, అక్టోబర్ 20 ప్రభాతవార్త



మండల పరిధిలోని గ్రామాల వారీగా గ్రామ కంఠం గుర్తింపు వేగవంతం చేయాలని బూర్జ వైస్ ఎంపీపీ బుడుమూరు సూర్యారావు అధికారులకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలో ఓ.వి.పేట ఎంపీటీసీ పరిధిలోని ఓ.వి.పేట, లచ్చయ్యపేట గ్రామాల్లో ఈ మేరకు ర్యాలీ నిర్వహించారు. గ్రామీణాభివృద్ధి శాఖ అనుసంధానంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా జగనన్న సమగ్ర భూసర్వే పథకాలు ద్వారా ఈ గ్రామ కంఠాల గుర్తింపు కార్యక్రమం పెద్దయెత్తున జరుగుతుందన్నారు. ఈ పథకంతో నిరుపేద రైతులకు, గ్రామీణ ప్రజలకు సంపూర్ణ భూహక్కు లభిస్తుందన్నారు. భూములపై రికార్డు ఆఫ్ రైట్ ద్వారా కల్పించబడ్డ హక్కుతలో గ్రామీణ ప్రాంతాల ప్రజలు క్రమ విక్రయాలు నిర్విరామంగా, నిర్భయంగా జరుపుకోవచ్చని, అందుకు కావల్సిన సర్వహక్కులు కల్పించబడతాయని ఆయన చెప్పారు. సర్పంచ్‌లు, మెట్ట అమ్మాజమ్మ, సూరపు ఉదయ్‌కుమార్, సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, స్థానికులు పాల్గొన్నారు.

# సంతబొమ్మాళిలో ఎలుగుబంటి హల్‌చల్

సంతబొమ్మాళి, అక్టోబర్ 20 ప్రభాతవార్త



సంతబొమ్మాళిలో గత రాత్రి ఎలుగుబంటి హల్‌చల్ చేసింది. బస్టాండ్ దగ్గరలో ఉన్న బీసీ కాలనీ రాత్రి రెండు గంటల సమయంలో ఎలుగు తిరగడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కాలనీకి చెందిన రామారావు అనే వ్యక్తి ఎలుగును చూసి సెల్‌ఫోన్‌లో ఎలుగు సంచారం రికార్డ్ చేయడంతో బయట పడింది. అలాగే మరికొంత మంది చూడడంతో ఎర్రబంద రూటులో మెయిన్‌రోడ్డు వరకు వచ్చి దగ్గరలో ఉన్న పెద్ద కొండకు పారిపోయిందని గ్రామస్తులు అంటున్నారు. ఇటీవల శివరాంపురం గ్రామంలో అమ్మవారి ఆలయంలో కొంత మందికి కనిపించిందని ఆ గ్రామస్తులు అంటున్నారు. పదేళ్ల క్రితం సంతబొమ్మాళి పెద్దకొండ, శివరాంపురం రాళ్లకొండలో ఎక్కువగా ఉన్న ఎలుగుబంట్లు, కాకరాపల్లి పవర్ ప్లాంట్ కోసం గ్రావెల్, రాళ్లు తరలింపు కోసం అప్పుడు బాంబులు పెట్టడంతో కొన్ని మరణించగా మరికొన్ని ఈ ప్రాంతం నుంచి పారిపోయాయి. మళ్లీ ఇన్నేళ్ల తర్వాత ఎలుగు సంచారంతో ప్రజలు బయాందోళన చెందుతున్నారు. ప్రస్తుతం వరి పొలాలకు నీటి తడులు అందించేందుకు రైతులు రాత్రి వేళ పొలాలకు వెళ్తున్నారు. పొలాల్లో రైతుల మీద దాడి చేస్తుందని వారు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు చొరవ చూపి ఎలుగు సంచారం నిరోధించాలని ప్రజలు కోరుతున్నారు.

# సరస్వతీదేవి అవతారంలో నీలమణి దుర్గ అమ్మవారు

పాతపట్నం, అక్టోబర్ 20 ప్రభాతవార్త



శ్రీశ్రీశ్రీ నీలమణి దుర్గ అమ్మవారు దసరా నవరాత్రి సందర్భంగా 6వ రోజు శుక్రవారం సరస్వతీదేవిగా భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. అమ్మవారికి ప్రత్యేక అర్చనలు, పంచాయతన దేవతా సహిత శ్రీ సరస్వతి స్థవ హోమములు జరిగాయి. సాయంత్రం సంధ్యా కాలార్చన, సహస్ర నామ కుంకుమార్చనలు, నీరాజన మంత్ర పుష్పములు, వేద స్వస్తి జరుగును. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఐదు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి

పాతపట్నం, అక్టోబర్ 20 ప్రభాతవార



పాతపట్నం నియోజకవర్గంలోని అయిదు మండలాలను తక్షణమే కరువు మండలాలుగా ప్రకటించాలని పాతపట్నం నియోజకవర్గం సీనియర్ నాయకుడు సిరిపురం తేజేశ్వరరావు డిమాండ్ చేశారు. నెలలు తరబడి తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనడం వల్ల పాతపట్నం, హిరమండలం, కొత్తూరు, ఎల్.ఎన్.పేట, మెళియాపుట్టి మండలాల్లో వేలాది ఎకరాల్లో వరి పంట పూర్తిగా దెబ్బ తిందని ఫలితంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. తన స్వగ్రామమైన సరాళిలో తేజేశ్వరరావు పర్యటించారు. ఎండలకు దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. గ్రామానికి ఆనుకుని ఉన్న మహేంద్రతనయ నది నుంచి నీటిని లిఫ్ట్ ద్వారా ఎత్తిపోసి ఎండిపోతున్న పొలాలకు నీరు పంపించడంతో పాటు చెరువులు నింపాలనే ఆలోచన చేశారు. అందులో భాగంగా తన సొంత నిధులతో రెండు మోటార్లు కొనుగోలు చేసి ఆ రెండు మోటార్లును శుక్రవారం ప్రారంభించారు. గ్రామం పరిధిలోని మొత్తం పంట పొలాలన్నింటికీ అవసరమైన నీరు ఈ మోటార్ల ద్వారా అందిస్తానని ఆయన రైతులతో చెప్పారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి శాశ్వత ప్రాతిపదికన సాగునీటి సదుపాయాలు కల్పించాలన్నదే తన లక్ష్యమని అన్నారు. ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ద్వారా సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.

# పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసాలు

సంతబొమ్మాళి, అక్టోబర్ 20 ప్రభాతవార్త



మండలంలో నౌపడ గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో బ్రహ్మశ్రీ బూరాడ విశ్వగురునాథ శర్మ ఆధ్వర్యంలో నిరుపేద పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అలాగే నౌపడ దేవినవరాత్రుల్లో భాగంగా అమ్మవారికి సరస్వతిదేవిగా అలంకరించి విశేష పూజలు, పాపోలమ్మ ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు నిర్వహించారు. విధాత నాగేశ్వరశర్మ, లక్ష్మీగణతి పీఠాధిపతి ఆధ్వర్యంలో విశేషంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్‌సిఆర్‌టిఐ శ్రీకాకుళం, టెక్కలి నియోజకవర్గం ప్రెసిడెంట్ పాండవ సంతోష్, నగేష్‌లు పాల్గొని పిల్లలకు పుస్తకాలు, పెన్నులు, మిఠాయి పంపిణీ చేశారు. బూరగాంలో భవానీలు హెచ్ఆర్‌సిఆర్‌టిఐ జిల్లా ప్రెసిడెంట్, నగేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

# సందేహాలు నివృత్తి కోసం ప్రత్యేక తరగతులు?

## సెలవుల్లో తరగతులు నిర్వహించరాదని విద్యాశాఖ ఉత్తర్వులు బేఖాతరు -అక్టోబర్ 13న విశాఖపట్నంలో బాలల హక్కుల కమిషన్ రాష్ట్ర కమిషనర్ హెచ్చరించినా పట్టని వైనం

శ్రీకాకుళం/ఆముదాలవలస, అక్టోబర్ 20 ప్రభాతవార్త




పదవ తరగతి విద్యార్థులకు సందేహాలను నివృత్తి పేరుతో పట్టణంలోని ఉన్నత పాఠశాలలో తరగతులు నిర్వహించడం పలువురిని ఆశ్చర్యానికి లోను చేసింది. సెలవుల్లో తరగతులు నిర్వహించరాదని విద్యాశాఖ ఉత్తర్వులు ఉన్నప్పటికీ వాటిని బేఖాతరు చేస్తూ కొంత మంది ఉపాధ్యాయులు సబ్జెక్టు స్పెషలిస్టులమంటూ తరగతులు నిర్వహించడంపై పలు ఆరోపణలు ఉన్నాయి. విద్యాశాఖ ఉన్నతాధికారులు ఎన్నిమార్లు వివరించినప్పటికీ చెవికెక్కని ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీనగర్, చింతాడ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పిల్లలకు మాత్రమే అంటూ అక్కడ జరుగు తరగతులు ప్రత్యేకంగా ఉన్నాయి. ఓ సీనియర్ గణిత, భౌతిక, జీవశాస్త్ర నిపుణులు అంటూ గత రెండు రోజులుగా బాలికలను మాత్రమే తరగతులకు అనుమతిస్తున్నారు. ఇప్పటికే ఎంఇఓ 1 తరగతులు నిర్వహిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రైవేటు యాజమాన్యాలతో సమావేశం నిర్వహించినా కొనసాగుతున్న స్పెషల్ క్లాసులుపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. బాలికలకు మాత్రమే క్లాసులు నిర్వహించి బాలురుకు ఆహ్వానించకపోవడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. అక్టోబర్ 13వ తేదీన విశాఖపట్నంలో జరిగిన రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ ఆదేశాలను కూడా వీరికి పట్టకపోవడం గమనార్హం. బాలికల హక్కులను కాలరాస్తూ వారికి మాత్రమే ప్రత్యేక తరగతులు నిర్వహించడంపై బాలురు తమకు మార్కులు తగ్గుతాయని ఆందోళన చెందుతున్నారు. కేవలం బాలికలకే తరగతులు నిర్వహించడంపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టాల్సి ఉంది,. కమిషన్ నోటీసులు ఇచ్చిన ఎంఈఓపైన ఒత్తిడిలు, బెదిరింపులు, సదరు పాఠశాలలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు, బాలికల హక్కులకు విఘాతం, కౌమారదశ వచ్చిన బాలికలను వేరుగా తరగతులు నిర్వహించడం చట్ట విరుద్ధం. అందుకే బాలికోన్నత పాఠశాలలో పురుషులు పని చేయాలంటే యాభయేళ్ల నిండాలనే నిబంధన ఉంది. ఈ విషయమై ఎంఈఓ రాజేంద్రప్రసాద్‌ను వివరణ కోరగా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యహరించిన వారిపై దర్యాప్తు చేసి చర్యలు తీసుకుంటామని, అందుకు తగ్గ నోటీసులు అందజేసినట్లు తెలిపారు.

# దుర్గమ్మ ఆలయంలో ఘనంగా కుంకుమ పూజలు

వీరఘట్టం, అక్టోబర్ 20 ప్రభాతవార్త



దసరా ఉత్సవాల్లో భాగంగా ప్రముఖ యజ్ఞకర్త ఎస్‌విఎల్‌ఎన్ శర్మయాజి ఆధ్వర్యంలో జరుగుతున్న కుంకుమ పూజలు ఎంతో ఘనంగా జరుగుతున్నాయి. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం మహిళలచే సాంప్రదాయబద్ధంగా దుర్గమ్మతల్లి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్నారు. ఈ కుంకుమ పూజలకు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల నుంచి మహిళలు భారీ ఎత్తున హాజరై పోటీ పడి మరి కుంకుమపూజలు జరిపించుకుంటున్నారు. వీరికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లును కలుగచేశారు. వచ్చిన మహిళలందరూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి దుర్గమ్మ తల్లిని కొలిచి తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్నారు. వీరఘట్టంలో భక్తులలో ఆధ్యాత్మిక భావాలను పెంపొందించే విధంగా చేస్తున్న యాజీ కృషిని ప్రజలు ఎంతగానో మెచ్చుకుంటూ ఆలయనకు ప్రత్యేకం ధన్యవాదాలు తెలుపుతున్నారు. దసరా రోజున భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దుర్గమ్మ తల్లిని దర్శించుకునేందుకు ఇప్పటికే యాజీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

# విద్యుత్ వైర్లతో పొంచి ఉన ప్రమాదం

## -ఆందోళనలో అల్లేన గ్రామస్తులు

బూర్జ, అక్టోబర్ 20 ప్రభాతవార్త



మండలంలోని అల్లెన గ్రామంలో స్మశాన వాటిక వరకు ఇటీవల వేసిన విద్యుత్ స్తంభాలు పూర్తిగా వాలిపోయాయని తద్వారా స్తంభాలకు ఉన్న వైరు మనుషులకు అంటుకునే ప్రమాదం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏ క్షణంలో ఏం జరుగుతుందోనన్న భయం వారిని తీవ్రంగా వేధిస్తోంది. ఈ రోడ్డు గుండా వ్యవసాయ పనుల కోసం ప్రజలు నిత్యం ప్రయాణిస్తుంటారు. ఏదైనా ప్రాణ నష్టం జరగక ముందే విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి తక్షణమే విద్యుత్ స్తంభాలను సరి చేసి ప్రమాదం అరికట్టాలని స్థానికులు కోరారు.

# కొత్తమ్మతల్లి ఆదాయం రూ.20,12,242లు

కోటబొమ్మాళి, అక్టోబర్ 20 ప్రభాతవార్త



కోటబొమ్మాళిలో కొలువై ఉన్న కొత్తమ్మతల్లి ఉత్సవాలు సందర్భంగా వివిధ ఆదాయ మార్గాల ద్వారా 20లక్షల 12వేల 242 రూపాయలు ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈఓ వాకచర్ల రాధాకృష్ణ తెలిపారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 3లక్షల 69వేల 957 రూపాయలు అదనంగా సమకూరిందన్నారు.

# ప్రజారోగ్యానికే పెద్దపీట

కోటబొమ్మాళి, అక్టోబర్ 20 ప్రభాతవార్త



వైసీపీ ప్రభుత్వం ప్రజారోగ్యానికే పెద్దపీట వేసినట్లు ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావులు అన్నారు. శుక్రవారం మండలంలోని యలమంచిలి గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య పరీక్షలు, మందులు ఈ కార్యక్రమం ద్వారా ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు. పల్లె ముందుకే స్పెషలిస్ట్ డాక్టర్లు అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి కవిటి అమ్ములమ్మ, రాజులమ్మ, ఎంపీటీసీ హనుమంతు గోవిందరావు, సీనియర్ నాయకులు పేడాడ వెంకటరావు, ఎంపీడీఓ కె.ఫణేంద్రకుమార్, ఉపతహాశీల్దార్ ఆర్.మధు, ఈఓపిఆర్‌డి బి.రామారావు, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# రైతులను ఆదుకోవాలి

కోటబొమ్మాళి, అక్టోబర్ 20 ప్రభాతవార్త

గత 40 రోజులుగా జిల్లాలో ఏర్పడిన వర్షాభావ పరిస్థితుల వలన జిల్లాలోని రైతాంగం సాగునీరు లేక పంటలు నష్టపోయే పరిస్థితులు ఉన్నాయని రైతాంగానికి సాగునీరు అందించి ఆదుకోవాలని టెక్కలి శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు జిల్లా కలెక్టర్‌కు లేఖ ద్వారా వివరించారు. జిల్లాలోని వంశధార కాలువలు మరియు దాని అనుబంధ ఎత్తిపోతల పథకాల ద్వారా వంశధారలో ఉన్న నీటిని లభ్యత ఆధారంగా ఎటువంటి ఆటంకం లేకుండా దాన్ని వారబంది విధానం ద్వారా గాని రైతులకు నీరందించి ఆదుకోవాలని వారు కోరారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజల ఆరోగ్యానికి శ్రీరామరక్ష

టెక్కలి, అక్టోబర్ 20 ప్రభాతవార్త



టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి ఆదేశాల మేరకు శుక్రవారం టెక్కలి మండలం నర్సింగపల్లి సర్పంచ్ రౌతు జైమోహన్, ముఖలింగాపురం సర్పంచ్ బండపల్లి రాకేష్ ఆధ్వర్యంలో నర్సింగపల్లి గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఐదు అంచెల్లో జరిగే ఈ కుటుంబ వైద్య కార్యక్రమం ద్వారా దీర్ఘకాలిక రోగులు, గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువులు, పిల్లలు, యువత, ఇలా ప్రతి ఒక్కరి ఆరోగ్య అవసరాలను గుర్తించి వాటిని పరిష్కరించేలా జగనన్న ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఈ ఆరోగ్య సురక్ష ప్రజలకు శ్రీరామరక్ష అని అందరు ఏకకంఠంతో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినధి ఆట్ల రాహుల్‌కుమార్, సచివాలయం జెసిఎస్ కన్వీనర్ సిగిలిపల్లి మోహన్, స్థానిక ఎంపీటీసీ రౌతు బృందావతి, మేఘవరం ఎంపీటీసీ ప్రతినిధి జన్ని చంద్రరావు, స్థానిక నాయకులు, పోలాకి వసంత, తోట నారాయణ, రట్టి బైరాగి, పార్టీ నాయకులు, వైద్య సిబ్బంది, తహాశీల్దార్లు, ఎంపీడిఓలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

# సిపిఎస్, జిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలి

టెక్కలి, అక్టోబర్ 20 ప్రభాతవార్త



సిపిఎస్, జిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో టెక్కలి ఇందిరాగాంధీ జంక్షన్ వద్ద చేపట్టిన నిరవధిక దీక్షలు శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పొందూరు అప్పారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులు పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుంది తగిన బుద్ధి చెబుదామని హెచ్చరించారు. ఓపిఎస్ అమలు చేసే వరకు ఉద్యమం కొనసాగుతుందన్నారు. వివిధ మండలాల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు దీక్షకు మద్ధతు తెలిపారు. దీక్ష చేస్తున్న వారికి మద్ధతుగా సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కె.దాలయ్య, యుటిఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి గొట్టి గిరిధర్ పాల్గొన్నారు. తమ్మినేని వైకుంఠరావు, దవళ లక్ష్మీనారాయణ, యాగటి గణపతి, లక్కోజి సురేష్ దీక్ష చేపట్టారు.



టెక్కలి ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో శ్రీవివేకానంద యువజన సేవాసంఘం అధ్యక్షుడు జనపాన లక్ష్మణరావు ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీదుర్గాదేవి శరన్నవరాత్రుల్లో కుంకుమ పూజ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి దంపతులు, పిఎసిఎస్ అధ్యక్షులు సత్తారు సత్యం, గుప్తా, మాధవ్, రమేష్, భవానీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ప్రభాతవార్త-టెక్కలి




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.